ఈనాడు


THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 6-8-2017 ఆదివారం సిటీ సంపుటి 43 సంచిక 358

రూ. 6-00. పేజీలు 16+16+32

www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Anantapur, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



తెనుగు నేతకు ఘన పదవి

'వెంకయ్యనాయుడి పదవీకాలం ఫలవంతంగా, స్ఫూర్తిదాయకంగా సాగాలని కోరుకుంటున్నా. పార్టీ, ప్రభుత్వంలో ఆయనతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలతో నా మది నిండిపోయింది. ఆయన మరింత శ్రద్ధ, అంకితభావంతో జాతికోసం సేవ చేస్తారని, నవ భారత నిర్మాణ లక్ష్యానికి కట్టుబడి ఉంటారని విశ్వసిస్తున్నా.'

– ప్రధాని మోదీ

'భారత ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా ఎన్నుకొని.. నాకిచ్చిన ఈ గౌరవాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నా. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నాకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి పరిణామాలే దేశ ప్రజాస్వామ్య పటిష్ఠత, హుందాతనానికి నిదర్శనంగా నిలుస్తాయి.'

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు భారీ విజయం

- 11న ప్రమాణ స్వీకారం
- మోదీ, సోనియాగాంధీల అభినందనలు
- నేడు శ్రీవారి దర్శనానికి రాక

ఈనాడు – దిల్లీ

అపార విషయ పరిజ్ఞానం.... పదునైన భాష...అంతులేని కార్యదక్షతల మేలు కలయిక, ...అసలుసిసలు తెలుగు బిడ్డ...అవిశ్రాంత కృషీవలుడు...మన తెలుగుతేజం ముప్పవరపు వెంకయ్య నాయుడిని కీలక పదవి వరించింది. మొన్నటివరకు అధికార ఎన్డీఏ కూటమికి తలలో నాలుకలా ఉన్న నేత- ఇకపై పార్టీలకు అతీతంగా ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా ముఖ్య బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. అన్ని రంగాల్లో సంస్కరణలతో దేశం రూపాంతరీకరణ చెందుతున్న తరుణంలో... సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం, దీక్షాదక్షత, క్రమశిక్షణ మెండుగా ఉన్న వెంకయ్య నాయుడు ఎగువసభ ఛైర్మన్‌గా నూటికి నూరుపాళ్లు న్యాయం చేయగలరనే విశ్వాసం సర్వత్రా వ్యక్తమవుతోంది. అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచే ఆయన గెలుపు ఖాయమని అన్ని పక్షాలూ ఊహించిన రీతిలోనే శనివారం సాయంత్రం ఫలితాలు వెల్లడయ్యాయి. అంచనా కంటే ఎక్కువగా.... మూడింట రెండొంతుల ఓట్లతో ఆయన సాధించిన విజయం పట్ల ప్రధాని మోదీ సహా అన్ని పక్షాల నేతలూ హర్షం వ్యక్తం చేశారు.


పూర్తి వివరాలు, ప్రత్యేక కథనాలు 2, 14, 15లో



ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడికి మిఠాయి తినిపిస్తున్న ప్రధాని మోదీ

ఉపరాష్ట్రపతి ఎన్నిక - 2017

మొత్తం ఓటర్లు (ఎలక్టోరల్ కాలేజీ)	790
ప్రస్తుత సభ్యులు	785
ఓటింగ్‌లో పాల్గొన్నవారు	771
పోలింగ్ శాతం	98.2%
చెల్లిన ఓట్లు	760
తిరస్కరణకు గురైనవి	11





సీసీఎంబీ

ఆలోచనే ఆలంబన

- అటల్ అంకుర కేంద్రాలకు సీసీఎంబీ, ఏఎల్‌సీ ఇండియా ఎంపిక
- ఒక్కో కేంద్రం ఏర్పాటుకు రూ.10 కోట్లు
- హైదరాబాద్‌లో సీసీఎంబీ, ఏఎల్‌సీ ఇండియా ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: విభిన్నమైన వ్యాపార ఆలోచనలు ఉంటే చాలు.. వాటికి ఓ రూపం ఇచ్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు దేశవ్యాప్తంగా అంకుర (ఇంక్యుబేషన్) కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాల (ఏఐసీ) పేరిట వీటిని నెలకొల్పేందుకు నీతి ఆయోగ్ శ్రీకారం చుట్టగా.. దేశవ్యాప్తంగా పది సంస్థలను ఎంపిక చేశారు. ఇందులో హైదరాబాద్ నగరం నుంచి రెండు సంస్థలు ఎంపికయ్యాయి. నగరంలోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులార్ బయాలజీ (సీసీఎంబీ), యాక్సెస్ లైవ్లీహుడ్ కన్సల్టింగ్ ఇండియా లిమిటెడ్ (ఏఎల్‌సీ) ఎంపికయ్యాయి. సీసీఎంబీలో బయోకెమిస్ట్రీ, మాలిక్యులార్ బయాలజీ, బయో ఇన్‌ఫర్మేటిక్, మెడికల్ డయాగ్నొసిస్ తదితర రంగాలపై ఆసక్తి ఉండి, వ్యాపార ఆలోచనతో ముందుకు వచ్చిన వారికి మార్గదర్శకత్వం ఇస్తారు. ఏఎల్‌సీ గత 12 ఏళ్లుగా 17 రాష్ట్రాల్లో రైతులకు.. ముఖ్యంగా మహిళా రైతుల్లో చైతన్యం నింపుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు కృషి చేస్తోంది.

అన్ని రంగాల్లోనూ: రాబోయే రెండు నెలల్లో అంకుర పరిశ్రమలకు తగిన మార్గదర్శకం, ప్రోత్సాహం ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ లేదా సాఫ్ట్‌వేర్ సంబంధిత పరిశ్రమలే కాకుండా.. ఇతర అన్ని రంగాలకు సంబంధించిన అంకుర పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తేనే దేశంలోని (మిగతా 2లో)

సింగరేణి.. హరిత సిరి

- వేల హెక్టార్లలో వనాలను పెంచుతున్న సంస్థ
- కంటికి రెప్పలా రక్షణ
- కనువిందు చేస్తున్న పచ్చదనం...

ఈనాడు – కరీంనగర్

పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లు వనరుల భారీ వినియోగంతో అడవులు క్రమేణా కనుమరుగవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగి మానవ జీవనంపై పెను ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ వంతుగా పచ్చదనం పెంపునకు సింగరేణి సంస్థ నడుంబిగించింది. నాలుగు దశాబ్దాల క్రితమే ఈ దిశగా తొలి అడుగులు పడినా గత నాలుగేళ్లుగా ఇది ఉద్యమ స్థాయిలో కొనసాగుతోంది. సింగరేణి పెంపుడు వనాలతో ఇప్పుడు ఆ ప్రాంతంలో చిట్టడవులు దర్శనమిస్తున్నాయి..

రాష్ట్రంలోని ఆరు జిల్లాల (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల) పరిధిలో విస్తరించిన సింగరేణి సంస్థ భూగర్భ గనులు, ఉపరితల గనుల ప్రాంతంలో వనాల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తోంది. గోదావరి లోయలోని సింగరేణి ప్రాంతమంతా ఒకప్పుడు దట్టమైన అటవీ భాగమే. వందేళ్లకు పూర్వమే బొగ్గు తవ్వకాలు ప్రారంభం కావడం... పెద్ద సంఖ్యలో పట్టణాలు, గ్రామాలు ఏర్పడటంతో అడవి (మిగతా 2లో)



వెదురు వనం

- 2017 నాటికి సింగరేణి పెంచిన వనాల విస్తీర్ణం: 10 వేల హెక్టార్లు
- ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం: 9,632 హెక్టార్లు

(ఉపరితల గనుల విస్తీర్ణం ఆధారంగా ఏటా కొంత తగ్గుతూ... పెరుగుతూ ఉంటుంది.

- గతేడాది సింగరేణి కోటి మొక్కలు లక్ష్యంగా పెట్టుకొని 60 లక్షలు మొక్కలు నాటింది. 40 లక్షల మొక్కలు పంపిణీ చేసింది. ఈ ఏడాది 1,292 హెక్టార్ల పరిధిలో 60 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని దానిని కొనసాగిస్తోంది. మరో 40 లక్షల మొక్కలు పంపిణీ చేస్తోంది.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై

12 శాతం పన్నా?

జీఎస్టీ మండలి నిర్ణయంపై సీఎం కేసీఆర్ తీవ్ర నిరసన

- కేంద్రానిది ఏకపక్ష నిర్ణయమని అసంతృప్తి
- న్యాయపోరాటానికి నిర్ణయం.. నేడు ప్రధానికి లేఖ



ఈనాడు, హైదరాబాద్: నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాజెక్టులపై 12 శాతం జీఎస్టీ విధించాలన్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జీఎస్టీ విధానం అమలులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష విధానానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయాలని ఆయన నిర్ణయించారు. ఈ విషయంపై ఆదివారం ప్రధాని మోదీకి లేఖ రాయనున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు జీఎస్టీ వర్తింపజేయడాన్ని తాము తీవ్రంగా నిరసిస్తున్నామని, దీనివల్ల తెలంగాణకే కాకుండా అన్ని రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన జీఎస్టీ మండలి సమావేశాల్లో సీఎం ఈ విషయాన్ని లేవనెత్తడంతో పాటు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి జైట్లీలకు లేఖలు కూడా రాశారు. శనివారం దిల్లీలో జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన మంత్రి కేటీఆర్ మరోసారి వాదనలు బలంగా వినిపించారు. నీటిపారుదల, మంచినీటి పథకాలు, గృహ నిర్మాణం, రహదారుల నిర్మాణం వంటి పథకాలు, ప్రాజెక్టులకు జీఎస్టీని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఈ అంశాలపై (మిగతా 2లో)

కరవు మేఘాలు

- 275 మండలాల్లో తగ్గిపోయిన వర్షపాతం
- నిలువునా ఎండిపోతున్న పంటలు
- 218 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు

-3లో

గడువులోగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి

-9లో

- నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎస్‌కే జోషి
- ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు

ప్రారంభమైన ప్రాజెక్టులపై 5 శాతమే పన్ను

-2లో


- లేకుంటే న్యాయస్థానానికి వెళతాం: కేటీఆర్
- హైదరాబాద్‌లో సెప్టెంబరు 9న తదుపరి జీఎస్టీ భేటీ

గుండె లయ గుట్టు వీడింది!




లండన్: గుండె కొట్టుకోవడం వెనకున్న మర్మాన్ని పరిశోధకులు ఛేదించారు. దీంతో హృదయ కణజాలం దెబ్బతినకుండా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది. బ్రిటన్‌లోని మాంచెస్టర్ వర్సిటీ నిపుణులు ఈ పరిశోధన చేపట్టారు. గుండె పనితీరుపై మెరుగైన అవగాహనకు 3డీ సమాచారాన్ని సేకరించే కొత్త విధానాన్ని వారు అభివృద్ధిచేశారు. ఈ క్రమంలో ఊహించని విధంగా గుండె లయ మూలాలు బయటపడ్డాయి. శవ పరీక్ష అనంతరం మృదువైన గుండె కణజాలాన్ని వారు అయోడిన్ ద్రావణంలో ఉంచారు. గుండెలో హృదయ నిర్వహణ వ్యవస్థగా పిలిచే ప్రత్యేక అనుసంధానాలు ఉంటాయని కనిపెట్టారు. ఇవి దెబ్బతిన్న చోట సంకోచ వ్యాకోచాలు ఆలస్యమవుతాయని, దీంతో రక్త సరఫరా మెరుగ్గా జరగదని వారు వివరించారు.

సముద్ర లోతుల్లోకి మానవసహిత యాత్ర



చెన్నై: అంతరిక్షంలోకి మానవులను తీసుకెళ్లగల భారీ జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్‌ను ప్రయోగించిన భారత్.. ఇప్పుడు సముద్ర లోతుల్లోకి మనిషిని తరలించే వాహనాన్ని నిర్మిస్తోంది. ముగ్గురు సభ్యులను తీసుకెళ్లే దేశ తొలి మానవసహిత సబ్‌మెర్సిబుల్‌కు సంబంధించి ప్రాథమిక డిజైన్ సిద్ధమైంది. ఇందులోని సిబ్బంది 8-10 గంటల పాటు పరిశోధనలు సాగించవచ్చు. ఈఎస్ఎస్ఓ-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు దీన్ని రూపొందించారు. దీని తయారీకి రూ.500 కోట్లు ఖర్చవుతుందని భావిస్తున్నారు. ఈ యంత్రం.. సముద్రంలో ఆరు కిలోమీటర్ల లోతు వరకూ తీసుకెళ్లగలదు. ఈ వాహనం సిద్ధమైతే.. జలాంతర వాహనం ద్వారా సముద్రం లోపలికి మానవులను పంపిన చైనా, అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్‌ల సరసన భారత్ కూడా చేరుతుంది. ఈ జలాంతర వాహనంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్లు ఎన్ఐవోటీ డైరెక్టర్ సతీశ్ షెనాయ్ చెప్పారు.

పర్యావరణ మార్పులతో ప్రాణం విలవిల



లండన్: పర్యావరణంలో సంభవిస్తున్న మార్పులు మానవాళి పాలిట పెనుశాపంగా మారనున్నాయి. భూ ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రస్తుతమున్న రీతిలోనే కొనసాగితే 21వ శతాబ్ది చివరికి ఇప్పటికే పొంచి ఉన్న ప్రాణహాని ముప్పు 50 రెట్లు అవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో 1981-2010 మధ్య ఐరోపా దేశాల్లో ఏడాదికి 3వేల మంది ప్రాణాలు కోల్పోతుంటే 2071-2100 మధ్య ఏటా ఈ సంఖ్య లక్షా 52 వేలకు పెరిగే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా తీవ్ర వేడిగాలులు, తీవ్ర చలిగాలులు, కార్చిచ్చులు, వరదలు, ఉప్పెనలు, కరువులు తదితర విపత్తులే అధిక ప్రాణనష్టానికి కారణాలవుతాయని 'ద లాన్సెట్ ప్లానెటరీ హెల్త్' జర్నల్ వెల్లడించింది. గ్రీన్‌హౌస్ ఉద్గారాలు, పర్యావరణానికి కలుగుతున్న హానిని కట్టడిచేయకుంటే ఆ దుష్ప్రభావం సమాజంపై ఏటేటా అధికమవుతూనే ఉంటుందని, ఐరోపా దేశాల్లోని ప్రతి ముగ్గురిలో ఇద్దరు బాధితులవుతారని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

భారత్‌తో వివాదంపై మావోను ఎండగట్టిన కృశ్చేవ్

- 1959 బీజింగ్ భేటీలో ఇద్దరి మధ్య వాడివేడి చర్చ
- నెహ్రూకు మద్దతు పలికిన సోవియట్ నాయకుడు

బీజింగ్: దాదాపు ఆరు దశాబ్దాల క్రితం భారత్-చైనా వివాదం విషయంలో చైనా నాయకుడు మావో జెడాంగ్ తీరును సోవియట్ నాయకుడు నికితా కృశ్చేవ్ ఎండగట్టినట్లు తాజాగా వెల్లడైంది. "భారత్‌తో ఉద్రిక్తతలకు, 1959లో సరిహద్దులో ఘర్షణలో భారత జవాన్లు చనిపోవడానికి, టిబెట్ నుంచి దలైలామా తప్పించుకొని భారత్ చేరుకోవడానికి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా తప్పిదాలే కారణమని కృశ్చేవ్ చెప్పారు. ఈ పరిణామాలకు నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కారణం కాదన్నారు" అని హాంకాంగ్‌కు చెందిన 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక శనివారం ఒక కథనంలో తెలిపింది. 1959 సెప్టెంబరు చివర్లో బీజింగ్‌లో ఏర్పాటైన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో కృశ్చేవ్, మావో మధ్య ఈ అంశంపై వాడివేడి చర్చ సాగిందని దీనికి సంబంధించిన పత్రాలను ఉటంకిస్తూ చెప్పింది. "మీకు చాలా సంవత్సరాలుగా భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఒక్కసారిగా ఈ ఘటన (భారత జవాన్లను చైనా చంపేయడం) జరిగింది. నెహ్రూ చాలా క్లిష్టమైన పరిస్థితిలో పడిపోయారు. టిబెట్‌ను మీరే పాలిస్తున్నారు. దలైలామా వ్యూహాల గురించి మీ నిఘా సంస్థల ద్వారా మీరు తెలుసుకొని ఉండాల్సింది. టిబెట్‌లో పరిణామాలకు మీ తప్పిదాలే కారణం" అని కృశ్చేవ్ నిక్కచ్చిగా చెప్పారు. ఈ వ్యాఖ్యలను మావో వ్యతిరేకించారు. నెహ్రూ కూడా చైనాదే తప్పంటున్నారంటూ ఆక్షేపించారు. పరిణామాలకు నెహ్రూనే కారణమన్నారు.

తెనుగు నేతకు ఘన పదవి

ఈనాడు – దిల్లీ

దేశ 15వ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడు (68) ఘన విజయం సాధించారు. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై 272 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరిగిన ఓటింగ్‌లో 786 ఓట్లకుగానూ 771 మంది తమ హక్కు వినియోగించుకున్నారు. వివిధ కారణాల వల్ల 15 మంది ఓటు వేయలేకపోయారు. సాయంత్రం 6 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి షంషేర్ కె.షరీఫ్ రాత్రి 7.04 గంటలకు వెంకయ్యనాయుడు ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. పోలైన 771 ఓట్లలో 11 చెల్లకుండా పోయాయి. వెంకయ్యనాయుడికి 516, గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చినట్లు వెల్లడించారు. అనంతరం ఆయన వెంకయ్యనాయుడు నివాసానికి వెళ్లి అధికారిక పత్రం అందించారు. వెంకయ్య ఈ నెల 11న రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు రాజ్యసభాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. విజయం సాధించిన వెంకయ్యనాయుడును ప్రధాని నరేంద్రమోదీ, భాజపా అధ్యక్షుడు అమిత్‌షా కలిసి అభినందనలు తెలిపారు. వెంకయ్యనాయుడు ఒక వార్తాసంస్థతో మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ పదవిని ఊహించలేదని చెప్పారు. తాజా విజయంతో దేశంలో అత్యున్నత స్థానాలైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రిలుగా ఉన్న ముగ్గురూ భాజపా నుంచి వచ్చినవారే అయినట్లయింది. భాజపా నుంచి వచ్చిన రెండో ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు నిలుస్తారు. భాజపా నేత భైరాన్‌సింగ్ షెకావత్ 2002-07 మధ్య ఈ పదవిని నిర్వర్తించారు.

నేడు బెంగళూరుకు.... అక్కడి నుంచి తిరుమలకు...

ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో వెంకయ్యనాయుడు ఆదివారం బెంగుళూరుకు వెళ్లి తనకు పార్లమెంటుకు వెళ్లడానికి తొలుత అవకాశం కల్పించిన కర్ణాటక ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. తర్వాత సాయంత్రం తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. మరుసటి రోజు తన సొంత జిల్లా నెల్లూరు వెళ్లి అక్కడి ప్రజలు, మిత్రులతో కలవనున్నారు.



శనివారం దిల్లీలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న రాజ్యసభ సెక్రటరీ జనరల్, రిటర్నింగ్ అధికారి షంషేర్ షరీఫ్. చిత్రంలో వెంకయ్య సతీమణి ఉష

సోనియాగాంధీ అభినందనలు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడికి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. పెద్దల సభను పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా నడపడం భారత ఉప రాష్ట్రపతికి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఆయన ఒక విజ్ఞాన నిధిగా వ్యవహరిస్తూనే ప్రభుత్వానికి విజ్ఞతతో కూడిన సలహాలు ఇవ్వాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అన్ని స్థాయిల్లో తగిన సమతౌల్యత పాటించే విషయంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో పెద్దల సభకు ప్రధానమైన పాత్ర ఉంటుందన్నారు. చట్టాలు, ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా పరిశీలించేందుకు వీలుగా పెద్దల సభను మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తనవంతు చేయూతనందిస్తుందన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన గోపాలకృష్ణగాంధీ

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు ప్రత్యర్థి అయిన గోపాలకృష్ణ గాంధీ... ఫలితాలు వెలువడిన వెంటనే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో ఆయన సంపూర్ణ విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తనకు ఓటేసిన ఎంపీలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాము ఆశించినదాని కంటే అధికంగా ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. విభిన్న పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ జాతి మేలుకోసం ముందుకొచ్చి ఓటేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలోచనలు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలకు ఈ ఎన్నిక మరింత బలం చేకూర్చిందన్నారు. బహుళత్వం, లౌకిక తత్వానికి ఎంపీలు మద్దతుగా నిలిచారన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పెద్ద విజయాలు లభించాయని, అందులో ఒకటి వెంకయ్యనాయుడు గెలుపైతే, రెండోది మన స్వతంత్ర వాణి సురక్షితంగా ఉండటం అన్నారు. ఇది బ్యాలెట్, భావ ప్రకటనా స్వేచ్ఛల విజయం అన్నారు. తనకు వచ్చిన ఓట్ల పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నట్లు చెప్పారు. రాజ్యసభ విపక్ష నేత గులాంనబీ ఆజాద్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. గత రాజ్యసభాధ్యక్షుడు హమీద్ అన్సారీ అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చినట్లుగానే వెంకయ్యనాయుడి నాయకత్వంలో కూడా అందరికీ అలాంటి అవకాశం లభిస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇది ప్రతీ రైతు విజయం: అమిత్ షా

వెంకయ్యనాయుడి విజయం పట్ల అమిత్‌షా హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకున్న విస్తృత అనుభవం, విజ్ఞానం ఉప రాష్ట్రపతిగా సేవలందించడానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఆయన సాధించిన విజయం ప్రతీ రైతు విజయం అవుతుందన్నారు. రాజ్యాంగంపై, పార్లమెంటు ప్రజాస్వామ్యంపై అపార పట్టున్న వెంకయ్యనాయుడు గొప్ప నేత అని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ కొనియాడారు. కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్, జె.పి.నడ్డా, జితేంద్రసింగ్ తదితరులు నూతన ఉపరాష్ట్రపతిని అభినందించారు. స్వీయ క్రమశిక్షణ పాటించే వెంకయ్యనాయుడు ఇకపై సభలోనూ క్రమశిక్షణకు పెద్దపీట వేస్తారని జితేంద్రసింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కట్టుబాటు వల్ల గోపాలకృష్ణ గాంధీకి ఓటు వేయాల్సిన వచ్చినవారిలోనూ చాలామంది తమ హృదయాంతరాళంలో వెంకయ్యకు ఓటు వేయాలనే భావించి ఉంటారని చెప్పారు. మంచి మనిషిగా పేరొందిన వెంకయ్యనాయుడు ఇకపై రాజ్యసభ ఛైర్మన్ హోదాలోనూ తనను తాను నిరూపించుకుంటారని జేడీ(యు) నేత శరద్‌యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు, ఆయన కుటుంబ సభ్యులతో ప్రధాని మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా

రాజ్యాంగ ప్రతిష్ఠను నిలబెడతా

- సభ సజావుగా జరిగేలా చూస్తా
- పక్షపాతానికి తావులేదు: వెంకయ్యనాయుడు

ఈనాడు – దిల్లీ

ఉపరాష్ట్రపతిగా రాజ్యాంగ ప్రతిష్ఠను నిలబెడతానని వెంకయ్యనాయుడు చెప్పారు. ఎలాంటి పక్షపాతానికీ తావివ్వకుండా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని వివరించారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడంలో సభ్యులందరికీ సహకరిస్తానని పేర్కొన్నారు. శనివారం ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఆయన మాట్లాడారు. "భారత ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా ఎన్నుకొని.. నాకిచ్చిన ఈ గౌరవాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నా. పదవికి వన్నె తెస్తానని విశ్వసించి నాకు మద్దతునిచ్చిన పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా, పార్టీ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నాకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి పరిణామాలే దేశ ప్రజాస్వామ్య పటిష్ఠత, హుందాతనానికి నిదర్శనంగా నిలుస్తాయి. దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధికి, ప్రజలు మరింత సురక్షితంగా జీవించడానికి అవసరమైన చట్టబద్ధ చర్యలు తీసుకోవడంలో మన దేశంలో పార్లమెంటుది అత్యున్నత స్థానం. జాతి ప్రయోజనాల కోసం, సభ సజావుగా సాగేలా ఛైర్మన్ హోదాలో నిజాయితీగా కృషిచేస్తా. నిబంధనలు అనుసరించి సభ్యుల సహకారంతో సభ గౌరవం పెంపొందించడానికి ప్రయత్నిస్తా. సమస్యలపై స్పందించే ప్రతి సభ్యుడు అర్థవంతమైన భాగస్వామ్యులవుతారని ఆకాంక్షిస్తున్నా" అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ పదవిని చేపడతానని ఊహించలేదని వెంకయ్యనాయుడు చెప్పారు. భారత రాజకీయాల్లో వ్యవసాయరంగానికి తగినంత ప్రాతినిధ్యం లభించలేదన్నారు. రాష్ట్రపతి చేతుల్ని బలోపేతం చేయడానికి, ఎగువ సభ హుందాతనాన్ని నిలబెట్టడానికి ఉపరాష్ట్రపతిగా పాటు పడతానని చెప్పారు.

ఇప్పుడు ఏ పార్టీకీ చెందను: 'ఇప్పుడు నా పార్టీ, మీ పార్టీ లాంటి తేడాలేమీ లేవు. నేను ఏ పార్టీకి చెందను. నా అభ్యర్థిత్వానికి ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. రాజ్యసభ, లోక్‌సభలో సభ్యులందరికీ నేను తెలుసు. అందుకే ప్రచారం కూడా చేయలేదు. మర్యాదపూర్వకంగా సభ్యులకు ఓ లేఖ రాశాను. చాలా మంచి స్పందన వచ్చింది. సభ్యులు ప్రశంసలు కురిపించారు. వారంతా నా వెంట నిలబడ్డారని గట్టిగా నమ్ముతున్నా'అని కూడా వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. విపక్ష అభ్యర్థి గోపాల కృష్ణ గాంధీ గురించి స్పందిస్తూ.. 'ఎవరిపైనా ఎలాంటి వ్యాఖ్యలు చేయాలని అనుకోవట్లేదు. నేను ఎవరిపైనా పోటీ చేయలేదు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీచేశాను. చాలా పార్టీలు నా వెంట నిలిచాయి'అని చెప్పారు.



వెంకయ్యనాయుడి విజయాన్ని పురస్కరించుకుని భోపాల్‌లో భాజపా కార్యకర్తల సంబరాలు

సింగరేణి.. హరిత సిరి

(మొదటి పేజీ తరువాయి)

అదృశ్యమైంది. వర్షాలు తగ్గిపోవడం.. ఉష్ణోగ్రతల పెరుగుదల క్రమంగా ఎక్కువైంది. గత రెండు దశాబ్దాల నుంచి బొగ్గు గనులున్న కొత్తగూడెం, రామగుండం ప్రాంతాల్లోనే రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కానీ ఈ ఏడాది ఒకట్రెండు రోజులు మినహా రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో మాదిరే ఉష్ణోగ్రతలున్నాయి. ఇందుకు ప్రధాన కారణం వనాల పెంపకమే..

1984 నుంచే...: సింగరేణి సంస్థ 1984 నుంచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదట ఉద్యోగులు, కార్మికుల నివాస గృహాలు (క్వార్టర్లు), కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటేవారు.. 1995 తర్వాత సింగరేణి ప్రాంతంలోని ఆవాసాలు.. సామూహిక ప్రదేశాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం ప్రారంభించారు. ఫలితంగా ఇప్పుడు ఈ ఆరు జిల్లాల పరిధిలో వేలాది హెక్టార్లు చిట్టడవుల్లా మారిపోయాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం హరితహారాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో సంస్థ దానిలో భాగస్వామిగా మారింది. సింగరేణికి ఆరు జిల్లాల పరిధిలో 95 ఎకరాల విస్తీర్ణంలో 10 నర్సరీలున్నాయి. ఇందులో అన్ని రకాల మొక్కలుపెంచి అవసరాలకుతగ్గట్లు నాటుతున్నారు.

డంపులపైనా...: సింగరేణి ఉపరితల గనులున్న చోట ప్రయాణిస్తే ఎత్తయిన గుట్టలపై చెట్లు కనిపిస్తుంటాయి. వాస్తవానికి అవి నిజమైన గుట్టలు కావు. ఉపరితల గనుల నుంచి తీసిన మట్టి కుప్పలు వందల మీటర్ల ఎత్తులో పోస్తారు. వాటిపైనా సంస్థ మొక్కలు నాటుతోంది.

సింగరేణి పరిధిలోని నర్సరీలు–విస్తీర్ణం (ఎకరాల్లో...)

కొత్తగూడెం-	10
సత్తుపల్లి-	2
మణుగూరు-	3
రామగుండం1-	20
రామగుండం2-	5
రామగుండం3-	8
భూపాలపల్లి-	20
శ్రీరాంపూర్-	20
మందమర్రి-	4
గోలేటి-	3



నర్సరీలో వివిధ రకాల మొక్కలు

ఆలోచనే ఆలంబన

(మొదటి పేజీ తరువాయి)

యువతకు తగిన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చన్నది కేంద్ర ప్రభుత్వం ఆలోచన. నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్‌లో భాగంగా అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాలను నెలకొల్పుతున్నారు. దేశవ్యాప్తంగా 2016-17 సంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాల నుంచి 232 దరఖాస్తులు అందాయి. అందులో చివరికి 10 సంస్థలను ఎంపిక చేశారు.

ఏమిటి ప్రయోజనం?

యువతలో ఆలోచనలున్నా వాటిని వ్యాపారంగా మార్చి విజయవంతంగా కొనసాగించాలంటే తగిన మౌలిక వసతులు అవసరం. వాటిని ఈ అంకుర కేంద్రాలు కల్పిస్తాయి. నిపుణులు నిత్యం పర్యవేక్షిస్తూ మార్గదర్శకత్వం చేస్తారు. ప్రస్తుతం ప్రారంభమవుతున్న అంకుర కేంద్రాల్లో 95 శాతం మొదటి అయిదేళ్లలోనే మూత పడుతున్నాయి. నిపుణుల సహకారం ఉంటే వైఫల్యాలను తగ్గించవచ్చన్నది కేంద్రం ఆలోచన. ఈ మొత్తం సౌకర్యాలను అందించేందుకు తగిన నైపుణ్యం ఉన్న సంస్థలకు రూ.10 కోట్ల చొప్పున నీతి ఆయోగ్ మంజూరు చేస్తోంది.

యువత మంచి ఆలోచనలతో ముందుకొస్తోంది

ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పటికే మాకు పలు రాష్ట్రాల నుంచి 800 వరకు దరఖాస్తులు అందాయి. వారిలో 30 మందిని ఎంపిక చేసి అక్టోబరు 2వ తేదీ నుంచి మా సంస్థలో తగిన మార్గదర్శనం చేస్తాం. యువత వినూత్న, సామాజిక స్పృహతో కూడిన ఆలోచనలతో ముందుకొస్తోంది. ఉదాహరణకు ఓ చెరువును పూడ్చి వేస్తుంటే ఎక్కడికి వెళ్లి ఎవరికి ఫిర్యాదు చేయాలో చాలామందికి తెలియదు. అందుకే అలాంటి ఫిర్యాదులు స్వీకరించి వాటిని సంబంధిత శాఖలకు పంపించేందుకు ఆన్‌లైన్ ఫిర్యాదులకు ఓ విభాగం ఏర్పాటు చేయాలన్నది ఓ యువకుడి ఆలోచన. రైతులకు లాభదాయకంగా ఉండే మార్కెటింగ్ వ్యవస్థ కోసం మరొకరు.. ఇలా పలువురు ముఖాముఖిలకు హాజరవుతున్నారు. ఎనిమిదేళ్ల వరకు అంకుర కేంద్రాలను పర్యవేక్షిస్తూ సూచనలు ఇస్తాం.



– కృష్ణగోపాల్, సీఈఓ, ఏఎల్‌సీ ఇండియా లిమిటెడ్



ఏఎల్‌సీ కార్యాలయం (సేవా సమాఖ్య)

ప్రారంభమైన ప్రాజెక్టులపై 5శాతమే పన్ను

ఈనాడు, దిల్లీ: ప్రభుత్వ పథకాల ప్రాజెక్టులపై జీఎస్టీ భారం కొంత తగ్గింది. పన్ను తగ్గించాలన్న తెలంగాణ డిమాండ్‌ను మరికొన్ని రాష్ట్రాలు సమర్థించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాజెక్టులపై విధించిన 18 శాతం పన్నును 12 శాతానికి తగ్గించడానికి జీఎస్టీ మండలి అంగీకరించింది. శనివారమిక్కడ కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలి సమావేశంలో రాష్ట్రమంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా, ఈటెల రాజేందర్ తరఫున కార్యక్రమానికి హాజరయ్యా. తెలంగాణకు సంబంధించిన ఐదు అంశాలను సమావేశంలో ప్రస్తావించా. రాష్ట్రంలో రూ.2.30 లక్షల కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటిపై జీఎస్టీ ద్వారా 18 శాతం పన్ను పడుతోంది. రాష్ట్రం తరఫున తీవ్రంగా నిరసన తెలిపాం. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై 5శాతం వ్యాట్‌తో పనులు ఇచ్చాం. జీఎస్టీ రాకతో రాష్ట్రంపై రూ.19వేల కోట్లు అదనపు భారం పడనుంది. అవసరమైతే న్యాయస్థానానికి వెళతామని చెప్పాం. కొంతసేపు చర్చల తర్వాత ప్రభుత్వ పథకాల ప్రాజెక్టులపై 18 నుంచి 12 శాతానికి తగ్గించడానికి అంగీకరించారు. దీని వల్ల భారం కొంత తగ్గినప్పటికీ మిగతా భారాన్ని కూడా తగ్గించాలని కోరాం. ఇప్పటికే ప్రారంభమైన, టెండర్ పూర్తయిన వాటికి మాత్రం 5 శాతం వ్యాట్ కొనసాగించాలని విజ్ఞప్తి చేశాం. మరిన్ని వివరాలు తెప్పించుకొని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రాజెక్టులపై 12 శాతం పన్ను ఉంటుందని స్పష్టం చేశారు. ఝార్ఖండ్, పంజాబ్, గుజరాత్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలు తెలంగాణ వాదనను సమర్థించాయి. అన్ని రాష్ట్రాలపై ఎంత భారం పడనుందో లెక్కలు తేల్చి అధ్యయనం చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో వరంగల్ మెగా జౌళి పార్కు, సిరిసిల్ల అపెరెల్ పార్కుల నేపథ్యంలో చేనేత అంశాన్ని ప్రస్తావించా. జాబ్ వర్క్స్ మీద గతంలో 18శాతం ఉన్న పన్నును 5శాతానికి తగ్గించారు. గ్రానైట్, బీడీ పరిశ్రమల మీద కూడా లక్షలాది మంది ఆధారపడి ఉన్నారు. వారికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తే పరిశీలిస్తామని చెప్పారు. తదుపరి సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరగా సెప్టెంబరు 9న నిర్వహించడానికి కేంద్రమంత్రి అంగీకరించారు.

దిల్లీ రహదారులు భేష్: దిల్లీలోని రహదారులపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. శనివారం తాను ఉంటున్న గదిలో నుంచి కొన్ని ఫొటోలు తీసి ట్వీట్ చేశారు. దిల్లీ రహదారులు క్రమపద్ధతిలో, కూడళ్లు, పార్కులతో ఉండడం బాగుందని ఇలాంటి రహదారులనే హైదరాబాద్‌లో చూడాలనుకుంటున్నాని పేర్కొన్నారు.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై 12 శాతం పన్నా?

(మొదటి పేజీ తరువాయి)

జీఎస్టీని 18 నుంచి 12 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

రూ.19 వేల కోట్ల నష్టం

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కూడా జీఎస్టీని 12 శాతం వర్తింపజేయాలని మండలిలో నిర్ణయం తీసుకున్నారు. దీన్ని తెలంగాణ రాష్ట్రం వ్యతిరేకించింది. ఈ విషయంపై శనివారమిక్కడ కేసీఆర్ మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు జీఎస్టీని వర్తింపజేయడం అన్యాయమన్నారు. జులై ఒకటికి ముందు ప్రారంభించిన ప్రాజెక్టులకు జీఎస్టీ వర్తింపజేయడం వల్ల తెలంగాణకు రూ.19 వేల కోట్ల మేరకు నష్టం జరుగుతుందని తెలిపారు. 12 శాతం పన్ను వల్ల అన్ని రాష్ట్రాలు నష్టపోతాయని, ఇది జాతీయ సమస్య అని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ వర్తింపు వల్ల అంచనా వ్యయాలు పెరుగుతాయని, దాన్ని ఇప్పుడు బడ్జెట్‌లో పొందుపరచలేమని చెప్పారు. అందువల్ల కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేకుంటే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఉత్తర కొరియాకు ఆగ్నేయాసియా చీవాట్లు

మనీలా: ఎవరి హెచ్చరికల్నీ ఖాతరు చేయకుండా ఖండాంతర క్షిపణి పరీక్షల్ని నిర్వహిస్తున్న ఉత్తర కొరియాకు ఆగ్నేయాసియా దేశాలు చీవాట్లు పెట్టాయి. మనీలాలో జరుగుతున్న ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్) విదేశాంగ మంత్రుల సమావేశం ఉత్తర కొరియాకు హితబోధ చేసినా ఆ వేదిక నుంచి ఆ దేశాన్ని నిషేధించాలన్న అమెరికా ప్రతిపాదనపై మాత్రం ఏకాభిప్రాయం వ్యక్తం చేయలేకపోయింది. ఉత్తర కొరియాకు బద్ధ శత్రువులైన అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ కూడా ఈ కూటమిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఉత్తర కొరియా మొండి వైఖరి వల్ల కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయని మంత్రులంతా ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, సుస్థిరతలకూ భంగం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా విస్తరణ తీరును వ్యతిరేకించాలని ఆగ్నేయాసియా దేశాలను వియత్నాం ఈ సదస్సులో కోరింది.

గ్రహం అనుగ్రహం

6–8–2017 ఆదివారం

శ్రీ హేవళంబి నామ సం॥రం॥ దక్షిణాయనం వర్ష రుతువు; శ్రావణ మాసం; శుక్ల పక్షం
చతుర్దశి: రా. 9-50 తదుపరి పూర్ణిమ
ఉత్తరాషాఢ నక్షత్రం: రా. 2-15 తదుపరి శ్రవణం
అమృతఘడియలు: రా. 7-16 నుంచి 9-01 వరకు
వర్జ్యం: ఉ. 8-49 నుంచి 10-33 వరకు
దుర్ముహూర్తం: సా. 4-47 నుంచి 5-38 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.5-43; **సూర్యాస్తమయం:** సా.6-29

వాతావరణం

ప్రాంతం	కనిష్ఠ	గరిష్ఠ
ఆదిలాబాద్	22.6	31.3
కరీంనగర్	23.0	34.2
మహబూబ్‌నగర్	23.1	32.2
నిజామాబాద్	24.0	30.0
గుంటూరు	24.0	32.0
హైదరాబాద్	24.3	32.2
హన్మకొండ	24.5	30.5
కర్నూలు	24.6	34.5
ఖమ్మం	25.0	32.0
సూర్యాపేట	25.0	36.0
రామగుండం	25.6	31.4
విజయవాడ	26.6	29.3
విశాఖపట్నం	26.6	35.8
తిరుపతి	28.7	37.0

వరులిద్దరు ఒకటైతే మేలనీ... వరుణ దేవుడు కరుణిస్తాడనీ....

- పెళ్లి చేసుకున్న పురుషులు
- ఇండోర్‌లో సంఘటన

ఇండోర్: వరుణ దేవుడి కరుణ కోసం మేమిద్దరం ఒక్కటయ్యాం...అంటూ ఇద్దరు పురుషులు ఇక్కడ శాస్త్రోక్తంగా వివాహం చేసుకున్నారు. ఇప్పటికే వారిద్దరూ భార్యాబిడ్డలతో చక్కగా సంసారం చేసుకుంటున్న గృహస్థులు కావడం గమనార్హం. పెళ్లయిన తర్వాత ఇద్దరూ ఎవరిళ్లకు వారు తిరిగి వెళ్లిపోవడం కొసమెరుపు. ఈ వివరాలను ఓ పత్రిక ప్రచురించింది. వానకోసం ఇండోర్‌లో జరిగిన వీరిద్దరి పెళ్లికి బంధుమిత్రులంతా హాజరై ఆశీర్వదించారు. ఇండోర్‌లోని కొన్ని జిల్లాల్లో వర్షాభావం విపరీతంగా ఉంది. దీంతో, ఇద్దరు పురుషులు కనుక పెళ్లి చేసుకుంటే ... వర్షాలు కురుస్తాయన్న విశ్వాసమే ప్రాతిపదికగా శకరామ్, రాకేష్‌లు అందుకు సిద్ధమైనారు. చక్కగా పెళ్లిఅలంకరణ చేసుకున్నారు. ఇద్దరూ పెళ్లికుమారుడి వస్త్రధారణలోనే ఉన్నారు. బంధుమిత్రులంతా సంతోషంతో నాట్యాలు చేస్తుండగా పురవీధుల్లో ఊరేగింపుగా వచ్చారు. 'బారాత్'గా పేర్కొనే ఈ ఊరేగింపు సాగినంత దూరమూ హిందీపాటలకు బంధుమిత్రులు ఎంతో ఉత్సాహంగా నాట్యాలు చేశారు. అనంతరం వివాహ వేదిక వద్దకు ఇద్దరూ వచ్చారు. వధువు ప్రసక్తి లేకుండా వరులిద్దరే పూలదండలు మార్చుకున్నారు. మాంగల్యధారణ జరిగింది. అనంతరం ఇద్దరూ అగ్ని హోత్రం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వివాహతంతు పూర్తయిన తర్వాత ఎవరిళ్లకు వారు వెళ్లిపోయారు. వీరి పెళ్లి జరుగుతున్నప్పుడే వానజల్లులు కురిసినట్లు స్థానికులు చెప్పారు.





కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి చెందిన తిరుపతి పొలంలోనే ముదిరిపోతున్న వరి నారు

నీళ్లు లేక బీటలు మారిన రాజమల్లు వరిపొలం

జాడలేని వరుణుడు..!

వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ తగినస్థాయిలో వానలు కురవకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ పాటికే వరి నాట్లు పూర్తయి.. పచ్చగా కళకళలాడాల్సిన పంట పొలాలు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోసిపోయి కనిపిస్తున్నాయి. చాలా జిల్లాల్లో వరి సాగు నేటికీ ప్రారంభమే కాలేదు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలంలో సమస్య తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో వరి నారు.. మడుల్లోనే ముదిరిపోతుండటంతో ఏం చేయాలో రైతులకు పాలుపోవడం లేదు. గత పదిహేను రోజులుగా చినుకుజాడ లేకపోడంతో.. నాట్లు పూర్తి చేసుకున్న పొలాలు కూడా నిలువునా బీటలు వారి ఎండు ముఖం పడుతున్నాయి.

-ఈనాడు, కరీంనగర్

భారత సంతతి కెనడా వాసికి కీలక పదవి

టొరంటో: శాన్‌ఫ్రాన్సిస్కోలోని కెనడా కాన్సుల్ జనరల్‌గా భారత సంతతికి చెందిన రానా సర్కార్‌ను ఆ దేశ ప్రభుత్వం నియమించింది. ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(నాఫ్తా)పై అమెరికా, మెక్సికో దేశాలతో చర్చలు జరిపే కెనడా అధికారిక బృందంలో సభ్యుడిగానూ బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు కెనడా ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నాఫ్తా ఒప్పందంలో మార్పుల గురించిన చర్చల్లో కెనడా తరఫున ఈ బృందం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందని అందులో పేర్కొంది. రానా సర్కార్ గతంలో కెనడా-భారత్ వ్యాపార మండలి అధ్యక్షుడిగానూ వ్యవహరించారు. ఇటీవల కెనడా ప్రభుత్వంలో భారత సంతతి వ్యక్తులు నలుగురు మంత్రులుగా బాధ్యతలు చేపట్టగా, మరో కీలక పదవికి రానాను ఎంపిక చేస్తూ ఆ దేశ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

కరవు మేఘాలు



జగిత్యాల సమీపంలో ఎండిపోయిన వరి పొలం

ఈనాడు - హైదరాబాద్

పంటల సాగుపై కరవు మేఘాలు కమ్ముకున్నాయి. రాష్ట్రంలో సగానికి పైగా మండలాల్లో వర్షపాతం సాధారణంకన్నా తగ్గడంతో పైర్లు వాడిపోతున్నాయి. ఇప్పటివరకూ 275 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. వాటిలో 218 మండలాల్లో పూర్తిగా కరవు ఛాయలున్నాయి. సాధారణ వర్షపాతంకన్నా 20 శాతంకన్నా అధికంగా లోటు ఏర్పడితే సాగునీరు దొరక్క పంటల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది. కొన్ని మండలాల్లో 40 నుంచి 70 శాతం వరకూ లోటు ఏర్పడటంతో రైతులకు దిక్కుతోచడం లేదు. వాతావరణ శాఖ నిబంధనల ప్రకారం సాధారణంకన్నా 19 శాతం వరకూ లోటు ఏర్పడినా సాధారణ వర్షపాతం ఉన్న ప్రాంతాలుగానే గుర్తిస్తారు. ఈ జాబితాలో 270 మండలాలున్నట్లు ప్రభుత్వానికి నివేదించారు. 57 మండలాల్లో సాధారణంకన్నా 1 నుంచి 19 శాతందాకా లోటు ఉంది. పైగా ఈ ప్రాంతాల్లో వర్షం సరైన విధానంలో పడలేదు. అంటే ఒకేరోజు భారీగా 30 నుంచి 50 మిల్లీమీటర్ల వర్షం కురిస్తే మరో 10, 15 రోజుల దాకా చుక్క వాన పడని ప్రాంతాలు అనేకమున్నాయి. దీనివల్ల మొత్తంమీద చూస్తే సాధారణ వర్షపాతం కురిసినట్టుగా తెలిపిన 270 మండలాల్లోనూ పంటలు ఎండుతూనే ఉన్నాయి. ఇక సాధారణంకన్నా 20 శాతానికి పైగా లోటు ఉన్న 218 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులేర్పడ్డాయి. ఈ ప్రాంతాల్లో ఎండలు కూడా పెరగడం వల్ల బోర్లు, బావుల్లో నీరు అడుగంటి వాటి కింద సాగుచేసిన పైర్లకు నీరందించలేక రైతులు సతమతమవుతున్నారు.

పొడి విరామం అంటే...

వర్షాధార భూములున్న ప్రాంతాల్లో సాగుచేసే పంటలకు వర్షాలే కీలకం. ఒక వర్షం పడిన తరవాత మరో వర్షం ఎన్నిరోజుల్లో కురిసిందనే లెక్కల ఆధారంగా ఈ ప్రాంతాల్లో పంటల దిగుబడులను అంచనా వేస్తారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది కరవును గుర్తించేందుకు కొత్త నిబంధనలు తెచ్చింది. వీటి ప్రకారం ఒక ప్రాంతంలో ఒక వర్షం కురిసిన రోజు నుంచి 20 నుంచి 28 రోజుల వరకూ సరైన వర్షం పడకపోతే 'పొడి విరామం' (డ్రైస్పెల్) ఏర్పడి పంటలు ఎండిపోయి కరవు నెలకొన్నట్లుగా గుర్తిస్తారు. జూన్‌లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలో 14వ తేదీ నాటికి పూర్తిగా ప్రవేశించి వర్షాలు అధికమయ్యాయి. ఆ తేదీ నుంచి ప్రతీ వారం రోజులకు ఒకసారి వర్షపాతం ఎలా ఉందనే లెక్కలను పరిశీలించి పొడి విరామం గుర్తిస్తారు. ఒకవారంలో సాధారణంకన్నా 50 శాతం తక్కువ వర్షం కురిసినా అక్కడ వర్షాలే లేనట్లుగానే లెక్కిస్తారు. సాధారణ స్థాయిలో వర్షం లేకపోతే పైరు సరిగా ఎదగదని, భూమిలో సరైన తేమ శాతం లేక దిగుబడులు పడిపోతాయని కేంద్రం తెలిపింది. ఈ నిబంధనల ప్రకారం గత జూన్ 15 నుంచి ఈనెల 2 వరకూ మొత్తం 12 మండలాల్లో ఏకంగా 28 రోజుల పాటు పొడి విరామం ఏర్పడింది. దీనివల్ల ఈ ప్రాంతాల్లో పంటలపై ఆశలు సన్నగిల్లాయి.

తగిన ప్రణాళికలేవి?

తొలకరి వర్షాల తరవాత కరవు, వర్షాభావం, వరదలు లేదా తుపాన్ల వంటి విపత్తులేర్పడి పంటలు దెబ్బతింటే రైతులకు తక్షణం ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయశాఖ రాయితీలు ప్రకటిస్తుంది. కానీ గతేడాది ఖరీఫ్‌లో వర్షాలు పడి ఎలాంటి విపత్తు లేకపోవడం, ఈసారి కూడా జూన్‌లో వర్షాలు ఆశాజనకంగా ఉండటంతో కరవు సన్నాహక ప్రణాళికలేమీ సిద్ధం కాలేదు. గతేడాది జులై, ఆగస్టులో వర్షాలు లేక పొడి విరామం ఏర్పడినా ఆ తరవాత సెప్టెంబరులో భారీ వర్షాలు పడి సీజన్ మొత్తంమీద సాధారణ వర్షపాతం లెక్కలే నమోదయ్యాయి. ఈసారి కూడా అలాగే ఈనెలాఖరుకల్లా వర్షాలు పెరిగే సూచనలున్నాయని వ్యవసాయశాఖ ఆశిస్తోంది.

28 రోజుల పాటు పొడి విరామం ఏర్పడిన మండలాలు

జిల్లా	మండలం	ఎప్పటి నుంచి ఎప్పటికి
రాజన్న సిరిసిల్ల	సిరిసిల్ల	జూన్ 15 నుంచి జులై 12
"	తంగళ్లపల్లె	"
మెదక్	కొల్చారం	"
"	కౌడిపల్లి	"
నల్గొండ	నిడమనూరు	"
"	పెదవూర	"
నిర్మల్	కడెం పెద్దూరు	జులై 6 నుంచి ఆగస్టు 2
పెద్దపల్లి	అంతర్గాం	"
"	రామగిరి	"
"	కమాన్‌పూర్	"
జనగాం	రఘునాథపల్లి	"
మహబూబ్‌నగర్	కృష్ణా	"

కరవు తీవ్రంగా ఉన్న కొన్ని మండలాల్లో వర్షపాతం లోటు (శాతం)

మండలం పేరు	సాధారణంకన్నా ఎంత తక్కువ
రఘునాథపల్లి	76
పెగడపల్లి	58
రెబ్బెన	57
జైనూరు	55
చెల్పూరు	52
మేడిపల్లి	50

కాలం కలిసి రాలే..

మా ఊరి పెద్దచెరువు కింద ఎంతో ఆశతో రెండున్నర ఎకరాల్లో వరి విత్తనాలను నేరుగా విత్తే పద్ధతిలో వేశాను. పైరు ఎదిగే సమయంలో వర్షాలు లేవు. చెరువును, వానలను నమ్ముకుని పూర్తిగా నష్టపోయాను. ఎండుతున్న పైరుకు నీరు ఎక్కడి నుంచి ఇవ్వాలో తెలియడం లేదు. ఈసారి వానలు పడక కాలం కలసి రాలేదు.

– మాదరి కిష్టయ్య, వరి రైతు, మంచిర్యాల జిల్లా

రేపటి నుంచి వానలు పెరగొచ్చు

తెలంగాణలో సోమవారం నుంచి క్రమంగా వర్షాలు పెరిగే సూచనలున్నాయి. ఇప్పటికిప్పుడు భారీ వర్షాలు పడకున్నా కొద్దిరోజుల్లో పెరుగుతాయి. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు సానుకూలంగా ఉన్నాయి. ఇంతకాలం ఏర్పడిన పొడి విరామం తగ్గి క్రమంగా వానలు పెరుగుతాయి.

– వై.కె.రెడ్డి, సంచాలకుడు, వాతావరణ శాఖ

సెమీ ఫైనల్లో భాజపాదే పైచేయి!

- రాబోయే శాసనసభల ఎన్నికల్లో కమలనాథులకే అవకాశాలు
- వర్గాల పోరుతో తేరుకోలేకపోతున్న కాంగ్రెస్
- కర్ణాటకలో మాత్రం ఉత్కంఠభరిత సమరం

ఈనాడు - దిల్లీ

వచ్చే సార్వత్రిక ఎన్నికలకంటే ముందు వివిధ రాష్ట్రాల్లో జరగబోయే శాసనసభ ఎన్నికల్ని అన్ని రాజకీయ పార్టీలూ సెమీ ఫైనల్ పోటీగానే తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితుల్ని చూస్తే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌పై భాజపా పైచేయి సాధించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో చాలా ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ తగిలినా 2015 చివర్లో జరిగిన బిహార్ శాసనసభ ఎన్నికల్లో మాత్రం కాస్త ఊరట లభించింది. లౌకిక మహా కూటమి పేరుతో మిత్రపక్షాల ద్వారా అక్కడ అధికారం దక్కించుకున్నా 20 నెలల్లోపే ఆ కూటమి కుప్పకూలిపోయింది. ఎన్డీఏ గూటికి జేడీ(యు) చేరిపోయింది.

రాబోయే కాలంలోనూ సవాళ్లే

గత మూడేళ్లుగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రెండేళ్లూ సవాళ్లు తప్పేలా లేవు. దేశంలో ప్రస్తుతం 18 రాష్ట్రాల్లో భాజపా గానీ, ఎన్డీఏ మిత్రపక్షాలు గానీ అధికారంలో ఉన్నాయి. కాంగ్రెస్ కేవలం 5 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోనే అధికారంలో ఉంది. రాబోయే 18 నెలల్లో ఎన్నికలకు వెళ్లబోతున్న గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో భాజపా నుంచి కాంగ్రెస్‌కి గట్టి సవాల్ ఎదురవుతోంది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో శాసనసభ ఎన్నికలు ఈ ఏడాది చివర్లోనే జరగనున్నాయి. కర్ణాటకలో వచ్చే ఏడాది ఏప్రిల్‌లో, మిగిలిన మూడు రాష్ట్రాల్లో 2018 చివర్లో ఎన్నికలు నిర్వహిస్తారు. మధ్యప్రదేశ్‌లో 29, కర్ణాటకలో 28, గుజరాత్‌లో 26, రాజస్థాన్‌లో 25, ఛత్తీస్‌గఢ్‌లో 11, హిమాచల్‌ప్రదేశ్‌లో 4 చొప్పున ఈ ఆరు రాష్ట్రాల్లో కలిపి 123 లోక్‌సభ స్థానాలున్నాయి. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో విజయం సాధించే విషయంలో భాజపా పూర్తి విశ్వాసంతో ఉంది. కేంద్రంలో మోదీ సర్కారు అమలు చేస్తున్న ప్రజానుకూల పథకాలు, కాంగ్రెస్ పార్టీలో స్థానికంగా ఉన్న విభేదాలు ఈ అంచనాకు ప్రధాన కారణం. హిమాచల్‌ప్రదేశ్‌లో వీరభద్రసింగ్ సర్కారుకు వ్యతిరేకంగా వీస్తున్న పవనాలపైనా భాజపా ఆశలు



పెట్టుకుంది. రాజస్థాన్‌లో వసుంధర రాజె సర్కారుపైనా కొంత వ్యతిరేకత ఉన్న విషయాన్ని పార్టీ వర్గాలు గుర్తించాయి. కర్ణాటకలో మాత్రం అధికార కాంగ్రెస్, విపక్ష భాజపా మధ్య ఫలితం నువ్వా-నేనా అన్నట్లుగా ఉంది.

గుజరాత్‌లో కాంగ్రెస్ చీలికలు పీలికలు

గుజరాత్‌లో కాంగ్రెస్‌కు రెండు దశాబ్దాలుగా అధికారం దూరమయింది. విపక్ష నేత శంకర్‌సింగ్ వాఘేలా కాంగ్రెస్ పార్టీని వీడడం; ఆయన వర్గీయులకు, అహ్మద్ పటేల్ విధేయులకు మధ్య వర్గపోరు ముదరడంతో కాంగ్రెస్ అవకాశాలకు మరింత గండి పడుతోంది. రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన కాంగ్రెస్ శాసనసభ్యులు ఇప్పుడు అహ్మద్ పటేల్‌ను రాజ్యసభకు పంపే విషయంలోనూ కలవరపాటు కలిగిస్తున్నారు. పటేల్ రిజర్వేషన్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్‌ను బుజ్జగించాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలూ పెద్దగా ఫలితాన్ని ఇవ్వడం లేదు.

హిమాచల్‌లో హస్తం ఆధిక్యానికి గండి

హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సిమ్లా నగరపాలక సంస్థ ఎన్నికల్లో కమలం వికసించింది. 15 ఏళ్లుగా హస్తగతమైన కార్పొరేషన్‌ను భాజపా తన ఖాతాలో వేసుకొంది. ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌కు, పీసీసీ అధ్యక్షుడు సుఖ్వీందర్ సుఖుకు మధ్య ఉన్న విభేదాలను రాష్ట్ర పార్టీ బాధ్యుడు సుశీల్‌కుమార్ శిందే పరిష్కరించలేకపోతున్నారు. అది కాకుండా ముఖ్యమంత్రిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఉచ్చు బిగిస్తుండడంతో కాంగ్రెస్ గుక్క తిప్పుకోలేకపోతోంది.

కర్ణాటకలో ఆసక్తికర పోరు

కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఏకైక పెద్ద రాష్ట్రమైన కర్ణాటకలో అధికారాన్ని దక్కించుకునేందుకు భాజపా పావులు కదుపుతోంది. మాజీ ముఖ్యమంత్రి ఎస్.ఎం.కృష్ణ ప్రస్తుతం భాజపాలో ఉన్నారు. వొక్కళిగ సామాజిక వర్గాన్ని ఆయన ప్రభావితం చేస్తారని పార్టీ అంచనా. ఎక్కువ కాలం పాటు లింగాయత్‌లు, లేకా వొక్కళిగలు రాష్ట్రాన్ని పాలిస్తున్న నేపథ్యంలో ఇతర వర్గాలవారిని ఆకట్టుకోవడంపై ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య దృష్టి సారించారు. కాంగ్రెస్‌నే జేడీ(ఎస్) ఎక్కువగా దెబ్బతీయనున్న దృష్ట్యా విజయావకాశాలు భాజపా వైపే ఉండవచ్చని పరిశీలకుల అంచనా.

ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌కు జోగి బ్రేకులు

ఛత్తీస్‌గఢ్‌లో మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి తన మాజీ పార్టీ అయిన కాంగ్రెస్‌కి వీలైనంత చావుదెబ్బ తినిపించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. జనతా కాంగ్రెస్ పేరుతో ఆయన సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. దళితుల్ని పార్టీ గూటికి తెచ్చేందుకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు పి.ఎల్.పునియా ప్రయత్నిస్తున్నా జోగి దానికి గండి కొడుతున్నారు. కాంగ్రెస్ సామాజిక అంచనాల కంటే కూడా ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌కు ఉన్న మంచిపేరే సత్ఫలితాన్ని ఇస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మధ్యప్రదేశ్‌లో సిగపట్లు

కాంగ్రెస్ సీనియర్ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, కమల్‌నాథ్, దిగ్విజయ్‌సింగ్‌ల సొంత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను సిగపట్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అధిష్ఠానం విశ్వాసాన్ని దిగ్విజయ్ కోల్పోయారు. సింధియా, కమల్‌నాథ్‌లు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యారు. 52% ఉన్న ఓబీసీ ఓటర్లపై భాజపా సీఎం శివరాజ్‌సింగ్ చవాన్‌కు ఉన్న పట్టుకు గండి కొట్టలేక కాంగ్రెస్ తంటాలు పడుతోంది. కాంగ్రెస్‌లోని వేర్వేరు వర్గాల మధ్య సమన్వయం సాధించడం పెద్ద సవాల్‌గా మారింది. ఇటీవల రాష్ట్రంలో రైతులు ఆందోళన చేసినప్పుడు కూడా ఆ అవకాశాన్ని కాంగ్రెస్ అందిపుచ్చుకోలేకపోయింది. వ్యాపం కుంభకోణంలో చవాన్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నమూ బెడిసికొట్టింది.

రాజస్థాన్‌పై కాంగ్రెస్ ఆశలు

ఆరు రాష్ట్రాల్లో రాజస్థాన్‌పై కాంగ్రెస్ ఎక్కువ ఆశలు పెట్టుకొంది. అక్కడ కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, పీసీసీ అధ్యక్షుడు సచిన్ పైలట్ భుజం భుజం కలిపారు. భాజపా సీఎం వసుంధర రాజె ఒంటెద్దు పోకడపై ఉన్న అసంతృప్తిని కాంగ్రెస్‌కి అనుకూలంగా మార్చుకునేందుకు పార్టీ వర్గాలు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాయి. భాజపాలో అసంతృప్త వర్గాలనూ కాంగ్రెస్ బుజ్జగించి, అక్కున చేర్చుకునేందుకు ప్రయత్నిస్తోంది.

మొత్తం రాష్ట్రాలు: 31 (29 + శాసనసభలున్న కేంద్ర పాలిత ప్రాంతాలు 2)

ఎన్డీఏ/భాజపా-18, కాంగ్రెస్-6, ఇతరులు-7

రాష్ట్ర శాసనసభలు లేకుండా కేంద్రం సాయంతో పాలన సాగించే కేంద్ర పాలిత ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు...

అండమాన్-నికోబార్‌దీవులు-1, చండీగఢ్-1, దాద్రానగర్-1, దమణ్‌దీవ్-1, లక్షద్వీప్-1

భాజపా, కాంగ్రెస్, ఇతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలు.. వాటిలో లోక్‌సభ స్థానాలు..

రాష్ట్రం	స్థానాలు	పార్టీ
1) హరియాణా	10	భాజపా
2) ఉత్తరాఖండ్	5	భాజపా
3) ఉత్తర్‌ప్రదేశ్	80	భాజపా
4) రాజస్థాన్	25	భాజపా
5) మధ్యప్రదేశ్	29	భాజపా
6) ఛత్తీస్‌గఢ్	11	భాజపా
7) గుజరాత్	26	భాజపా
8) ఝార్ఖండ్	14	భాజపా
9) అరుణాచల్‌ప్రదేశ్	2	భాజపా
10) అసోం	14	భాజపా
11) మహారాష్ట్ర	48	భాజపా+శివసేన
12) గోవా	2	భాజపా+ఎంజీపీ
13) జమ్ముకశ్మీర్	6	ఎన్డీఏ (భాజపా+పీడీపీ)
14) ఆంధ్రప్రదేశ్	25	ఎన్డీఏ (టీడీపీ+ భాజపా)
15) బిహార్	40	ఎన్డీఏ (జేడీయూ+భాజపా)
16) సిక్కిం	1	ఎన్డీఏ (ఎస్‌డీఎఫ్+భాజపా)
17) మణిపూర్	2	ఎన్డీఏ
18) నాగాలాండ్	1	ఎన్డీఏ (ఎన్‌పీఎఫ్+ భాజపా)
19) హిమాచల్‌ప్రదేశ్	4	(కాంగ్రెస్)
20) పంజాబ్	13	(కాంగ్రెస్)
21) కర్ణాటక	28	(కాంగ్రెస్)
22) పుదుచ్చేరి	1	(కాంగ్రెస్)
23) మిజోరం	1	(కాంగ్రెస్)
24) మేఘాలయా	2	(కాంగ్రెస్)
25) కేరళ	20	(వామపక్ష కూటమి)
26) తమిళనాడు	39	(ఏఐఏడీఎంకే)
27) తెలంగాణ	17	(తెరాస)
28) ఒడిశా	21	(బీజేడీ)
29) బెంగాల్	42	(తృణమూల్ కాంగ్రెస్)
30) దిల్లీ	7	(ఆప్)
31) త్రిపుర	2	(వామపక్ష కూటమి)



స్వాతంత్ర్య సమరయోధుడు యడవల్లి శివరామశాస్త్రి మృతి

ఈనాడు, హైదరాబాద్: స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ న్యాయవాది, హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు యడవల్లి శివరామశాస్త్రి(92) శనివారం ఉప్పల్ కళ్యాణపురిలోని హైకోర్టు కాలనీలో అనారోగ్యంతో మరణించారు. ఆయన హైదరాబాద్ విమోచనోద్యమంలో పాల్గొన్నారు. పలు సంవత్సరాలు అజ్ఞాతంలో గడిపారు. పోరాటం (స్ట్రగుల్) పేరిట పత్రికను నడిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తామ్రపత్రం పొందారు. ఆదివారం బన్సీలాల్‌పేటలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు శివరామశాస్త్రి తనయుడు లోహిత తెలిపారు.



గిన్నిస్‌కెక్కారు'..!

కారు ఆకారంలో కూర్చున్న 3250 మంది విద్యార్థులు

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడమే లక్ష్యంలో సఫల్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలోని సెయింట్ గాబ్రియల్ పాఠశాలకు చెందిన 3,250 మంది విద్యార్థులు శనివారం కారు ఆకారంలో కూర్చొని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన 10 నిమిషాలపాటు సాగింది. గతంలో ఇలాంటి ప్రదర్శనను చెన్నైలో మూడు నిమిషాలపాటు 1,660 మంది విద్యార్థులతో నిర్వహించారని సఫల్ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పారుపల్లి శారద, శ్యాంసుందర్ తెలిపారు.

కశ్మీర్‌లో విస్తరిస్తున్న అల్‌ఖైదా పడగ

దిల్లీ: లష్కరే తొయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద ముఠాలతో ఇప్పటికే కశ్మీర్ లోయ అట్టుడుకుతోంది. అలాంటిచోట కొత్తగా అల్‌ఖైదా పడగవిస్తరిస్తోంది. కరుడుగట్టిన ఉగ్రవాది అబు దుజానా, అతడి సహాయకుడు ఆరిఫ్‌ల ఎన్‌కౌంటర్ సమయంలో ఈ విషయం బోధపడింది. వీరిద్దరూ లష్కరే తొయిబానుంచి అల్‌ఖైదాలోకి ఫిరాయించినట్లు వెల్లడైంది. అల్‌ఖైదాకు చెందిన కశ్మీర్ విభాగం 'అన్సార్ ఘజావతుల్ హింద్'కు జకీర్ ముసా నాయకత్వం వహిస్తున్నాడు. ఈ ముఠాలోకి దుజానా, ఆరిఫ్‌లు చేరినట్లు వారి చివరి ఫోన్ సంభాషణలు చెబుతున్నాయి. ఈ నెల 1న పుల్వామా జిల్లాలోని హక్రిపొర గ్రామంలోని ఒక నివాసంలో పాగా వేసిన వీరిద్దరినీ సైన్యం మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో ఇద్దరూ ఆరిఫ్ సోదరుడికి ఫోన్ చేశారు. అప్పటికే తీవ్రగాయాలపాలయ్యారు. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ, అతి కష్టంమీద ఆరిఫ్ మాట్లాడాడు. తన మృతదేహంపై పాకిస్థాన్ జెండాను కప్పవద్దని కోరాడు. అల్‌ఖైదా ఉపయోగించే తవహీద్ జెండాలో తన మృతదేహాన్ని చుట్టాలన్నాడు. దుజానా మృతదేహాన్ని వెలుపలికి పంపేయవద్దని తన కుటుంబ సభ్యులను కోరాడు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్ బాల్టిస్థాన్‌లోని అతడి స్వగ్రామానికి మృతదేహాన్ని పంపకుండా, కశ్మీర్ లోయలోనే ఖననం చేయాలన్నది ఆరిఫ్ ఉద్దేశంగా కనపడుతోంది. అనంతరం ఫోన్‌ను దుజానాకు ఇచ్చాడు. అతడు పొడి గొంతుతో గుసగుసగా మాట్లాడాడు. ఈ వీరమరణం కోసం అల్లా తననుఎంచుకున్నారని చెప్పాడు. తాము ఆశ్రయం పొందిన ఇంటి యజమానులకు ఎలాంటి హాని కలిగించవద్దని ఇద్దరూ కోరారు. తమ ఉనికి గురించిన సమాచారాన్ని వారు అందించలేదని, వేరెవరో ఆ పనిచేసి ఉంటారని చెప్పారు. జకీర్ మూసా, అల్‌ఖైదా పక్షాన తాము ఉన్నట్లు ఆరిఫ్ తెలిపాడు. మరోవైపు జకీర్ ముసా విడుదల చేసిన ఒక వీడియోలో.. కశ్మీర్‌లో అల్‌ఖైదా తరఫున మొదట వీరమరణం పొందిన వ్యక్తులుగా అభివర్ణించాడు. టెలిగ్రామ్, వాట్సాప్‌గ్రూప్‌లలో ఈ మూసా అనుచరులు ఈ వీడియోలను షేర్ చేసుకున్నారు. మరోవైపు దుజానా..మూసాతో తరచూ సంభాషిస్తున్నట్లు భద్రతాదళాలు పేర్కొన్నాయి.

మన వెంకయ్య ఉపరాష్ట్రపతి!

కేంద్రస్థాయిలో ఉభయ తెలుగురాష్ట్రాలకు పెద్దదిక్కుగా ఉన్న వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, పెద్దల సభ ఛైర్మన్ కావడం తెలుగువారందరికీ తీపి కబురు. ప్రధాని మోదీ, అమిత్ షాల ద్వయం పాలక ఎన్‌డీఏ పక్షాన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా వెంకయ్య పేరును ఖరారు చేసిన క్షణమే ఆయన విజయం ఖాయమైపోయిందనడంలో సందేహం లేదు. వరసగా రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి నిభాయించిన సర్వేపల్లి వారి తరహాలో ప్రస్తుత రాజ్యసభ ఛైర్మన్ హమీద్ అన్సారీ రెండో దఫా పదవీకాలం ఈ నెల 10వ తేదీతో ముగిసిపోనుంది. ఆ మేరకు ఆగస్టు అయిదు ఎన్నికల ముహూర్తాన్ని నిర్వాచన్ సదన్ నిర్ధారించిన వెంటనే- జాతిపిత మనవడు, పశ్చిమ్ బంగ మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీని విపక్ష ఉమ్మడి అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. పార్లమెంటు ఉభయసభల సభ్యులే ఓటర్లుగా ఉండే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార కూటమి అభ్యర్థి గెలుపు నల్లేరు మీద బండి నడకేనని తెలిసినా సైద్ధాంతిక పోరు పేరిట విఫల రాజకీయ ప్రహసనానికి విపక్షం తెరతీసింది. కడకు, చెల్లుబాటు అయిన 760 ఓట్లలో- అంచనాలకు మించి మూడింట రెండొంతులకు పైగా వెంకయ్య ఖాతాలో జమపడ్డాయి. ఈ బంపర్ మెజారిటీలో పార్టీ భేదాలకు అతీతంగా పడ్డ ఓట్లే కాదు, అజాత శత్రువుగా వెంకయ్య సంపాదించుకొన్న పేరుప్రతిష్ఠలూ ప్రస్ఫుటమవుతున్నాయి! వచ్చే సార్వత్రిక ఎన్నికల తరవాత రాజకీయాల నుంచి పూర్తిగా నిష్క్రమించి సామాజిక సేవలో నిమగ్నం కావాలనుకొన్న వెంకయ్య ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా కొలువు తీరుతున్నారు. దశాబ్దాల ప్రజాజీవనంలో ఒడుదొడుకులకు ఎదురొడ్డి, రాజ్యసభలో సుదీర్ఘానుభవం సాధించిన వెంకయ్యనాయుడు- రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిలో విశేషంగా రాణించగలరనడంలో భిన్నాభిప్రాయానికి తావే లేదు. సంస్కరణాభిలాషిగా వెంకయ్య పెద్దల సభ పనిపోకడల్లో మేలిమి మార్పులకు పాదుచెయ్యాలని సకల జనులూ అభిలషిస్తున్నారు!

అనవసర భేషజాలకు, వృథా రాద్ధాంతాల జోలికి పోని మృదు స్వభావంతో నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్న వెంకయ్య నాయుడి సుదీర్ఘ ప్రస్థానాన్ని ఎన్నో పదవులు, బాధ్యతలు తేజోమయం చేశాయి. సైద్ధాంతిక నిబద్ధత, విశిష్ట క్రమశిక్షణతో తనకు తాను ఒరవడి దిద్దుకున్న తెలుగుబిడ్డను అవన్నీ కోరి వరించినవే. చిన్న కార్యకర్తగా వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చి తల్లిగా భావించిన పార్టీలో కీలక పదవులన్నింటా సేవలందించి తనదైన ముద్ర వేయడంలో వెంకయ్య దీక్షాదక్షతలు రాజకీయ ప్రత్యర్థులు సైతం వంక పెట్టలేనివి. 'ఇన్ని ఎన్నికల్లో పోటీ చేసిన రాజకీయాల్లోకి ఇంట్లో నుంచి రూపాయి తీసుకురాలేదు... ఇంటికి ఒక రూపాయి తీసుకెళ్లలేదు' అన్న వెంకయ్యనాయుడి ఒక్కమాట చాలు, సమకాలీన రాజకీయాల్లో ఏ మాలిన్యం అంటని కమలంలా ఆయన వికసించారనడానికి! పార్లమెంటు ఎగువసభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి రాజ్యసభాపతిగా గెలవడమిదే తొలిసారి. నాలుగు పర్యాయాలు పెద్దల సభలో అడుగుపెట్టి గట్టిగా తన గళం వినిపించిన వెంకయ్య నేడు ఛైర్మన్ పదవికి ఎన్నిక కావడంతో కొత్తచరిత్ర లిఖించినట్లయింది. వ్యక్తుల నడతను బట్టి రాజ్యాంగ వ్యవస్థల రాణింపు ఉంటుందంటూ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థవంతం. మంచివారు, మర్యాదస్తులుగా పేరెన్నికగన్న శంకర్ దయాళ్ శర్మ రాజ్యసభ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు మాన్యసభ్యుల వీరావేశాలను అదుపు చెయ్యలేక కన్నీటి పర్యంతం కావడం- ప్రమాణాల పతనానికి ప్రబల దృష్టాంతం. ఉపరాష్ట్రపతిగా నారాయణన్ చొరవచూపి పెద్దల సభలో నైతిక విలువల (ఎథిక్స్) కమిటీని ఏర్పాటు చేయించినా, పార్లమెంటరీ సత్ ప్రమాణాలు కాగితాల్లోనే కొడిగడుతున్నాయన్నది బాధాకర వాస్తవం. ఈ అవ్యవస్థను చక్కదిద్దేందుకు వెంకయ్య నాయుడు పూనిక వహించాలి!

అంకితభావం (డెడికేషన్), క్రమశిక్షణ (డిసిప్లిన్), సంకల్పం (డిటర్మినేషన్), చురుకుదనం (డైనమిజం)- ఈ నాలుగు 'డి'ల దన్నుతో దూసుకుపోవాలంటూ భాజపా అధ్యక్షుడిగా తొలి ప్రసంగంలో పార్టీ స్కంధావారాలకు వెంకయ్య సూచించి పదిహేనేళ్లయింది. సరిగ్గా ఆ వ్యక్తిత్వ లక్షణాలతోనే ఉపరాష్ట్రపతి పదవి చేపడుతున్న వెంకయ్యనాయుడు- పెద్దల సభను సరైన గాడిలో పెట్టే సమగ్ర సంస్కరణలకు చొరవచూపాలి. పార్లమెంటు ఉభయ సభల్లో అవిరామంగా సాగుతున్న కాలదహనానికి కడుపురగిలి 'మహాత్ముడి విగ్రహం చెంత నిబంధనల పుస్తకాన్ని తగలబెట్టండి' అంటూ లోక్‌సభాపతిగా సోమ్‌నాథ్ ఛటర్జీ 2008 మార్చిలో ఆక్రోశించారు. దిగువసభ హడావుడిగానో, యథాలాపంగానో ఆమోదించే బిల్లుల్ని సాకల్యంగా తర్కించి ప్రజాహితానికి పట్టంకట్టే సమున్నత ఆదర్శానికి గొడుగు పట్టాల్సిన ఎగువ సభలోనూ వీరావేశాలు శ్రుతిమించుతున్నాయి. 'పార్లమెంటు సర్వసత్తాక వ్యవస్థ అయినందువల్ల స్వయం నిర్దేశిత క్రమశిక్షణ, సంయమనంతో తనకు తాను మార్గదర్శనం చేసుకొని, తప్పులు దిద్దుకొని, అవసరమైతే తనను తానే శిక్షించుకోవా'లని రాజ్యసభ ఛైర్మన్‌గా నారాయణన్ హితవు పలికారు. నారాయణన్ ప్రోద్బలంతో చవాన్ సారథ్యంలో ఏర్పాటైన రాజ్యసభా కమిటీ 1998లోనే ఎంపీలకు నియమావళి క్రోడీకరించినా- ఏటికేడు క్షీణ విలువల్ని అది ఏమాత్రం నిలువరించలేకపోతోంది. పెద్దల సభను ప్రజాస్వామ్య నీతిబద్ధతకు కట్టుబడేలా ఒద్దికగా తీర్చిదిద్దడంలో వెంకయ్యనాయుడు కృషి సాగించాలి. రుజాగ్రస్త వ్యవస్థల్ని గాడినపెట్టే సంస్కరణల అజెండాకు అఖిల పక్షాల మద్దతు కూడగట్టి ముందడుగేయాలి. విజయోస్తు!


నాగసాకిలో అణుప్రళయం


హిరోషిమా విధ్వంసం


చెర్నొబిల్ అణువిద్యుత్ కేంద్రంలో ప్రమాదం


ఫుకుషిమా కేంద్రంలో పేలుడు దృశ్యం

అణుభూతం కోరలు పీకేదెలా?


డాక్టర్ ఎస్.అనంత్

ఆగస్టు 6, 9 తేదీలు మానవాళి చరిత్రలోనే అత్యంత విషాదకరమైనవి. రెండో ప్రపంచ యుద్ధసమయంలో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల మీద అమెరికా అణుబాంబులు వేసిన దుర్దినాలవి. స్వయం వినాశనం దిశగా మానవాళి సాగిపోతోందని చాటిచెప్పిన రోజులవి. మిన్నువిరిగి మీదపడిన ఆ ప్రళయకాలం- నేటికీ వెన్నాడుతున్న దుస్స్వప్నం! అప్పట్లో అణుబాంబులు సృష్టించిన విధ్వంసం అంతాఇంతా కాదు. ఇప్పటికీ ఆ ప్రమాదం పొంచే ఉందనడంలో సందేహం లేదు. రెండో ప్రపంచ యుద్ధకాలంనాటి ఆ విషాదం నుంచి మానవాళి నేటికీ గుణపాఠం నేర్చుకోలేదు. అణుయుద్ధమే సంభవిస్తే పరిణామాలు, పర్యవసానాలు ఎంత భయానకంగా ఉంటాయో ప్రపంచం అర్థం చేసుకోలేకపోతోంది. దేశభక్తి పేరిటో, గర్వోన్నతిని చాటుకొనే ఉద్దేశంతోనో అనేక దేశాలు ఎడాపెడా అణ్వస్త్రాలను సమకూర్చుకొంటూనే ఉన్నాయి. మానవాళి తన స్థితిగతులను మెరుగుపరచుకొనేందుకే విజ్ఞానాన్ని, సాధనసంపత్తులను, సామర్థ్యాలను ఉపయోగించుకొంటుందని భావిస్తాం, ఆశిస్తాం. కానీ, అది అందుకు విరుద్ధమైన దారిలో వెళుతుండటం దురదృష్టకరం. రెండో ప్రపంచయుద్ధం తీరుతెన్నులతోనే ఆ ధోరణి ప్రస్ఫుటమైంది. జపాన్ నగరాలైన హిరోషిమా (1945 ఆగస్టు 6), నాగసాకి (1945 ఆగస్టు 9)లపై అణుబాంబు ప్రయోగాలతో ఆ యుద్ధం ముగిసింది. ఆ బాంబులు సృష్టించిన విలయానికి సంబంధించి కచ్చితమైన గణాంక వివరాలు లేకపోయినా, వాటి కారణంగా రెండు నగరాల్లో 1.29 లక్షల నుంచి 2.5 లక్షల మంది వరకు మరణించి ఉంటారని అంచనా. 12 చదరపు కిలోమీటర్ల మేరకు భూభాగం పూర్తిగా ధ్వంసమైంది. హిరోషిమా అగ్నికి ఆహుతైంది. బాంబు పేలిన మూడు గంటల తరవాతా ఉష్ణానికి, మంటలకు వందల మంది సజీవ దహనమవుతూనే ఉన్నారు. పుట్టగొడుగు తరహాలో దాదాపు 50 వేల అడుగుల మేరకు పైకిలేచిన నిప్పుల తుపాను- రానున్న ముప్పు గురించి మానవాళిని నిరంతరం హెచ్చరిస్తూనే ఉంది. ఆనాటి బాంబుదాడిలో బతికి బయటపడినవారు, అణుధార్మికత కారణంగా క్యాన్సర్ పాలబడి తనువు చాలించారు. నేటికీ ఆ దుష్ప్రభావాలు భయపెడుతూనే ఉన్నాయి. ఆ భయంతోనైనా మానవాళి తనదారి మార్చుకొని, శాంతిపథంలో సాగకపోతుందా అనే ఆశాభావంతోనే ఏటా ఆగస్టు ఆరున ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అణ్వస్త్ర వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నారు.

ప్రపంచమంతటా దుష్ప్రభావం

అలాంటి అణుబాంబులు 100 వరకు పేలితే- పర్యావరణ వ్యవస్థ ధ్వంసమవుతుంది. సూర్యరశ్మి భూమిని తాకదు. దాంతో భూమిమీది జీవజాతుల్లో అత్యధికం నశించిపోతాయి. విశిష్ట లక్షణాలతో వేల ఏళ్లుగా జీవిస్తున్న 20 జీవజాతులు మాత్రమే మనుగడ సాగించగలుగుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. బొద్దింకలు, చీమలు, నీటి ఎలుగుబంట్లు, ఇ-కొలి బ్యాక్టీరియా, తేళ్లు, అమీబా, కొన్ని రకాల ఎలుకలు వాటిలో ఉన్నాయి. వాటికి ఉండే ప్రత్యేక లక్షణాలేవీ మనిషిలోలేవు. మనిషికన్నా 10 నుంచి 1000 రెట్లు అధిక అణుధార్మికతను అవి తట్టుకోగలవు. అణ్వస్త్రాలు ఎంత ప్రమాదకరమైనవో తెలిసికూడా మానవాళి వేలంవెర్రిగా వాటి వెంట పరుగెత్తడం, వాటిని భారీయెత్తున సమకూర్చుకోవడం దారుణం. ప్రపంచంలో ప్రస్తుతం పోగుపడిన అణ్వాయుధాలు వెలువరించే అణుధార్మికత, జపాన్ నగరాలమీద అమెరికా ప్రయోగించిన అణుబాంబులకన్నా 1000 నుంచి 10,000 రెట్లు ఎక్కువగా ఉంటుంది. పైగా, 1940ల నాటితో పోలిస్తే ఇప్పుడున్న నగరాల్లో జనసాంద్రత చాలా ఎక్కువ. ఒకసారి అణుయుద్ధమంటూ మొదలైతే ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నీ భస్మీపటలమైపోతాయి. అన్ని దేశాలమీద ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర దుష్ప్రభావం పడుతుంది.

ప్రపంచం మొత్తమ్మీద ప్రస్తుతం దాదాపు 15 వేల అణుబాంబులు ఉన్నాయి. వాటిలో 93 శాతం అమెరికా, రష్యాల వద్దే పోగుపడి ఉన్నాయి. అవి పరస్పరం ఎక్కుపెట్టుకొన్న అణ్వస్త్రాలు 2000కు పైగానే ఉన్నాయి. రకరకాల ఆ అణ్వస్త్రాలు భూమండలాన్ని అనేకమార్లు సర్వనాశనం చేయగలిగేటంత విధ్వంసక శక్తి కలిగి ఉన్నాయి. ఈ దారుణ మారణాస్త్రాల మూల్యాన్ని శాస్త్రజ్ఞుల సంఘం అంచనా కట్టింది. ఒక్కో అణ్వస్త్రాన్ని తయారుచేసి, ప్రయోగానికి సిద్ధపరచడానికి అమెరికా 8.5 కోట్ల డాలర్ల (రూ.535 కోట్లు) నుంచి 10కోట్ల డాలర్ల


అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్

ఉమ్మడి కార్యాచరణతోనే సత్ఫలితం

(రూ.635 కోట్లు) దాకా వ్యయం చేస్తోందని అది పేర్కొంది. అణు జలాంతర్గాముల విషయానికి వస్తే ఈ వ్యయం మరింత ఎక్కువగా ఉంది. ఒక్కోటి ఎనిమిది వందల కోట్ల డాలర్లు (దాదాపు రూ.50,000 కోట్లు) వ్యయమయ్యే అణు జలాంతర్గాములను నిర్మించనున్నట్లు అమెరికా ఇటీవల ప్రకటించింది.

పెద్దయెత్తున అణుయుద్ధమే సంభవిస్తే, అందులో గెలిచేవారంటూ ఎవరూ ఉండరు. యుద్ధంలో ఏ దేశాలు పాల్గొంటున్నాయి, ఏవి దూరంగా ఉన్నాయన్న దానితో సంబంధం లేకుండా దాదాపు ప్రతి దేశం మీదా తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. ఆ దుష్ప్రభావం తక్షణం పడుతుందా, కొంతకాలం తరవాతనా అన్నదే ప్రశ్న. యుద్ధంలో నేరుగా పాల్గొనే దేశాల్లో వెంటనే మారణహోమం తప్పదు. అణుధార్మికత దరిమిలా విజృంభించే వ్యాధుల కారణంగా ఇతర దేశాలనూ క్రమంగా మృత్యువు కబళిస్తుంది. అణు పదార్థాలు సృష్టించే విధ్వంసం ఏ స్థాయిలో ఉంటుందో తెలుసుకోవడానికి ప్రపంచం ముందు ఇప్పటికే కొన్ని

నేడు అణ్వస్త్ర వ్యతిరేక దినం

ప్రమాద ఘంటిక

యుద్ధంలో అణ్వాస్త్రాలు ప్రయోగించినప్పుడు, వాటి ప్రభావం శత్రు దేశానికే పరిమితం కాదు. అణు బాంబు పేలుడు కారణంగా ఏర్పడే కాలుష్యం, అణు ధార్మికత కొన్ని వందలు, వేల కిలోమీటర్ల దూరం దాకా వ్యాపిస్తుంది. శత్రు దేశంపైనే కాదు, స్వదేశీ జనాభా మీదా దాని దుష్ప్రభావం పడుతుంది. దాన్ని నిరోధించడం ఏ ప్రభుత్వం వల్లా కాదు. 1986లో ఉక్రెయిన్‌లోని చెర్నొబిల్ అణువిద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదమే ఇందుకు నిదర్శనం. ఆ ప్రమాదం వల్ల ఏర్పడిన అణు ధార్మికత కారణంగా దాదాపు అయిదు లక్షలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. దుష్ప్రభావ ప్రాంతాన్ని 30 చదరపు కిలోమీటర్ల నుంచి క్రమేపీ 4,300 చదరపు కిలోమీటర్ల దాకా విస్తరించాల్సి వచ్చింది. మనదేశంలో ఇప్పటికే జనసాంద్రత చాలా ఎక్కువ. అలాంటి దుర్ఘటనే జరిగితే భారీయెత్తున ప్రజానీకాన్ని తరలించడానికి సైతం చోటు ఉండదు.

ఉదాహరణలు ఉన్నాయి. హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడులతో పాటు దాదాపు అర డజను అణు విద్యుత్ కేంద్రాల్లో సంభవించిన ఘోర దుర్ఘటనలు అణువులో దాగిన విధ్వంసక శక్తిని కళ్లకు కట్టాయి. ఆ ప్రమాదాలు జరిగిన ప్రతిచోటా భారీస్థాయిలో విధ్వంసం చోటు చేసుకొంది. పెద్దయెత్తున ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగాయి. అన్నిచోట్లా ఎన్నో సమస్యలు తలెత్తాయి. తీవ్ర భయోత్పాతం కలిగించాయి. పరిస్థితిని అదుపులోకి తేవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఎంతో డబ్బు వ్యయం చేయాల్సి వచ్చింది. వ్యయప్రయాసలను, ప్రయోజనాలను బేరీజు వేసినప్పుడు అణుశక్తికి ఆస్కారంలేని ప్రపంచమే అత్యంత ప్రశాంతంగా ఉండగలదని తేటతెల్లమవుతుంది.

అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించడం జీవకోటికి ఎంత ప్రాణాంతకమో, యుద్ధంలో ఉపయోగించకపోయినా వాటిని కలిగి ఉండటం, కాపాడుకోవలసి రావడం అంత అపాయకరం. అవి తెల్ల ఏనుగుల్లాంటివి. వాటి తయారీ, నిర్వహణ, పరిరక్షణకు అయ్యే వ్యయం భారీగా ఉంటుంది. అణ్వస్త్రాలు దురాక్రమణల నిరోధకాలుగా పనికొస్తాయన్న వాదనలోనూ పసలేదు. ఉద్రిక్తత పెరిగి, ఘర్షణ గరిష్ఠస్థాయికి చేరినప్పుడు ఏదైనా జరగవచ్చు. గడచిన 300 ఏళ్లలో జరిగిన యుద్ధాల తీరుతెన్నుల్ని గమనిస్తే పరిస్థితి అర్థమవుతుంది. మెరుపు దాడుల్లో శత్రువును చావుదెబ్బతీయాలని, తద్వారా స్వదేశంలో ప్రజామద్దతు పెంపొందించుకోవాలన్న ఉద్దేశంతో చేసిన యుద్ధాలే వాటిలో అత్యధికం. పరిస్థితులు ఇలా ఉన్నప్పుడు ఏ నాయకుడైనా బాధ్యతాయుతంగా వ్యవహరించగలడని, తీవ్రస్థాయి యుద్ధంలో అణ్వస్త్రాలు అసలే వాడకుండా సంయమనం పాటించగలడని ఎలా ఆశించగలం? ఏ నాయకుడైనా యుద్ధంలో గెలవాలనే కోరుకుంటాడు. యుద్ధంలో ఓడిపోయే పరిస్థితి వచ్చినప్పుడు, శత్రుదేశం మీద అణ్వస్త్రాలు ప్రయోగించకుండా ఏ నాయకుడినైనా ఎవరైనా ఎలా నిరోధించగలరు? పైగా, అణ్వస్త్రాలను దురాక్రమణ నిరోధకాలుగా కాకుండా, నాయకులు రాజకీయ మనుగడకు సాధనాలుగా ఉపయోగించుకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉత్తర కొరియా ఇందుకు తిరుగులేని తార్కాణం. యుద్ధం ఎప్పుడూ విధ్వంసకరమే. దాన్ని నిలువరించడానికి ఒక్కోసారి దౌత్యపరంగా జరిపే ప్రయత్నాలేవీ ఫలించకపోవచ్చు. అలాంటప్పుడు అణ్వస్త్రాల కారణంగా పరిస్థితి మరింతగా విషమిస్తుంది. అణ్వస్త్రపోటీ అన్నదే లేకపోతే ఐక్యరాజ్య సమితి ఛత్రచ్ఛాయలోని దేశాలన్నీ సంప్రదాయ ఆయుధాలకే పరిమితమయ్యేవి. ఆ అవకాశం చేజారింది. స్థితిగతులు దిగజారాయి. పెద్దస్థాయిలో అణ్వస్త్రాలు సమకూర్చుకొన్న ఉత్తర కొరియా నానాటికీ రెచ్చిపోతోంది. ఆ దేశం మీద ఎలాంటి చర్య తీసుకొన్నా పర్యవసానాలు దారుణంగా ఉంటాయి. అమెరికా పైనేకాదు- దాని మిత్రదేశాలైన జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, న్యూజిలాండ్ వంటి దేశాలపైనా ప్రతీకార దాడులకు ఉత్తరకొరియా పూనుకోవచ్చు.

నిరోధం దిశగా ముందడుగు

ఈ పరిస్థితుల దృష్ట్యా అణ్వస్త్రాలు, అణుశక్తి, అణుసంబంధ కార్యకలాపాల దిశగా ప్రపంచాన్ని నెట్టవద్దని ప్రజలు తమ ప్రభుత్వాలమీద తీవ్ర ఒత్తిడి తీసుకురావాలి. కొంత ఆలస్యంగానైనా అలాంటి ప్రయత్నాలు జరుగుతున్నమాట నిజమే. కానీ, వాటికి గట్టి అవరోధాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, గత నెలారంభంలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమైన 122 దేశాలు అణ్వస్త్ర నిరోధక ఒప్పందం కుదుర్చుకోవడం చెప్పుకోదగిన పరిణామం. ఈ ఏడాది మార్చిలో ప్రారంభమైన చర్చలు ఒప్పందం రూపంలో సఫలమయ్యాయి. ఇరాన్ సహా పలు దేశాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఒప్పందం ముసాయిదా రూపకల్పనకు 129 దేశాలు సహాయపడ్డాయి. నెదర్లాండ్స్ వ్యతిరేకించగా, సింగపూర్ గైర్హాజరైంది. ఒప్పందంపై సంతకాల కార్యక్రమం వచ్చే నెలలో మొదలవుతుంది. 50 దేశాలు సంతకాలు చేస్తే, అది అమలులోకి వస్తుంది. యుద్ధాలు, దురాక్రమణలు, సైనిక నియంతృత్వాల కారణంగా దారుణంగా దెబ్బతిన్న ఆస్ట్రియా, బ్రెజిల్, ఇండొనేసియా, మెక్సికో, నైజీరియా, దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్ వంటి దేశాలు ఒప్పందాన్ని గట్టిగా సమర్థించాయి. ఇప్పటికే అణ్వస్త్రాలు కలిగి ఉన్న తొమ్మిది దేశాలు దూరంగా ఉండిపోయాయి. అవి- భారత్‌తో పాటు అమెరికా, రష్యా, చైనా, యూకే, ఫ్రాన్స్, పాకిస్థాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్. ఇరాన్ ఇదివరకు అణుబాంబు తయారీకి ప్రయత్నించినప్పటికీ, 2015 తరవాత విరమించుకొంది. ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు అణ్వస్త్రాల జోలికి వెళ్లరాదు. అందుకు బదులుగా, అణ్వాయుధవ్యాప్తి నిరోధానికి అణ్వస్త్ర దేశాలు కట్టుబడాలి. శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని ఉత్పత్తి చేసుకొనేందుకు వీలుగా అణ్వస్త్ర రహిత దేశాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయాలి. ఇలాంటి ఒప్పందాలు, అంగీకారాలు ఎంత సజావుగా అమలవుతాయి, ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్నది పక్కన పెడితే, ఇందులో కొన్ని గణనీయ అంశాలు లేకపోలేదు. దాని ప్రకారం అణ్వస్త్ర దేశాలు వాటిని ఉపయోగించుకొనకుండా పక్కన పెట్టేయాలి. సాధ్యమైనంత త్వరగా వాటిని నాశనం చేయాలి. ఏదైనా ఒక దేశం ఇతర దేశాల అణ్వస్త్రాలను దాచిపెట్టి రక్షణ కల్పిస్తుంటే, వెంటనే వాటిని తొలగించాలి. అణ్వస్త్రాల ప్రయోగ పరీక్షలు నిర్వహించిన దేశాలు పర్యావరణ పరిరక్షణ, బాధితుల పునరావాసానికి తోడ్పడాలి. ఈ ఒప్పందం సరైన దిశగా పడిన ముందడుగు. అణ్వస్త్రాల పీడ వదిలించుకోవాలంటే ప్రభుత్వాలు, వివిధ సంస్థలు, పౌరులు సహా సంబంధితులంతా కలిసికట్టుగా ముందుకు సాగాల్సి ఉంటుంది. అప్పుడే ప్రశాంతమైన ప్రపంచాన్ని ఆవిష్కరించి, భావితరాలకు భరోసా, భద్రతా కల్పించగలం!

కాంగ్రెస్ కుటిల నీతి


వీరేంద్ర కపూర్

మోహన్‌లాల్ సుఖాడియా గురించి ఈ తరంలో చాలా మందికి తెలియకపోవచ్చు. ఈ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు 1954 నుంచి 17 ఏళ్లపాటు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1969లో ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీని చీల్చినప్పుడు సుఖాడియా ఆమె ప్రత్యర్థులైన సిండికేట్ నాయకులతో చేతులు కలపాలనుకున్నారు. అప్పుడు ఇందిర అనుయాయులు 'బ్లాక్‌మెయిల్' ఎత్తుగడలకు పాల్పడి సుఖాడియాను దెబ్బతీశారు. రామ్‌నాథ్ కావ్ నాయకత్వంలోని గూఢచారి సంస్థ రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్ (రా) ఇందిరాగాంధీకి అండదండలు అందించేది. అంతకన్నా అధికార దుర్వినియోగం మరొకటి లేదు. ఇందిర ముఖ్య కార్యదర్శి పీఎన్ హక్సర్ సద్రీ బంగారం కేసును లేవనెత్తి సుఖాడియాను ఇబ్బందులకు గురిచేశారు. 1965లో మేవాడ్ ప్రాంతంలోని ఒక భవంతిలో 240 కిలోల బంగారు నిధి బయటపడింది. నేలలో పాతిపెట్టిన ఆ నిధిలో పెద్దభాగం సుఖాడియాకు చెందినదేనని అప్పట్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనిమీద కోర్టులో కేసు కూడా నడుస్తూ ఉండేది. ఇందిర అనుయాయులు ఈ వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని సుఖాడియాను బెదిరించి దారికి తెచ్చుకున్నారు.

వేధింపు అస్త్రాలు

ఇలాంటి సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించే ఇందిర కాంగ్రెస్ 'సిండికేట్'పై విజయం సాధించారు. ఆ తరవాతా ఇందిర సర్కారు రాజకీయ ప్రయోజనాలకోసం గూఢచారి సంస్థలను, ఆదాయ పన్ను శాఖను దుర్వినియోగం చేయడంపై హక్సర్ ఆవేదన వ్యక్తం చేస్తుండేవారని అంటారు. సుఖాడియాపై ప్రయోగించిన అస్త్రాలను తనమీదా సంధిస్తారని హక్సర్ ఊహించలేదు. దిల్లీలోని కనాట్‌ప్లేస్‌లో హక్సర్ కుటుంబానికి పండిట్ బ్రదర్స్ అనే వస్త్రదుకాణం ఉండేది. ఈ దుకాణం మీద సంజయ్ గాంధీ ఆదేశాల మేరకు అధికారులు దాడి చేశారు. మేధావి అయిన హక్సర్ మీద సంజయ్‌గాంధీ అయిష్టత పెంచుకోవడమే దీనికి కారణం.

ఈ విధంగా నైతిక విలువలు, ఔచిత్యాలను మంటగలిపి రాజకీయాలను కలుషితం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు పరిస్థితి ఎదురుతిరిగింది. తాను నేర్పిన విద్యలను ఎదుటివారు తనపైనే ప్రయోగిస్తుంటే గగ్గోలు పెట్టే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ఆ పార్టీ గతంలో ఇతర పార్టీలపై ప్రయోగించిన చేదు గుళికలను ప్రస్తుతం బెంగళూరు, గాంధీనగర్‌లలో తానే మింగాల్సి వస్తోంది. ఆగస్టు ఎనిమిదిన గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగే ఎన్నికకు, ఇప్పుడు బెంగళూరులో ఒక కాంగ్రెస్ మంత్రిపై జరుగుతున్న ఆదాయపన్ను శాఖ దాడులకు సంబంధం ఉందనేది జగమెరిగిన సత్యం.


సోనియా గాంధీతో అహ్మద్ పటేల్ (పాత చిత్రం)

ఎదురు తన్నిన వ్యూహం...

కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అయిన అహ్మద్ పటేల్ గుజరాత్ నుంచి మళ్ళీ రాజ్యసభకు ఎన్నిక కాకుండా చూడటానికే ఇదంతా జరుగుతోంది. అహ్మద్‌కు అనేక రాజకీయ పార్టీల్లో మిత్రులున్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడానికి అన్ని వనరులున్న ఒక కార్పొరేట్ దిగ్గజం అండదండలూ ఉన్నాయి. యూపీఏ జమానాలో పదేళ్లపాటు నరేంద్ర మోదీ-అమిత్‌షా ద్వయాన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు పదేపదే వేధించడం వెనక అహ్మద్ హస్తం ఉంది. అమిత్‌షా కొంతకాలం జైలులో ఉండాల్సి వచ్చింది. ఆయన్ను గుజరాత్ నుంచి కొంత కాలంపాటు బహిష్కరించారు కూడా. యూపీఏ కానీ, ఎన్డీయే కానీ పౌరులను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయకూడదనడంలో మరోమాట లేదు. అయితే ఇప్పుడు జరుగుతున్న ఘటనలు యూపీఏ హయాములో జరిగినదానికి పర్యవసానమే. మోదీ-అమిత్‌షా ద్వయం అన్ని వేధింపులను భరించి నేడు ఎదురుదెబ్బ తీస్తున్నారు. ఇంతజరిగినా అహ్మద్ పటేల్ ఎలాగోలా గెలిచారంటే, కష్టాల్లో ఉన్న కాంగ్రెస్‌కు పెద్ద ఊరట లభించడమే కాదు- ఆ పార్టీలో ఆయన పేరు మార్మోగిపోతుంది.

మరోమాట...

ఈసారి గోరఖ్‌పూర్ లేదా ఫూల్‌పూర్ నుంచి లోక్‌సభకు ఎన్నిక కావాలని బహుజన్ సమాజ్ పార్టీ అధినేత మాయావతి యోచిస్తున్నారు. ఇంతకుముందు ఈ రెండు స్థానాల నుంచి ఎన్నికైన ఇద్దరూ తమ ఎంపీ పదవులకు రాజీనామా చేసి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులను అధిష్ఠించడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. ఉత్తర్ ప్రదేశ్ విధాన సభ ఎన్నికల్లో బీఎస్పీ ఓడిపోవడంతో మాయావతి తన రాజ్యసభ సీటుకు రాజీనామా చేశారు. ఇక దొడ్డిదోవలో కాకుండా సింహద్వారం గుండానే పార్లమెంటులోకి ప్రవేశించి తన ప్రతిష్ఠను ఎంతో కొంత పునరుద్ధరించుకోవాలని ఆమె యోచిస్తున్నారు. రాబోయే ఉపఎన్నిక ఆమెకు నల్లేరుమీద నడక కాబోదు, నితీశ్ కుమార్ ఎన్డీయేలో చేరడం వల్ల ఆ కూటమికి నవోత్సాహం చేకూరగా ప్రతిపక్షాలు నీరసపడిపోయాయి. కాబట్టి మాయావతి రేపు ఎదురుగాలులు తట్టుకోకతప్పదు.

సృష్టిలో తీయనిది...

జీవన సౌందర్యాన్ని ఆవిష్కరించే అనుబంధాల్లో స్నేహం ప్రధానమైంది. బొమ్మను చేసి ఊపిరి పోసిన భగవంతుడు, ఆ తరవాత ఏ ఆధారమూ లేకుండా అంధకారంలో వదిలేయలేదు. ప్రేమించేవారితో పాటు ప్రతిదీ అందజేసే ప్రకృతిని, పంచభూతాల్ని అమర్చి పెట్టాడు. మనిషి ఆనందంగా జీవించేందుకు ఎన్నో బంధాలు, అనురాగాలు! వాటిని అతడు అందంగా, అనుకూలంగా మలచుకోవడమే తరువాయి. అన్ని బంధాల్లోనూ స్వేచ్ఛాయుతమని మనిషి భావించేది- స్నేహం ఒక్కటే!

జీవితంలో మనం సమకూర్చుకునే, అమర్చుకునే బంధాలన్నీ అవసరార్థమైనవే! అవన్నీ కావాలని కోరి వేసుకునే ముళ్లు. స్నేహం మాత్రమే యథాలాపంగా, అత్యంత సహజంగా కలుగుతుంది. అనుకోకుండా పూల పరిమళంలా ఆ స్నేహితుల్ని చుట్టుముడుతుంది. ఆ స్నేహమే పూరి గుడిసెలో చింకిచాప మీద జీవించే అర్భకుణ్ని నవరత్న ఖచిత సింహాసనంపై కూర్చోబెడుతుంది. మంచి స్నేహితుడి సమాగమం, అత్యంత సహజసిద్ధంగా తోటి మనసును ఆ స్థాయికి తీసుకువెళుతుంది. అసలైన స్నేహితుడుంటే చాలు, జీవితం నల్లేరుమీద నడకలా సులువుగా సాగిపోతుంది.

'నాకేం... అతడున్నాడు' అనే భరోసా కష్టంలో, సుఖంలో ధైర్యమిస్తుంది. వెన్ను తడుతుంది. కష్టాన్ని పంచుకుని, దాని తీవ్రతను తగ్గించగలవాడు స్నేహితుడు. సుఖాన్ని పంచుకుని, దాని పరిమాణాన్ని పెంచగలవాడు స్నేహితుడు. సందర్భాన్ని బట్టి కుటుంబసభ్యులు, బంధువులు- ఎవరైనా వదిలి వెళ్లవచ్చు. ఆస్తులు, అంతస్తులు... ఏవైనా వీడిపోవచ్చు. ఏ పరిస్థితిలోనైనా వదిలివెళ్లనివాడు స్నేహితుడు మాత్రమే!

ఆడంబరాలకు, మెరమెచ్చులకు, భేషజాలకు తావు లేనిది స్నేహం. అది ఉన్నది ఉన్నట్లు అంగీకరిస్తుంది. స్వీకరిస్తుంది. వియ్యానికైనా, కయ్యానికైనా సమ ఉజ్జీ కావాలన్నారు గాని; నెయ్యానికి అనలేదు. ఎవరు ఎవరితోనైనా స్నేహం చేయవచ్చు. అంతరాలు లేకుండా, అంతస్తుల ప్రమేయం లేకుండా, ఒకరి భుజంమీద ఒకరు చేయి వేసి నడవగలిగే అద్భుత సయోధ్య స్నేహితుల మధ్యనే ఉంటుంది. ఇద్దరి మధ్యనా భయం లేని అనుబంధమేదైనా ఉందంటే, అది స్నేహమే! అది అన్నింటికీ అతీతమైంది. దాన్ని భౌతిక ప్రామాణికాల మేరకు కొలవలేం.

హృదయం అంత సున్నితమైన భావ గరిమ స్నేహానిది! సుకుమారమైన అనుభూతి చెలమ అందులో కనిపిస్తుంది. ఒక్కమాటలో, అది- హృదయానుభూతి! ఎందరో మేధావులు, ఎటువంటి కిరీటాలూ లేనివారు- స్నేహామృత వర్షంలో తడిసి ముద్దయినవారే. స్నేహంలోని ఆనందాన్ని చవిచూసిన దేవతలు, అదే మాధుర్యానుభూతిని వారి అవతార దశల్లోనూ కొనసాగించారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుల జీవితమంతా స్నేహమయమే. శ్రీరాముడు తన తండ్రి దశరథుడి స్నేహాన్ని సైతం గౌరవించాడు. జటాయువు అంతిమ సంస్కారాల్ని నిర్వహించి, వారి స్నేహ గౌరవ స్థాయిని పెంచాడు.


అంతర్యామి

కుచేలుడితో కృష్ణుడి స్నేహం ఓ మధుర కథ. భక్తులకు అది గానసుధ. కృష్ణుడికి పాండవులందరూ బంధువులే అయినా, అర్జునుడితో స్నేహమే వారిని మరింత దగ్గరకు చేర్చింది. బాంధవ్యాన్ని అడుగడుగునా ఆనందమయం చేసింది.

కర్ణ, దుర్యోధనుల స్నేహం లోకవిదితమే. వారిది కృతజ్ఞతను మించిన స్నేహం, స్నేహాన్ని అధిగమించిన కృతజ్ఞత. ఆ రెండింటి కలనేత సంకెలగా మారి, కర్ణుణ్ని చివరిదాకా బంధించి ఉంచింది. స్నేహానికే కట్టుపడిన అతడికి, దుర్యోధనుణ్ని వీడిపోవాలన్న ఆలోచనే రాలేదు. కర్ణుడు కడకు దుర్యోధనుడి మిత్రుడిగానే మరణించాడు.

మనుషులు ఎవరైనా, మతాలు ఏవైనా, పరిస్థితులు ఎలా ఉన్నా- స్నేహం ఓ సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పుతుంది. ఆ పూల పరిమళాల తాజాదనం అలవోకగా సాగి, అంతటా ఆహ్లాదాన్ని నింపుతుంది. ఈ ప్రపంచంలో ఆనందం వెల్లివిరియాలంటే ఇద్దరు మనుషులు, రెండు వర్గాలు, ఉభయ దేశాల మధ్య ఉండాల్సింది ఏమిటి? ఏ ఆర్థిక ఒప్పందాలో కాదు... రెండు మనసుల్నీ ఒకటి చేసే స్నేహ సంబంధాలు ఉండాలి!

– చక్కిలం విజయలక్ష్మి

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి హరీశ్‌రావు

ఈనాడు, హైదరాబాద్: ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి, టీఎంయూ గౌరవాధ్యక్షుడు హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ టీఎంయూలోకి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి రాఘవరెడ్డితోపాటు నాలుగు వందల మంది వరకు ఇతర సంఘాల నాయకులు చేరిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ కార్మికులకు 44 శాతం వేతనాలు పెంచారని, ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించారన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి, నాయకులు థామస్‌రెడ్డి, ముదిరాజ్ యాదవ్, రాజలింగం పాల్గొన్నారు.

సంకెళ్లు వేయడమే 'రైతు రాజ్యమా?': లక్ష్మణ్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాలు, వైఫల్యాల వల్లనే వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ విమర్శించారు. 'రైతే రాజు' అని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండగా.. రైతులకు బేడీలు వేసి వారు కంపేపోయే విధంగా వ్యవహరించడమే 'రైతురాజ్యం' అని ప్రశ్నించారు. భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో కార్యశాల నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారికి మేలు చేయకుండా వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రానున్న సంవత్సరం నుంచి రూ.8 వేలు(రెండు విడతల మొత్తం) ఇస్తామనడం తెరాస రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని మండిపడ్డారు.

విక్టోరియా హోమ్ స్థలంలో రాచకొండ కమిషనరేట్!

- లీజుకు 10 ఎకరాలు
- ప్రతిపాదనలను ఆమోదించిన ఎస్సీ సంక్షేమ శాఖ

ఈనాడు – హైదరాబాద్

రాజధానిలోని వీఎం హోమ్ (విక్టోరియా స్మారక హోమ్) భూముల్లో 10 ఎకరాలను రాచకొండ పోలీసు కమిషనరేట్ నిర్మాణానికి లీజుకివ్వనున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలను ఎస్సీ సంక్షేమ శాఖ ఆమోదించింది. తుది ఆదేశాలు జారీకి సర్కారు సైతం సిద్ధమైంది. అనాథ పిల్లలు బస చేస్తున్న, చదువుకుంటున్న భవనంలో కొంత భాగాన్ని సైతం కొంతకాలం తమకు ఇవ్వాలంటూ పోలీసు శాఖ ప్రతిపాదించింది. అయితే, ఈ ప్రతిపాదనను మాత్రం ప్రభుత్వం ఆమోదించలేదని సమాచారం. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ తన కోసం హైదరాబాద్ సరూర్‌నగర్ వద్ద 75 ఎకరాల స్థలంలో సరూర్‌నగర్-ఎ-మహల్ పేరిట రాజ భవనాన్ని నిర్మించారు. ఇక్కడే విక్టోరియా మహారాణి పేరిట ఒక అనాథాశ్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ ఆశ్రమం 1903లో ప్రారంభమైంది. అప్పట్లోనే వందల మంది అనాథలు ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకునేవారు. అనాథ శ్రమం ఏర్పాటు చేసినప్పుడే ఒక ట్రస్టును స్థాపించారు. వీఎం హోం స్థలాన్ని అనాథ పిల్లలకు మాత్రమే వినియోగించాలంటూ నిజాం వీలునామా రాశారు.

గతంలో వివాదాలు..

ట్రస్టు కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి వ్యవహరిస్తున్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్, పాఠశాల విద్య, సాంకేతిక విద్య, కార్మిక, దేవాదాయ శాఖ అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఈ హోమ్ నిర్వహణ ఖర్చులను ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి వెచ్చిస్తున్నారు. గతంలో వీఎం హోమ్ స్థలాన్ని రైతుబజార్, ఇతర ప్రైవేటు సంస్థలకు ఇచ్చినా ఆదాయం రాలేదు. ఈ కేటాయింపులపై ఎన్నో న్యాయవివాదాలున్నాయి. ప్రత్యేక ట్రస్టు పరిధిలో ఉన్నందున ఇతర అవసరాలకు ఇచ్చేందుకు వీలులేదని న్యాయ నిపుణులు గత సర్కారు హయాంలోనే పేర్కొన్నారు.

మూలనపడ్డ ప్రతిపాదనలు..

నాంపల్లిలోని అనాథ శరణాలయం మాదిరిగా.. వీఎం హోమ్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఇప్పటికే ప్రతిపాదనలు ఉన్నాయి. అనాథల కోసం పాలిటెక్నిక్, గురుకుల డిగ్రీ కళాశాల, వృత్తి విద్యా కోర్సులు, పనిచేసే మహిళలకు వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ ఉంది. కానీ, ఆ ప్రతిపాదనలు మూలనపడ్డాయి. వీఎం హోమ్ పరిధిలో ప్రస్తుతం 69 ఎకరాల స్థలం ఉంది. వీఎం హోమ్ పాఠశాల, భవనం దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి. రోడ్డుకు అవతల మరో 19 ఎకరాలు ఉంది. ఈ హోమ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే ప్రస్తుత స్థలం అక్కడిక్కడే సరిపోతుంది. కానీ, ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని పోలీసు కమిషనరేట్, ఓ కొత్త ప్రభుత్వాసుపత్రి కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఈ ప్రతిపాదనలన్నీ గతంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తిరస్కరించారు. తాజాగా మాత్రం రాచకొండ కమిషనరేట్‌కు పది ఎకరాలను లీజు ప్రాతిపదికన ఇచ్చేందుకు ఎస్సీ సంక్షేమ శాఖ సమ్మతి తెలిపింది. ఆసుపత్రి స్థలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

తాగునీటికి 15 టీఎంసీలు విడుదల చేయండి

కర్ణాటకను కోరనున్న తెలంగాణ

ఈనాడు, హైదరాబాద్: తాగునీటి అవసరాల కోసం 15 టీఎంసీల నీటిని విడుదల చేయాలంటూ కర్ణాటకను తెలంగాణ కోరనుంది. ఆగస్టు మొదటివారం దాటినా జూరాల, శ్రీశైలంలోకి ప్రవాహం లేకపోవడం, ఆలమట్టి నుంచి వచ్చేందుకు వచ్చే అవకాశం కనిపించకపోవడంతో తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ విజ్ఞప్తిచేయాలని నిర్ణయించింది. నాగార్జునసాగర్ కనీస నీటిమట్టం 510 అడుగులు కాగా.. ప్రస్తుతం 500.50 అడుగులు ఉంది. ఎగువనుంచి ప్రవాహం లేదు. 505 క్యూసెక్కుల నీటిని హైదరాబాద్ తాగునీటి కోసం విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పూర్తిగా పడిపోవడంతో సాగర్ నుంచి ఎక్కువ రోజులు నీటిని తీసుకోవడం కష్టమని సంబంధిత ఇంజినీర్లు భావిస్తున్నారు. అందుకే కర్ణాటకను కోరాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సునీల్ ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాశారు. ఆయన ఆ లేఖను నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కర్ణాటక ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిసింది.

ఆదే పరిస్థితి: కృష్ణా, గోదావరి బేసిన్లలో పరిస్థితి ఏ మాత్రం మారలేదు. ఆలమట్టికి శనివారం కూడా 21 వేల క్యూసెక్కుల నీరు రాగా.. వచ్చిన నీటిని మొత్తం విద్యుదుత్పత్తి, కాలువ ద్వారా బయటకు వదిలారు. నారాయణపూర్‌కు 19,432 క్యూసెక్కులు రాగా, 11 వేల క్యూసెక్కుల నీటిని కాలువకు, 6500 క్యూసెక్కుల నీటిని విద్యుదుత్పత్తి ద్వారా వదిలారు. జూరాలలోకి శనివారం 6610 క్యూసెక్కులు రాగా.. 4318 క్యూసెక్కుల నీటిని కాలువలకు వదిలారు. తుంగభద్రలోకి కేవలం 4757 క్యూసెక్కులు వస్తోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతలలోకి ఏమీ లేదు. గోదావరిలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరామసాగర్, దిగువమానేరు, కడెం ప్రాజెక్టుల్లోకి అసలు ప్రవాహం లేకపోగా... ఎల్లంపల్లిలోకి 217 క్యూసెక్కులు మాత్రమే ఉంది. పెన్నాలోని సోమశిల, కండలేరుకు కూడా ఏమీ లేదు. గోదావరిలో ధవళేశ్వరం వద్ద ప్రవాహం తగ్గి 46 వేల క్యూసెక్కులకు పడిపోయింది.

ఆస్ట్రేలియాలో ఉద్యోగాల పేరిట మోసం

- రూ.6 లక్షలు వసూలుచేసిన ఏజెంట్లు
- సముద్ర మార్గంలో తరలింపు
- తెరాస ఆస్ట్రేలియా శాఖ నేతల ఆరా



ఆస్ట్రేలియాలో మోసాల గురించి వివరిస్తున్న తెరాస ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, ఇతర నేతలు

ఈనాడు, హైదరాబాద్: ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు ఇస్తామంటూ కొందరు ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఆ దేశంలోని వివిధ కంపెనీల పేరిట వీసాలు, వర్క్ పర్మిట్లను సృష్టించి తెలంగాణకు చెందిన పలువుర్ని దగా చేశారు. బాధితులు ఆస్ట్రేలియా తెరాస శాఖ నేతలకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పూర్వపు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన నిరుద్యోగులను నమ్మించిన కొందరు ఏజెంట్లు.. వారి నుంచి రూ.6 లక్షలు వసూలు చేశారు. వారి పాస్‌పోర్టు నకళ్లు తీసుకున్నారు. వీసా వచ్చిందని నమ్మించి..వారిని సముద్ర మార్గం గుండా మలేసియా, థాయ్‌లాండ్, ఇండోనేషియాలకుతీసుకెళ్లారు. ఇదేమని నిలదీసిన నిరుద్యోగులను భయపెట్టి శరణార్థుల పేరిట మళ్లీ ఓడల ద్వారా భారత్‌కు పంపించే ప్రయత్నం చేశారు. మరికొందర్ని ఆస్ట్రేలియాలోని కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఆస్ట్రేలియాలోని ఓ ప్రవాస తెలంగాణ ఉద్యోగి ఈ మోసాలపై ఆస్ట్రేలియా తెరాస శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి, విక్టోరియారాష్ట్ర ఇన్‌ఛార్జి ఉప్పు సాయిరామ్‌లకు ఫిర్యాదు చేయగా..వారు ఆరా తీశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలానికి చెందిన ప్రసాద్, భువనేష్, సుదీంద్రలతోపాటు..పదుల సంఖ్యలో బాధితులు ఇలా మోసపోయినట్లు గుర్తించారు. వీసాలు మంజూరు చేసినట్టు చెబుతున్న కంపెనీలనూ వారు సంప్రదించారు. 'తాము ఎవరికీ వీసాలు ఇవ్వలేదని వాటి యజమానులు తెలిపారని, ఒక డ్రిల్లింగు కంపెనీతోపాటు..పలు కంపెనీల పేరిట జరుగుతున్న మోసాలను ఆయా కంపెనీల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే అప్రమత్తమయ్యారని, బూటకపు ప్రకటనలు, ఏజెంట్లను నమ్మవద్దన్న సందేశాన్ని తమ కంపెనీల వెబ్‌సైట్లలో పొందుపరిచారని' తెరాస నేతలు వెల్లడించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగాల పేరిట బోగస్ సంస్థలు, ఏజెంట్లు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని నాగేందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన అక్కడి తెరాస నేతలు అనిల్‌రావు, అర్జున్, సునీల్, సత్యంరావు, వేణునాథ్, సాయియాదవ్, రాకేశ్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

కేశవరం, లక్ష్మాపూర్‌లకు రూ.27.76 కోట్లు

సీఎం హామీ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు

సీఎం కేసీఆర్ శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని కేశవరం, లక్ష్మాపూర్ గ్రామ సందర్శనల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు ఆ గ్రామాల అభివృద్ధి పనుల కోసం రూ. 27.26 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కేశవరానికి రూ.12.26 కోట్లు, లక్ష్మాపూర్‌కు రూ.15.50 కోట్లను ప్రత్యేక అభివృద్ధి నిధి కింద మంజూరు చేసింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ పనుల జాబితాను రూపొందించి, నిధులను వెచ్చించాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించింది.

కేటీఆర్‌పై ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాం: భన్వర్‌లాల్

తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌పై వామపక్ష పార్టీలు ఇచ్చిన ఫిర్యాదుల పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'మంత్రిగా ఉంటూ కంపెనీలో భాగస్వామిగా ఉండటం లాభదాయక పదవిలో ఉన్నట్లేనంటూ వామపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయి. ఆ ఫిర్యాదుల్లో న్యాయపరమైన అంశాలు ఉండటంతో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాం' అని భన్వర్‌లాల్ వివరించారు.

ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టుకోవాలి

హోంగార్డు సంఘాల ఐకాస

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: హోంగార్డులను క్రమబద్ధీకరిస్తామంటూ గతంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకోవాలని, ఈ మేరకు ఈ నెల 15వ తేదీలోపు నిర్ణయం వెలువరించాలని హోంగార్డు సంఘాల ఐకాస డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఈ నెల 16వ తేదీ నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి నిరసన తెలియచేస్తామని, అవసరమైతే విధులు బహిష్కరిస్తామని స్పష్టంచేసింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే శాసనసభా సమావేశాల సందర్భంగా 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించింది. హోంగార్డు సంఘాల ఐకాస సమావేశం శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జరిగింది. అనంతరం అఖిల భారత హోంగార్డుల సంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సకినాల నారాయణ, పలు హోంగార్డు సంఘాల నేతలు చంద్రశేఖర్, సాయిబాబా, రమేశ్, భాస్కర్‌రెడ్డి, గీతారెడ్డి, రాజశేఖర్ తదితరులు మాట్లాడారు. హోంగార్డులను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభతోపాటు..పలు సభలలో స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. అందుకు భిన్నంగా ఇటీవల ఓ సమావేశంలో హోంగార్డుల క్రమబద్ధీకరణ చేయలేమని ప్రకటించడం బాధాకరమన్నారు.

సమ్మె యోచన లేదు: తెలంగాణ హోంగార్డుల సంఘం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని నమ్ముతున్నామని తెలంగాణ హోంగార్డుల సంఘం వెల్లడించింది. తమకు ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, ఇతర హామీలను అమలు చేస్తుందని విశ్వసిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, హైదరాబాద్, సైబరాబాద్‌ల అధ్యక్షులు దయానంద్, అశోక్ ఇతర నేతలు శనివారం టీజీవో భవన్‌లో విలేకర్లకు తెలిపారు. సమ్మె పేరుతో ఓ సంఘం చేసిన ప్రకటనతో తమకు సంబంధం లేదని చెప్పారు.

కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం లేదు

- అభిప్రాయపడిన సీపీఎం రాష్ట్ర కమిటీ

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వంపై విశ్వాసం లేదని, మాటల గారడీ తప్ప పథకాలేవీ అమలు కావడం లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. శనివారమిక్కడ ఎంబీ భవన్‌లో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ రాజకీయ పరిస్థితులు, గత మూడేళ్లుగా కాంగ్రెస్, ఇతర పార్టీలతో సీపీఎం వ్యవహరిస్తున్న తీరును రాఘవులు కమిటీ సభ్యులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ వ్యవహరించాల్సిన తీరు, భవిష్యత్తు కార్యాచరణను తెలియజేశారు. అనంతరం తెలంగాణలో క్షేత్రస్థాయి పరిస్థితులపై జిల్లా కమిటీలు ఇచ్చిన నివేదికలపై చర్చించారు. అధికారులు, ఉద్యోగులు, పోలీసుల్లో అవినీతి పెరిగిందని, పింఛన్లు మినహా మిగతా పథకాలేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని, వ్యవసాయ రుణాల మాఫీ, ఇతర హామీల అమలు మాటలకే పరిమితమయ్యాయన్న అభిప్రాయాన్ని కమిటీ సభ్యులు వ్యక్తంచేశారు. తెరాసలో ఇతర పార్టీల వారు చేరడంతో ఆధిపత్య పోరు, అంతర్గత కుమ్ములాటలు పెరిగాయన్న అభిప్రాయమూ వారిమధ్య వ్యక్తమైంది. కాంగ్రెస్, తెదేపాలు ప్రజలను ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహించడం లేదన్న అభిప్రాయాన్ని జిల్లా కమిటీలు తెలిపాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు లోతైన అధ్యయనం చేయాలని, వాటి పరిష్కారం దిశగా పోరాడాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మార్గదర్శనం చేశారు. అక్కడే జరిగిన రైతు నాయకుడు బోడేపూడి వెంకటేశ్వరరావు 20వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.

సింగరేణి భూముల్లో సౌరవిద్యుత్కేంద్రాలు

ఈనాడు, హైదరాబాద్: సింగరేణి బొగ్గు గనులున్న ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో 50 నుంచి 100 మెగావాట్ల వరకూ సౌరవిద్యుదుత్పత్తికిప్లాంట్లు ఏర్పాటు చేస్తామని సంస్థ తెలిపింది. దీనికి గల అవకాశాలు, సదుపాయాలపై తెలంగాణ రాష్ట్ర సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(ఎన్ఆర్ఈడీసీఎల్) ఎండీ సుధాకర్, ఇతర అధికారులు శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అక్కడి ఉన్నతాధికారులకు దృశ్యరూపకంగా వివరించారు. సౌర విద్యుత్కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలు సరఫరా చేసే భెల్ కూడా మరో ప్రజంటేషన్ ఇచ్చింది. దీనిని పరిశీలించి సింగరేణి ప్రాంతంలో సౌర విద్యుత్కేంద్రాల ఏర్పాటుకు గల అవకాశాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎండీ శ్రీధర్ కోరారు. సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రాల్లో ఇప్పటివరకూ 95 శాతం వరకూ విద్యుదుత్పత్తి జరిగినట్లు అధికారులు తెలిపారు.

ఉద్యోగం వద్దనుకుంటే అదనంగా రూ.5 లక్షలు

కారుణ్య నియామకాలపై టీఎస్ఆర్టీసీ ఉత్తర్వులు

సర్వీసులో ఉండి మరణించిన ఉద్యోగుల వారసులు కారుణ్య నియామకపు ఉద్యోగం వద్దనుకుంటే చెల్లించే అదనపు ఆర్థిక సహాయాన్ని పెంచుతూ తెలంగాణ ఆర్టీసీ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి శనివారం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగుల తరగతుల వారీగా వేర్వేరు మొత్తాలను చెల్లిస్తుంది. ఇక నుంచి అన్ని వర్గాల ఉద్యోగులకు ఏక మొత్తంగా రూ.5 లక్షలు చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగం వద్దనుకున్నవారికి ప్రస్తుతం క్లాస్-1 ఉద్యోగులకు రూ.1.50 లక్షలు, క్లాస్-2 ఉద్యోగులకు రూ. 1.25 లక్షలు, క్లాస్- 3, 4 తరగతి ఉద్యోగులకు రూ.లక్ష ఆర్టీసీ ఇస్తోంది. ఇక నుంచి ఈ నాలుగు కేటగిరీల ఉద్యోగులకు ఏక మొత్తంగా రూ.అయిదు లక్షలను చెల్లించటం ద్వారా ఆర్థిక స్వాంతన లభిస్తుందని రాజిరెడ్డి పేర్కొన్నారు.

మీలా మేం వ్యవహరిస్తే తెలంగాణ ఏర్పడేదా?

- కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత జానారెడ్డి
- కరీంనగర్‌లో పొన్నం ఆమరణ దీక్ష



కరీంనగర్ దీక్షలో మాట్లాడుతున్న జానారెడ్డి

కరీంనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్నప్పుడు తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉద్యమాలకు సంబంధించిన అనేక విషయాల్లో అప్పటి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనుమతులు తీసుకొచ్చామని, ఇప్పుడు అధికారంలో ఉన్న మీలా మేము అప్పుడు వ్యవహరిస్తే తెలంగాణ వచ్చేదా? అని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత జానారెడ్డి ప్రశ్నించారు. కరీంనగర్‌కు వైద్య కళాశాల హామీని ముఖ్యమంత్రి అమలు చేయాలని కోరుతూ శనివారం కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వైద్య కళాశాల హామీ అమలును ప్రభాకర్ ప్రజల పక్షాన కోరుతున్నారన్నారు. ఈ విషయంలో తాను కూడా సీఎంకు లేఖ రాశానని, ఇప్పటికీ సమాధానం రాలేదని చెప్పారు. దీక్షకు విద్యార్థులు, యువకులు రాకుండా నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్న కేసీఆర్ ఆరోపణల్లో అర్థం లేదని, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లాలో ఎన్నో పనులు చేశామన్నారు. సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. పొన్నం చేపట్టిన దీక్ష కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఆరంభం మాత్రమేనన్నారు. ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మృత్యుంజయం, వెంకన్న, సత్యనారాయణగౌడ్, ఆరెపల్లి మోహన్, ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై దృష్టి సారించని కేసీఆర్: షబ్బీర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిసారించడంలేదని మండలిలో విపక్షనేత షబ్బీర్‌అలీ విమర్శించారు. ఈ మేరకు ఆయనొక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 1.08 కోట్ల ఎకరాలకు గాను 30 లక్షల ఎకరాలే సాగు జరుగుతోందన్నారు. గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈ పరిస్థితిల్లో కరవు ప్రాంతాలను ప్రకటించాలని.. ఉపాధిహామీతో రైతులనుఆదుకోవాలని షబ్బీర్ డిమాండ్ చేశారు.

చైనా డ్రోన్ల వాడకాన్ని ఆపేసిన అమెరికా

సైబర్ ముప్పే కారణం

న్యూయార్క్: చైనా తయారు చేసిన డ్రోన్లను ఉపయోగించవద్దంటూ అమెరికా తన సైన్యాన్ని ఆదేశించింది. చైనా కంపెనీ ఎస్‌జడ్ డీజేఐ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ తయారు చేసిన డ్రోన్ల వినియోగాన్ని నిలిపి వేయాలని స్పష్టం చేసింది. సైబర్ ముప్పు ఆందోళనలనే ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణంగా తెలుస్తోంది.

౯౦% కొలువుల్ని స్థానికులకే ఇవ్వాలి

- కొత్త పీఆర్‌సీ కమిషన్‌ను వేయాలి
- విశ్రాంత అధికారులకు పునర్నియామకాలు వద్దు
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీర్మానాలు



సమావేశంలో మాట్లాడుతున్న టీజీవోల ఛైర్మన్ శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో టీజీవో అధ్యక్షురాలు మమత

ఈనాడు, హైదరాబాద్: రెండంచెల కేడర్ విధానం కింద రాష్ట్రస్థాయి ఉద్యోగాల్లో 90% స్థానిక రిజర్వేషన్లను అమలుచేయాలనీ, పదిశాతం పోస్టులను మెరిట్ ప్రాతిపదికన భర్తీచేయాలి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రస్థాయి కేడర్‌లో అవకాశాలు పూర్తిగా రాష్ట్రానికి దక్కేలా చూడాలంది. పదవీ విరమణ పొందిన అధికారులను కొనసాగించరాదని, వారికి బదులు నిరుద్యోగులకు అవకాశమివ్వాలంది. పీఆర్‌సీ కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరింది. టీజీవోల సంఘం అధ్యక్షురాలు మమత అధ్యక్షతన శనివారమిక్కడ రాష్ట్ర కార్యవర్గం అత్యవసరంగా సమావేశమైంది. సంఘం ఛైర్మన్, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్ గౌడ్ తీర్మానాలపై మాట్లాడుతూ... జోనల్ వ్యవస్థ రద్దుతో తెలంగాణకు మేలు జరుగుతుందనీ, నియామకాలు, పదోన్నతుల్లో స్థానికులకు అవకాశాలు దక్కుతాయన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం ఉద్యోగులపై పనిభారం పెరిగినందున, వెంటనే పదోన్నతులు, నియామకాలు చేపట్టాలన్నారు. మహబూబ్‌నగర్‌లో వీఆర్వోపై జేసీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛను విధానాన్ని తేవాలని కోరారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెంటనే స్వరాష్ట్రానికి రప్పించాలని, తెలంగాణలోని ఏపీ అధికారులను వారి స్వస్థలాలకు పంపించాలన్నారు. 31 జిల్లాల్లో టీజీవోల కార్యకలాపాల పర్యవేక్షణకు పది మంది సమన్వయకర్తలను నియమిస్తూ తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. సంఘం కార్యదర్శి సత్యనారాయణ, నేతలు విష్ణువర్ధన్‌రావు, అరుణ్‌కుమార్, పురుషోత్తంరెడ్డి, సహదేవ్, రవీందర్‌రావు, రాజ్‌కుమార్‌గుప్తా, జూపల్లి రాజేందర్, కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మధుసూదన్‌గౌడ్, నర్సింహులు, ఓంప్రకాశ్, వెంకటేశ్వర్లు, 31 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, 54 ఫోరంల నేతలు హాజరయ్యారు.

జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లాలో భద్రతా బలగాల ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు.

గుజరాత్ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలి: పొంగులేటి

హైదరాబాద్, న్యూస్‌టుడే: గుజరాత్‌లో రాహుల్‌గాంధీ మీద జరిగిన దాడి ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని మండలిలో విపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన అసెంబ్లీ మీడియా హాలులో విలేకరులతో మాట్లాడారు. ప్రధాని అండ చూసుకునే రాహుల్‌పై దాడులు జరిగాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి ఆరోపించారు. మోదీ, కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా 2019లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటం ఖాయమని మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రేమ లేదని టీపీసీసీ కిసాన్‌సెల్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి విమర్శించారు.

వ్యవసాయంపై అవగాహన లేని మంత్రులు: రావుల

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే తెరాస నేతలు ప్రతిపక్షాలను దూషిస్తూ కాలయాపన చేస్తున్నారని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి ఆరోపించారు. శనివారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెరాస మంత్రులకు వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. జూరాలకు ఎగువను కర్ణాటక ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను నిర్మించుకుందన్నారు. ఈ ప్రాజెక్టుల సమాచారాన్ని గతంలో తెరాస ప్రభుత్వం దృష్టికి తెదేపా తీసుకొస్తే వాటి నిల్వ సామర్థ్యం పావు టీఎంసీ కూడా కాదని తమను ఎగతాళి చేశారని, ఇప్పుడేం సమాధానం చెపుతారని ఆయన ప్రశ్నించారు.

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

TSPSC

Prathibha Bhavan, M.J.Road, Nampally, Hyderabad

PRESS NOTE

The candidates who have applied for the posts of Assistant Executive Engineers (Notifn. No. 31/2017), Veterinary Assistant Surgeons (Notifn. No. 32/2017) and Inspector of Boilers (Notifn. No.33/2017) are hereby informed that the written examinations of aforesaid recruitments scheduled to be held on 12/08/2017 and 13/08/2017 are postponed to 27/08/2017 & 28/08/2017 due to the examinations of Staff Selection Commission scheduled on the same day and on the request of candidates.

Sd/-
Smt. A.VANI PRASAD, IAS
SECRETARY

Date: 04/08/2017

DIPR 217PP/CL/ADVT/1/1/2017-18





ఈనాడు పెళ్లిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు



TG





వధువు కావలెను

Reddy/(Business) B.Tech/31/6'/400cr ★ 29/5'8"/225Cr★ 30/5'10"/300Cr ★ 27/5'8"/ 200Cr ★ 24/6'/150Cr ★ 28/6'/200Cr ★ 29/5'10"/250 Cr Contact: K.C Reddy/ Hyd Ph: 9849321309 (A)

Reddy /B.Tech/MS/H1/USA ★ 24/6'/150Cr ★ 27/6' 150Cr ★ 30/5'11"/ 30Cr ★ 24/6'/25 Cr ★ 29/5'7"/ 70Cr ★ 28/5'11"/ 60Cr ★ 32/5'9"/ 125 Cr ★ K.C Reddy-Mar-Bureau-Hyd Ph: 9849321309. (A)

Reddy/Business/USA/ H1/ B.Tech/MS/ 30/ 5'11"/ 30Cr ★ 25 /5'6"/ 30Cr ★ Cont : K.C Reddy-Mar-Bureau-Banjarahills -Hyd Ph: 9849321309/ 9347807015 (A)

బ్రాహ్మణ, 6N, Haritasa 43, 40, Pvt Jobs 2 L/A, 2 St స్వంత ఇల్లు Late M వరులకు వధువులు కావలెను. శాఖ పట్టింపులేదు. 8309450310 (A)

Balija 30, 5'9", Now Studying Ph.D, Management with Salary in Spain seeks Fair slim Beautiful 25 Yrs Professional Balija/ Kapu/ Kamma Bride. ✆ 7032402603, Brokers Excuse (A)

గౌడ 1990 M.Tech, SWE (బెంగుళూరు) 1990, B.Tech NIT/ SWE (వైజాగ్), 1991 B.Tech SWE హైద్రాబాద్. & డాక్టర్స్ వరులకు వధువులు కావలెను ✆ 9032310007 (A)

కమ్మ, M.C.A, M.టెక్, హైద్రాబాద్‌లో సెటిల్డ్ బిజినెస్, 6Cr ప్రాపర్టీగల వరునికి కమ్మ, సాంప్రదాయ కుటుంబానికి చెందిన అందమైన, చదువుకున్న వధువు కావలెను. ✆ 9392575657 (A)

రజక: M.Tech/ C. Govt. Asst. ఎగ్జి॥ ఇంజనీర్/ IOCL/ 62,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618008271. (A)

కమ్మ: B.Tech/ MBA/ C. Govt. Asst. మేనేజర్/ సిండికేట్ బ్యాంక్/ 50,000/- PM, 5'11" ఎత్తు, 27 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. ✆ 9618007652. (A)

గంగపుత్ర బెస్త: M.Tech/ C. Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ రైల్వేస్/ 65,000/- PM, 5'11" ఎత్తు, 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618007823. (A)

Mala 26 5'10" MS Bloomburg $110K ★ 27 5'9" BE MBA (IIM) 16L ★ 26 5'8" MS(Bits) MNC 17 Rich Seeks Educated. ✆ 7207847377. (A)

Madiga 26 5'9" MS Google $ 95K ★ 28 5'10" MBBS MD Rich ★ 26 5'11" BE (Bits) MBA Cisco 12L. Seeks Educated. ✆ 7207847377. (A)

Christian (Madiga) 27 5'10" MS US Bank $ 120K ★ 28 5'11" MBBS MS (Ortho) ★ 26 5'9" BE MBA PWC 80K Seeks Educated ✆ 7207847377. (A)

కమ్మ, డైవర్సి, 30, 6' Fair, B.Tech, SWE, 50 Lakhs PA, 4 కోట్ల ప్రాపర్టీ వరుడికి తగిన 1st/ 2nd వధువు కావలెను. ✆ 8500864134 (A).

పద్మశాలి B.Tech, C.Govt J.E (రైల్వే), 55,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 7288048678 (A).

గౌడ, B.Tech, MBA, Govt ఆఫీసర్ (రెవెన్యూ Dept), 45,000/- Pm, 5'9" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన కావలెను. ✆ 9885050879 (A).

కాపు, B.Tech, MBA (NIT), C.Govt A.E (IOCL), 1,20,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 8886512010 (A).

మాల, B.Tech, Govt A.E (R & B), 60,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9581317506 (A).

విశ్వబ్రాహణ, M.Tech (IIT), Govt RWS Asst Exq. ఇంజనీర్ (గెజిటెడ్), 52,000/- PM, 5'8" ఎత్తు, 28 సం॥ల వరుడికి వధువు కావలెను. ✆ 8886512010 (A).

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. ''భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది''. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గౌడ B.Tech, C.Govt ఎయిర్ ఇండియా పైలెట్ 2 Lakhs PM, 5'10" ఎత్తు 27 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9052296834 (A).

మున్నూరుకాపు, B.Tech, MBA, C.Govt Asst ఇంజనీర్ (IOCL), 14 Lakhs PA, 5'9" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9703978131 (A).

పద్మశాలి M.Tech, C.Govt (గ్రూప్ - I ఆఫీసర్ (IES), 12 Lakhs PA, 5'8" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 8886957298 (A).

క్రిస్టియన్ మాదిగ, M.Tech, C.Govt A.E.E (A.P ట్రాన్స్‌కో), 11 Lakhs PA, 5'10" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9703794175 (A).

గౌడ, B.Tech, BITS, MBA, IIM, C.Govt డిప్యూటీ మేనేజర్ (HAL), 15 Lakhs PA, 5'9" ఎత్తు, 28 సం॥ల వరునికి వధువు కావలెను. ✆ 9885299854 (A).

SC మాల, హిందూ, 29yrs, 5'10", B.Tech, IIT, MBA, IIM, SWE, Inteli Groups చాలా అందమైన వరుడుకు తగిన వధువు కావలెను. Ph: 9948136776. (A).

ముదిరాజ్, B.Tech, CMA (గ్రూప్- C) C.Govt టెక్నికల్ ఆఫీసర్ (రైల్వే) 70,000/- pm, 5'9" ఎత్తు, 28 సం॥ల వరుడికి వధువు కావలెను. ✆ 9642459724 (A)

రాజులు: బ్యాంకు ఉద్యోగం, 43 Y; ఓన్‌హౌస్, 5.3 ఎ॥, వెల్‌సెటిల్డ్ వరుడునకు మంచి గుణం, సాంప్రదాయమైన పేద, మధ్య తరగతికి చెందిన అందమైన వధువు కావలెను. ✆ 96520 16569. (B)

బ్రాహ్మణ, 30, B.Tech, MBA (IIM), 12L ★ 28, B.Tech, MS (US), SWE, కాశ్యపస ★ 26, BE (BITS) Infosys ★ 27, MD ★ 9492923492 (A)

కాపు–రెండోపెళ్లి -38/6'/ B.టెక్ (IIT), MBA (IIM) US సిటిజెన్ ★ 34/ 5'9"/ MBA/ 1.5L. PM ★ 29/ 5'9"/ B.టెక్, MS/ H1 వీసా ★ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

కాపు - 29/ 5'9"/ MBBS, MD, DM ★ 28/ 6'/ B.టెక్ (IIT), MS/ H1 వీసా ★ 27/ 5'10"/ B.టెక్, MBA/ SBI ఆఫీసర్ ★ డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

కమ్మ -రెండోపెళ్లి - 42/ 6'/ MBBS, MD/ US/ డాక్టర్/ 20 కోట్లు ★ 39/ 6'/ B.టెక్, MS/ 4 L. PM/ 10 కోట్లు ★ 32/ 5'8"/ MBBS, MD (P)/ 20 Cr. ★ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

విశ్వబ్రాహ్మణ -29/ 6'/ B.టెక్, MS/ H1 వీసా ★ 28/ 5'9'/ MBBS, MD (P) ★ 29/ 5'7"/ B.టెక్, MBA (IIM)/ 2 L PM. సంప్ర॥ డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

SC మాల/ 31/ 6'/ MBBS, MS (GS) ★ 32/ 5'9"/ B.టెక్, MS/ H1 వీసా ★ 28/ 5'7"/ B.టెక్, MBA/ SBI ఆఫీసర్ సంప్ర॥ డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

మాదిగ: B.Tech (IIT)/ 5'11/ 26Y/ 2 Cr/ IFS ★ MBBS, MS, MCh/ 5'8/ 31Y/ 5 Cr/ 1 లక్ష జీతంతో జాబ్స్ చేస్తున్న వరుల కొరకు (అర్జంట్)గా సంప్ర. ✆ 81214 94810. ★ 81065 01199.(B)

Kamma/ M.Tech/ 5'9"/ 29/ AE, Govt./ 25 Cr ★ Group-I/ 5'9"/ 28 ★ B.Tech/ 25/ AE, Govt. ★ B.Tech/ 5'11"/ 26/ IOB. తుమ్మల సుజాత. ✆ 81217 95786, 0866-2438222. (B)

Kamma/ MD, Pead./ 5'11"/ 26/ 50 Cr ★ MD, Radio/ 5'7"/ 26/ 100 Cr ★ M.S, Genl/ 5'10"/ 25/ 15 Cr ★ MD, Genl/ 6'/ 26/ 10 Cr. తుమ్మల సుజాత. ✆ 0866-2433788, 98482 17771. (B)

Kamma/ B.Tech, VIT/ MS/ 5'10"/ 26/ 110K/ 50 Cr ★ B.Tech, IIT/ 5'9"/ 25/ 180K/ 15 Cr ★ B.Tech, IIT, MS/ 5'11"/ 25/ 140 K/ 5 Cr. తుమ్మల సుజాత. ✆ 98482 17771. (B)

Kamma/ B.Tech, BITS/ MBA, IIM/ 6'/ 26/ 24 LPA/ 5 Cr ★ B.Tech, IIT MBA, IIM/ 6'/ 29/ 24 LPA/ 25 Cr ★ B.Tech VIT/ 5'9"/ 26/ 14 LPA/ 6 Cr. తుమ్మల సుజాత. ✆ 81217 95786. (B)

కమ్మ: 32, 5'11", DM (కార్డియోవాస్కులర్ థోరాసిక్ సర్జరీ), 100 Cr ★ 30, 5'9", DM (నెఫ్రాలజీ), 7 Cr ★ 30, 5'11", MCH (సర్జికల్ ఆంకాలజీ), 10 Cr ★ 32, 5'9", MCH (న్యూరో సర్జన్), 50 Cr ✆ 87904 99799 (B).

కమ్మ (డైవర్సీ): 31, 5'9", MD (రేడియోంకాలజీ), 50 Cr ★ 34, 5'7", MD (పిడియాట్రిక్స్), 50 Cr ★ 35, 5'11", DM (కార్డియాలజీ), 40 Cr ★ 36, 5'8", BE (MS), 12 L/A, 30 Cr ★ 33, 5'7", MBA, 45 L/A, 40 Cr ✆ 98485 79629 (B).

కమ్మ: B.Tech, 35 Y, 5'8" Fair 8 కోట్లు ఆస్తి, నెలకు లక్ష జీతంతో జాబ్‌చేస్తున్న వరుని కొరకు అర్జంటుగా సంప్రదించగలరు. ✆ 94929 38376, 90003 50479. (B)

కమ్మ/ 26 సం॥/ 5'9"/ IT కెనడా సిటిజన్‌షిప్‌గల అందమైన వరునికి తగిన అందమైన కమ్మ వధువు కావలెను. (నో బ్రోకర్స్) Ph: 96668 21247. (B)

బ్రాహ్మణ/ 44/ 5'6"/ Govt టీచర్‌కు రెండవ వివాహమునకు చక్కని సాంప్రదాయ బ్రాహ్మణ వధువు కావలెను. డైరెక్ట్. నో బ్రోకర్స్. ✆ 94946 20768. (B)

రెడ్డి (కట్న ప్రసక్తి లేదు) 27/5'10" B.Tech IIT/ SWE/ Deloitte 12Lac P/A అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. 9246333320 (A)

కమ్మ (కట్నప్రసక్తి లేదు) 32/5'9" B.Tech/ MS/ SWE 95000/-PM 5 Cr ప్రాపర్టీ గల వరునికి తగిన అందమైన వధువు కావలెను. ✆ 9121003727 (వాట్సాప్) (A)

కాపు (కుల కట్న ప్రసక్తి లేదు) 27/5'10" B.Tech/ SWE/ Accenture 85,000/- PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. 9246555529 (A)

విశ్వబ్రాహ్మణ (కట్న ప్రసక్తి లేదు) 27/ 5'10" B.Tech/ SWE/ Infosys 80,000/- PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. 9246151501 (A)

వెలమ (కట్న ప్రసక్తి లేదు) 27/ 5'10" B.Tech/ SWE/ TCS 80,000/-PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. 9246171703 (A)

క్షమాగుణం ముందు అణ్వాయుధమెంత?

క్షమిస్తే పోయేదేముంది డూడ్! మహా అయితే మనం తప్పు చేసినపుడు తిరిగి క్షమిస్తారు!!

డైలాగ్ మారిందంటున్నారా! జీవితంలో ప్రేమతో పాటు క్షమాగుణం అవసరమని ఇలా మార్చాం. ఒక్కోసారి బంధుమిత్రులలో, సహోద్యోగులలో చేసిన పనికి ఇబ్బందో బాధో కలుగుతుంది. 'సారీ' చెప్పగానే 'పర్లేదు' అంటూ వాటన్నింటినీ మర్చిపోతాం. వారితో నవ్వుతూ గడిపేస్తాం. బాధ కలిగినంతమాత్రాన వారితో బంధాన్ని తెంచుకోం. మరి జీవిత భాగస్వామి దగ్గర అలాగే ప్రవర్తిస్తున్నామా? అంటే చాలామంది నుంచి సమాధానం రాదు. నిజానికి మనం, మనకుటుంబం సంతోషంగా ఉండటానికి జీవిత భాగస్వామి తోడ్పాటు చాలా అవసరం. అలాంటి భాగస్వామి పొరపాటుచేస్తే మన్నించడానికి మనసు ఎందుకు రాదు? కారణం ఆ తప్పు తనకి అలవాటు అవుతుందని, క్షమించడం మనకు బలహీనతగా మారుతుందని. నిజానికి క్షమాగుణం బలహీనత కాదు. అది ఓ శక్తి. క్షమించడానికి మనిషికి శిఖరమంత మనోబలం కావాలి.



క్షమాగుణాన్ని మించిన గుణం మరోటి లేదని పెద్దలు చెబుతారు. సైకాలజిస్టులూ దీన్ని రుజువు చేశారు. అమెరికాలోని లూథర్ కాలేజీ సైకాలజీ విభాగంవారు క్షమాగుణంపై అధ్యయనం చేసి "పనిచేసే చోట క్షమ ప్రదర్శిస్తూ ఎవరిపని వారు చేసుకుపోతే మీలోని నైపుణ్యాలు మెరుగుపడతాయి, బయటపడతాయి" అని వెల్లడించారు. ఈ అధ్యయన ఫలితాన్ని అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ ప్రమోషన్ ప్రచురించి పని ప్రదేశాల్లో క్షమాగుణం అవసరమని ఉద్బోధిస్తోంది. పని ప్రదేశాల్లోనే 'క్షమ'అవసరమైనప్పుడు మనసుపడి, మనువాడిన భాగస్వామితో క్షమాగుణం ఎలా ప్రదర్శించాలో ఆలోచించండోసారి..

✓ ప్రతి మనిషిలో వైరుధ్య భావాలుంటాయి. ఒకటి క్షమ, రెండోది పగ. క్షమ గెలిస్తే హృదయం ఆనందమయమవుతుంది. మనసులో, కుటుంబంలో సంతోషం వెల్లివిరుస్తుంది.

✓ భాగస్వామిగా వచ్చే ఏ వ్యక్తి అయినా పూర్తిస్థాయిలో మన అంచనాలకు తగినట్టుగా ఉండాలనుకోవడం సరికాదు. ఎవరి వ్యక్తిత్వం వారిది. పరస్పరం గౌరవించుకున్నప్పుడే కుటుంబం ఆనందమయమవు తుంది.

✓ దంపతుల మధ్య బంధం పటిష్టం కావాలంటే చేసిన పొరపాట్లను సీరియస్‌గా తీసుకోకూడదు. తప్పు చేసిన వారికి తప్పును తెలియజెప్పి క్షమించడమనేది భాగస్వామి మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

✓ తప్పు చేశారని భాగస్వామిపట్ల కక్ష సాధించేలా ప్రవర్తిస్తే అది ఇరువురి మనస్సులనూ చికాకు పరుస్తుంది. దాంతో ఒత్తిడి పెరుగుతుంది. ముందుగా మనసులోని ప్రతికూల భావాలను బయటకు నెట్టేయాలి. ఎదుటివారిపట్ల క్షమాగుణాన్ని అలవర్చుకున్నప్పుడు వాటంతటవే పోతాయి. ఎలాంటి ఒత్తిడీ ఉండదు.

✓ భాగస్వామిని క్షమించే గుణంతోపాటు మనల్ని మనం ఖండించుకోవడాన్నీ ఆపేయాలి. గతం గతించాలే కానీ దానికి ఆజ్యం పోయకూడదు. చేసిన తప్పిదాలనే మళ్లీ చేయకూడదు.

✓ తప్పు చేసినవాళ్ళను చూసి కోపం తెచ్చుకోవడం కన్నా ఆ తప్పు చేయడానికి కారణాలను తెలుసుకుని, పరిష్కారాలను ఆలోచించి ఆచరణలో పెట్టొచ్చు.

✓ కోపం, అసహనం, క్షమించలేనితనం శరీరాన్నీ, మనస్సునీ తీవ్ర వ్యాధిగ్రస్తం చేస్తాయి. చాలా రుగ్మతలకు మూలకారణం ఇలాంటి వ్యతిరేక భావోద్వేగాలే. క్షమ అలవరచుకున్నప్పుడు వీటి తీవ్రత తగ్గుతుంది. దీనివల్ల అవతలి వ్యక్తిలో మార్పు రావడమేగాక మనకూ క్షమాగుణం ఔషధంలా పనిచేస్తుంది.

✓ క్షమవల్ల నిద్రాలేమి, నీరసం, మానసిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులు తగ్గుతాయని మానసిక నిపుణులు చెబుతున్నారు.

✓ భర్త వల్లగానీ, భార్య వల్లగానీ తప్పు జరిగినప్పుడు విపరీతమైన కోపం వస్తుంది. శరీరం విషతుల్యం అవుతుంది. భాగస్వామిపై ఎప్పుడూ తనదే పైచేయిగా ఉండాలనుకుంటారు కొందరు. ఫలితంగా కుటుంబంలో ప్రతికూల భావాలు మొదలవుతాయని, ఇవే ఆత్మహత్యలకు దారితీస్తాయని చెబుతారు ప్రసిద్ధ సైకాలజీ ప్రొఫెసర్ రాబర్ట్ ఎన్‌రైట్. కాబట్టి భాగస్వాములిద్దరూ ఒకరినొకరు క్షమించుకుంటూ, పరస్పరం ప్రేమగా ఉంటూ సంసారాన్ని నడిపించుకోవాలి.

- ఉమామహేశ్వరి

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు **pelli@eenadu.net** కు మెయిల్ చేయండి

కమ్మ/ 30/ 6'/ 12Cr/ బిజినెస్/ ఇంటర్/ వరుడికి/ వధువు కావలెను/ 9849006361 (A)

అగ్నికులక్షత్రియ CNB 31 6' MS Canada PR సివిల్ ఇంజినీరు కొరకు తగిన వధువు కావలెను. No బ్రోకర్సు 7207272659, 9676775409 (A)

రెడ్డి/ 30/ 5'9" వెరీ ఫెర్, M.Tech, C.Govt జాబ్/ 75K PM/ 5Cr ప్రాపర్టీ గల ఒంటరి వరుడికి గుడ్ ఫ్యామిలి వధువు కావలెను. కుల, ఆస్థి ప్రసక్తి లేదు. 9121405934 (A)

కుమ్మరి 32, B.Tech, C.గౌట్ జాబ్ 80K PM 30 B.Tech SWE 1L PM వరులకు తగిన వధువు కావలెను (కట్నప్రసక్తి లేదు) ✆ 9885904303 (A).

కమ్మ: 28/ 5'10"/ Fair/ B.Tech, MS/ SWE, USA/ 20 Crores property/ $140 KPA, క్రిష్ణాజిల్లా వరునికి తగిన వధువు కావలెను. సం॥ 92999 92602 (D)

కాపు/ 34y/5'8"/ బీటెక్/ SWE/ 2 కోట్ల ఆస్తి, కాపురానికి రానందున డైవర్సీ వరునికి మొదటి వివాహ వధువు కావలెను. ఎనీ డిగ్రీ ఐనా ✆ 8074545221 (A)

వైశ్యా OC 35/5'3" 2nd మ్యారేజ్, 1లక్ష (PM), Qly: CA, B.Com 1.5 Cr ప్రాపర్టీ గల వరుడికి సాంప్రదాయమైన 1st మ్యారేజ్ వధువు కావలెను. ✆ 9490422671/ 9177715558 (A)

బ్రాహ్మణ, 37 సం॥ల, ఎత్తు, 5'7, ఛామనఛాయ నెలకు 25,000/- ఆదాయం గల అబ్బాయికి అమ్మాయి కావలెను. Cell No: 96768 23115 (I).

రెడ్డి/ 1990/ 6'/ B.Tech/ MS/ US/ 150K/ Amazon ★ 1983/ 5'8"/ B.Tech/ MS/ US/ 100K. నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, 9848221166/ 9505551788. (A)

రెడ్డి/ 1988/ 6'/ B.Tech/ Dubai/ 48L PA ★ 1989/ 5'8"/ B.Tech/ Accenture/ Hyd/ 11.27L PA నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, 9848221166/ 9505551788. (A)

రెడ్డి/ Now Hyd/ 1988/ 5'8"/ B.Tech/ MS/ 80 కోట్ల ఆస్తి ★ డైవర్సి/ 1976/ 6'/ MBA/ MS/ 24L P.A. నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, 9848221166/ 9505551788. (A)

కాపు /46/5'6"/ 2nd మ్యారేజ్, B.Com/ రైల్వేజాబ్ (C.Govt) 50,000/- PM మంచి ఫ్యామిలికి చెందిన వరునికి తగిన వధువు కావలెను. ✆ 7989792771 (A)

కమ్మ/ చౌదరి 29Y/ 5'10"/ MBBS, MD/ 5 Cr. ప్రాపర్టీ గల వరునికి MBBS, PG, B.Tech, M.Tech, MBA గల తగిన వధువు కావలెను. (డైరెక్ట్) ✆ 9966808059. (A)

కాపు: 29, 5'10", B.Tech, IIT S/W/E విప్రో Hyd నెలకు 1 లక్ష జీతం మంచి అలవాట్లు ఉన్న వరుడుకు తగిన వధువు కావలెను (అర్జెంట్) ✆ 8978799956. (A)

హిందు మాల 29, 5'.11", వె. ఫెయిర్ బి.టెక్ MBA, IIT, IBM బెంగుళూర్ 28 L P.A. 4 CR. ప్రోపర్టీ ఉన్న వరుడుకు డిగ్రీ ఆపై చదువుకున్న వధువు కావలెను. ✆ 8885825522, 8886191249. (C)

కాపు/ 26/ 5'7"/ M.Tech, 25 Lacs PA, 4 కోట్ల ఆస్తి గల మంచి కుటుంబంలోని వరునికి B.Tech, 5'2" above, జాబ్ Must Fair ఉన్న అందమైన వధువు కావలెను. 9154915222. (A)

Kamma 29/6" M.Tc/ IT/50L Pa/Fair: Caste No bar. Ph: 9949233422/ bluetrendmatrimonial.com (A)

★ ★ ★

48 Rich Doctorsకు Educated వధువు తోడు కావలెను. కులపట్టింపు లేదు. (CNB) No బ్రోకర్స్ Contact: 8277279565, 9110227411

6 వేల నియోగి 34 సం॥/ డిగ్రీ/ 5'9" ఎత్తు గవర్నమెంట్ చిరుద్యోగికి బ్రాహ్మణ, సాంప్రదాయ కుటుంబము మామూలు చదువు అమ్మాయి కావలెను. క్యాస్ట్ నోబార్ 8985381962 (A)

VISWA BRAHMIN, 27, 5'.7", Software Consultant in US Since 4 Yrs after MS in USA. Kumbha Rasi, Shatabisha Nakshatram, 3 Padam, Green Card in process. Late Father Govt. Lecturer, Mother Pensioner. Boy expected Hyd in Nov. Pls Respond with Photo. Box No.1265, C/o Eenadu, Somajiguda, Hyderabad. (G)

బ్రాహ్మణ 35 Years, 5'8", 40K PM వరునికి పేద బ్రాహ్మణ వధువు కావలెను. Cont: Direct 9246399962, 8790620622 (A)

కమ్మ: 32, 5'8" B.Tech, MBA, 18L PA, చామనఛాయ 2 కోట్ల ఆస్తి, వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. సంప్రదించండి. Hyd 9393017267 (A).

★ ★ ★

రెడ్డి /37/Govt/ 60,000PM/ ˜వరుణికి మొదటి సంబంధం రెడ్డి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. నోబ్రోకర్స్, డైరెక్ట్ కాంటాక్ట్. ✆ 8106891549. (S)



వరుడు కావలెను

Reddy/BE/ Most Beautiful/Only Daughter/ 23/5'3"/ 10Cr ★ Needs any-well settled -Cont : K.C Reddy -Mar-Bureau-Hyd. Ph: 9849321309. (A)

Reddy/ Christian/ B.Tech/ 23/ 5'5"/15Cr ★ 23/5'7"/ 30Cr ★ BHMS/ 23/ 5'6"/ 15Cr ★ MD/US/ Doc/30/5'4"/ Cont: K.C Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015. (A)

Reddy/(Rich) B.Tech/27/5'6"/ 100Cr ★ 29/ 5'3 1/2"/ 100Cr ★ 24/5'6"/ 60Cr ★ 30/5'4"/ 70Cr ★ MBBS/ PG/ 28/5'5"/ 50Cr ★ 27/5'7"/ 100Cr ★ Cont: K.C Reddy-Mar-Bureau -Hyd. Ph: 9849321309. (A)

Reddy/ B.Tech/ MBA/ 25/ Very Fair వధువుకు Govt. SWE above 1 Lakh, well settled, handsum, Age 30 Yrs below వరుడు కావలెను. ✆ 91609 47999. (Direct). (B)

Goud డైవర్సీ, 32, 5'3", USA MS, SWE 120K, V.Fair, Hyd వధువుకు తగిన US లో ఉండే వరుడు కావలెను. CNB: 9246523454 (A)

SC Mala, Hindu, 31, 5'4", B.Tech, Govt Bank Officer seeks suitable Groom. Contact only Hindus. Ph: 9866556730, 8331895273, No Mediaters (A)

★ **హిందూ–మాల** 26Y/5.5"/బి.టెక్/M.S/ ★ U.S.A.లో జాబ్ చేస్తున్న వెల్ సెటిల్డ్ అమ్మాయికి ★ U.S.A.లో స్థిరపడి, జాబ్ చేస్తున్న అబ్బాయి కావలెను. డైరెక్ట్: 94904 95775 (M)

బ్రాహ్మణ VT డైవర్సీ 36 5'3" B.Com., LL.B వధువునకు 37-39 సం॥ వయస్సు గల పిల్లలు లేని విడో/ డైవర్సీ, సాఫ్ట్‌వేర్/ Govt వరుడు కావలెను. ✆ 7989936876 (A)

రెండోపెళ్ళి/ కులపట్టింపులేదు/ 48/ 5'0"/ Govt/ 75 వేలు/ సొంత ఇల్లు/ ఆర్థికంగా స్థిరపడిన వధువునకు తగిన వరుడు వెంటనే కావలెను/ "మా సేవ" మ్యారేజ్‌బ్యూరో ✆ 9291503949 (A)

గౌడ: B.Tech/ C.Govt. P.O./ కెనరా బ్యాంక్/ 33,000/- PM, 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618008271. (A)

కుమ్మరి: B.Tech/ SWE/ 40,000/- PM, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618008271. (A)

విశ్వబ్రాహ్మణ్: B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ ట్రాన్స్‌కో/ 45,000/- PM, 5'5" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618007652. (A)

కమ్మ॥ నాయుడు॥ (CNB) 40 సం॥ 5.4 ఎత్తు, రైల్వే ఎంప్లాయి, సొంత ఇల్లు కలిగిన పిల్లలులేని విధవ వధువుకు వరుడు కావలెను. సంప్ర: 95817 98209.(L)

కుల పట్టింపులేదు/ కమ్మ/ 55సం॥ (గ్రూపు -1 ఆఫీసర్) (VRS) 45,000 పెన్షన్/ సొంత మెడికల్ ఫ్యాక్టరి గల పిల్లలులేని విడో వధువుకి వరుడు కావలెను. సంప్ర: 83749 20472.(L)

Vysya Beautiful 25 5'4" MS J.P. Morgan $ 95K Rich ★ 24 5'5" BE MBA (IIM) MNC 15L. ★ 23 5'6" BE MNC 30Cr. Seeks India/ Abroad ✆ 7661058171. (A)

Padmashali 24 5'3" BE MBA (US) H1 $ 80K ★ 24 5'5" BE (IIT) IBM 75K 5Cr. ★ 23 5'4" BE MNC Rich Seeks India/ Abroad. ✆ 7661058171. (A)

Viswabrahmin 25 5'5" MS Yahoo $ 80K ★ 24 5'4" BE (NIT) MBA Intel 65K 6Cr. ★ 23 5'3" BE MNC Rich Seeks India/ Abroad. ✆ 7661058171. (A)

విజయవాడ/ బ్రాహ్మణ/ 6000 నియోగులు/ 45సం॥ గవర్నమెంట్ హెడ్ మాస్టర్/ 85,000 శాలరి. 900 పిల్లలు ఉన్న సొంత స్కూల్ నడుపుచున్న వధువుకి వరుడు కావలెను. సంప్ర:83749 20472.(L)

CNB, పద్మశాలి, 35, 5'3", B.Tech, MS, USA, SWE, 50 Lakhs PA, వధువుకు Any BC వరుడు కావలెను. ✆ 9030056547, 9676812525 (A)

కుమ్మరి, B.Tech, Govt క్యాషియర్ (SBH), 20,000/- pm, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9885299854 (A)

బెస్త, B.Tech, C.Govt, JTO (BSNL), 30,000/- pm, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8886957298 (A)

మాల, B.Tech, Govt AEE, (AP ట్రాన్స్‌కో) 50,000/- pm, 5'5" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9703794175 (A)

యాదవ, M.Tech, IIT, Govt AE (TS జెన్‌కో) 65,000/- pm, 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9885055185 (A)

SC మాదిగ, ఏకైక కుమార్తె, M.Tech (NIT), Govt AE (ఇరిగేషన్ Dept) 65,000/- pm, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9642459724 (A)

వైశ్య, B.Tech, C.Govt బ్యాంక్ Asst. మేనేజర్ (సిండికేట్ బ్యాంక్), 45,000/- pm, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9052296834 (A)

బ్రాహ్మణ, 21, 5'3", 9th ★ 23, 5'2", 5th ★ 25, 5'3", 10th. కట్నం ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. పురోహితం ఐనా OK. ✆ 9848816536, 9848819651 (A)

ఆర్యవైశ్య, 19, 5'2", 7th ★ 21, 5'4", 9th ★ 23, 5'3", 10th. కట్నం ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. బిజినెస్ OK. ✆ 7702254878, 8297758446 (A)

క్రిస్టియన్ మాల, 29 Yrs, 5'4", B.Tech, IIT, MBA, IIM, SWE, Reddys Lab, Hyd చాలా అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9948136776 (A)

బ్రాహ్మణ, మధ్వ, 22, 5'2", B.Tech, 3L ★ శ్రీవైష్ణవ, 25, 5'6", MSc వైఖానస 27, 5'5", B.Tech, SWE వైదేకి 22, 5'3", B.Tech, 4L ★ నియోగి, 25, 5'3", BE, 9494096081 ★ (A)

బ్రాహ్మణ, 21, B.Com ★ 24, B.Tech, SWE, 4L ★ 28, B.Tech MS (US) $ 62 K ★ 32, MA, Wkg, 3L ★ 20, Inter, TTC ★ 26, MBBS ★ 9494309202 (A)

SC మాదిగ/ 28/ 5'3"/ MBBS, MD (P) ★ 25 5'4"/ B.టెక్/ SBI ఆఫీసర్ ★ 25/ 5'3"/ B.టెక్, MS/ H1 వీసా ★ డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి. ✆ 9246278118. (A)

Kamma/ B.Tech/ 5'7"/ 23/ Infosis/ 5 Cr ★ B.Tech, IIT/ 5'4"/ 22/ 8 LPA/ 10 Cr ★ B.Tech/ 5'5"/ 23/ Orcle/ 5 Cr ★ తుమ్మల సుజాత. ✆ 81217 95786, 0866-2438222. (B)

Kamma/ MD Peadia/ 5'5"/ 26/ 10 Cr ★ MS, Gynec/ 5'7"/ 25/ 15 Cr ★ MS, Genl/ 5'4"/ 25/ 5 Cr ★ M.Ch, Nuero/ 27/ 15 Cr. తుమ్మల సుజాత. ✆ 81217 95786, 0866-2438222. (B).

Kamma/ B.Tech, BITS, MS/ 5'7"/ 23/ 105K/ 2 Cr ★ B.Tech, NIT, MS/ 5'5"/ 23/ 25 Cr ★ BEMS/ 5'8"/ 24/ 100K/ 5 Cr. ★ తుమ్మల సుజాత. ✆ 98482 17771, 0866-2433788. (B)

కమ్మ: 30, 5'6", MCH (న్యూరోసర్జన్), 10 Cr ★ 27, 5'3", MDS, 100 Cr ★ 29, 5'3", MD (డెర్మటాలజీ), 40 Cr ★ 26, 5'5", MD (Gyn), 20 Cr ★ 27, 5'7", MD (రేడియేషన్ ఆంకాలజీ), 7 Cr ✆ 99510 32647 (B).

కమ్మ: 25, 5'8", MS, $100K, 70 Cr ★ 26, 5.4, MS, $120K, 60 Cr ★ 28, 5'8", MS, $130K, 70 Cr ★ 28, 5'6", MS, $110K, 50 Cr ★ 27, 5'7", MS, $90K, 25 Cr ✆ 98485 79629 (B).

కమ్మ: 31, 5'8", MBA (ISB), 24L/A, 50 Cr ★ 26, 5'5", MBA (ISB), 24 L/A, 2 Cr ★ 25, 5'4", MBA (ISB), 21 L/A, 10 Cr ★ 25, 5'8", MBA (ISB), 24 L/A, 15 Cr ✆ 99510 32647 (B).

కమ్మ (డైవర్సీ): 30, 5'4", BE (MBA), 200 Cr ★ 27, 5'7", B.Tech, 150 Cr ★ 29, 5'3", MD (GM), 40 Cr ★ 34, 5'5", MS, $130K, 50 Cr ✆ 87905 99799 (B).

కమ్మ 25Y 5'5" V.Fair, B.Tech MS (UK) HR Hyd, 7.40 Lak P/A 5 Cr గల వధువుకి కమ్మ వరుడు కావలెను. ✆ 73863 38574. (B)

VISWA BHRAMIN/ 31 Yrs/ 5'.3"/ M.S., B.Tech/ Sr. Engineer in USA, Seeks Qua. Post Graduate, Settled Groom in USA. Cell: 73959 67028/ 99666 97364. (G)

రెడ్డి, విడో 32, 5'6" గౌట్ జాబ్, 45K PM, 3Cr ప్రాపర్టీగల వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్థి పట్టింపులేదు. ఇల్లరికం OK. ✆ 7288030633/ 9948190622 (A)

రెడ్డి, విడో, 35, 5'5", ప్రైవేట్ జాబ్, 30K PM, ఓన్లీ హౌస్ రెంట్స్ 25K PM, 3Cr ప్రాపర్టీగల ఒంటరి వధువుకు వరుడు కావలెను. (కుల, ఆస్థి పట్టింపులేదు) ✆ 9014354354/ 9966871719 (A)

SC/ 24/ B.Tech/ SWE, 50K వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన అమ్మాయికి తగిన వరుడు కావలెను. (ఎంప్లాయి or బిజినెస్/ SWE) ✆ 9676968974/ 9951049449 (A)

కాపు/ 24/ 5'4"/ B.Tech/ SWE 50K వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. (ఎంప్లాయి or బిజినెస్/ SWE) ✆ 9705345003/ 7702274416 (A)

కమ్మ/ 24/ 5'4"/ B.Tech/ SWE/ 50K/ 5Cr ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. (ఎంప్లాయి or బిజినెస్/ SWE). ✆ 7673939882/ 9951049449 (A)

కాపు, విడో, 34, 5'5" సొంత బిజినెస్, 60K PM, ఓన్లీహౌస్‌రెంట్ 30K, 5Cr గల ఒంటరి వధువుకు వరుడు కావలెను. (కుల, ఆస్థిపట్టింపులేదు) ✆ 9666376030/ 9951619273 (A)

కాపు 23 5'6" V.Fr B.Tech/ SWE/ TCS 50,000/- PM అందమైన సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. 9014933627 (A)

గౌడ 24 5'5" B.Tech/ SWE/ Accenture 35,000/- PM V.Fair అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. 9246964555 (A)

విశ్వబ్రాహ్మణ 26 5'4" Fr B.Tech SWE MNC 40,000/- PM అందమైన సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. 9290022700 (A)

SC హిందూ మాదిగ 24/5'5" B.Tech/ SWE/ Wipro 35,000/-PM V.Fair అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. 9246151501 (A)

కమ్మ 24 5'3" Fr M.Tech SWE TCS 40,000/-PM అందమైన సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. 9618483383 (A)

SC 23 5'6" B.Tech NIT SWE TCS 30,000/-PM అందమైన సాంప్రదాయక కుటుంబపు వధువుకు వరుడు కావలెను. అర్జెంటు ✆ 8121948431 (A)

కమ్మప్రత్యేకం/ 1 to 60 Cr/ SWE/ Ind & USA/ 24 to 37 వధువులకు వరుడు కావలెను. 50 Cr 2వ పెళ్ళి వధువుకు తగిన వరుడు కావలెను./ శారద: 9849413031 (A)

రెడ్డి: 25Y/ 5'5"/ V.Fair/ B.Tech (IT) / S/W, MNC, 5 Lakhs P/A/ 4 Cr. property ఉన్న వధువుకి తగిన వరుడు కావలెను. 97045 66499 (D)

క్షత్రియ/ రాజులు: 25Y/ 5'5"/ V.Fair/ B.Tech (CSE), S/W, MNC, Banglore/ 60,000 PM/ Well settled family ఉన్న వధువుకి తగిన వరుడు కావలెను. 93938 63645 (D)

కమ్మ/ 26/ 5'5"/ వెరి ఫేర్/ M.Tech/ SWE/ 10L/ 5Cr ప్రాపర్టీ గల వధువుకు Any జాబ్ or బిజినెస్ in ఇండియా/ అబ్రాడ్/ వరుడు కావలెను./ 9705254356 (A)

BC/ 32/ Bank మేనేజర్/ వెరీ ఫేర్, 5'4"/ 70k గుడ్ ఫ్యామిలీ గల వధువుకు Any గుడ్ జాబ్ గల వరుడు కావలెను. Cast No Bar/ 9553966540 (A)

కాపు/ 27/ 5'5"/ వెరీ ఫేర్/ Govt జాబ్/ 42k PM, 5Cr ప్రాపర్టీ గల వధువుకు Good పర్సన్ కావలెను./ ఆస్థి ప్రసక్తి లేదు. 7702181934 (A)

నాయుడు/ 32/ 2nd/ సెంట్రల్ Govt జాబ్/ 44k PM/ 4Cr ప్రాపర్టీ గల వధువుకు మంచి వరుడు కావలెను. కుల ప్రసక్తి ఇంపార్టెంట్ కాదు/ 9652556707 (A)

రెడ్డి/ 30/ విడో/ వెరీ ఫేర్/ Govt జాబ్/ 60k PM/ 5Cr ప్రాపర్టీ గల ఒంటరి వధువుకు Any OC or BC వరుడు కావలెను. ఆస్థి ప్రసక్తి లేదు, ఇల్లరికం ok, 9573783991 (A)

కాపు 25, 5'5 ఫెయిర్ B.Tech, 19 కోట్ల ఆస్తి పెళ్ళి ఆగిపోయిన ఏకైక అందమైన వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. (వాట్సప్) 9121901049 (A).

చౌదరి, విడో, కుల, ఆస్తి ప్రసక్తి లేదు 28, 5'6" ఫెయిర్ ఇంటర్, 20 కోట్లు, ఆంధ్రాలో 45 ఎ॥ ల్యాండ్ Hyd లో వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి వధువుకు వరుడు కావలెను (వాట్సప్) ✆ 7993661838 (A).

రెడ్డి, 24, 5'5" డిగ్రీ, వెరీఫెయిర్ ఓన్లీ డాటర్, 26 కోట్లు ఆస్తి కలిగిన తండ్రిలేని సొంత బిజినెస్ చూసుకుంటున్న వధువుకు వరుడు కావలెను. ఇల్లరికం Ok (వాట్సప్) ✆ 7702308340 (A).

కులప్రసక్తి లేదు, లేట్ మ్యారేజ్, రెడ్డి 35, 5'5" ఫెయిర్ డిగ్రీ, 28 కోట్ల ఆస్తి 60 ఎ॥రాల ల్యాండ్ ఎవరులేని ఒంటరి వధువుకు మధ్యతరగతి, 1, 2 వ వరుడు కావలెను (వాట్సప్). ✆ 8341922367 (A).

రెడ్డి 25/ 5'4"/ V.Fair/ B.Tech/ CTS, B'lore/ 5 Lakhs PA/ 10 Crores property ఉన్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 91005 59969 (D)

క్షత్రియ 24/ 5'5"/ V.Fair/ B.Tech, MS/ SWE, USA/ $ 65 KPA/ Well to do వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 97045 21575 (D)

బలిజ 24/ 5'4"/ V.Fair/ M.Tech/ TCS, B'lore/ 4 Lakhs PA/ 2 Crores property ఉన్న రాయలసీమ వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 92999 92601 (D)

SC మాల 25/ 5'5"/ V.Fair/ M.Tech/ Dell, B'lore/ 9 Lakhs PA/ 2 Crores only daughter వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 93944 66117 (D)

రెడ్డి/ విడో/ 30y/ 5'4"/ ట్రావెల్స్ బిజినెస్/ 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. ✆ 8978377133 (A)

చౌదరి/ లేట్‌మ్యారేజ్/ 29Y/ 5'5"/ గైనకాలజిస్ట్ 12 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. ✆ 9347244255 (A)

కులపట్టింపులేదు రెడ్డి/ 5'4"/ 49Y/ MA B.Ed/ Govt టీచర్ 75K (PM) సొంత బిజినెస్ 2 సొంత ఇల్లు కల్గిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 7893744393 (A)

కరణం MCA, M.Tech, T.T.D లో ఉద్యోగం 37 సం॥, 5'5" ఎత్తు, 33,000 PM అందమైన వధువుకు వరుడు కావలెను. 95021 64782 (D)

రెడ్డి Now Hyd/ 1991/ 5'6"/ B.Tech/ MS/ US/ Fair & Rich ★ 1994/ 5'4"/ MBBS/ Rich నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, ✆ 9848221166/ 9505551788. (A)

రెడ్డి/ 1992/ 5'5"/ B.Tech/ MBA/ V.Fair/ ★ 1989/ 5'6"/ B.Tech/ SWE/ 6L PA/ Fair/ Hyd. నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, 9848221166/ 9505551788. (A)

రెడ్డి/ డైవర్సి/ 1990/ 5'2"/ B.Tech/ Fair/ Hyd. ★ 1982/ 5'4"/ B.Tech/ MS/ US/ 150K/ U.S. Citizen. నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో, ✆ 9848221166. (A)

గౌడ 26/5'4", Fair/ M.Tech/ Govt. (Asst.Exe. ఇంజనీర్) 50వేలు P.M, వెల్‌సెటిల్డ్ వధువుకు, B.Tech/ MS/PG వరుడు కావలెను. 9848041335. (A)

Yadava 5'9"/ 28/ BHEL Hyd 9440831748 ★ 6'1"/29/MBBS/MD Tirupathi 9440759945 ★ 6'0"/ 27 MBBS/MS Kadapa 9441735157. (A)

SC మాదిగ హిందూ/ 29/5'4"/ MSC/ SBI లో అసిస్టెంట్ మేనేజర్ Hydలో/ 70వేలు PM, V.V.ఫెయిర్/వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. ✆ 8712865419 (A)

రెడ్డి: 24, 5'4", B.Tech S/W/E విప్రో Hyd నెలకు 50,000/- జీతం గల సాంప్రదాయమైన ఫేర్ వధువుకు తగిన వరుడు కావలెను. (అర్జెంట్) ✆ 9059098156. (A)

కాపు CNB 23 5'.5" వె. ఫెయిర్ బి.టెక్ MBA CTS Hyd 9 L. P.A 5 CR. ప్రోపర్టీ ఉన్న అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8885925522/ 8885725522. (C)

కమ్మ/విడో/ 27Y/ 5'.5"/ ఫెయిర్/ డిగ్రీ/ 25 కోట్ల ఆస్తి, సొంత బిజినెస్ 2 సం॥ల బాబుగల తల్లిదండ్రులు లేని వధువుకు తగిన వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. ✆ 7794849790. (C)

Kamma 26/5'7"/ B.Tec 7.5L SWE/Fair/ Rich. Caste No Bar. Ph: 9000487865/ bluetrendmatrimonial.com (A)

★ ★ ★

మున్నూరుకాపు Hyd, హైటెక్‌సిటీలో స్థిరపడిన ఉన్నతస్థాయి కుటుంబం వధువుకి వయస్సు 24 సం॥లు, 5'5", Qlf: Master In Interiors & Living Design (Italy) గల అందమైన వధువుకి జంటనగరాలలో స్థిరపడిన ఉన్నతస్థాయి కుటుంబ వరుడు Master in Architecture (సివిల్ ఇంజనీర్ Structures) M.Tech వరుడు కావలెను. డైరెక్ట్ Cont: 9848076185/ 9676050777 (A)

మాదిగ హిందూ: A: 24, Ht: 5'.4", B.Tech., GHMC, A.E.E., A: 30, Ht: 5'.5". M.Sc, Group-I, Officer. 7893013265. (N)

మాల హిందూ: A: 27, Ht: 5'.2", MBBS, M.S. (OBG) A: 24, Ht: 5'.2" Irrigation A.E.E., A:24, Ht: 5'.2", T.S. Genco, A.E. 7893013265. (N)

SC హిందు మాదిగ 34 Years 5'5" M.A T.P.T Contract Lecturer Govt Direct Ph: 9885753748 (A)

బెస్త గంగపుత్ర 30Y, 5'2" Fair MPT (working in Canada) వధువుకి తగిన వరుడు కావలెను. ✆ 9490441269/ 9949074923 (A).

★ ★ ★



వివాహ వేదిక

పీస్ క్రిస్టియన్ మ్యారేజ్‌బ్యూరో. అన్ని కులాల నుండి కన్వర్ట్ అయిన క్రిస్టియన్స్‌కు OC (కమ్మ, కాపు, రెడ్డీస్) BC, SC, ST 1 & 2 సంబంధాలు కలవు. ✆ 9246880866 (A)

ఓన్లీ డాక్టర్స్: ఆల్‌కాస్ట్స్ (1500 ప్రొఫైల్స్) ఫీజు లేదు. సెటిల్డ్ తర్వాత. MBBS, MS, MD, MCH, BDS & MDS లకు 1వ, 2వ దేశ/విదేశీ సంబంధాలు చూడబడును. ✆ 9966808059 (A)

ఓన్లీ కమ్మచౌదరి: డాక్టర్స్/ సాఫ్ట్‌వేర్స్/ MBA/ Govts/ హై రిచర్స్/ బిజినెస్‌మెన్ & All 1వ, 2వ, విడో, దేశ/విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 91544 28084 (A)

డాక్టర్స్ డాక్టర్స్ MBBS, MS, MD, DM & MDS, BDS & All Pharmas 1వ / 2వ & విడో & దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9676071211 (A)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ, Hyd ✆ 9248600342, 8019207503, brahmininformationmatri@gmail.com (A)

కేవలం మాల మాదిగ/ ST/ క్రిస్టియన్ మా ప్రత్యేకత. 1వ, 2వ, లేటు, డైవర్సీ, విడోస్, Govt., సాఫ్ట్‌వేర్ జాబ్స్, దేశ, విదేశ సంబంధాలకు A.P., తెలంగాణల్లో (3 బ్రాంచీలు) ✆ 7095940444. (A)

Specially Doctors MBBS, MD, MS, DM, BDS, MDS & All Pharmకు 1వ, 2వ, లేటు దేశ విదేశ సంబంధాలు అన్ని కులాలకు కుదర్చబడును. Ph: 9866411588 (A)

P.Supriyareddy, Rich Reddy Boys & Girls, India & Abroad Matches, All Emp/Govt/Pvt/ SWE/Doc's/ Business/ Divorcees from all regions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040-23544820, 23545762, Email: palletisupriyareddy@gmail.com (A)

కాపు, బలిజ, మున్నూరుకాపు, తూ॥ కాపు, IIT, IIM, BITS, NRI, MS, Doct, Engg హై ఎడ్యుకేటెడ్ 1st (or) 2nd ఫాస్ట్ సెటిల్‌మెంట్. శ్రీ ప్రియదర్శిని మ్యారేజెస్ 9346344474 (A)

కమ్మచౌదరి, మ్యారేజెస్ (ఫ్రీ రిజి) హైరేంజ్, హై స్టడీస్, Engg and Dr's. Ind, అబ్రాడ్ సం॥/ వి. గోప్యము, లేట్, 1st, 2nd డైవర్సీ సం॥కై 9866287839, sritarakram9@gmail.com (A)

క్షత్రియ, సూర్యవంశం, చంద్రవంశం, బట్రాజులు, MBBS, MD, B.Tech, M.S., Govt, హైరేంజ్ జాబ్స్, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీస్, 1st, 2nd అబ్బాయిలు, అమ్మాయిలు:- సంప్ర॥ M. ధనలక్ష్మి/ 8374514056 (A)

విశ్వబ్రాహ్మణపారాణి అత్యధిక బయోడేటాలతో Govt, USA, డాక్టర్స్, బ్యాంక్/ SWE All in web-site: www.paaraani.com, ఒంగోలు కొండపివిశ్వరూపాచారి/ 9989166590 (A)

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే శ్రీబాలాజీ మ్యారేజ్‌బ్యూరో అన్ని కులాల వారికి వయసుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయుటకు ✆ 9885144375.

fairlinksmatrimony.com ఉచితంగా రిజిస్టర్ చేయండి. మీ కమ్యూనిటీలో మీకు తగ్గ ప్రొఫైల్స్ ఎంపిక చేసుకొని మా ద్వారా వివాహం కుదుర్చుకోండి. Photo & Profile whatsapp ద్వారా కూడా పంపవచ్చు. 93955 66113 (D)

కావ్యశ్రీ మ్యారేజ్‌బ్యూరో: రిజిస్ట్రేషన్ ఫీజు 1000 మా॥ 1వ, 2వ లేట్ మ్యారేజ్, డైవర్స్ విడో విడోవర్స్ పెన్షనర్స్ అన్ని కులాల వారికి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. (స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ✆ 7416303057 (A)

కేవలం యాదవ కుర్మ వివాహసంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్ www.gokulmarriage.com Hyd 9440831748, Gunt-9440759945, VIZ- 9441735157 (A)

Whats App Your Photo & Biodata to 9347262769 we will send the Suitable Matches www.pellisandadi.com Estd.1999 (A)

కమ్మ వారికి దేశ/ విదేశ 1వ/ 2వ వివాహాలకై డా॥/ Eng/ S/W/ Govt/ P.జాబ్స్, బిజినెస్ & కమ్మ కన్వర్టడ్ వారికి సంప్ర॥ శ్రీవారి కళ్యాణ వేదిక. ✆ 9966655116/ 115 (A)

సుజిత మ్యారేజ్‌బ్యూరో అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యకిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదర్చబడును. స్త్రీ॥కు ఫ్రీ, పు॥ సర్వీస్ ఛార్జ్. ✆ 7893688248. (A)

kapunadupellipandiri.com కాపు, తెలగ, బలిజ, మున్నూరు కాపులకు మాత్రమే. అత్యధిక సంబంధాలు, 15 సం॥ల అనుభవం Fee-999/- W/P-9390557592. (A)

20 సం॥ల అనుభవం కల్గిన బ్రాహ్మణ వివాహ వేదిక శ్రీ సత్యసాయి వివాహవేదిక ✆ 9849414098/ 040- 66317515, satyasaivivahavedika.com (A)

★ ★ ★

శుభం గౌడ్స్ మ్యాట్రిమోని, గౌడ్స్ వధూవరులకై దేశ, విదేశ, 1వ, 2వ డా॥, ఇంజనీర్, P.G, డిగ్రీ సం॥లకై సంప్ర॥ B.S. గౌడ్. హైద్రాబాద్. ✆ 9246214511 (A)

మాదిగ ప్రత్యేకత SWE/ డాక్టర్స్, Govt. Pvt జాబ్స్ & బిజినెస్ వారికి 1వ, 2వ పెళ్ళి సంబంధాలకై సంప్ర: స్వప్న వివాహ వేదిక, Sec-bad స్టేషన్. ✆ 9347046175 (A)

"శుభమస్తు" మ్యారేజ్‌బ్యూరో TM Estd: 1995 గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, 1st/ 2nd దేశ/ విదేశ సంబంధాలకై సం॥ "శారదాగౌడ్" లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. 9490479371/ 24150704 (A)

పద్మశాలి కుల బాంధవులకు శుభవార్త!!! స్థా: 1986 నుండి నామమాత్రపు ఫీజుతో సేవలందిస్తున్న సంస్థ ఆధ్వర్యములో పద్మశాలి పరిణయ పరిచయవేదికను దివి. 27.08.2017 ఆదివారం రోజున 9am to 2pm వరకు నిర్వహిస్తున్నారు. సంప్ర॥ వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు, పద్మశాలి భవన్, నారాయణగూడ, హైదరాబాద్ ఫోన్: 040-24765557/ 8/ 9 (A)

SC మ్యారేజ్‌బ్యూరో మాల, మాదిగ & క్రిస్టియన్ మరియు 2వ సంబంధాలు చూపబడును. ECIL, Hyd. 9848994643/ 9989397757, 7032117247 (A)

గౌడ మ్యారేజ్‌బ్యూరో, Hyd, 10 సం॥ అనుభవం గౌడ కులస్థులకు మాత్రమే. మీ అమ్మాయి/అబ్బాయి డాక్టర్స్/ఇంజనీర్స్, NRI/ బిజినెస్/ Pvt జాబ్స్ పెళ్లిసంబంధాలకై 9440454842 (A)

★ ★ ★

ఓన్లీ మున్నూరుకాపు మ్యారేజ్ బ్యూరో, కరీంనగర్. డాక్టర్స్/ ఇంజనీర్స్/ NRI/ Govt. మీరు కోరిన పెళ్లి సంబంధాలకు సంప్ర: భ్రమరాంబ M.B. ✆ 99484 83542. (F)

అదే ఇష్టం..!



భర్త: ప్రియా! నీకు నా అందం బాగా నచ్చుతుందా.. లేక తెలివితేటలా?
ప్రియ: ....
భర్త: ఏంటి మాట్లాడవు?
ప్రియ: మీరు ఇలా జోక్ చేయడం బాగా నచ్చుతుంది.

స్నేహితులతో బయటికి వెళ్తున్నారా...

వారాంతంలో, కుదిరినప్పుడు స్నేహితులంతా బయటకు వెళ్లాలనుకోవడం సహజం. ఈసారి మీ బృందం అలా ప్రయత్నిస్తోంటే 'ఫైండ్ మై ఫ్రెండ్స్' యాప్ మీ ఫోనులో ఉండేలా చూసుకోండి. ఇందులో ముందుగా మన స్నేహితుల వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వెళ్లాలనుకున్న చిరునామా కూడా అందులో పెట్టొచ్చు. ఆ తరవాత మీ స్నేహితులకు అది తెలియకపోయినా, దారితప్పినా అందులోని ఎమర్జెన్సీ అలారం ఎక్కడున్నారనేది తెలియజేస్తుంది. ఆ వివరాలు మీ బృందంలో ఉన్న స్నేహితులందరికీ ఒకేసారి వెళ్లిపోతాయి. దాంతోపాటు వాళ్లెక్కడున్నదీ తెలుస్తుంది. ఈ యాప్ ద్వారా మీ స్నేహితులంతా ఒకేసారి వాట్సాప్ తరహాలో చాటింగ్ కూడా చేసుకోవచ్చు. అయితే ఇక్కడ ఫోన్‌నెంబర్లే కాదు.. చిరునామా సహా వస్తుంది.



కొబ్బరి బేసన్ లడ్డు



కావల్సినవి: సెనగపిండి - రెండు కప్పులు, నెయ్యి- కప్పు, చక్కెర - కప్పు, యాలకులపొడి - అరచెంచా, జీడిపప్పు పలుకులు - పావుకప్పు, పచ్చి కొబ్బరి తురుము - పావుకప్పు, గసగసాలు- చెంచా.

తయారీ: పొయ్యిమీద అడుగు మందంగా ఉన్న గిన్నె పెట్టి చెంచా నెయ్యి వేయాలి. అది కరిగాక సెనగపిండి వేసి పచ్చివాసన పోయేవరకూ వేయించుకోవాలి. తరవాత అందులో అరకప్పు నెయ్యి వేసి బాగా కలిపి దింపేయాలి. ఇప్పుడు ఓ బాణలిలో చెంచా నెయ్యి కరిగించి గసగసాలూ, కొబ్బరితురుమూ వేయించుకోవాలి. దీనికి చక్కెర కూడా కలిపి మెత్తని పొడిలా చేసుకోవాలి. ఈ పొడిని సెనగపిండిలో వేసి అన్నింటినీ బాగా కలపాలి. ఇప్పుడు యాలకులపొడీ, జీడిపప్పు పలుకులూ, మిగిలిన నెయ్యిని కరిగించి వేసి.. ఉండల్లా చుట్టుకోవాలి.

జెల్లీక్లాత్‌తో తుడవడం సులభం!



ఇంటిని శుభ్రం చేస్తున్నపుడు కొన్ని చోట్లకు మన చెయ్యి లోపలికి పోదు. ముఖ్యంగా కంప్యూటరు కీబోర్డూ, రిమోట్, కారూ, ఇరుగ్గా ఉండే మూలలు.. శుభ్రపరచడం చాలా కష్టం. అలాంటి వాటిని శుభ్రం చేసేందుకు కనిపెట్టిందే జెల్లీక్లాత్. ఇది చూడటానికి జెల్‌లా ఉంటుంది. మనకు నచ్చిన ఆకారంలోకి దీన్ని మార్చుకోవచ్చు. చూడటానికి ఆకర్షణీయంగా ఉండటమే కాదు... మనకిష్టమైన రంగుల్లో కూడా దీన్ని ఎంచుకోవచ్చు.

వసుంధర



రోజంతా షూటింగ్ షెడ్యూళ్లు! కారణమేంటో తెలియకుండా కారవాన్‌లో పడిగాపులు!! ఏదో తిన్నామనిపించే భోజనాలు!! మేకప్ తీయడానిక్కూడా సమయం లేకుండా నిద్రపోవడాలు! ఏదో అనుకుంటాంకానీ ఓ కథానాయిక జీవితంలో ఎన్నో ఇబ్బందులుంటాయి. అలాంటప్పుడు.. వాళ్లని సేదదీర్చేది ఓ వెచ్చటి స్నేహహస్తమే!! టేకులు ఎక్కువ తీసుకుంటే 'టేక్ ఇట్ ఈజీ యార్..' అంటుంది ఆ హస్తం! మనసు చికాగ్గా ఉన్నప్పుడు 'మరీ ఇదైపోమాక..' అని ఓదారుస్తుందా గొంతుక. అలాంటి స్నేహాల గురించే వసుంధరతో పంచుకున్నారు మన కథానాయికలు. ఆ స్నేహం సమాజానికి తోడ్పడే సేవాస్ఫూర్తిగానూ ఎలా మారిందో కూడా వివరిస్తున్నారు ఇలా..

ఇట్లు... స్నేహంతో!



ఆమె కోసం ఏడ్చా...

మా నాన్న ఆర్మీలో కల్నల్‌గా చేసేవారు. దాంతో తరచూ రకరకాల ప్రాంతాలకు బదిలీ అయ్యేది. అలా ఎక్కడికి వెళ్లినా కొత్త స్నేహితుల్ని పరిచయం చేసుకునేదాన్ని. చిన్నప్పుడు స్నేహితుల గురించి పెద్దగా గుర్తులేదు. కానీ నాలుగో తరగతిలో అనుకుంటా. జలంధరల్‌లో చదువుకున్నా. అప్పుడు మాత్రం ఒకమ్మాయి నాకు బెస్ట్‌ఫ్రెండ్ అయ్యింది. ఆ తరవాత నాన్నకు బదిలీ అయినప్పుడు తనని వదిలి వెళ్లడం ఇష్టంలేక నేను అక్కడే ఉండి చదువుకుంటానని బాగా ఏడ్చా. తరవాత తప్పదు కాబట్టి వెళ్లిపోయాననుకోండి. ఇప్పుడు మాత్రం స్నేహితుల్ని కలిసే ఏ అవకాశాన్నీ వదులుకోను. దానికోసం ప్రత్యేకంగా ఫ్రెండ్‌షిప్‌డే అనీ పెట్టుకోను. అవకాశం రావాలే కానీ.. నా సమయమంతా వారికోసమే. కొన్నాళ్ల క్రితం ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా దిల్లీ వెళ్లా. నటినయ్యాక మొదటిసారి దిల్లీలో జరిగిన షూటింగ్ అది. అందులో తీరిక దొరకడం ఆలస్యం.. నాతో కలిసి చదువుకున్న కాలేజీ, స్కూలు విద్యార్థుల్ని కలవడానికి వెళ్లిపోయా. ఇక, నేనూ రాశీ, రెజీనా ఒకేసారి సినిమాల్లోకి వచ్చాం. అందుకే మా ముగ్గుర్ని కలిపి నేను '3ఆర్స్' అంటా. ఈ రంగంలో మాకు పోటీ అనేది సర్వసాధారణం అయినా.. ఖాళీ దొరికినప్పుడు మాత్రం మేం ముగ్గురం కలిసి గడుపుతాం. కొంతమందికి అది ఆశ్చర్యంగా అనిపించొచ్చుకానీ.. నాకేమో నచ్చుతుంది.



ఆంగ్లం నేర్పిస్తాం...

నా జీవితంలో స్నేహితులూ ఒక భాగమే. ప్రత్యేకించి స్నేహితుల దినోత్సవం చేసుకున్న సందర్భాలు లేవు కానీ... స్నేహితులతో కలిసిన ప్రతి సందర్భమూ నాకు మధురమే. నేను చెన్నైలోని విమెన్స్ క్రిస్టియన్ కాలేజీలో బీఏ సైకాలజీలో చేరాను. అప్పుడే నాకో పెద్ద స్నేహ బృందం ఏర్పడింది. మేం మొత్తం పదమూడుమంది. చదువుల్లోనే కాదు ఆటపాటల్లో కూడా ఎప్పుడూ ముందుండే వాళ్లం. వాళ్లందరూ ఇప్పుడు వేర్వేరు ప్రాంతాలూ, దేశాల్లో స్థిరపడ్డారు. నేనేమో నా చదువుకి ఏ మాత్రం సంబంధంలేని రంగంలో స్థిరపడ్డాను. అన్నట్లు చెప్పనేలేదు కదూ! మా స్నేహ బృందానికి ఓ పేరూ ఉంది. అదేంటంటారా...'లౌడ్ మౌత్స్'. మా వాట్సాప్ గ్రూప్‌పేరు కూడా అదే. మాకు మరికొంతమంది స్నేహితులూ తోడయ్యారు. అందరం కలిసి 'లైఫ్ ఈజ్ ఏ బాల్' పేరుతో ఓ ఎన్‌జీఓను నడుపుతున్నాం. అందరం కలిసి చెన్నై, హైదరాబాద్ వంటి చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటూ విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలూ, ఆంగ్లం నేర్పిస్తున్నాం. ప్రతిసారీ నేను ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోలేకపోయినా, అవసరం ఉందనుకున్నప్పుడు మాత్రం తప్పనిసరిగా ముందుంటాను. సినిమా రంగంలోనూ నాకు మంచి ఫ్రెండ్సే ఉన్నారు. రకుల్, రాశీ, ప్రగ్యా, సాయిధరమ్ తేజ్, సందీప్‌కిషన్...మేమంతా కలిస్తే బోలెడంత సందడి. ఇక రకుల్ దగ్గర ఎటువంటి రహస్యాలూ దాచను.



పేదలకు అండగా...

స్నేహితులంటే ఒక రంగానికి చెందినవారే కానక్కర్లేదని నా అభిప్రాయం. అందుకే ఇతర రంగాలకు చెందినవారితోనూ నేను సులువుగా కలిసిపోతా. అందులో ఒకరు హైదరాబాద్‌కు చెందిన గైనకాలజిస్టు డాక్టర్ అనగాని మంజుల. మా ఇద్దరివీ ఒకే తరహా అభిరుచులు. తోటివారికి సాయం చేయడంలోనే సంతృప్తి ఉందని భావిస్తాం. మా ఇద్దరికీ ఓ స్నేహితురాలి ద్వారా పరిచయమైంది. ఆ తరవాత మరికొన్నిసార్లు మాట్లాడుకునే సందర్భాలూ ఎదురయ్యాయి. కలిసినప్పుడల్లా సేవకు సంబంధించిన ప్రస్తావన వచ్చేది. అలా ఇద్దరి ఆలోచనలూ కలిశాయి. ఇద్దరం కలిసి కొన్నేళ్లక్రితం 'ప్రత్యూష సపోర్ట్'ని ప్రారంభించాం. దీనిద్వారా తీవ్ర అనారోగ్యాలతో బాధపడే చిన్నారులూ, మహిళలకూ తోచిన సాయం చేస్తున్నాం. స్త్రీలకు వ్యాధులు రాకముందే వాటిని నిరోధించే చైతన్యం తీసుకురావడమే మా లక్ష్యం. మేమిద్దరం అన్నిసార్లు కలిసి మాట్లాడుకోలేకపోవచ్చు. కానీ తరచూ ఏం చేయాలి.. ఎలా చేయాలనేదీ చర్చించుకుని దానికి తగినట్లుగా సాయం చేస్తాం. మొదటి ప్రయత్నంలోనే విజయవాడ ఆంధ్ర ఆసుపత్రిలో ఇరవైమూడు మంది చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించాం. అది మొదలు వ్యాధినిరోధక టీకాలు వేయించడం, మందులు అందించడం వంటివాటితోపాటు వివిధ సేవా సంస్థల అవసరాలకు అనుగుణంగానూ సాయం చేస్తున్నాం. మంచి స్నేహం పదిమందికీ సాయం చేస్తుందని నిరూపించేందుకు ప్రయత్నిస్తున్నాం.

ఇప్పుడూ అవే వేసుకోవాలా?

నేను ఇంటరు రెండో ఏడాది చదువుతున్నా. ఈ వర్షాకాలంలో కాటన్ చుడీదార్లు తడిస్తే ఓ పట్టాన ఆరవు సరికదా.. ఆ తరవాత ముడతలూ పడతాయి. ఆ సమస్య లేకుండా ఉండాలంటే.. అవి కాకుండా ఇంకేం వేసుకోవచ్చో చెప్పండి.
- **శర్వాణి,** రాజమండ్రి



డియర్ వసుంధర
ధన్యా గుత్తా
డిజైనర్

అవును అన్ని కాలాల్లోనూ ఫ్యాషన్ అనుసరించే యువతకు ఈ కాలంలో కాస్త ఇబ్బందే. వర్షాకాలంలో కాటన్‌కి బదులుగా షిఫాన్, జార్జెట్, ఖాదీ వంటివి ఎంచుకోవచ్చు. కావాలనుకుంటే సిగరెట్ ప్యాంట్‌కి జతగా షిఫాన్ రఫుల్‌టాప్ వేసుకోవచ్చు. ఇది చూడ్డానికి కాస్త భారీగా కనిపించినా ఈ కాలానికి అనువైంది. రేయాన్‌లోనూ డిజిటల్ ప్రింట్లున్న దుస్తులు వస్తున్నాయి. వీటిని కూడా మీ వస్త్రధారణకు అనుగుణంగా ఎంచుకోవచ్చు. షిఫాన్‌లూ, జార్జెట్ వస్త్రాలు కూడా సాదాలో కాకుండా ఫ్లోరల్, ఆబ్‌స్ట్రాక్ట్ వంటి ప్రింట్లు ఉండేలా చూసుకోవాలి. టాప్ ఏదయినా పైన సింగిల్ ట్యూనిక్‌లా ఎంచుకోవచ్చు. యాంకిల్ లెంగ్త్ ప్యాంట్లూ, క్యాప్రీలు కూడా ఈ కాలంలో అనువైన ఎంపిక.

ప్రియనేస్తానికి... స్వయంగా!

స్నేహబంధం అంటే.. హ్యాపీఫ్రెండ్‌షిప్ డే అంటూ స్నేహితులకు బ్యాండ్ కట్టడం కాదు. మనం వాళ్లకు అన్నివేళలా అందుబాటులో ఉండాలి. సమస్యల్ని పంచుకోవాలి. పరిష్కారాలు తెలియజేయాలి. ఇవన్నీ మనం వాళ్ల పక్కన లేకుండా కూడా చేయొచ్చు. ఎలాగో తెలుసుకోండి మరి.




సందర్భానుసారంగా: అన్ని వేళలా మీ స్నేహితురాలికి మీరు పక్కనుండి సలహాలివ్వలేరు. అలాగే తన సంతోషంలో పాలుపంచుకునే తీరిక ఉండకపోవచ్చు. అలాంటప్పుడు మీరు గుర్తొచ్చేలా ఇలా ప్రయత్నించి చూడండి. బాధగా ఉన్నా, కోపం వచ్చినా, ఆరోగ్యం బాగాలేకపోయినా నిద్రపట్టపోయినా, ఏదయినా సాధించలేకపోయినా.. ఇలా ప్రతి దానికి సంబంధించి వారిని ఉత్తేజపరిచేలా మంచి సందేశం రాసి ఓ కవరులో పెట్టి ఇవ్వండి. కుదిరితే వాటితోపాటూ చిన్నచిన్న కానుకలూ ఇచ్చి చూడండి. అంటే నిద్రపట్టనప్పుడు చదవాల్సిన ఉత్తరంతోపాటూ ఒక చిన్న కథల పుస్తకం పెట్టండి. అలంకరణకు సంబంధించి సందేశం ఇచ్చే కవరులో చిన్న చిన్న రబ్బరు బ్యాండ్లూ, బొట్టు బిళ్లల ప్యాకెట్టు ఉండేలా చూడండి.

52 కార్డులు: మీ స్నేహితురాలిలో మీకు నచ్చిన 52 విషయాలను ఒక్కొక్క కార్డ్ మీద రాసి వాటిని మీకు నచ్చినట్టుగా అలంకరించండి. వీలైతే ప్రతిదానిమీదా మీ ఇద్దరు గుర్తుంచుకోదగ్గ సంఘటనలకు సంబంధించిన ఫోటోలు అతికించే ప్రయత్నం చేయొచ్చు. వీటన్నింటినీ కలిపి ఓ శాటిన్ రిబ్బను కట్టి ఇవ్వండి.

బంగారం వెండి

5న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	2,712	2,730
వెండి (గ్రా)	39.80	41.10



	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమండ్రి		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	-------	-------	29,400	29,700	29,450	29,580	29,000	29,200	29,480	29,600
ఆర్నమెంట్	-------	-------	27,300	27,500	27,270	27,370	27,120	27,300	27,120	27,230
వెండి(కిలో)	-------	-------	38,800	39,600	38,600	39,200	37,300	38,500	39,500	39,900

వ్యర్థాలు వదిలించుకుందాం!

మనం తీసుకునే ఆహారంవల్లా, సరైన వ్యాయామం లేకపోవడం వల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ఆ ప్రభావం మన చర్మంపైనా పడుతుంది. ఇతరత్రా అనారోగ్య సమస్యలు కూడా రావచ్చు. వాటిని అదుపులో ఉంచుకోవాలంటే శరీరంలోని వ్యర్థాలని బయటకు పంపాల్సిందే. అందుకు ఉపకరించే ఆసనాలివి..



పరివృత్త ఉత్కటాసనం: ముందుగా నిటారుగా నిలబడి చేతులని నమస్కార ముద్రలో ఉంచాలి. మోకాళ్లను కొద్దిగా వంచి కుర్చీలో కూర్చున్నట్టుగా ఊహించుకుని గాల్లో కుర్చోవాలి. అలానే ఉండి నడుమూ, చేతులూ కుడి పక్కకు ట్విస్ట్ చేసి ఉంచాలి. ఇలా ఐదుసార్లు ఊపిరి పీల్చుకుని యథాస్థానానికి రావాలి. మళ్లీ ఎడమవైపు తిరిగి శరీరాన్ని ట్విస్ట్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పొట్టలోని వ్యర్థాలు బయటకు పోతాయి. బరువు తగ్గుతారు. వ్యాధినిరోధకశక్తి కూడా పెరుగుతుంది.



జఠర పరివృత్తాసనం 1

వెల్లకిలా పడుకుని రెండు చేతులూ ఛాతీకి సమాంతరంగా చాపి ఉంచి... కాళ్లను మడిచి పైకి లేపి ఉంచాలి. ఇప్పుడు కుడికాలి అరిపాదాన్ని ఎడమ కాలి మోకాలిని తాకుతున్నట్టుగా ఉంచాలి. ఇలా వీలైనంత సేపు ఉన్న తర్వాత యథాస్థానానికి రావాలి. ఇప్పుడు ఎడమకాలి అరిపాదాన్ని... కుడికాలి మోకాలికి తాకించి ఉంచాలి. దీనివల్ల వ్యర్థాలు పోయి జుట్టూ, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణశక్తి మెరుగవుతుంది.



డాక్టర్ **మణిపవిత్ర**
యోగా నిపుణురాలు
7702491110



జఠర పరివృత్తాసన 2

వెల్లకిలా పడుకుని రెండు చేతులనీ ఇరుపక్కలకు చాపి ఉంచాలి. రెండు కాళ్లనూ కొద్దిగా మడిచి ఉంచి కాళ్లను ఎడమవైపు తిప్పాలి. ఇలా వీలైనంత సేపు ఉన్నాక కుడివైపు తిరిగే ప్రయత్నం చేయాలి. ఇలా చేయడం వల్ల వ్యర్థాలు తొలగి చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది. మొటిమల సమస్యలు కూడా ఉండవు.



మరీచయాసన పరివృత్తి

ముందుగా సుఖాసనంలో కూర్చుని చేతులని నమస్కార ముద్రలో ఉంచాలి. కుడికాలిని.. ఎడమ కాలి తొడపై నుంచి రానివ్వాలి. ఇప్పుడు చేతులూ, నడుమూ, తలని ట్విస్ట్ చేసి కుడిచేతి వైపు తిరగాలి. ఇలా ఉండి ఐదు నుంచి ఆరుసార్లు శ్వాస తీసుకుని వదిలిన తర్వాత... యథాస్థితికి రావాలి. ఇప్పుడు ఎడమకాలిని కుడికాలి తొడపై నుంచి రానివ్వాలి. తలా, చేతులూ, నడుమూ... అన్నీ ఎడమచేతివైపు తిరగాలి.

విదేశీ మారకపు రేట్లు



(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం	కరెన్సీ	కొనుగోలు	అమ్మకం	కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	57.85	67.08	ఆస్ట్రేలియా డాలరు	45.83	53.08	కువైట్ దినార్	173.85	216.99
పౌండ్ స్టెర్లింగ్	75.41	87.46	సింగపూర్ డాలరు	42.50	50.35	ఒమన్ రియాల్	153.39	175.53
యూరో	68.10	79.00	థాయ్ బాత్/100	173.80	207.85	సౌదీ రియాల్	15.38	18.24
జపనీస్ యెన్/100	52.26	60.62	బహ్రెయిన్ దినార్	156.76	179.55	యూఏఈ దిర్హమ్	15.75	18.40

ఈనాడు బిజినెస్ వారాంతం



కోడిగుడ్లు

5వ తేదీకి ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	313	వరంగల్	315
చిల్లరగా (ఒక గుడ్డు)	3.75	విశాఖపట్నం	323
బెంగళూరు	360	చెన్నై	372
6న		చిత్తూరు	365
విజయవాడ/గోదావరి	316	నమక్కల్	360

ఏసీసీఏతో స్ట్రాటజెమ్ ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: దేశీయంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తరహాలో అంతర్జాతీయంగా అకౌంటింగ్ రంగంలో 180 దేశాల్లో గుర్తింపు ఉన్న అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఏసీసీఏ)తో హైదరాబాద్‌కు చెందిన స్ట్రాటజెమ్ ఫైనాన్షియల్ స్కూల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఏసీసీఏ ప్రోగ్రామ్‌ను ఇక్కడి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తుంది. ఏసీసీఏ అకౌంటింగ్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేయడానికి 2-3 ఏళ్ల పడుతుందని, ఏసీసీఏకు గుర్తింపు ఉన్న ఏ దేశంలోనైనా అకౌంటింగ్ నిపుణుడిగా సేవలు అందించవచ్చని స్ట్రాటజెమ్ ఫైనాన్షియల్ స్కూల్ సీఈఓ మహేశ్ తెలిపారు. భారత్‌లో ఏసీసీఏపై అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నామని, తమకు భారత్‌లో 14 మంది లెర్నింగ్ భాగస్వాములు ఉన్నారని ఏసీసీఏ అధిపతి (అంతర్జాతీయ అభివృద్ధి) మహ్మద్ సాజిద్ ఖాన్ తెలిపారు. ఏసీసీఏ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన చాలా మంది భారతీయులు విదేశాల్లో సేవలు అందిస్తున్నారని, భారత్‌లో దాదాపు 500 ఏసీసీఏ సభ్యత్వం ఉన్న అకౌంటింగ్ నిపుణులు ఉన్నారని చెప్పారు. దేశీయ కంపెనీలు అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తున్నందున అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఖాతాలను తయారు చేసే అవసరం పెరుగుతోందని, అందువల్ల ఏసీసీఏ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసే వారి సంఖ్య భవిష్యత్తులో గణనీయంగా పెరగగలదని ఏసీసీఏ డైరెక్టర్ (వర్ధమాన మార్కెట్లు) లుసికా రియల్ మార్టిన్ అన్నారు. ఏసీసీఏ లాభాపేక్ష రహిత సంస్థని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎ.రాజేంద్ర ప్రసాద్ తమ విశ్వవిద్యాలయం ద్వారా కూడా ఏసీసీఏ ప్రోగ్రామ్‌ను విద్యార్థులకు అందించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

నాగార్జున అగ్రికెమ్ ఆదాయం రూ.186 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలిత్రైమాసికానికి నాగార్జున అగ్రికెమ్ నికర లాభం తగ్గింది. ఏడాదిక్రితం ఇదే కాలంలో రూ.2.05 కోట్ల లాభాన్ని ప్రకటించగా.. 2017, జూన్‌తో ముగిసిన త్రైమాసికానికి రూ.1.8 కోట్లకు తగ్గిందని కంపెనీ తెలిపింది. ఆదాయం మాత్రం రూ.182.84 కోట్ల నుంచి రూ.186.56 కోట్లకు చేరింది.

స్పార్క్ నిరాశాజనకం

దిల్లీ: జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో సన్‌ఫార్మా పరిశోధన, ఔషధ ఆవిష్కరణ విభాగం సన్‌ఫార్మా అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ కంపెనీ (స్పార్క్) రూ.78.84 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నష్టం రూ.36.14 కోట్లుగా ఉంది. ఇక మొత్తం ఆదాయం రూ.24.50 కోట్ల నుంచి రూ.24.62 కోట్లకు చేరింది.

రక్తంలోకి నేరుగా ఆక్సిజన్!

- నానో బుడగలను తయారు చేసిన హైదరాబాదీ అంకురం 'ఆవోద్'
- మార్కెట్‌లోకి తెచ్చేందుకు ఔషధ కంపెనీలతో చర్చలు
- చిన్న పరిశ్రమల శాఖ నుంచి రూ.10 లక్షల సాయం



అంబటి శివ మల్లికార్జున రెడ్డి

ఈనాడు - హైదరాబాద్

రోగులు నోటి ద్వారా ఆహారం తీసుకోలేని పరిస్థితుల్లో శరీరానికి ఆహారాన్ని నరాల ద్వారా అందిస్తారు.

మరి గాలి పీల్చుకోలేని పరిస్థితుల్లో ముక్కుకు మాస్క్ ద్వారా అందించే బదులు నేరుగా ఆక్సిజన్‌ను రక్తంలోకే పంపితే..

ఇదే ఆలోచన అంబటి శివ మల్లికార్జున రెడ్డి అనే యువ ఔత్సాహికుడికి వచ్చింది. దాన్ని ఇద్దరు మిత్రులు రాజేంద్ర, హరీశ్‌లతో పంచుకుని నేరుగా రక్తంలోకి ఆక్సిజన్ పంపే విధంగా నానో బుడగలను తయారు చేశారు. ఆవోద్ లైఫ్‌సైన్సెస్ అంకుర కంపెనీని స్థాపించి పరిశోధనలు చేస్తున్నారు.

ఆస్మా, న్యుమోనియా, శ్వాసకోశ వ్యాధులున్నవారు అస్వస్థతకు గురై అత్యవసర వైద్య విభాగం (ఇంటెన్సివ్ కేర్)లో ఉన్నప్పుడు వారికి మాస్క్ ద్వారా ఆక్సిజన్ అందించడం కష్టం. రక్తం ద్వారా తగినంత ఆక్సిజన్ అందకపోతే.. మెదడులోని నాడీ కణాలు (సెల్స్) చనిపోతాయి. మెదడులో ఆ భాగం నియంత్రించే శరీర భాగం పని చేయకుండా పోతుంది. ఇటువంటి వారికి నేరుగా రక్తంలోకి ఆక్సిజన్‌ను పంపడానికి నానో బుడగలను తయారు చేశారు. పొడి రూపంలో ఉండే వీటిని శరీరానికి శక్తి నిచ్చే సెలైన్ వంటి ద్రవ పదార్థంలో కలిపి నరాల్లోకి పంపవచ్చు. ప్రస్తుతం వైద్య పరీక్షలకు ముందు పరీక్షలు (ప్రిక్లినికల్ పరీక్షలు) జరుగుతున్నాయని, దీన్ని అవుట్ లైసెన్సింగ్ ద్వారా పెద్ద కంపెనీలకు అప్పగించి క్లినికల్ పరీక్షలు నిర్వహించడం, అంతిమంగా మార్కెట్‌లోకి తీసుకురావాలని భావిస్తున్నామని శివ మల్లికార్జున రెడ్డి 'ఈనాడు'కు చెప్పారు. ఇందుకు హైదరాబాద్‌కు చెందిన ఒకటి, రెండు ఫార్మా కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ వినూత్న ఉత్పత్తికి భారత్, అమెరికాలలో మేధో సంపత్తి హక్కులకు దరఖాస్తు చేశారు.



మెదడులో రక్తం గడ్డకట్టి (క్లాట్స్) ఎర్ర రక్త కణాల ద్వారా ఆక్సిజన్ మెదడు కణాలకు అందని పరిస్థితుల్లో కూడా ఈ నానో బుడగలు ఆ కణాలకు ఆక్సిజన్‌ను అందించగలవని తమ ప్రయోగాల్లో వెల్లడైనట్లు మల్లికార్జున వివరించారు. 'శరీరంలో కేన్సర్ కణాలు తమ చుట్టు పక్కలకు ఆక్సిజన్ రాకుండే చూసుకుంటాయి. అప్పుడే అవి త్వరగా వృద్ధి చెందుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో నానో బుడగల ద్వారా ఆక్సిజన్‌ను పంపి కేన్సర్ కణాలను బలహీన పరిచి కిమో, రేడియో థెరపీలు మరింత సమర్థంగా పని చేసేటట్లు చూడొచ్చు' అని తెలిపారు.

చిన్న పరిశ్రమల శాఖ సాయం

ఆక్సిజన్ ఉన్న నానో బుడగలను అభివృద్ధి చేయడానికి మల్లికార్జున బృందం రూ.15 లక్షలు ఖర్చు చేసింది. వీరి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని గుర్తించిన కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంకుర కంపెనీలను ప్రోత్సహించే ప్రత్యేక పథకం కింద రూ.10 లక్షలను సాయం (గ్రాంట్)గా గత ఏడాది ఆగస్టులో అందించింది. 'స్టార్టప్ ఇండియా' కింద అంకుర కంపెనీలను ప్రోత్సహించడానికి ఏర్పడ్డ అంతర్ మంత్రిత్వ శాఖల బోర్డు (ఐఎంబీ) ఈ అంకుర కంపెనీకి పన్ను ప్రయోజనాలను ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చింది. దీని ప్రకారం అంకుర కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి పదేళ్లలో వరుసగా మూడేళ్లు ఏడాదికి రూ.25 కోట్ల వరకూ వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు పొందొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఐఎంబీ ధ్రువీకరణ పొందిన ఏకైక అంకురం తమదేనని మల్లికార్జున చెప్పారు. ప్రయోగాలను ముందుకు తీసుకువెళ్లేందుకు 10 లక్షల డాలర్ల (దాదాపు రూ.6.5 కోట్లు) నిధులను సమీకరించాలని భావిస్తున్నామని మల్లికార్జున చెప్పారు. తాము ముగ్గురం ఔషధ, వైద్య రంగానికి చెందిన ఉన్నత విద్యను అభ్యసించామని వివరించారు. వచ్చే 3-4 ఏళ్లలో ఈ వినూత్న ఉత్పత్తి మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

పరుగు ముందుకే!

- 60% మదుపర్ల ఆశాభావం
- పీహెచ్‌డీ చాంబర్ సర్వే

దిల్లీ: ప్రస్తుతం మన స్టాక్ మార్కెట్లు రోజుకో రికార్డు బద్దలు కొడుతూ అప్రతిహంగా దూసుకెళ్తున్నాయి. అయితే ఈ జోరు ఎప్పటి వరకు అన్న ప్రశ్న సగటు మదుపరి మదిలోకి తప్పనిసరిగా వస్తుంది. ఈ ప్రశ్న వాళ్లనే అడిగితే.. మార్కెట్లు మరింత ముందుకు వెళ్తాయని 60 శాతం మంది మదుపర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత స్థాయి నుంచి సమీప భవిష్యత్‌లో 10 శాతానికి పైగా ప్రతిఫలం అందిస్తాయని పీహెచ్‌డీ రీసెర్చ్ బ్యూరో చేసిన సర్వేలో పేర్కొన్నారు. పరిశ్రమ సంఘం పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీకి ఇది పరిశోధన విభాగం. 243 మంది రిటైల్ మదుపర్లు, పెద్ద మదుపర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. 60 శాతం మంది మార్కెట్ మరింత పెరుగుతుందని అంచనా వేయగా, 25 శాతం మంది మార్కెట్లు ప్రస్తుత స్థాయిల వద్దే ఉండొచ్చని వెల్లడించారు. 15 శాతం మంది సూచీలు 10 శాతం పడొచ్చని అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం తగ్గడం, ద్రవ్యలోటు అదుపులో ఉండటం, సానుకూల అంశాలతో మన ఆర్థిక వ్యవస్థ మూలాలు బలంగా ఉన్నాయని, మార్కెట్లకు ఇవి తోడ్పడుతున్నాయని పీహెచ్‌డీ చాంబర్ అధ్యక్షుడు గోపాల్ తెలిపారు. ముడి చమురు వంటి అంతర్జాతీయ కమొడిటీ ధరలు, ప్రభుత్వం చేపడుతున్న ఆర్థిక సంస్కరణలు, ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం మార్కెట్లకు కీలకం కానున్నాయని అన్నారు.

ఆంధ్రా సిమెంట్స్ నష్టం రూ.25 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి జేపీ గ్రూప్‌నకు చెందిన ఆంధ్రా సిమెంట్స్ రూ.25.57 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఏడాది క్రితం ఇదే కాలం నష్టం రూ.20.85 కోట్ల కంటే పెరిగింది. సమీక్ష త్రైమాసికానికి ఆదాయం రూ.101.04 కోట్ల నుంచి రూ.129.17 కోట్లకు చేరింది.

లాభాల్లోకి జేపీ అసోసియేట్స్

దిల్లీ: జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో జేపీ అసోసియేట్స్ స్టాండలోన్ ప్రాతిపదికన రూ.764.99 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.602.95 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. ఇక మొత్తం ఆదాయం రూ.1,836.61 కోట్ల నుంచి రూ.2,602.9 కోట్లకు పెరిగింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో మొత్తం వ్యయాలు రూ.2,703.26 కోట్ల నుంచి రూ.2,444.13 కోట్లకు చేరాయని కంపెనీ బీఎస్ఈకి తెలిపింది. ఇక ఈక్విటీ సంబంధిత మార్గాల ద్వారా రూ.2000 కోట్ల వరకు నిధుల సమీకరించాలన్న ప్రతిపాదనకు కంపెనీ ఆమోదం తెలిపింది. జేపీ అసోసియేట్స్‌కు సిమెంట్, స్థిరాస్తి, ఆతిథ్యం, విద్యుత్ రంగాల్లో వ్యాపారాలు ఉన్నాయి.

సిండికేట్ బ్యాంక్ నష్టం రూ.263 కోట్లు

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ప్రభుత్వ రంగ సిండికేట్ బ్యాంక్ రూ.263.19 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.79.13 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయడం గమనార్హం. మొండిబకాయిలపై కేటాయింపులు గణనీయంగా పెరగడం ఇందుకు కారణమని బ్యాంక్ తెలిపింది. ఇక మొత్తం ఆదాయం రూ.6,419.12 కోట్ల నుంచి రూ.6,171.49 కోట్లకు తగ్గింది. కార్పొరేట్, టోకు బ్యాంకింగ్ ఆదాయం రూ.2,562.28 కోట్ల నుంచి రూ.2,088.98 కోట్లకు పరిమితమైంది. ఇక రిటైల్ బ్యాంకింగ్ కార్యకలాపాల ఆదాయం మాత్రం రూ.1,973.66 కోట్ల నుంచి రూ.1,984.67 కోట్లకు స్వల్పంగా పెరిగింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో సిండికేట్ బ్యాంక్ ఆస్తుల నాణ్యత తగ్గింది. మొత్తం అడ్వాన్సుల్లో స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 7.53 శాతం నుంచి 9.96 శాతానికి, నికర ఎన్‌పీఏలు 5.04 శాతం నుంచి 6.27 శాతానికి చేరాయి. ఫలితంగా కేటాయింపులు రూ.774.41 కోట్ల నుంచి 79 శాతం వృద్ధితో.. రూ.1,385.66 కోట్లకు పెరిగాయి.

చిన్న బ్యాంకుల విలీనం సహేతుకం కాదు

- చిన్న, మధ్య తరహా సంస్థలకు ఇబ్బంది
- రిసర్జెంట్ ఇండియా నివేదిక వెల్లడి

దిల్లీ

చిన్న బ్యాంకులను విలీనం చేయడం సహేతుకం కాబోదని రిసర్జెంట్ ఇండియా నివేదిక పేర్కొంది. వాటిని విలీనం చేయడం వల్ల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎమ్ఎస్ఎమ్ఈ)కు రుణాల సమీకరణలో ఇబ్బందులు ఎదురవుతాయని ఆ నివేదిక వెల్లడించింది. ఎందుకంటే సాధారణంగా చిన్న బ్యాంకులన్నిటినీ కలిపి పెద్ద బ్యాంకులుగా మార్చడం వల్ల... ఆ బ్యాంకులు చిన్న సంస్థలకు తక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వడానికి పెద్దగా ఆసక్తి చూపవని విశ్లేషించింది. 'వ్యక్తుల ప్రయోజనాల కంటే అధిక రుణ లావాదేవీలపై పెద్ద బ్యాంకులు ఎక్కువగా దృష్టి సారిస్తూ ఉంటాయి. తద్వారా సగటు సంస్థలకు రుణ లభ్యత కుంటుపడుతుంది. పైగా పెద్ద బ్యాంకులు అనేసరికి వాటి సేవలు మనకు అందవేమో నన్న ఉద్దేశంతో చాలామంది వాటికి దూరంగా ఉంటూ ఉంటారు. అంతేకాకుండా ఆ బ్యాంకుల్లో లావాదేవీల రుసుములు కూడా అధిక స్థాయిలో ఉంటాయి. పెద్ద బ్యాంకులుగా మారడం వల్ల వాటి కార్యకలాపాలు విస్తృత స్థాయిలో ఉంటాయి. అందువల్ల చిన్న, మధ్యతరహా సంస్థలకు అవసరమయ్యే తక్కువ మొత్తం రుణాలపై ఆ బ్యాంకులు పెద్దగా దృష్టి పెట్టవు. ఇది చిన్న, మధ్యతరహా సంస్థలకు అవసరమైన రుణ సదుపాయాలను ప్రభావితం చేస్తుంది. తద్వారా చిన్న సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది' అని రిసర్జెంట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి ప్రకాశ్ గడియా వివరించారు. దేశంలో అత్యధిక స్థాయిలో చిన్న, మధ్యతరహా సంస్థలు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. దేశ తయారీ రంగంలో వీటి వాటా 45 శాతం పైనే ఉంది. వీటి నుంచి జరిగే ఎగుమతులు 40 శాతం వరకు ఉంటున్నాయి. అంతేకాక, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వీటి శాతం 8 దాకా ఉంది.

రివర్స్ ఛార్జీ ఎవరికి వర్తిస్తుందంటే..



సతీష్ సరాఫ్

వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) చట్టమే ఓ పట్టాన అర్థం కాని అధ్యాయం. అందులో రివర్స్ ఛార్జీ విధానమంటే ఎవరూ చెప్పలేకపోవచ్చు. ఇప్పటికీ దీనిపై అటు వ్యాపారుల్లో.. ఇటు వినియోగదారుల్లో ఎన్నో సందేహాలు ఉన్నాయి. ఈ ఛార్జీ దేనికి వర్తిస్తుందో.. దేనికి వర్తించదో అన్నది సందిగ్ధం. ఇది ఓ కఠిన విధానమనే ఆందోళనా వేధిస్తోంది.

జీఎస్‌టీలో రెండు రకాల ఛార్జీలు ఉంటాయి. ఒకటి ఫార్వర్డ్ ఛార్జీ, రెండోది రివర్స్ ఛార్జీ. మామూలుగా కొనుగోలుదార్లనుంచి వసూలు చేసిన పన్ను మొత్తాన్ని విక్రయదారు ప్రభుత్వానికి చెల్లిస్తుంటాడు. దానిని ఫార్వర్డ్ ఛార్జీ అంటారు.

అలాకాకుండా కొనుగోలుదారే నేరుగా ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తే.. అప్పుడది రివర్స్ ఛార్జీ విధానం (ఆర్ఎంసీ) అవుతుంది.

విక్రయదారుకు వర్తించే అన్ని నియమ నిబంధనలూ ఇక్కడ కొనుగోలుదారుకు వర్తిస్తాయన్న మాట. చివరకు జరిమానా నిబంధనలు కూడా.

ఐటీసీ వర్తింపు..

జీఎస్‌టీ చట్టానికి లోబడి కొనుగోలుదార్లు పన్ను చెల్లించినప్పుడు రివర్స్ ఛార్జీ కింద ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొందేందుకు వీలుంటుంది. అంటే.. సాధారణంగా వస్తువులను విక్రయించినప్పుడు, సేవలను అందించినప్పుడు ఐటీసీని పొందేందుకు ఏవైతే నిబంధనలు వర్తిస్తాయో, రివర్స్ ఛార్జీ కింద జరిపే లావాదేవీలకు కూడా వర్తిస్తాయన్నమాట.

జీఎస్‌టీ చట్టంలో రివర్స్ ఛార్జీని రెండు రకాలుగా వర్గీకరించారు. ఒకటి నిర్దిష్ట (స్పెసిఫైడ్) సేవలు లేదా వస్తువులపై విధించే రివర్స్ ఛార్జీ. రెండోది సాధారణ (జనరల్) రివర్స్ ఛార్జీ.

నిర్దిష్ట రివర్స్ ఛార్జీ (ఎస్ఆర్‌సీ)

రివర్స్ ఛార్జీ పన్ను పరిధిలోకి కొన్ని రకాల వస్తువులు, సేవలను ప్రభుతం తీసుకొచ్చింది. ఈ విభాగంలో నమోదైన, నమోదు కానటువంటి వారికి కూడా రివర్స్ ఛార్జీ వర్తిస్తుంది. రివర్స్ ఛార్జీ కింద పన్ను చెల్లించేవారికి వార్షిక టర్నోవరు పరిమితి రూ.20 లక్షల్లోపు ఉన్నప్పటికీ జీఎస్‌టీ కింద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఉదాహరణకు.. సరకు రవాణా ఏజెన్సీ (జీటీఏ)ని తీసుకుందాం. జీటీఏపై 5 శాతం పన్ను వర్తిస్తుంది. జీటీఏకి చెల్లించిన మొత్తంపై రివర్స్ ఛార్జీ కింద గ్రహీత (సేవలు పొందిన వ్యక్తి లేదా సంస్థ) 5 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే గత సేవా పన్ను చట్టం ప్రకారం పన్ను మొత్తంలో కొంత సరఫరాదారు.. కొంత గ్రహీత చెల్లించేవారు. జీఎస్‌టీ విషయానికొస్తే పూర్తిగా గ్రహీతనే పన్ను చెల్లించాలి.

జనరల్ రివర్స్ ఛార్జీ (జీఆర్‌సీ)

జీఎస్‌టీ చట్టంలో ఈ విభాగానికి ప్రత్యేకంగా వస్తువులు, సేవలను కేటాయించలేదు. ఈ కింది అన్ని షరతులు వర్తించే లావాదేవీలకు జనరల్ రివర్స్ ఛార్జీ వర్తిస్తుంది.

- ✦ జీఎస్‌టీ కింద నమోదైన కొనుగోలుదారు
- ✦ జీఎస్‌టీ కింద నమోదుకానటువంటి విక్రయదారు
- ✦ జీఎస్‌టీ పరిధిలో పన్ను వర్తించే వస్తు, సేవలు
- ✦ ఒక రోజులో ఒక్కరోజులో నమోదుకాని వ్యక్తులకు అందరికీ చేసిన చెల్లింపులు కలిపి రూ.5,000 మించితే - జీఆర్‌సీ వర్తిస్తుంది.



పై ప్రకారం చూస్తే జీఎస్‌టీ కింద నమోదుకాని వ్యక్తి వద్ద జీఎస్‌టీ కింద నమోదైన వ్యక్తి వస్తువులను కొనుగోలు చేసినప్పుడు లేదంటే సేవలు పొందినప్పుడు జీఆర్‌సీ వర్తిస్తుందన్నమాట.

ఈ విభాగంలో రివర్స్ ఛార్జీ చూడటానికి సరళంగా కనిపిస్తున్నప్పటికీ.. అమలు విషయంలో మరోలా ఉంటుంది. అయితే ఎక్కువ మంది పన్ను పరిధిలోకి వచ్చేందుకు ఇది తోడ్పడుతుంది. నమోదు కానటువంటి వ్యక్తుల దగ్గర వస్తువులు, సేవలు పొందకూడదని చాలా మంది కార్పొరేట్లు నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సంస్థలకు వస్తువులు, సేవలు సరఫరా చేయాలంటే ముందుగా జీఎస్‌టీ కింద నమోదుకావాలి. అప్పుడే వస్తు, సేవలను అందించే వీలుంటుంది.

తయారీ, ట్రేడింగ్, సేవల సదుపాయం లాంటి ప్రధాన వ్యాపారాలకు మాత్రమే కాకుండా.. మూలధన వ్యయం, ఖర్చులపై చేసే చెల్లింపులకు కూడా వర్తిస్తుంది. ఈ కింది ఉదాహరణలు చూద్దాం.

✦ జీఎస్‌టీ కింద నమోదు కానటువంటి ఓ చార్టర్డ్ అకౌంటెంట్ జీఎస్‌టీ కింద నమోదైన ఓ వ్యాపార సంస్థకు ఆడిట్ సేవలను అందిస్తున్నాడని అనుకుందాం. ఇక్కడ సరఫరాదారు (చార్టర్డ్ అకౌంటెంట్) జీఎస్‌టీ కింద నమోదుకాలేదు. గ్రహీత (వ్యాపార సంస్థ) జీఎస్‌టీ కింద నమోదైంది. చార్టర్డ్ అకౌంటెంట్ అందించే సేవలపై జీఎస్‌టీ వర్తిస్తుంది. అప్పుడు చారర్డ్ అకౌంటెంట్ సేవలకు గాను చెల్లించిన మొత్తంపై రివర్స్ ఛార్జీ కింద ఆ వ్యాపార సంస్థ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆ మొత్తాన్ని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద తిరిగి పొందొచ్చు.

✦ జీఎస్‌టీ నమోదు అయిన కంపెనీ తన ఉద్యోగులకు భోజన సరఫరా అందించే కాంట్రాక్టును జీఎస్‌టీ కింద నమోదు కానటువంటి కేటరింగ్ సంస్థకు అప్పగించింది. ఈ సందర్భంలో ఆ కంపెనీ రివర్స్ ఛార్జీ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఆహార పానీయాల సేవలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వర్తించనందున ఐటీసీ వర్తించదు.

✦ జీఎస్‌టీ కింద నమోదు అవసరం లేని వ్యవసాయదారు నుంచి పన్ను పరిధిలో ఉన్న వస్తువులను నమోదైన వ్యక్తి కొనుగోలు చేస్తే రివర్స్ ఛార్జీ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సరఫరా చేసిన వస్తువులకు పన్ను వర్తిస్తుండటం, వ్యవసాయదారు జీఎస్‌టీ కింద నమోదైన వ్యక్తి కాకవపోడం ఇందుకు కారణం.

✦జీఎస్‌టీ కింద నమోదు కాని వ్యక్తి నుంచి మళ్లీ నమోదు కాని వ్యక్తే వస్తువులను కొనుగోలు చేసినప్పుడు రివర్స్ ఛార్జీ వర్తించదు. ఇద్దరూ జీఎస్‌టీ కింద నమోదుకాని వారే కావడం ఇందుకు కారణం.

✦జీఎస్‌టీ కింద నమోదైన వ్యక్తికి ఒక కాంపోజిషన్ డీలరు వస్తువులను సరఫరా చేస్తే రివర్స్ ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇక్కడ ఇద్దరూ జీఎస్‌టీ కింద నమోదైనవారు కావడమే.

రశీదు తప్పనిసరి

నమోదు కాని అమ్మకందారు నుంచి పొందిన వస్తు, సేవలపై రివర్స్ ఛార్జీ కింద చేసిన చెల్లింపున్నింటికీ కొనుగోలుదారు రశీదు ఇవ్వాల్సి ఉంటుంది. ఇన్‌వాయిస్ కూడా తప్పనిసరి. ఈ ఇన్‌వాయిస్ ఆదారంగానే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందేందుకు కొనుగోలుదారు అర్హుడవుతాడు.

జీఎస్‌టీకి సంబంధించి మీ సందేహాలను మాకు పంపండి. మా మెయిల్ అడ్రస్: businessdesk@eenadu.net; eenadubusinessdesk@gmail.com

నిర్దిష్ట రివర్స్ ఛార్జీ పరిధిలోకి వచ్చే సేవలు, వస్తువులు

✦ **సేవలు**

● దిగుమతి సేవలు ● నిర్దిష్ట మొత్తానికి మించి వస్తు సరఫరా జరిగినప్పుడు సరకుల రవాణా ఏజెన్సీ అందించే సేవలు ● న్యాయ సేవలు ● మధ్య వర్తిత్వ సేవలు ● ప్రాయోజిత సేవలు ● ప్రభుత్వం, స్థానిక అధికారులు అందించే కొన్ని రకాల సేవలు ● కంపెనీ డైరెక్టర్లు అందించే సేవలు ● బీమా ఏజెన్సీల సేవలు ● వసూళ్ల ఏజెన్సీల సేవలు ● భారత్ వెలుపల నుంచి భారత్‌లోని కస్టమ్స్ కేంద్రం వరకు ఓడల ద్వారా జరిగే సరకు రవాణా ● బదలాయింపు లేదా ఉపయోగ అనుమతి లేదా కాపీ రైట్ల వినియోగం తదితర సేవలు ● ఇ-కామర్స్ ఆపరేటర్ల ద్వారా క్యాబ్ సేవలు

✦ **వస్తువులు**

1) పొగాకు 2) జీడిపిక్క

పైన పేర్కొన్న సేవలు, వస్తువులకు రివర్స్ ఛార్జీ కింద కొనుగోలుదారు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

కాస్త కఠినమే..

గతంలోని సేవా పన్ను, విక్రయ పన్నుల విధానంలో రివర్స్ ఛార్జీ విధానం సరళంగా ఉండేది. అదే జీఎస్‌టీలో మాత్రం రివర్స్ ఛార్జీ నిబంధనలు ఆచరించడానికి కాస్త కఠినమైనవనే చెప్పొచ్చు. ఒకవేళ రివర్స్ ఛార్జీ విధానం లేకపోయినప్పటికీ ప్రభుత్వ ఆదాయాలపై పెద్దగా ప్రభావం ఉండదు. చాలా సందర్భాల్లో రివర్స్ ఛార్జీ కింద చెల్లించిన పన్ను మొత్తం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో తిరిగి పొందే వీలుండటమే ఇందుకు కారణం.

(రచయిత చార్టర్డ్ అకౌంటెంట్)

గమనిక: జీఎస్‌టీలో రివర్స్ ఛార్జీ విధానం ఎలా ఉంటుందనే విషయంపై కొంత అవగాహన తేవడంలో భాగంగా పై విషయాలు తెలియజేశాం. ఏదేని అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలంటే చట్టంలోని సంబంధిత నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం అవసరం.

గడువులోగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి

- నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎస్కే జోషి
- ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు

ధర్మారం, చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని 2018 డిసెంబరు లోగా పూర్తి చేసేందుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయని నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి పేర్కొన్నారు. వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు, వివిధ జిల్లాల పాలనాధికారులు, శిక్షణ ఐఏఎస్‌లు మొత్తం 19 మంది అధికారులు శనివారం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేమునూరు, ధర్మారం మండలం నందిమేడారంలలో ఆరో ప్యాకేజీ పనులను, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ వద్ద ఎనిమిదో ప్యాకేజీ పనులను వీక్షించారు. మొదట లక్ష్మీపూర్‌లోని ఎనిమిదో



నందిమేడారం వద్ద ప్రాజెక్టు వివరాలతో రూపొందించిన వీడియోను చూస్తున్న అధికారులు

ప్యాకేజీలో పంప్‌హౌస్, సర్జ్‌పూల్, సొరంగాలను పరిశీలించిన అధికారుల బృందం నేరుగా పాలకుర్తి మండలం వేమునూరు వద్దకు చేరుకుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నిల్వ చేసిన గోదావరి జలాలను పరిశీలించారు. సొరంగాల ప్రారంభం వద్ద రెగ్యులేటర్ నిర్మాణం, అప్రోచ్ కాలువలను పరిశీలించారు. గోదావరిలో నీటి లభ్యత, ప్రాజెక్టు పునరాకృతి చేయడానికి కారణాలు, పునరాకృతితో ప్రయోజనాలను సీఈ ఎన్.వెంకటేశ్వర్లు అధికారులకు వివరించారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలు, పనులు జరుగుతున్న తీరుపై నీటిపారుదల శాఖ అధికారులు రూపొందించిన వీడియోను అధికారులు తిలకించారు. ఆ తర్వాత అక్కడి నుంచి మారేడుపల్లి వరకు (5 కి.మీ.) భూ అంతర్భాగంలో తవ్విన సొరంగాల్లో అధికారులు ప్రయాణించారు. లైనింగ్ పనులు జరుగుతున్న తీరు, వినియోగిస్తున్న సామగ్రిని పరిశీలించారు. నందిమేడారం క్యాంపు కార్యాలయానికి చేరుకుని ప్రాజెక్టు నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ మాట్లాడుతూ కాళేశ్వరం ఎత్తిపోతలను అద్భుతమైన ప్రాజెక్టుగా అభివర్ణించారు. అధికారుల బృందంలో అజయ్‌మిశ్రా, రాజీవ్ త్రివేది, శశాంక్ గోయల్, సునీల్‌శర్మ, జి.అశోక్‌కుమార్, జయేష్‌రంజన్, వికాస్‌రాజ్, అనితారాజేంద్ర, తదితరులున్నారు. వారి వెంట కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పాలనాధికారులు సర్ఫ్రాజ్‌అహ్మద్, ప్రభాకర్‌రెడ్డి, కరీంనగర్, రామగుండం పోలీసు కమిషనర్లు కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జీత్ దుగ్గల్, తదితరులున్నారు. ప్రాజెక్టు పనుల పరిశీలనకు ఈనెల 8న ఐపీఎస్‌ల బృందం రానుంది.



బిందెలో తల.. చిన్నారి విలవిల

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కరుణాకర్, అరుణ దంపతుల కుమార్తె అద్వైత శనివారం ఇంట్లో ఆడుకుంటుండగా బిందెలో తల ఇరుక్కుపోయింది. ఉక్కపోతతో చిన్నారి రోదిస్తుండటంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. కేసముద్రం(వి) గ్రామానికి చెందిన కంసాలి వద్దకు తీసుకురాగా బిందెను కత్తిరించి తొలగించాడు. చిన్నారి క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

– న్యూస్‌టుడే, కేసముద్రం

కార్యదర్శి సంతకమూ ఉండాల్సిందే

పంచాయతీరాజ్ నిబంధనల సవరణ

ఈనాడు, హైదరాబాద్: గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను ఖజానా నుంచి తీసుకోవాలంటే చెక్కులపై సర్పంచితోపాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శి సంతకం కూడా ఇకపై ఉండి తీరాలి. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడం కోసం ఇది తప్పనిసరని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టం నిబంధనావళిని సవరిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను ఖజానా నుంచి తీసుకొనే అధికారం సర్పంచికే ఉంటుందని పంచాయతీరాజ్ చట్టం నిబంధనావళిలోని 40వ నిబంధన చెబుతోంది. అయితే, చెక్కుపై సర్పంచితోపాటు కార్యదర్శి సంతకం ఉంటేనే నిధులు లభించేలా 2014, డిసెంబరు 6న ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. దీనిపై కొందరు హైకోర్టుకు వెళ్లిన నేపథ్యంలో ఇప్పుడు 40వ నిబంధనకు సవరణ తెచ్చింది.

నల్ల బజారుకు సన్నబియ్యం

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: సంక్షేమ వసతిగృహాలకు సరఫరా చేసే సన్న బియ్యాన్నీ దారి మళ్లిస్తున్నారు. పౌర సరఫరాల గోదాముల అధికారులు, సరఫరా చేసే గుత్తేదారులు, సంక్షేమ వసతిగృహాల నిర్వాహకులు ఒక్కటై అక్రమాలకు పాల్పడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం సమీపంలోని ఉషానాయక్‌కు చెందిన మూతపడిన మిల్లువద్దకు పోలీసు బృందం వెళ్లింది. అప్పుడే లారీలో పౌర సరఫరాల గోదాము నుంచి సన్నబియ్యం తీసుకు వచ్చి హమాలీలు దించి వెళ్లిపోయిన విషయం గుర్తించారు. 150 బస్తాల్లోని 70 క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు విచారణ చేపట్టారు. సంక్షేమ వసతిగృహాల అధికారులు ప్రతినెలా సన్నబియ్యాన్ని గోదామువారికి అప్పగిస్తుండగా గోదాము అధికారులు, గుత్తేదారు కుమ్మక్కై వెంకటాద్రిపాలెంలోని మూతపడిన బియ్యం మిల్లుకు తరలించి అక్కడ నుంచి విక్రయాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సన్నబియ్యాన్ని ఈస్థాయిలో స్వాధీనం చేసుకోవడం రాష్ట్రంలో ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.

మెరిట్ ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: ఈఏడాది మార్చిలో ఇంటర్ పాసైన విద్యార్థులు కేంద్ర మానవ వనరులశాఖ అందజేసే మెరిట్ ఉపకార వేతనాల కోసం అక్టోబరు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఇంటర్ విద్యామండలి కార్యదర్శి అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. మెరిట్ ప్రకారం ఉపకార వేతనాలకు అర్హుల తాత్కాలిక జాబితాను bie.telangana.gov.inలో ఉంచుతామని, వారు scholarships.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి 2,570 ఉపకార వేతనాలు మంజూరయ్యాయన్నారు.

గజల్ శ్రీనివాస్‌కు ‘అఫ్గానిస్థాన్ ఒలింపిక్ శాంతి పతకం’

హైదరాబాద్, న్యూస్‌టుడే: గజల్ గాయకుడు, స్వచ్ఛ ఆంధ్ర ప్రచార కర్త డా. గజల్ శ్రీనివాస్‌కు ‘అఫ్గానిస్థాన్ ఒలింపిక్ శాంతి పతకం’ ప్రదానం చేశారు. అఫ్ఘనిస్తాన్‌లో శాంతియాత్రను ప్రశంసిస్తూ ఆదేశ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మొహమద్ జహీర్ అక్బర్ ఈ పతకాన్ని అందచేసి సత్కరించారు. అంతకు ముందు భారత రాయబార కార్యాలయంలో గజల్ శ్రీనివాస్ రూపొందించిన ‘సలాం -బోగో’ ఆడియో సీడీని భారత రాయబారి మన్‌ప్రీత్ ఓరా, వీడియో సీడీని అఫ్గానిస్థాన్ కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రి డా.ఫిరోజుద్దీన్ ఆవిష్కరించారు.

ఫారం – 6

(చట్టం–30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్–1 రూల్19 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. G1/2414/2017 తేదీ. 03-08-2017

ఫైలు నెం: ఎ/42/2017, తేదీ. 12-07-2017

గెజిట్ నెం. 72/2017 తేదీ. 03-08-2017

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రిభువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ మండలం, సర్వేపల్లి గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 8.32 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునియాదిగాని కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

రిక్విజేషన్ అథారిటీ లేఖను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్టు ఇ.ఐ.ఎ. చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 2013 లోని సెక్షన్ 6 (2) ప్రకారము ఎస్.ఐ.ఎ.ను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటు యాదాద్రి భువనగిరి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల నెం. 19, రెవిన్యూ (జె.ఎ. అండ్ ఎల్.ఎ), తేది: 11.02.2015 ప్రకారము ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ మండలంలోని సర్వేపల్లి గ్రామంలో విస్తీర్ణం ఎ. 8.32 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం: ఆత్మకూర్ గ్రామం: సర్వేపల్లి

సర్వేనెం/భూమి స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణం(ఎ.గుం)	భూసేకరణ విస్తీర్ణం (ఎ.గుం)	పట్టాదారు(ప) / అనుభవదారు(అ) పేరు మరియు తండ్రి / భర్త పేరు	చెట్లు/ కట్టడములు
100 ఖుష్కి/పట్టా 0.04	0.04	ఏకు వాసంతి భర్త నవీన్‌రెడ్డి	-
	-	ఏనుగు స్నేహలత భర్త శ్రీనివాస్‌రెడ్డి	-
	-	వీపరి నారాయణరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	-
	-	వీపరి రఘుపతిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	-
	-	వీపరి సంజీవరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	-
104 ఖుష్కి/పట్టా 0.13 1/2	0.06	ముసుకు ధనలక్ష్మి భర్త బాల్‌రెడ్డి	-
	0.07 1/2	ముసుకు పుల్లారెడ్డి తండ్రి కిష్టారెడ్డి	-
	-	మారకంటి ప్రశాంతి భర్త రాంరెడ్డి	-
	-	ముసుకు సిద్దారెడ్డి తండ్రి మల్లారెడ్డి	-
	-	ముసుకు రాంరెడ్డి తండ్రి మల్లారెడ్డి	-
	-	పైళ్ళ లక్ష్మి భర్త ప్రభాకర్‌రెడ్డి	-
	-	ముసుకు మల్లారెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి	-
	-	ముసుకు కృష్ణయ్య తండ్రి సాయన్న	-
105 ఖుష్కి/పట్టా 0.15	0.10	ముసుకు సత్యనారాయణరెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి	-
	0.05	బద్దం నిర్మల భర్త మదుసూదన్‌రెడ్డి	-
	-	పీపరీ సంజీవరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	-
	-	ముసుకు సిద్దారెడ్డి తండ్రి మల్లారెడ్డి	-
	-	సూరకంటి ప్రశాంతి తండ్రి మల్లారెడ్డి	-
	-	పైళ్ళ లక్ష్మి భర్త ప్రభాకర్‌రెడ్డి	-
	-	ముసుకు నిర్మల భర్త మల్లారెడ్డి	-
	-	పీపరీ నారాయణరెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి	-
	-	ముసుకు కృష్ణయ్య తండ్రి సాయన్న	-
	-	వీపరీ రఘుపతిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	-
103 ఖుష్కి/పట్టా 0.07	0.07	ఏశబోయిన కిష్టయ్య తండ్రి సాయిలు	-
	-	గైరా యాదయ్య తండ్రి పెదనర్సయ్య	-
	-	గైరా చిన నర్సయ్య తండ్రి పెద నర్సయ్య	-
	-	సుంకిశాల చినపాపయ్య తండ్రి లచ్చయ్య	-
	-	మామడి నర్సయ్య తండ్రి యల్లయ్య	-
	-	పంది సాయిలు తండ్రి మైసయ్య	-
	-	పంది సాయిలు తండ్రి మైసయ్య	-
	-	పంది కిష్టయ్య తండ్రి మైసయ్య	-
	-	పంది రామయ్య తండ్రి మైసయ్య	-
	-	పంది చంద్రయ్య తండ్రి మైసయ్య	-
	-	పంది మల్లయ్య తండ్రి ఐలయ్య	-
	-	సుంకిశాల వీరయ్య తండ్రి మల్లయ్య	-
	-	సుంకిశాల స్వామి తండ్రి అబ్బయ్య	-
	-	సుంకిశాల పెద పాపయ్య తండ్రి రామయ్య	-
	-	గైరా లక్ష్మమ్మ భర్త వెంకటయ్య	-
106 ఖుష్కి/పట్టా 0.24	0.09	కల్వకుంట్ల ధర్మారెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి	-
	0.09	కల్వకుంట్ల కృష్ణారెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి	-
	0.06	ముసుకు బాల్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి	-
107 ఖుష్కి/పట్టా 0.07	0.03 1/2	మల్లెల శ్రీశైలం తండ్రి యల్లయ్య	-
	0.03 1/2	మల్లె అంజయ్య తండ్రి యల్లయ్య	-
	-	మల్లెల యాదయ్య తండ్రి బొందయ్య	-
	-	మల్లెల ఇస్తారి తండ్రి సాయిమల్లు	-
	-	మల్లెల చిన యల్లయ్య తండ్రి సాయిమల్లు	-
	-	మల్లెల అంజమ్మ భర్త మల్లయ్య	-
109 ఖుష్కి/పట్టా 0.06	0.06	జిట్టా సత్తయ్య తండ్రి నర్సయ్య	-
	-	మల్లెల యాదయ్య తండ్రి బొందయ్య	-
	-	కల్లకుంట్ల మోహన్‌రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి	-
110 ఖుష్కి/పట్టా 0.25 1/2	0.25 1/2	పడమటి మంగ భర్త శ్రీనివాస్‌రెడ్డి	-
	-	జెట్టా కొమరయ్య తండ్రి నర్సయ్య	-
111 ఖుష్కి/పట్టా 0.09	0.06	మల్లెల శ్రీశైలం తండ్రి యల్లయ్య	-
	0.03	మల్లెల మల్లయ్య తండ్రి బొందయ్య	-
	-	మల్లెల చిన యల్లయ్య తండ్రి సాయిమల్లు	-
	-	మల్లెల మల్లయ్య తండ్రి బొందయ్య	-
	-	బోయపాటి అక్షిత భర్త రఘురాంరెడ్డి	-
	-	పడమటి మంగ భర్త శ్రీనివాస్‌రెడ్డి	-
112 ఖుష్కి/పట్టా 0.10	0.10	ముఖ్యాముల ఐలయ్య తండ్రి నర్సయ్య	-
	-	ఈకు వెంకటరెడ్డి తండ్రి పద్మారెడ్డి	-
	-	మల్లెల మల్లయ్య తండ్రి బొందయ్య	-
	-	బోయపల్లి అక్షిత భర్త రఘురాంరెడ్డి	-
	-	పడమటి మంగ భర్త శ్రీనివాస్‌రెడ్డి	-
118 ఖుష్కి/పట్టా 0.041 1/2	0.01 1/2	కందటి రేణుక భర్త నారాయణరెడ్డి	-
	0.03	ముక్కాముల వెంకన్న తండ్రి నర్సింహ్మ	-
113 ఖుష్కి/పట్టా 0.27	0.08	ముక్కాముల జహంగీర్ తండ్రి బిక్షపతి	-
	0.19	కాదం యూన్నిలక్ష్మి భర్త కిష్టయ్య	-
116 ఖుష్కి/పట్టా 0.18	0.06 1/2	ఈదుకుంట సత్తమ్మ భర్త సంజీవరెడ్డి	-
	0.11 1/2	ఈదుకుంట సత్తిరెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి	-
	-	ఈదులకంటి అమృతమ్మ భర్త నర్సింహారెడ్డి	-
	-	ఈదులకంటి సంజీవరెడ్డి తండ్రి సాయిరెడ్డి	-
	-	పంచ అంజిరెడ్డి తండ్రి రాంరెడ్డి	-
74 ఖుష్కి/పట్టా 0.16	0.13	మచ్చా ఇస్తారి తండ్రి తిరుపతయ్య	-
	0.03	కల్వకుంట్ల ఉపేందర్‌రెడ్డి తండ్రి జగన్‌మోహన్‌రెడ్డి	-
	-	మచ్చా కిష్టయ్య తండ్రి ఇస్తారి	-
	-	మచ్చా యాదగిరి తండ్రి ఇస్తారి	-
	-	మచ్చా ఉమేష్ తండ్రి ఇస్తారి	-
	-	మచ్చా తిరుమలేష్ తండ్రి ఇస్తారి	-
75 ఖుష్కి/పట్టా 0.15	0.15	కల్వకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి పెద పుల్లారెడ్డి	-
	-	కల్వకుంట్ల సుధాకర్‌రెడ్డి తండ్రి సత్యనారాయణరెడ్డి	-
83 ఖుష్కి/పట్టా 0.02 1/2	0.01 1/4	ఏశబోయిన స్వామి తండ్రి యాదయ్య	-
	0.01 1/4	నిమ్మల స్వరూప భర్త అశోక్‌రెడ్డి	-
76 ఖుష్కి/పట్టా 0.21	0.12	మల్లెల అంజమ్మ భర్త మల్లయ్య	-
	0.09	బిళ్ళపాటి పుష్పమ్మ భర్త మల్లారెడ్డి	-
	-	బిళ్ళపాటి మల్లారెడ్డి తండ్రి మల్లారెడ్డి	-
82 ఖుష్కి/పట్టా 0.02	0.02	ఏశబోయిన యాదయ్య తండ్రి మల్లయ్య	-
77 ఖుష్కి/పట్టా 0.10	0.10	బిళ్ళపాటి రజిత భర్త మధుసుధన్‌రెడ్డి	-
81 ఖుష్కి/పట్టా 0.04		ఎ.భాస్కర్‌రెడ్డి తండ్రి పద్మారెడ్డి	-
	0.04	కల్వకుంట్ల అజయ్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి	-
78 ఖుష్కి/పట్టా 0.04	0.04	కల్వకుంట్ల అజయ్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి	-
	-	కల్వకుంట్ల అశ్విన్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి	-
	-	కల్వకుంట్ల కిరణ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి	-
64 ఖుష్కి/పట్టా 0.15 1/2	0.10 1/2	పైళ్ళ విజయ భర్త భాస్కర్	-
	0.05	కొప్పుల పుష్పమ్మ భర్త బుచ్చిరెడ్డి	-
	-	కొప్పుల బుచ్చిరెడ్డి తండ్రి సత్తిరెడ్డి	-
65 ఖుష్కి/పట్టా 0.05	0.05	బిళ్ళపాటి మధుసూదన్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి	-
63 ఖుష్కి/పట్టా 0.07	0.01 1/2	కోమటిరెడ్డి పద్మారెడ్డి తండ్రి నర్సిరెడ్డి	-
	0.05 1/2	జుక్కా దానమ్మ భర్త దయాకర్‌రెడ్డి	-
	-	జక్కా సైదులురెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి	-
66 ఖుష్కి/పట్టా 0.08	0.02 1/2	కల్వకుంట్ల చిన్నకృష్ణారెడ్డి తండ్రి నారాయణరెడ్డి	-
	0.02 1/2	కల్వకుంట్ల సుధాకర్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	-
	0.03	కల్వకుంట్ల మధుసూదన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	-
ఖుష్కి/పట్టా 0.01	0.01	డొంక	-
61 ఖుష్కి/పట్టా 0.05 1/2	0.05 1/2	మచ్చా నర్సయ్య తండ్రి రామయ్య	-
	-	సుంకిశాల ముత్తమ్మ భర్త అబ్బయ్య	-
	-	తరాజు అల్లాఖాన్ తండ్రి అఫాజలాఫ్‌ఖాన్	-
	-	సర్వల్ అజయ్‌కుమార్ తండ్రి బాచరాజ్	-
	-	మచ్చా వెంకటయ్య తండ్రి రామయ్య	-
	-	మచ్చా చంద్రయ్య తండ్రి రామయ్య	-
	-	మచ్చా రాములమ్మ భర్త పెంటయ్య	-
62 ఖుష్కి/పట్టా 0.13	0.13	కల్వకుంట్ల కృష్ణారెడ్డి తండ్రి సుదర్శన్‌రెడ్డి	-
	-	కల్వకుంట్ల సుమన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి	-
	-	కల్వకుంట్ల సరళ భర్త కృష్ణారెడ్డి	-
57 ఖుష్కి/పట్టా 0.19	0.19	కల్వకుంట్ల రామకృష్ణారెడ్డి తండ్రి పెంటారెడ్డి	-
58 ఖుష్కి/పట్టా 0.20	0.20	చింతల శంకర్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి	-
56 ఖుష్కి/పట్టా 0.13	0.13	చింతల శంకర్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి	-
	-	కోసన యాదయ్య తండ్రి నర్సయ్య	-
	-	కోసన చంద్రమ్మ భర్త యాదయ్య	-
	-	తోటకూర సోమక్క భర్త నర్సయ్య	-
మొత్తం:	**8.32**		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013)లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమియొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి భువనగిరి గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి-భువనగిరి గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయవలసిఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

సం/–, ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి–భువనగిరి జిల్లా **సం/–, సంయుక్త కలెక్టర్ యాదాద్రి–భువనగిరి జిల్లా** **సం/–, జిల్లా కలెక్టర్ యాదాద్రి–భువనగిరి**

జీఎస్‌టీ ప్రయోజనాల్ని ప్రజలకు అందించాలి

- లేనిపక్షంలో చర్యలు తప్పవు
- జౌళి రంగంలో చేతి పనులపై పన్నురేటు తగ్గింపు
- ఈ-వే బిల్లుల నిబంధన ఖరారు
- కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ వెల్లడి



జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ. చిత్రంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి సంతోష్‌కుమార్ గాంగ్వార్(కుడి)

దిల్లీ: జీఎస్‌టీ కారణంగా పన్నులు తగ్గడం వల్ల సమకూరే ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ వ్యాపారులను కోరారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పెట్టుబడి పన్ను రాయితీ, తదితర ప్రయోజనాలను అందజేయాలన్నారు. శనివారమిక్కడ జైట్లీ నేతృత్వంలో వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) మండలి 20వ సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అన్ని రంగాలు జీఎస్‌టీ ప్రయోజనాల్ని వినియోగదారులకు బదిలీ చేయాలన్నారు. దీని పర్యవేక్షణకు రాష్ట్రస్థాయుల్లో స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జీఎస్‌టీ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు సాధ్యమైనంత వరకు తక్కువ జోక్యం చేసుకోవాలనే కోరుకుంటున్నాయనీ, ప్రయోజనాల్ని వినియోగదారులకు అందజేయకపోతే మాత్రం చర్యలు తీసుకోకతప్పదని స్పష్టం చేశారు. అడ్డగోలు లాభార్జనను నిరోధించే నిబంధనలపై మండలి చర్చించిందన్నారు. దీనిపై ఇప్పటికిప్పుడు ఓ ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసే పరిస్థితి ఏర్పడబోదనే విశ్వసిస్తున్నామన్నారు. ఈ విషయంలో ఫిర్యాదుల్ని పరిశీలించేందుకు రాష్ట్రాలు తమ స్క్రీనింగ్ కమిటీల్ని 15 రోజుల్లో ఏర్పాటు చేస్తాయనీ, కేంద్రం స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేస్తుందని రెవెన్యూ కార్యదర్శి హస్ముఖ్ అధియా తెలిపారు.

ఈ–వే బిల్లులు..

వస్తువుల రవాణాకు ముందే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి సంబంధించిన ఈ-వే బిల్లు నిబంధనల్ని స్వల్పంగా సరళీకరించారు. రూ.50 వేల మించి విలువైన అన్నిరకాల వస్తువుల్ని 10 కి.మీ.దాటి అమ్మకం కోసం రవాణా చేయడానికి ఆన్‌లైన్‌లో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-వే బిల్లు వ్యవస్థను మండలి ఆమోదించిన నేపథ్యంలో దీనిని దేశవ్యాప్తంగా అమలు చేస్తామని జైట్లీ తెలిపారు. ఎక్కడా తనిఖీ కేంద్రాలు ఉండవనీ, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ప్రక్రియ సాగుతుందనీ, మానవ జోక్యం తగ్గిస్తామన్నారు. జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉన్న వస్తువులకు ఈ-వే బిల్లు వర్తించదన్నారు. ఈ-వే బిల్లు యంత్రాంగం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. సరకుల్ని వంద కి.మీ.మేర రవాణా చేసేందుకు ఇచ్చే అనుమతులు ఒక్క రోజుపాటు చెల్లుబాటవుతాయి. ఆ తర్వాత దూరాన్ని బట్టి రోజులుంటాయి.

జౌళి చేతిపనులపై పన్ను రేటు తగ్గింపు..

జౌళి రంగంలో ఎంబ్రాయిడరీ, కుట్టు మొదలు నేత వరకు అన్ని రకాల వస్తువుల చేతి పనులపై పన్నురేటును 18% బదులుగా 5%గా నిర్ణయించినట్లు జైట్లీ చెప్పారు. దుస్తులు, శాలువాలు, కార్పెట్ల తయారీలో చేతి పనులకు 5% పన్నురేటు వర్తిస్తుంది.

- వ్యవసాయ పనిముట్లు చౌకగా లభ్యమవ్వాలనే ఉద్దేశంతో..ట్రాక్టర్లకు సంబంధించిన కొన్ని విడిభాగాలపై జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ మండలి నిర్ణయం తీసుకుంది.
- ప్రభుత్వ పనులఒప్పందాలకు జీఎస్‌టీ కింద పెట్టుబడి పన్నురాయితీతో 12% పన్ను విధిస్తారు.
- భారత్ ఆతిథ్యమిస్తున్న జూనియర్ ఫిఫా ప్రపంచకప్‌నకు జీఎస్‌టీని మినహాయించాలని మండలి నిర్ణయించింది.
- జీఎస్‌టీ మండలి తదుపరి సమావేశాన్ని సెప్టెంబర్ 9నహైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. పలువురు రైస్‌మిల్లర్లు జీఎస్‌టీ కింద పన్ను తప్పించుకునేందుకు తమ బ్రాండ్ల నమోదును ఉపసంహరించుకుంటున్నారనే అంశాన్ని చర్చించనున్నారు.

ఒక్క శాతం పరిశ్రమలు పెరిగితే... 50 లక్షల ఉద్యోగాలు

- మాతృభూమిని వీడకుండానే అద్భుతాలు సృష్టించే అవకాశం
- ఐఐటీ పట్టభద్రులకు సీఐఐ అధ్యక్షురాలు శోభనా కామినేని పిలుపు
- ఘనంగా ఐఐటీ-హైదరాబాద్ ఆరో స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో సీఐఐ అధ్యక్షురాలు శోభనా కామినేని, కియో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జున్ మురాయి, ఐఐటీ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఐఐటీ హైదరాబాద్ సంచాలకులు ప్రొఫెసర్ యూబీదేశాయ్ తదితరులు

ఈనాడు, సంగారెడ్డి: విదేశాలకు వెళ్లకుండానే అద్భుతాలు సృష్టించేందుకు మనదేశంలో పుష్కలంగా అవకాశాలున్నాయనీ... శాస్త్రీయ ఆలోచనా విధానంతో కష్టపడి పనిచేసేందుకు ప్రాధాన్యమివ్వాలని ఐఐటీ పట్టభద్రులకు భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అధ్యక్షురాలు శోభనా కామినేని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-హైదరాబాద్‌లో శనివారం ఆరో స్నాతకోత్సవం జరిగింది. ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ..."ఉద్యోగ కల్పన మనముందున్న సవాలు. దేశంలో పరిశ్రమల సంఖ్యను ఒక్కశాతం పెంచగలిగితే, ప్రపంచంలో మనం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. కొత్తగా అరకోటి ఉద్యోగాలు కూడా వస్తాయి. 85% మంది నాణ్యమైన వైద్యానికి చేరువవుతారు. తప్పులు జరుగుతాయోమోనన్న భయంతో గొప్ప పనులు మొదలుపెట్టడానికి జంకడం సరికాదు" అన్నారు. జపాన్‌కు చెందిన కియో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జున్ మురాయి మాట్లాడుతూ... భూకంపాల అధ్యయనం, విపత్తుల నిర్వహణ, డిజిటల్ టెక్నాలజీ తదితర అంశాల్లో ఐఐటీ హైదరాబాద్‌తో తమదేశం కలిసి పనిచేస్తోందన్నారు. తమ దేశంలో సునామీ కారణంగా వేలాది మంది మరణించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన... సాంకేతికతను ఉపయోగించి ఈ అంశంపై కొత్త విషయాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఐఐటీహెచ్ పాలకమండలి అధ్యక్షుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, అద్భుత ఆవిష్కరణలతో మానవ జీవన ప్రమాణాలు ఊహించని రీతిలో మెరుగుపడ్డాయన్నారు. 2020 నాటికి 80% మందికి స్మార్ట్‌ఫోన్లు ఉంటాయన్నారు. ఐఐటీహెచ్ సంచాలకులు ప్రొఫెసర్ యూబీ దేశాయ్.. తమ సంస్థ పదేళ్లలో సాధించిన విజయాలు, అభివృద్ధిని వివరించారు. మొత్తం 473 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. తమ ఆనందాన్ని తల్లిదండ్రులతో కలిసి పంచుకున్నారు. ఈ వేడుకలతో ఐఐటీ ప్రాంగణం ఉదయం నుంచి రాత్రి వరకు కోలాహలంగా కనిపించింది.



ఏపీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ నుంచి మండలి వెంకటకృష్ణారావు ‘సంస్కృతి పురస్కారం–2017’ను అందుకుంటున్న మంతెన రమేశ్. చిత్రంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రమణాచారి తదితరులు

తెలుగు పరిరక్షణకు మహాసభలు కీలకం

ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి

హైదరాబాద్, న్యూస్‌టుడే: తెలుగు భాష పరిరక్షణకు ప్రపంచ తెలుగు మహాసభలు ఎంతో కీలకమని ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైనవారంతా భాషను పరిరక్షించుకుందామనే సంకల్పసిద్ధితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మండలి వెంకటకృష్ణారావు ‘సంస్కృతి పురస్కారం-2017’ ప్రదానోత్సవం శనివారం విశ్వవిద్యాలయంలో జరిగింది. ది బొంబయి ఆంధ్ర మహాసభ, జింఖానా ముంబయి అధ్యక్షులు మంతెన రమేశ్ దీనిని అందుకున్నారు. అనంతరం రమణాచారి మాట్లాడుతూ.. మాతృభాషను నిర్బంధంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. ఏపీ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... మాతృభాష, సంస్కృతి పరిరక్షణకు విదేశాల్లో, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారు పడుతున్న తపన చూస్తుంటే ముచ్చటేస్తోందన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అధ్యక్షోపన్యాసం చేస్తూ... భాష అంటే భావ వ్యక్తీకరణే కాదనీ, జీవన విధానం కూడానని అన్నారు. ‘ఈ పురస్కార ప్రదానోత్సవం రేపు జరగబోయే ప్రపంచ తెలుగు మహాసభలకు నాంది’ అని అభివర్ణించారు. మంతెన రమేశ్, మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆఫీసర్- ఇన్‌ఛార్జి డా.ఎం.గీతావాణి, విస్తరణ సేవా విభాగం బాధ్యులు డా.రింగు రామ్మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఇనుప నిచ్చెన ఆగమశాస్త్ర వ్యతిరేకం కాదు

తిరుమల ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు

ఈనాడు, అమరావతి: తిరుమల శ్రీవారి ఆలయంలో విమాన ప్రాకారంలో ఏర్పడే రద్దీని నియంత్రించేందుకు, తొక్కిసలాట జరగకుండా చూసేందుకు మాత్రమే ఇనుప నిచ్చెన ఏర్పాటు చేశామని ఆలయ ప్రధాన అర్చకులు, సలహా మండలి సభ్యులు రమణదీక్షితులు వెల్లడించారు. అవసరమైన పరిస్థితుల్లో వీలైనంత మంది యాత్రికులను బయటకు పంపే ఉద్దేశంతోనే ఈ ఏర్పాటు జరిగిందన్నారు. ఇది ఆగమశాస్త్ర నిబంధనలకు వ్యతిరేకం కాదని, శాస్త్ర విరుద్ధం కూడా కాదని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఇది తాత్కాలిక ఏర్పాటు.. ఎప్పుడైనా తొలగించగలిగింది. . ఇసుక, సిమెంట్ ఉపయోగించి కట్టింది కాదు అని ఆయన వివరించారు. శనివారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. ‘తిరుమల దేవస్థాన భద్రతకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. దిల్లీ నుంచి వచ్చిన భద్రతా అధికారులు పరిశీలించారు. కొత్త ఈవో వచ్చిన తొలి సమావేశంలో దీనిపై చర్చ జరిగి నిర్ణయం తీసుకున్నాం. నేనే ఈ నిచ్చెన ఏర్పాటును ప్రతిపాదించాను’ అని చెప్పారు.

- ఆలయంలో ఉన్నవి తొలగించకూడదు. కొత్తగా చేర్చకూడదనే కఠిన నిబంధనల వల్ల నేత్రద్వారాల ప్రతిపాదన మరుగునపడింది. మహా లఘుదర్శనం వల్ల భక్తుల సంఖ్య పెరగడంతో హుండీ వద్ద తొక్కిసలాట పరిస్థితి ఏర్పడుతోంది. భక్తుల రక్షణ కోసమే ఈ ఏర్పాటు. అత్యవసర ద్వారం వంటిదే ఇది.
- తిరుమలకు వచ్చే యాత్రికులను తిరుపతిలోనే నియంత్రించి లఘు దర్శనానికి 30వేల మందినే రోజూ పైకి అనుమతిస్తే భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకుంటారు. ఉల్లంఘనలు తగ్గుతాయి.
- ఉల్లంఘనలపై ముఖ్యమంత్రికి తెలియజేశాం. అధికారులు సీఎం చెప్పారనే అన్ని తప్పులూ చేసేస్తున్నారు. ముఖ్యమంత్రికి దీంతో సంబంధం లేదని.. అధికారులు స్వార్థ చింతనతోనే ఇవన్నీ చేస్తున్నారని తెలుసు.

‘ఆర్టీసీలో ఖాళీలను రెగ్యులర్ సిబ్బందితో భర్తీ చేయాలి’

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను రెగ్యులర్ సిబ్బందితో భర్తీ చేయాలని టీఎస్‌ఆర్టీసీ ఎన్‌ఎంయూ నేతలు ఎం.నాగేశ్వరరావు,మౌలాన, నరేందర్‌లు ప్రకటనలో యాజమాన్యాన్ని డిమాండ్‌చేశారు. పొరుగుసేవలంటే శ్రమ దోపిడీ అని సీఎం ప్రకటిస్తుంటే.. ఆర్టీసీ మాత్రం పొరుగుసేవల ద్వారా భర్తీచేస్తూ సంస్థను బలహీన పరుస్తోందని విమర్శించారు.

ఈనాడు సినిమా


అనుష్క

ఆ విషయం గుర్తొచ్చినప్పుడు...

"వ్యక్తిగతంగా నేనెంతమందికి తెలుసు? వేళ్ల మీద లెక్కబెట్టేంత మందికే నేను స్వీటీని. మిగతా ప్రపంచానికి నటి అనుష్కనే. తెరపై నా నటనని చూసే అభిమానించడం మొదలుపెట్టారు వాళ్లంతా. ఆ విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా నేనెంతగా కష్టపడి పనిచేయాలో అర్థమవతుంద"ంటోంది అనుష్క. దక్షిణాదిన దూసుకెళుతున్న అగ్ర కథానాయికల్లో ఆమె ఒకరు. నాయికా ప్రాధాన్యమున్న చిత్రాలకి కేరాఫ్‌గా నిలవడంతో పాటు... కథానాయకులకు దీటైన పాత్రలతో ఆమె తెరపై సందడి చేస్తోంది. "ఆటపాటలతో పూర్తయ్యే పాత్రల కంటే... చెమటోడ్చి చేయాల్సిన పాత్రలవైపే నా మనసు మొగ్గు చూపుతుంటుంద"ని చెబుతోందామె. "వరుసగా కథానాయిక ప్రాధాన్య మున్న చిత్రాలు చేస్తున్నప్పుడు, ఇంత కష్టం ఎందుకు? ఇకపై మునుపటిలాగా వాణిజ్య చిత్రాల్ని ఎంపిక చేసుకోవాలనిపించింది. కానీ ఉన్నట్టుండి నా మనసు మారింది. ఎక్కువ కష్టపడాల్సి ఉంటుందని మంచి పాత్రల్ని దూరం చేసుకోవడం ఎందుకనే ప్రశ్న తలెత్తింది. పైగా నా నటనని, నా కష్టాన్ని మెచ్చే కదా ఇంత మంది నన్ను అభిమానిస్తున్నారనే విషయం గుర్తుకొచ్చింది. అప్పట్నుంచి కష్టంతో కూడిన పాత్రలపైనే ప్రేమ పెంచుకోవడం అలవాటు చేసుకొన్నా" అని చెబుతోంది అనుష్క. 'బాహుబలి' చిత్రాలతో విజయాల్ని సొంతం చేసుకొన్న ఆమె ఇప్పుడు కొత్త చిత్రాల కోసం రంగంలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది.


'ఒక్కడు మిగిలాడు'లో మంచు మనోజ్

ఆ ఒక్కడు... వస్తున్నాడు

మంచు మనోజ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఒక్కడు మిగిలాడు'. అనీషా అంబ్రోస్ కథానాయిక. అజయ్ ఆండ్రూస్ దర్శకుడు. ఎస్.ఎన్.రెడ్డి, లక్ష్మీకాంత్ నిర్మాతలు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. వచ్చే నెల 8న ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు. నిర్మాతలు మాట్లాడుతూ "ఇదివరకెప్పుడూ చూడని కథ, కథనాల నేపథ్యంలో సాగే చిత్రమిది. 1980 నాటి వాతావరణం తెరపై ప్రతిబింబిస్తుంది. అప్పట్లో జరిగిన కీలక సంఘటనలే ఈ కథకు ఆధారం. మనోజ్ నటన, పలికే సంభాషణలు ఆకట్టుకొంటాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వచ్చింది. త్వరలో పాటల్ని, ప్రచార చిత్రాన్నీ విడుదల చేస్తామ"న్నారు. మిలింద్ గునాజీ, పోసాని, సుహాసిని, సూర్య, బెనర్జీ, జెన్నిఫర్ ఇతర కీలక పాత్రధారులు. చిత్రానికి సంగీతం: శివ నందిగామ.


అనిల్ సుంకర, గోపి ఆచంట, మేఘా ఆకాష్, నితిన్, హను రాఘవపూడి, త్రివిక్రమ్, సుకుమార్, రామ్ ఆచంట, వెంకట్

'లై'లో కొత్త నితిన్‌ని చూస్తారు

"సినిమాని నిజంగా ప్రేమించి తీసేవాళ్లు చాలా తక్కువ మంది. విజయవాహిని, ఏవీఎమ్, రామానాయుడు... వీళ్లందరి తరవాత ఈతరంలో ఉత్తమాభిరుచితో సినిమాలు రూపొందిస్తున్న సంస్థ 14 రీల్స్. ఈ సంస్థ నుంచి వస్తున్న 'లై' మంచి విజయం సాధించాలి. అప్పుడే మరిన్ని ప్రయోగాలు చేయడానికి ధైర్యం వస్తుంద"న్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. నితిన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'లై'. మేఘా ఆకాష్ కథానాయిక. హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. రామ్ ఆచంట, గోపి ఆచంట్, అనిల్ సుంకర, వెంకట్ నిర్మాతలు. మణిశర్మ స్వరాలు అందించిన ఈ చిత్రంలోని గీతాలు శనివారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలయ్యాయి. తొలి సీడీని త్రివిక్రమ్ ఆవిష్కరించారు. సుకుమార్ అందుకొన్నారు. అనంతరం త్రివిక్రమ్ మాట్లాడుతూ "టీజర్, పాటలు నాకు అందరికంటే ముందు నితిన్ చూపించేవాడు. మణిశర్మగారి అభిమానిని నేను. ఆయనతో కలసి మూడు సినిమాలకు పనిచేశా. ఆయన గురించి మాట్లాడే స్థాయి మనకు లేదు. తలంటుకొని కొత్త బట్టలు కట్టుకొని మళ్లీ పని మొదలెట్టారాయన. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంద"న్నారు. సుకుమార్ మాట్లాడుతూ "దర్శకులు రెండు రకాలు. ఒకరు ఎడిటింగ్ రూమ్‌లో డైరెక్ట్ చేసేవాళ్లు... రెండోది సెట్లో డైరెక్ట్ చేసేవాళ్లు. నేను మొదటి రకం. కానీ హను మాత్రం సెట్‌లోనే సీన్ ఊహించగలడు. తన షార్ట్ డివిజన్ చాలా అందంగా ఉంది. '1' నేనొక్కడినే'తో 14 రీల్స్ వాళ్ల అభిరుచిని చూశా. అదే స్ఫూర్తితో సినిమాలు చేయడం అభినందించదగిన విషయం. 'దిల్' సినిమాకి సహాయ దర్శకుడ్ని. నితిన్‌తో చాలా రోజులు ప్రయాణించా. 'ఆర్య'ని చూసిన మొదటి ప్రేక్షకుడు నితినే. ఆ కథని ముందు నితిన్‌కే చెప్పా. అలా నా మొదటి కథానాయకుడయ్యాడు. నితిన్‌ని టఫ్ గెటప్‌లో చూడాలనిపించేది. నేను కోరుకొన్న లుక్ ఈ సినిమాలో కనిపించింది. అతని ఎమోషన్స్ అన్నీ నాకు తెలుసు. 'జానీ' ఫ్లాప్ అయినప్పుడు కళ్లలో నీళ్లు పెట్టుకొన్నాడ"న్నారు. "నా హృదయానికి దగ్గరైన సినిమా ఇది. 'లై' ఫస్ట్‌లుక్‌తోనే పాజిటివ్ వైబ్రేషన్స్ వచ్చాయి. ఎడిటర్ శేఖర్ ట్రైలర్‌ని చాలా బాగా కట్ చేశాడు. యువరాజ్ ఈ సినిమాని సహజమైన లైటింగ్‌తో చాలా బాగా చేశాడు. కథానాయికగా మేఘాకి మంచి భవిష్యత్తు ఉంది. హను, నేను చాలా దగ్గరైపోయాం. అమెరికాలో దాదాపు 40 రోజుల పాటు సహాయ దర్శకులెవరూ లేకుండా సినిమా తీసేశాడు. రోజుకి మూడు గంటలు పడుకొన్నాడంతే. చాలా పెద్ద దర్శకుడు అవుతాడు. ఈ సినిమాకి మణిశర్మ గారిని సంగీత దర్శకుడిగా తీసుకొందామనుకొన్నప్పుడు 'ఎందుకులే' అన్నారు చాలామంది. లెజెండ్ ఎప్పుడూ లెజెండే. మధ్యలో రెండు ఫ్లాపులు వచ్చినా... ఆయన మార్క్ ఆయనదే. మణిశర్మ గారి రీ రికార్డింగ్ అదిరిపోయింది. త్రివిక్రమ్ గారొస్తే.. పవన్ కల్యాణ్‌గారు వచ్చినట్టే. కల్యాణ్‌గారు నిర్మాతగా మారిన తొలి చిత్రానికి నేను కథానాయకుడిగా పనిచేయడం నా అదృష్టం. అర్జున్ గారి వల్లే ఈ సినిమా ఈ స్థాయిలో ఉంది. ఆయన లేకపోతే ఈ సినిమా లేద"న్నారు నితిన్. "మేమంతా కుటుంబంలా పని చేశాం. అమెరికాలో 75 రోజుల పాటు పనిచేయడం మామూలు విషయం కాదు. సినిమా మొదలైన రోజున ఆగస్టు 11న విడుదల చేద్దామనుకొన్నాం. ఇప్పుడు అదే రోజున వస్తున్నాం" అని నిర్మాతల్లో ఒకరైన అనిల్ సుంకర తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ "ఈ సినిమా ఈ స్థాయిలో రావడానికి కారణం చిత్రబృందం. ఈ కథ చిన్న లైన్‌గా ఉండేది. దాన్ని నిర్మాతల్లో ఒకరైన రాముగారికి చెప్పా. విలన్ కోణం నుంచి కథ చెబితే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఆ సలహా కథ స్వరూపాన్ని మార్చేసింది. ఈ సినిమాని నేనేంత నమ్మానో నాకంటే ఎక్కువ నమ్మాడు నితిన్. తన సహకారం మర్చిపోలేను. అమెరికాలో ఉన్నప్పుడు మూడు రోజులు జ్వరంతో బాధపడుతూ కూడా పోరాట సన్నివేశాల్లో పాల్గొన్నాడు. 'లై'లో చాలా కొత్త నితిన్‌ని చూస్తారు. మేఘా అంటే హీరోయిన్ కాదు... మణిశర్మ గారి సంగీతం ఎప్పుడూ తప్పు చేయదు. ఆయన ఎప్పుడూ గొప్ప పాటలే అందించారు. ఈ స్థాయికి చేరినా ఇంకా కష్టపడం నేనే వరిలోనూ చూడలేద"న్నారు. ఈ కార్యక్రమంలో జెమిని కిరణ్, సంతోష్ శ్రీనివాస్, గీత రచయితలు కె.కె, కాశర్ల శ్యామ్, బ్రహ్మాజీ, నాజర్ తదితరులు పాల్గొన్నారు.


విజయ్ దేవరకొండ, షాలిని, నాని, సందీప్ రెడ్డి వంగా

'అర్జున్...' హంగామా మొదలైంది


విజయ్ దేవరకొండ, షాలిని జంటగా నటించిన చిత్రం 'అర్జున్ రెడ్డి'. సందీప్ రెడ్డి వంగా దర్శకుడు. ప్రణయ్ రెడ్డి నిర్మాత. శనివారం హైదరాబాద్‌లో ప్రచార చిత్రాన్ని కథానాయకుడు నాని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "అర్జున్ అనే పేరుకీ నాకూ ఏదో సంబంధం ఉంది. నా కొడుకు పేరు అర్జున్. నా తదుపరి చిత్రం కూడా 'కృష్ణార్జున యుద్ధం'. అలా 'అర్జున్ రెడ్డి' టైటిల్ నాకు దగ్గరైంది. తెలుగు సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లే చిత్రంగా నిలవాలని కోరుకొంటున్నా. విజయ్ దేవరకొండ 'పెళ్లిచూపులు' ప్రచార చిత్రాన్ని నేనే ఆవిష్కరించా. ఆ సినిమా బాగా ఆడింది. ఇప్పుడు'అర్జున్ రెడ్డి' కూడా మంచి విజయాన్ని అందుకోవాల"ని ఆకాంక్షించారు. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు జెమిని కిరణ్ మాట్లాడుతూ "పాటలు, ప్రచార చిత్రాలు కొత్తగా ఉన్నాయి. విజయం సాధించే లక్షణాలు కనిపిస్తున్నాయ"న్నారు. "భావోద్వేగాలతో సాగే కథ సినిమా ఆలస్యం అయ్యిందంటున్నారు. కానీ లొకేషన్ల కోసం చాలా కష్టపడ్డాం. సహజత్వం తీసుకురావడం కోసం మరికొంత సమయం తీసుకొన్నాం. ఈ నెల 25న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామ"న్నారు దర్శకుడు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ "ప్రచార చిత్రం అందరికీ నచ్చింది. నాని హస్తవాసి మంచిది. ఆయన చేతులు మీదుగా మా ప్రచార పర్వం మొదలవ్వడం మాకు విజయ సూచిక" అన్నారు.

సూపర్‌ఫాస్ట్ సప్తగిరి

సప్తగిరి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'సప్తగిరి సూపర్‌ఫాస్ట్'. హర్షవర్ధన్ దర్శకుడు. క్రాంతి, కరుణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైందీ చిత్రం. ముహూర్తపు సన్నివేశానికి తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు పి.కిరణ్ క్లాప్‌నిచ్చారు. రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు బి.గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ "కథానాయకుడిగా సప్తగిరిని మరో మెట్టు ఎక్కించే చిత్రమిది. కథ రాసుకొని విజయేంద్రప్రసాద్ గారికి చూపించగానే ఆయన బాగుందని ప్రోత్సహించార"న్నారు. సప్తగిరి మాట్లాడుతూ దర్శకుడు బలమైన కథని తయారు చేశాడన్నారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ "హర్షవర్ధన్ నా చిరకాల మిత్రుడు. నాతో కలిసి చాలా సినిమాలకి పనిచేశాడు. సప్తగిరికి వందశాతం సరిపడే కథ ఇద"న్నారు. "అందరికీ వినోదాన్ని పంచి పెట్టే చిత్రమిది. త్వరలో చిత్రీకరణ ప్రారంభిస్తామ"న్నారు నిర్మాతలు.


సప్తగిరిపై క్లాప్‌నిస్తున్న పి.కిరణ్

ఆయన అందించిన ధైర్యమే ఇది!



ఈ తరం కుర్రాళ్లు ఎందులోనూ తక్కువ కాదు. ప్రతిభ, పోటీతత్వం మెండుగా ఉంటున్నాయి. 'అల్లుడు శీను'తో అరంగేట్రం చేసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కూడా అంతే. మాస్ కథానాయకుడిగా నిలదొక్కుకొనే అర్హతలు తనలో ఉన్నాయని నిరూపించుకొన్నాడు. ఇప్పుడు 'జయ జానకి నాయక' అంటూ మరోసారి ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాడు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదలవుతోంది. ఈ సందర్భంగా శనివారం **సాయి శ్రీనివాస్** హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు.

'జయ జానకి నాయక' ఏ తరహా చిత్రం?

బోయపాటి గారి సినిమాలన్నీ పక్కా కమర్షియల్ కథలతోనే సాగుతాయి. తొలిసారి ఓ ప్రేమకథ ఎంచుకొన్నారు. దాన్ని తనదైన శైలిలో తీశారు. నేనో కాలేజీ విద్యార్థిగా కనిపిస్తా. ఓ అమ్మాయిని నిజాయతీగా ప్రేమిస్తే, ఆ అమ్మాయి కోసం ఎంత దూరమైనా వెళ్లే కుర్రాడి ప్రేమ కథ.

ప్రచార చిత్రాలతో సినిమాపై అంచనాలు పెరిగాయి. దాంతో ఒత్తిడికి లోనవుతున్నారా?

బోయపాటి గారు ప్రతీ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకొంటారు. కథ, కథనాల్లో దమ్ముంది. కాబట్టి పెద్దగా ఒత్తిడేం లేదు. టైటిల్‌లోనే విజయం ఉంది. సినిమా కూడా అదే ఫలితాన్ని చవి చూస్తుందని నా నమ్మకం.

బోయపాటి తరహాలోనే యాక్షన్ బాగా దట్టించారా?

ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు చాలా కొత్తగా ఉంటాయి. సెంటిమెంట్, సంభాషణలు, భావోద్వేగాలు, వినోదం అన్నీ మేళవించారు.

ఈ పాత్ర కోసం ప్రత్యేకమైన కసరత్తులు చేశారా?

యాక్షన్ సన్నివేశాల కోసం కొద్దిగా బరువు పెరిగాను. రోజూ జిమ్ కెళ్లి రెండు గంటలు వ్యాయామం చేశా. మజిల్స్ పెరగడానికి ప్రత్యేకమైన ఆహార నియమాల్ని పాటించా. మాంసాహారంతో పాటు సహజమైన ఆహారపదార్థాలను తీసుకున్నా. సంభాషణలు స్పష్టంగా పలకడం కోసం తెలుగు భాషపై పట్టు సాధించా.

అసలు ఈ సినిమా ఎలా సెట్ అయ్యింది?

అల్లుడు శ్రీను చూసి 'బాగా చేశావ్' అని మెచ్చుకొన్నారు బోయపాటి. తర్వాత ఓ సందర్భంలో 'సినిమా చేద్దామ'న్నారు. ఆయన నాకు అన్నయ్య లాంటివారు. ముఖ్యంగా సంభాషణలు ఎలా చెప్పాలి. భావోద్వేగాల్ని ఎలా పండించాలి? అనే విషయంలో సలహాలు ఇచ్చారు. ఆయన అందించిన ధైర్యంతో చేశా.

మీ సినిమాల్లో ప్రత్యేక గీతాలు ఉండాల్సిందేనా?

నా తొలి రెండు చిత్రాల్లో తమన్నా ప్రత్యేక గీతంలో కనిపించింది. నాకు స్టార్ హోదా లేదు. ప్రేక్షకులు థియేటర్లకు రావాలంటే ఏవో ప్రత్యేకతలు ఉండాల్సిందే. తెలుగులో ప్రత్యేక గీతాలకంటూ ఓ స్థానం ఉంది.

ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్, కేథరిన్ ప్రత్యేక పాటల్లోనే చేశారా?

ప్రగ్యాది చాలా మంచి పాత్ర. కథాకథనంలో ఆమె పాత్రకి ప్రాముఖ్యతుంది. కేథరిన్ ఓ పాటలో అలరిస్తుంది. దేవిశ్రీప్రసాద్ వినసొంపైన బాణీలిచ్చారు. ఇందులో 'నువ్వేలే...నువ్వేలే' పాట నాకు బాగా నచ్చింది.

'స్పీడున్నోడు' నిరాశపరచడానికి గల కారణాలు విశ్లేషించారా?

ఆ సినిమా ఆడలేదని చాలా బాధపడ్డాను. 'సుందరపాండ్యన్'కు రీమేక్ అది. అప్పుడే మంచికథలు మాత్రమే చేయాలన్న బలమైన నిర్ణయం తీసుకొన్నా.

కథానాయకుడిగా ఎలాంటి ఇమేజ్ కోరుకొంటున్నారు?

అందరూ నా సినిమాలు చూడాలి. నేను అందరికీ నచ్చాలి.

కొత్త సినిమాలేంటి?

ప్రస్తుతం శ్రీవాస్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాను. అభిషేక్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇరవై రోజులపాటు చిత్రీకరణ కూడా జరిగింది. కొత్త తరహా కథ అది.

తరవాత నువ్వే మరి


'నెక్స్ట్‌నువ్వే'లో వైభవి, ఆది

ఆది సాయికుమార్ కథానాయకుడిగా వి4 మూవీస్ సంస్థ ఓ చిత్రాన్ని రూపొందిస్తోంది. వైభవి కథానాయిక. ప్రభాకర్ దర్శకుడు. బన్ని వాసు నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. 'నెక్స్ట్ నువ్వే' అనే పేరు ఖరారు చేశారు. దసరాకి విడుదల చేస్తారు. నిర్మాత మాట్లాడుతూ "ప్రేక్షకుల్ని వినోదంలో ముంచెత్తడమే లక్ష్యంగా సినిమాల్ని రూపొందిస్తున్నాం. ఆది పాత్ర చిత్రణ బాగుంటుంది. రష్మి, అవసరాల శ్రీనివాస్, బ్రహ్మాజీ నటన ఆకట్టుకొంటుంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తామ"న్నారు. హిమజ, జయప్రకాష్‌రెడ్డి, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు, పోసాని, రఘు, బెనర్జి, తాగుబోతు రమేష్, ముమైత్ ఖాన్ తదితరులు ఇతర పాత్రధారులు. కథ, మాటలు: శ్రీకాంత్ విస్సా, పాటలు: కె.కె.సాగర్, ఛాయాగ్రహణం: కార్తిక్ పళని.

పంచ్ డైలాగ్: ఓటమి అనుభవాన్ని ఇవ్వాలి కానీ... ఆవేశాన్ని కాదు! చిత్రం: ఖుషీ - పంపినవారు: ఎ.మోహన్‌రావు, గంపలగూడెం

కొత్తపాట గురూ!

చిత్రం: ఉన్నది ఒకటే జిందగీ
రచన: చంద్రబోస్
సంగీతం, గానం: దేవిశ్రీప్రసాద్

పల్లవి: నిక్కర్ నుండి జీన్స్‌లోకి మారినా
సైకిల్ నుండి బైక్‌లోకి మారినా
కాన్వెంట్ నుండి కాలేజీకి మారినా
నోటు బుక్కు నుండి ఫేసుబుక్కి మారినా
ఏరా పిలుపు నుండి
బాబాయ్ పిలుపుదాక కాలింగ్ మారినా
ఫ్రెండన్న మాటలో స్పెల్లింగ్ మారునా
ఆ ఫీలింగ్ మారునా ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడే
ఎండ్ కాని బాండ్ పేరు ఫ్రెండ్‌షిప్పే
ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడే
గుండెలోని సౌండ్ పేరు ఫ్రెండ్‌షిప్పే
చరణం: పుల్లైసు నుండి క్రీమ్ స్టోన్‌కి మారినా
రెండిట్లో చల్లదనం ఫ్రెండ్‌షిప్పే
ల్యాండ్ లైన్ నుండి స్మార్ట్‌ఫోన్‌కి మారినా
మాటల్లో చిలిపిదనం ఫ్రెండ్‌షిప్పే
టూరింగ్ టాకీసు నుండి ఐమ్యాక్స్‌కి మారినా
పక్క పక్క సీటు పేరు ఫ్రెండ్‌షిప్పే
పంచుకున్న పాప్‌కార్న్ ఫ్రెండ్‌షిప్పే ॥ట్రెండ్...॥
చరణం: పెన్సిళ్ల నుండి పెన్‌డ్రైవ్‌కి మారినా
నేర్చుకున్న సబ్జెక్టు ఫ్రెండ్‌షిప్పే
ఫ్రూటీల నుండి బీరులోకి మారినా
పొందుతున్న కిక్కు పేరు ఫ్రెండ్‌షిప్పే
మొట్టికాయ నుండి గట్టి పంచ్‌లోకి మారినా
నొప్పిలేని తీపిదనం ఫ్రెండ్‌షిప్పే
అన్ని ఓర్చుకునే అమ్మగుణం ఫ్రెండ్‌షిప్పే ॥ట్రెండ్...॥

స్నేహంలోని మాధుర్యాన్ని, అందులోని గొప్పతనాన్ని చాటి చెప్పిన సినీ గీతాలు ఎన్నెన్నో! స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..., స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం..., దోస్త్ మేరా దోస్త్ తూ హై మేరీ జాన్... ఇలా స్నేహానికి ఒక్కో సినీ కవి ఒక్కో నిర్వచనం చెబుతూ స్నేహ బంధాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడు మరో స్నేహగీతం అలా శ్రోతల్ని అలరించేందుకు సిద్ధమైంది. రామ్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఉన్నది ఒకటే జిందగీ' కోసం చంద్రబోస్ రాసిన గీతమది. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం కానుకగా ఈ పాటని విడుదల చేస్తోంది చిత్రబృందం. ఈ సందర్భంగా ఈ స్నేహగీతిక గురించి చంద్రబోస్ 'ఈనాడు సినిమా'తో చెప్పిన విషయాలివీ...

ట్రెండు మారినా... ఫ్రెండు మారడు


'ఉన్నది ఒకటే జిందగీ'

"స్నేహం గురించి ఇదివరకు 'ప్రపంచమే లేకున్నా, పైనున్నోడే రాకున్నా, నీతో వుండే దైవం నేస్తం రా' అంటూ 'భగీరథ'లో ఓ పాట రాశా. ఈమధ్య 'ఉన్నది ఒకటే జిందగీ' కోసం దర్శకుడు కిషోర్ తిరుమల, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మరో స్నేహగీతం రాయాలన్నారు. మన స్థితిగతులు మారినా స్నేహితుడు మాత్రం మారడని చెప్పాల్సిన సందర్భం అది. చిన్నప్పుడు ఏర్పడిన స్నేహం.. మన వయసుతో పాటు పెరుగుతూ, మన స్థితిగతులతో సంబంధం లేకుండా మనతో పాటే ప్రయాణిస్తుంటుంది. అదే నిజమైన స్నేహం. ఎవరు ఏ స్థాయికి వెళ్లినా సరే స్నేహంలో మాత్రం మార్పు రాదు. అందుకే చిన్నప్పుడు నిక్కర్లు వేసుకొనేటప్పుడు చిగురించే స్నేహం నుంచి పాటని మొదలుపెట్టా. స్నేహానికి నిర్వచనం చెప్పకనే చెప్పిన పాట ఇది. స్నేహం గురించి నేరుగా నిర్వచించడం ఒక పద్ధతి, కొన్ని అభివ్యక్తీకరణల ద్వారా వివరించడం ఒక పద్ధతి. ఈ పాటని రెండో పద్ధతిలో రాశా. ఇంకా చెప్పాలంటే ఈ పాట కోసం నేను పెన్ను, పేపరు పట్టుకొన్నది కూడా లేదు. దేవిశ్రీప్రసాద్‌గారు సందర్భం చెప్పగానే... అటూ ఇటూ నడుస్తూ ఈ పాటని మనసులోనే రాసుకొన్నా. గుండెల్లోంచి ఉప్పొంగిన భావాలతోనే ఈ పాట సిద్ధమైంది. కుర్రకారుని ఆకట్టుకొనే విధంగా నేటి మాటలు, ఆలోచనలతో ఈ పాటని రాశా. మన మాటలు వినేవాడు మిత్రుడు, మన మౌనాన్ని కూడా వినేవాడు ఆప్త మిత్రుడు. అలాంటి మిత్రులకు సంబంధించిన పాట ఇది. సంక్రాంతి వచ్చినా, వినాయక చవితి వచ్చినా, మాతృభాష దినోత్సవమైనా... ఆ సందర్భానికి తగ్గ నా పాటలు వినిపిస్తూనే ఉంటాయి. అలా స్నేహితుల దినోత్సవం రోజున పాడుకొనేలా ఈ పాట రాసే అవకాశం నాకు లభించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. కథానాయకుడు రామ్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, నిర్మాత స్రవంతి రవికిషోర్, దర్శకుడు కిషోర్ తిరుమల తదితర చిత్రబృందమంతా పాట విని చాలా బాగుందని అభినందించారు. అందరూ మంచి స్నేహితులైపోయారు".



– చంద్రబోస్

రాష్ట్రపతిభవన్ సైనిక విభాగం అధికారులతో కోవింద్ భేటీ

దిల్లీ: రాష్ట్రపతిభవన్ సైనికవిభాగం అధికారులతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. యావత్తు దేశం కొండంత ఆశతో రాష్ట్రపతిభవన్‌వైపు చూస్తుందని..తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అంచనాలను అందుకోవాలని ఆయన అధికారులను కోరారు. తమ హక్కుల కన్నా బాధ్యతలు నిర్వర్తించడంపైనే దృష్టి నిలపాలని.. త్యాగం, క్రమశిక్షణవిలువలను పెంపొందించుకోవాలని కోవింద్ సూచించారు. సమావేశం సందర్భంగా రాష్ట్రపతి సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ అనిల్ ఖోస్లా.. అధికారులను కోవింద్‌కు పరిచయం చేశారు. ఈ మేరకు వివరాలను రాష్ట్రపతి ప్రెస్ సెక్రటరీ అశోక్ మాలిక్ వెల్లడించారు. పదవి చేపట్టిన కొద్దిరోజుల్లోనే ఇలా రాష్ట్రపతి ప్రత్యేకంగా సైనిక సిబ్బందితో భేటీఅవ్వడం చాలా అరుదని తెలిపారు.

ఉచిత వంటగ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ గడువు పెంపు

ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ పొందాలనుకునే పేదలు.. సెప్టెంబర్ 30లోగా ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం కోరింది. ఇంతకుముందు మే 31గా పేర్కొన్న ఈ గడువును.. తాజాగా కేంద్ర చమురు, సహజవాయువు శాఖ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ రాయితీలు పొందేవారికి.. ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ గతేడాది అక్టోబర్‌లోనే కేంద్రం నిర్ణయం తీసుకుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఇచ్చే ఉచిత కనెక్షన్లకు కూడా దీన్ని వర్తింపజేస్తున్నట్లు ఈ ఏడాది మార్చిలో ప్రకటించింది. తాజాగా ఇందుకు పెట్టిన గడువును పొడిగించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలనుకునేవారు.. ఆధార్ లేకపోతే సెప్టెంబర్ 30లోగా దానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్‌ను గానీ, ఆధార్ దరఖాస్తు రసీదునుగానీ సమర్పించి.. కనెక్షన్ పొందాల్సి ఉంటుంది.

భారీగా సంయుక్త కార్యదర్శుల స్థాయి అధికారుల బదిలీలు

కేంద్ర ప్రభుత్వం సంయుక్త కార్యదర్శుల స్థాయి ఐఏఎస్ అధికారుల బదిలీలను భారీ స్థాయిలో చేపట్టింది. అతుల్‌కుమార్ తివారీని గ్రామీణాభివృద్ధి శాఖకు, గోవింద్ మోహన్‌ను ఆర్థిక వ్యవహారాల శాఖకు బదిలీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అతుల్‌కుమార్ 1990 ఐఏఎస్ బ్యాచ్‌కు, గోవింద్ మోహన్ 1989 ఐఏఎస్ బ్యాచ్‌లకు చెందినవారు.

వైద్యుడు శ్రీకాంత్‌గౌడ్ అపహరణ సూత్రధారుల అరెస్టు

ఈనాడు, దిల్లీ: తెలంగాణ వైద్యుడు శ్రీకాంత్‌గౌడ్ అపహరణ సూత్రధారులు ఎట్టకేలకు చిక్కారు. శనివారం ఉత్తరప్రదేశ్‌లోని దౌరాలా ప్రాంతంలో నిందితులున్నట్లు తెలుసుకున్న దిల్లీ పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా వారిపై కాల్పులు జరిపారు. పోలీసులు ఎదురుకాల్పులు జరిపి నిందితులను అరెస్టుచేశారు. జులై 6న దిల్లీలోని మెట్రోస్టేషన్ నుంచి ఓలా క్యాబ్‌లో అపహరణకు గురైన శ్రీకాంత్‌గౌడ్ అదేనెల 19న అపహరణదారుల చెర నుంచి పోలీసులు విడిపించిన విషయం విదితమే.

ఎగేసిన పన్ను రూ. 3,896 కోట్లు

- **తెలుగు రాష్ట్రాల్లోనే రూ. వెయ్యి కోట్లు**

ఈనాడు, దిల్లీ: దేశవ్యాప్తంగా 96 మంది పన్ను ఎగవేతదారులు రూ. 3,896.53 కోట్ల మేర పన్ను ఎగవేసినట్లు ఆదాయపు పన్ను శాఖ ప్రకటించింది. అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు, సంస్థలు కలిపి 30 వరకు ఉండగా.. వీరు ఎగవేసిన పన్ను మొత్తం రూ. 1045.92 కోట్లుగా తేలింది. జాబితాలో ముంబయికి చెందిన ఉదయ్ ఎం.ఆచార్య (రూ. 779.04 కోట్ల ఎగవేతతో) ముందున్నారు. అతని నుంచి స్వాధీనం (రికవరీ) చేయడానికి కనీసం తగిన ఆస్తులు కూడా లేకపోవడంతో ఆదాయపు పన్ను శాఖ చేతులెత్తేసింది. రెండో స్థానంలో.. హైదరాబాద్‌కు చెందిన టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (రూ. 400 కోట్లకు పైగా) పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటీ శాఖ తెలిపింది. ఈ కంపెనీ అసెసీలు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. కాంట్రాక్టులు చేసే ఈ సంస్థ 2006-12 మధ్యకాలంలో పన్నే కట్టలేదని ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. పన్ను ఎగవేతదారుల్లో చాలామంది పరారీలోనే ఉన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో పన్ను ఎగవేతదారులు

సంస్థ/ వ్యక్తి	డైరెక్టర్లు	ప్రాంతం	ఎగవేత మొత్తం (రూ. కోట్లలో)
టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్	అభిజిత్ ఆషిత్‌రాయ్, టి.కవిత, టి.సలలిత్	హైదరాబాద్	401.64
రాయల్ ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్	జక్కి అబ్దుల్‌హాసన్	హైదరాబాద్	158.94
నెక్సాఫ్ట్ ఇన్ఫోటెల్ లిమిటెడ్	వి.రఘుమాల, గణేష్ షెనాయ్, మనోరంజన్ కాంతనాథన్, జీవో చక్రపాణిరెడ్డి, జమిలి జమాయిత్, దినేష్ కావోర్, వీడీనాయుడు, జీడీరెడ్డి	హైదరాబాద్	68.21
కృషి వెంకటేశ్వరరావు	.....	హైదరాబాద్	49.22
జెనెక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్	కనుమూరి వెంకట సుబ్బరాజు	హైదరాబాద్	47.04
ఖాన్ గార్మెంట్స్	.....	హైదరాబాద్	46.56
నానో ఎక్సెల్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్	హరీష్‌బాబు మద్దినేని, చిన్నారావు స్వయంవరపు	హైదరాబాద్	37.48
డిజిటల్ పీసీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్		హైదరాబాద్	35.02
బీజాపురం ముకుందరావు	.....	హైదరాబాద్	28.1
తక్సీల్ సొల్యూషన్స్ లిమిటెడ్	కె.రామస్వామి, కె.ప్రవీణ్‌కుమార్, ఎస్.నరేందర్, బి.రవికుమార్	హైదరాబాద్	27.35
జీవీఎస్ ఇన్‌ఫ్రా అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్	గుండ్లూరి శ్రీనివాస్, గుండ్లూరి భారతీదేవి	హైదరాబాద్	24.36
కేఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	కె.రాఘవరెడ్డి, కె.అనిల్‌రెడ్డి, కె.రజని	హైదరాబాద్	17.88
జక్కి అబ్దుల్ హాసన్‌ఖాన్	.....	హైదరాబాద్	13.73
ఇన్ఫోనిటీ నాలెడ్జ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	రాజశేఖర్ జైశంకర్, పడయ్ కల్యాణి లక్ష్మీకాంత్, తాలుకా సతీష్ యాదగిరి	హైదరాబాద్	12.33
రాంక్లిన్ సొల్యూషన్స్ లిమిటెడ్	ఎంజేవీవీడీ ప్రకాశ్, ఎం.జోత్స్న లక్ష్మి, పి.వెంకటేశ్వరరావు, ఎం.ఎన్.వి.సత్యనారాయణ, మామిడి సతీష్‌కుమార్	హైదరాబాద్	12.14
ఎండీఎల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్	ప్రదీప్ థామస్, మిచల్ గ్రిండ్లే	హైదరాబాద్	11.62
ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ సర్వీసెస్ నీడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	రవికుమార్ దర్బ, గీతా దర్బ	హైదరాబాద్	11
21సెంచురీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్	రామకృష్ణ అబ్బూరి, లతా అబ్బూరి	హైదరాబాద్	9.82
జేఎల్‌కే ఆర్క్‌సాఫ్ట్ లిమిటెడ్ (పాత జయలక్ష్మి హోమ్స్ లిమిటెడ్)	యేది సురేష్ కుమార్, యేది అమర్‌నాథ్, మోహన్‌దాస్ గన్ని, అభిషేక్ విశాల్ గన్ని	విశాఖపట్నం	8.11
సువర్ణ ఫిల్టర్ అండ్ టొబాకో ప్రొడక్షన్స్ లిమిటెడ్	ఎస్‌జీ మస్కేరి, కె.కృష్ణమూర్తి, వీఎస్ శంకర్‌రావు	హైదరాబాద్	5.36
ఎన్.వి.సత్యనారాయణ	.....	హైదరాబాద్	4.68
సినర్జి మల్టీటెక్ లిమిటెడ్	.....	హైదరాబాద్	2.49
కేపీ ఇంటీరియర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	కల్పేష్ రంజిత్‌సింగ్ పర్మార్, అవినాష్ అగర్వాల్	హైదరాబాద్	2.19
భాగ్యశ్రీ చిట్స్ అండ్ ఫైనాన్స్	ఎంఎస్ఎన్ మూర్తి, డి.ధరేశ్వరి	విశాఖపట్నం	2.06
జిప్ టెలీకం లిమిటెడ్	రవి కైలాస్, కాళిదాస్ ఎస్‌ఆర్, వసుదేవి కైలాస్, ఎంకే నారాయణన్	హైదరాబాద్	2.04
విశాల్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్	మనురన్ జాన్‌పాల్, సుజన్‌కుమార్ సేన్	హైదరాబాద్	1.83
జి.వెంకటేశ్వరరావు	.....	విశాఖపట్నం	1.41
కోరట్ల లీజ్‌ఫిన్ ఇండియా లిమిటెడ్	పోతని పరమేశ్ బాబు, కోడూరి లక్ష్మినారాయణ, జి.రాజలింగం, ఎం.అశోక్, కె.ప్రభాకర్, సీహెచ్.రాజ భూమయ్య	హైదరాబాద్	1.2
లాలం భాస్కర్‌రావు	.....	హైదరాబాద్	1.19
డీవీఆర్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్	దర్శన్‌సింగ్ రానా, మంజు రానా	హైదరాబాద్	1.01



ఇటలీలోని మిలాన్‌లో ఉన్న ఈ జంట భవంతులపై అడవిని తలపించేలా ఇలా చెట్లను నిలువుగా పెంచారు. ఇలా నిలువుగా భవనాలకు చెట్లను పెంచిన వాటిలో 2015లో ఈ భవనం ఉత్తమమైందని 'కౌన్సిల్ ఆన్ టాల్ బిల్డింగ్స్ అండ్ అర్బన్ హాబిటేట్' ప్రకటించింది

ఘర్షణల పరిష్కారానికి చర్చలే శరణ్యం: మోదీ

దిల్లీ: ప్రపంచంలో మతపరమైన దురభిమానాలు, అవి నాటే వైరుధ్యమనే బీజాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాలంటే చర్చలు ఒక్కటే మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. '21వ శతాబ్దంలో ప్రపంచ దేశాలన్నీ ఒకదానితో ఒకటి అనుసంధానమై, ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఉగ్రవాదం నుంచి వాతావరణ మార్పుల వరకు అనేక సమస్యలను మనమంతా ఎదుర్కొంటున్నాం. చర్చలు, సంప్రదింపులు అనేవి ఆసియాలో పురాతన సంప్రదాయం. ప్రపంచ సమస్యలకు ఈ సంప్రదాయం పరిష్కారాన్ని చూపిస్తుందనే నమ్మకం నాకు ఉంది' అని ఆయన చెప్పారు. కష్టతరమైన విషయాల్లో చర్చలే సరైన మార్గమని ప్రగాఢంగా విశ్వసించే భారతీయ సంప్రదాయం నుంచే తానూ వచ్చానన్నారు. 'వైరుధ్యాన్ని నివారించడానికి, ఏకాభిప్రాయ సాధనకు చర్చలు' అనే అంశంపై యాంగూన్‌లో జరుగుతున్న సదస్సును ఉద్దేశించి శనివారం ఆయన ప్రత్యక్ష ప్రసార సదస్సు ద్వారా ప్రసంగించారు. పరస్పరం అభిప్రాయాలను పంచుకునేందుకు తర్క శాస్త్రాన్ని పురాతన కాలం నుంచి అనుసరిస్తున్నామని చెప్పారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధ భగవానుడు, ప్రహ్లాదుడు... ఇలా ఎవరిని తీసుకున్నా వారంతా ధర్మాన్ని పరిరక్షించడానికి ఎలా పాటుపడ్డారో తెలుస్తుందన్నారు. ప్రాచీన కాలం నుంచి ఆధునిక యుగం వరకు ధర్మమే మనల్ని నడిపిస్తోందని చెప్పారు. పర్యావరణం గురించి ప్రధాని మాట్లాడుతూ- ప్రకృతిని ఆరాధించాలే గానీ దోచుకునే ఉద్దేశంతో చూడకూడదని అభిప్రాయపడ్డారు. ప్రకృతిని పరిరక్షించుకోకపోతే వాతావరణ మార్పుల రూపంలో దాని ఫలితం మనకు కనిపిస్తుందని చెప్పారు.

నీతి ఆయోగ్ తదుపరి వైస్‌ఛైర్మన్‌గా రాజీవ్‌కుమార్



దిల్లీ: నీతి ఆయోగ్ తదుపరి వైస్‌ఛైర్మన్‌గా ఆర్థికవేత్త డాక్టర్ రాజీవ్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న అరవింద్ పనగడియా ఆగస్టు 31తో బాధ్యతల నుంచి వైదొలుగుతానని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ అయిన పనగడియా.. తనకు సంస్థ ఇచ్చిన సెలవుకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్రం రాజీవ్‌ను కొత్త వైస్‌ఛైర్మన్‌గా ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థికశాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్.. కేంద్ర విధానాల పరిశోధన సంస్థ (సీపీఆర్)లో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలి (ఐసీఆర్ఐఈఆర్)కు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గానూ పనిచేశారు. 2006 నుంచి 2008 మధ్య జాతీయ భద్రత సలహాదారుల బోర్డులో సభ్యుడిగానూ ఉన్నారు. భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)కి ముఖ్య ఆర్థికవేత్తగా చేయడంతోపాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు, కేంద్ర పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వ శాఖల్లో సీనియర్ పదవుల్లో సేవలందించారు. రియాద్‌లోని కింగ్ అబ్దుల్లా చమురు అధ్యయనాలు, పరిశోధనల కేంద్రం, జకార్తాలోని ఆసియాన్, ఆసియా ఆర్థిక పరిశోధన సంస్థ, భారతీయ స్టేట్ బ్యాంకు, భారతీయ విదేశీ వాణిజ్య సంస్థ లాంటి పలు అంతర్జాతీయ, జాతీయ సంస్థల్లో బోర్డు సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఎయిమ్స్‌లో శిశువైద్య నిపుణుడిగా పనిచేస్తున్న డాక్టర్ వినోద్‌పాల్‌ను నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది. ప్రజా వైద్య రంగంలో ఆయన ఎంతో కృషి చేశారు.

రాహుల్ కారుపై దాడి వెనక భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర

- **సిమెంటు ఇటుక ఆయనకు తగిలి ఉంటే ప్రాణాంతకమయ్యేది: కాంగ్రెస్**

అహ్మదాబాద్/ దిల్లీ: గుజరాత్‌లో తమ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న కారుపై దాడి కుట్రపూరితమని కాంగ్రెస్ ఆరోపించింది. దీని వెనక భాజపా, ఆర్ఎస్ఎస్ ఉన్నాయని పేర్కొంది. ఇది ఆయన్ను అంతమొందించేందుకు చేసిన దాడి అని ఆరోపించింది. కారుపై విసిరిన సిమెంటు ఇటుక కేజిన్నర బరువుందని కాంగ్రెస్ రాజ్యసభాపక్ష నేత గులాం నబీ ఆజాద్ శనివారం దిల్లీలో చెప్పారు. రాహుల్ ముందు సీట్లో కిటికీ అద్దం దించి కూర్చున్నారని, ఇది ఆయన తలకు తగిలి ఉంటే ప్రాణాంతకమయ్యేదని ఆందోళన వ్యక్తంచేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాహుల్ పర్యటన సందర్భంగా శుక్రవారం ధానేరాలో జరిగిన ఈ దాడిలో కారు వెనక భాగంలోని అద్దం పగిలింది. ఎస్పీజీ జవాన్ ఒకరు గాయపడ్డారు. భాజపా, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తనను లక్ష్యంగా చేసుకొనే పెద్ద రాయి విసిరారని రాహుల్ పార్లమెంటు వెలుపల మీడియాతో చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా, ఆర్ఎస్ఎస్ రాజకీయాల తీరు ఇదేనన్నారు. దాడికి పాల్పడింది భాజపా వారు కాబట్టే దీనిని మోదీ, భాజపా ఇప్పటివరకు ఖండించలేదని ఆయన ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

ఒకరి అరెస్టు: దాడి కేసుకు సంబంధించి ఒక వ్యక్తిని గుజరాత్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుడిని జయేష్ దర్జీ అలియాస్ అనిల్ రాథోడ్‌గా గుర్తించినట్లు వారు తెలిపారు. అతడిని విచారిస్తామని, విచారణలో మరికొంత మంది నిందితుల పేర్లు వెల్లడయ్యే అవకాశముందన్నారు. జయేష్ భాజపా యువజన విభాగం 'భారతీయ జనతా యువమోర్చా' బనాస్‌కాంతా జిల్లా శాఖ కార్యదర్శిగా ఉన్నారని కాంగ్రెస్ పేర్కొంది. అతడితోపాటు మరో ముగ్గురి పేర్లు పోలీసులకు ఇచ్చామని తెలిపింది. దాడిని నిరసిస్తూ దిల్లీలో భాజపా ప్రధాన కార్యాలయం, గుజరాత్ భవన్‌ల సమీపాన, గుజరాత్, జమ్మూకశ్మీర్‌లలో కాంగ్రెస్ ప్రదర్శనలు నిర్వహించింది. ముంబయిలో యువజన కాంగ్రెస్ గాంధీగిరీ తరహాలో నిరసన తెలిపింది. నగర శివారు ఘట్‌కోపర్‌లోని భాజపా కార్యాలయంపై పూలు చల్లింది.

తొలి అయిదేళ్లు సంక్షేమ పథకాలు వర్తించవు

- **వలసదారులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ**



వాషింగ్టన్: అమెరికాకు వలస వచ్చే వారికి మొదటి అయిదేళ్లపాటు ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తించబోవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ప్రతివారం జాతిని ఉద్దేశించి రేడియో, వెబ్ ద్వారా చేసే ప్రసంగంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'మా దేశంలోకి వచ్చిన తరువాత అయిదేళ్లపాటు మీరు సంక్షేమ పథకాలను పొందలేరు. గత వారాలు, సంవత్సరాలు, దశాబ్దాల్లో మాదిరిగా దేశంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను పొందే పరిస్థితి ఉండదు. మొదటి అయిదేళ్ల పాటు మా సంక్షేమ పథకాలను అడగబోం, ఉపయోగించబోమంటూ మీరు చెప్పాలి' అని అన్నారు. దేశం సరైన దిశలోనే వెళ్తోందని ఆయన చెప్పారు. 'పెద్ద కలలు కనడం, ధైర్యం సాహసంతో నిర్ణయాలు తీసుకోవడం ఆరంభమయింది. ఈ వారం డౌజోన్స్ పారిశ్రామిక సూచి గతంలో లేనంత గరిష్ఠస్థాయికి చేరింది. మే నెలలో నిరుద్యోగిత రేటు గత 16 ఏళ్లుగా లేనంత కనిష్ఠ స్థాయిలో ఉంది. గత త్రైమాసికంలో నిజ స్థూల జాతీయోత్పత్తి 2.6 శాతం మేర పెరిగింది. సంపద తిరిగి అమెరికా తీరాలకు చేరుతోంది. అమెరికా కార్మికులకు, కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడమే ఇందుకు కారణం. అమెరికన్ల కల ఏమిటంటే..మనం ప్రేమించే పని చేయడం, దానిని మనం ప్రేమించేవారి కోసం చేయడం.. చాలా కాలంపాటు ఈ కలకు అంతరాయం కలిగింది. గతంలో వరుసపెట్టి ప్రపంచ స్థాయి ప్రాజెక్టులకు విరివిగా నిధులు ఇచ్చేవారు. మన ఉద్యోగాలు, సంపద ఇతరదేశాలకు తరలేలా చేశారు. మన సొంత కార్మికులు, పరిశ్రమలను నియంత్రించి పన్నులు వేశారు. వారి సంపాదన సామర్థ్యాన్ని లాగేసుకున్నారు. ఆ రోజులన్నీ పోయాయి. అమెరికా ప్రజల కోసం నా ప్రభుత్వం అవిశ్రాంతంగా పని చేస్తోంద'ని వివరించారు. ఈ వారం మొదట్లో చరిత్రాత్మక వలసల బిల్లును ట్రంప్ ప్రకటించారు. ప్రతిభ ఆధారంగా గ్రీన్ కార్డును ఇవ్వడం, తద్వారా సంక్షేమ పథకాల దుర్వినియోగాన్ని అరికట్టడం, బంధుత్వాల పేరుతో వచ్చే గొలుసుకట్టు వలసలను నిరోధించి అమెరికా కార్మికులను ఆదుకోవడం.. ఈ విధానంలో ప్రధానాంశాలు. దానికి అనుగుణంగానే సంక్షేమ పథకాల పరిధిపై ఆంక్షలు పెట్టడం గమనార్హం.

ట్రంపునకు రాఖీలు పంపిన మహిళలు

గుర్‌గావ్: అసలు రాఖీ అంటేనే తెలియని అమెరికా అధ్యక్షుడు ట్రంపునకు హరియాణాలోని ఓ మారుమూల గ్రామస్థులు రాఖీలు పంపించారు. ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ట్రంపు చిత్రంతో కూడిన 1001, ప్రధాని మోదీ చిత్రంతో 501 ప్రత్యేక రాఖీలు తయారు చేశారు. అయితే తయారు చేసిన గ్రామం పేరు కూడా ట్రంపే కావడం విశేషం. హరియాణాలోని వెనకబడిన ప్రాంతమైన మేవాట్ పరిధిలో మరోర అనే గ్రామాన్ని సులభ్ అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ(ఎస్ఐఎస్ఎస్ఓ) అధ్యక్షుడు బిందేశ్వర్ పాటక్ దత్తత తీసుకున్నారు. ఆ గ్రామానికి 'ట్రంప్' అని అమెరికా అధ్యక్షుడి పేరును నామకరణం చేశారు. తర్వాత జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు ఆ పేరును తొలగించారు. అయినప్పటికీ స్వచ్ఛంద సంస్థ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంది. 1800 జనాభా ఉన్న గ్రామంలో పూర్తి స్థాయిలో శౌచాలయాలు నిర్మించింది. తాజాగా గ్రామంలో వారి చేత ట్రంపు, ప్రధాని మోదీ చిత్రాలతో కూడిన రాఖీలు తయారు చేయించింది. రాఖీ తయారీలో ఉత్సాహంగా పాల్గొన్న బాలికలు, మహిళలు ఆగస్టు 7న రక్షాబంధన్ సందర్భంగా భారత్-అమెరికా మధ్య సోదరభావంతో కూడిన పటిష్ఠ బంధం నెలకొనేందుకు రాఖీలతో పాటు ఉత్తరాలను అమెరికాలోని శ్వేత సౌధానికి పంపారు. తయారు చేసిన రాఖీలను దిల్లీకి పంపిస్తూ రక్షాబంధన్ పండుగను దేశ ప్రధాని ఇంట్లో జరుపుకోవాలనుకుంటున్నామని విజ్ఞప్తి చేస్తూ నరేంద్ర మోదీకి లేఖ రాశారు.


'ఆధార్' సాక్షిగా ..త్వరలో అమ్మానాన్నల దగ్గరకు..

- **తెలంగాణ, ఏపీలకు చెందిన ముగ్గురు బాలుర కథ...**

బెంగళూరు: మరోసారి.. 'ఆధార్' ముగ్గురు పిల్లలను శనివారం వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చింది. మానసిక వైకల్యంతో బాధపడుతున్న కౌమర్యదశలోని ముగ్గురు పిల్లల పూర్వాపరాలను 'ఆధార్' ఆధారంగా అధికారులు కనుగొనగలిగారు. ఈ ముగ్గురు పిల్లలు కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందినవారు. బళ్లారిలోని ఓ అనాథాశ్రమంలో రెండుమూడేళ్ల నుంచీ ఉంటున్న ఈ ముగ్గురిలో బోయిన కల్యాణ్(14) ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా గుడివాడకు చెందినవారు. బి.బాబు(17) అదే రాష్ట్రానికి చెందిన చిత్తూరుజిల్లా పలమనేరు గ్రామానికి చెందినవారు కాగా..బట్టుల్వార్ మాధవ్ రాజన్న(17)ది మాత్రం తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కొచ్చిర గ్రామం అని అధికారులు తెలిపారు. ఈ పిల్లలు ముగ్గురూ కూడా సరిగా మాట్లాడలేరు. మానసిక పరిణితి కూడా లోపించిన వారు. వీరికి 'ఆధార్' కార్డు కోసం బయోమెట్రిక్ పరీక్షలు నిర్వహించినపుడు...అప్పటికే వారి వివరాలు నమోదై ఉన్నట్లు తెలిసింది. ఆయా వివరాల ఆధారంగా అధికారులు పిల్లలను వారివారి తలిదండ్రులను సంప్రదించారు. అమ్మానాన్నలు శనివారం పరుగున వచ్చారు. తమ కన్న బిడ్డలను గుర్తించారు. అక్కున చేర్చుకున్నారు.

8న సీడబ్ల్యూసీ సమావేశం

దిల్లీ: 'క్విట్ ఇండియా' ఉద్యమ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఇక్కడ సమావేశం అవుతోంది. జాతీయవాదం అంశంపై భాజపాను నిలదీయాలన్నదే సమావేశ ఉద్దేశమని ఓ సీనియర్ నేత చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అధ్యక్షత వహిస్తారు. 'క్విట్ ఇండియా' ఉద్యమానికి సంబంధించి ఓ తీర్మానాన్ని చేసే అవకాశం ఉంది.



టోక్యోలో ట్రిక్ ఆర్ట్ ప్రదర్శనశాలలో చూపరులను ఆకట్టుకుంటున్న 3డీ చిత్రం

కర్ణాటక మంత్రి రూ.600 కోట్ల ఆస్తుల దస్త్రాలు స్వాధీనం

ఈనాడు, బెంగళూరు: కర్ణాటక ఇంధన మంత్రి శివకుమార్ ఆస్తులపై దాదాపు 80 గంటల పాటు సాగిన ఆదాయపు పన్ను శాఖ అధికారుల సోదాలు శనివారం పూర్తయ్యాయి. బెంగళూరులోని ఆయన నివాసం నుంచి మూడు కార్లల్లో దాఖలాలు, దస్త్రాలను అధికారులు తీసుకెళ్లారు. దాడుల్లో రూ.600 కోట్లకు పైగా విలువైన ఆస్తుల దస్త్రాలు లభించినట్లు సమాచారం. ఆదాయపు పన్ను శాఖ దాడులు ముగిశాక తన నివాసం వద్ద శివకుమార్ విలేకరులతో మాట్లాడారు. 'నేను శాసనాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించే వ్యక్తిని కాదు. ఇక్కడ నా ఇంట్లో, దిల్లీలో వశపరచుకున్న సొత్తుపై పంచనామా నివేదిక అందాక విలేకరులతో సమావేశమవుతా. అప్పుడు చెప్పాల్సిందంతా చెబుతా' అని పేర్కొన్నారు. గుజరాత్ శాసనసభ్యులతో కలిసి శివకుమార్ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్‌తో చర్చించారు. అనంతరం సభ్యులందరూ విధానసౌధ- వికాససౌధ మధ్య ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద భజనలు చేశారు.

'పారిస్ ఒప్పందం' నుంచి వైదొలగుతాం

- **ఐరాసకు అధికారికంగా తెలిపిన అమెరికా**
- **చర్చల్లో మాత్రం పాల్గొంటామని వెల్లడి**

వాషింగ్టన్, ఐరాస: చరిత్రాత్మక పారిస్ వాతావరణ మార్పుల ఒప్పందం నుంచి వైదొలగనున్నట్లు ఐరాసకు అమెరికా అధికారికంగా తెలియజేసింది. అయితే తమ ప్రయోజనాల పరిరక్షణ కోసం చర్చల్లో మాత్రం పాలుపంచుకుంటామని వివరించింది. రెండునెలల క్రితమే ఈ ఒప్పందం నుంచి బయటకు వచ్చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అధ్యక్ష ఎన్నికల సమయం నుంచీ ఆయన దీన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఈ ఒప్పందం గత ఏడాది నవంబరు 4న అమలులోకి వచ్చింది. మొదటి మూడేళ్లలో ఏ సభ్య దేశమూ దీని నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదు. అనంతరం వైదొలిగేందుకు ఏడాది సమయం పడుతుంది. అంటే నవంబరు 4, 2020 (అమెరికా తదుపరి అధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యే మరుసటి రోజు)కు ముందు అమెరికా దీనికి వీడ్కోలు చెప్పే వీలులేదు. దీంతో తదుపరి ఎన్నికల్లో విజయం సాధించే అభ్యర్థి కావాలనుకుంటే ఈ ఒప్పందంలో కొనసాగొచ్చు.

వీలైనంత త్వరగా..: ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 2 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పరిమితం చేయాలని పారిస్ వాతావరణమార్పుల ఒప్పందంలో లక్ష్యం నిర్దేశించారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో చైనా తర్వాతి స్థానం అమెరికాదే. దీంతో ఈ ఒప్పందంలో అమెరికా భాగస్వామ్యం కీలకంగా మారింది. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ శుక్రవారం స్పందించింది. తమ నిర్ణయాన్ని ఐరాసకు తెలియజేశామని పేర్కొంది. 'ఈ విషయంపై జూన్ ఒకటినే ట్రంప్ ప్రకటన చేశారు. అమెరికా ప్రజలు, కార్మికులు, వ్యాపారవేత్తలకు నిబంధనలు అనుకూలంగా మారితే.. ఒప్పందంపై మళ్లీ చర్చలకు తాము సిద్ధమేనని ఆయన సంకేతమిచ్చారు'అని ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహం, ఇంధన భద్రతకు ప్రాధాన్యమిచ్చే ఉద్గారాల తగ్గింపు విధానాలను తాము మద్దతు పలుకుతున్నట్లు స్పష్టీకరించింది.

ఆవిష్కరణలతో ఉద్గారాలకు కళ్లెం: 'అధునాతన సాంకేతికతలు, ఆవిష్కరణలతో గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల కట్టడికి మా కృషి కొనసాగుతుంది. శిలాజ ఇంధనాలు మరింత ప్రభావవంతంగా, హరిత ప్రయోజనాలకు ఉపయోగించడంలో ఇతర దేశాలతో కలిసి పనిచేస్తాం'అని కూడా అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. వాతావరణ మార్పులపై చర్చలు, భాగస్వామ్య పక్షాల సదస్సు (కాప్-23) సమావేశాల్లో తాము పాల్గొంటామని స్పష్టీకరించింది. అమెరికా నిర్ణయంపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గట్టెర్స్ అధికార ప్రతినిధి స్టీఫెన్ డ్యూజారిక్ స్పందించారు. 'అమెరికా రాయబారి నిక్కీ-హేలీ సవివర పత్రాన్ని సమర్పించారు. ఒప్పందానికి డిపాజిటరీగా సెక్రటరీ జనరల్ దాన్ని స్వీకరించారు. ఒప్పందం నుంచి వైదొలగే హక్కును అమెరికా వినియోగించుకుంది'అని స్టీఫెన్ చెప్పారు. 'వాతావరణ మార్పులు ప్రభావం చూపిస్తున్న సమయంలో.. ఈ ఒప్పందంలో అమెరికా కొనసాగడం కీలకం. ట్రంప్ మళ్లీ దీనిలో చేరేందుకు ప్రయత్నించాలని ఆంటోనియో కోరుకుంటున్నారు'అని వివరించారు.

కేజ్రీవాల్‌వి తప్పుడు ఆరోపణలు

కోర్టుకు విన్నవించిన కేంద్ర మంత్రి జైట్లీ

దిల్లీ: తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగించారని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ఈ మేరకు దిల్లీ కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దిల్లీ, జిల్లా క్రికెట్ సంఘానికి (డీడీసీఏ) అధ్యక్షుడిగా వ్యవహరించిన కాలంలో ఆర్థిక అవకతవలకు జరిగాయని కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇతర నేతలు ఆరోపించారు. దీనిపై జైట్లీ పరువు నష్టం దావా వేశారు. తాజాగా ఈ కేసుపై దిల్లీ కోర్టులో వాదనలు జరిగాయి. తన తరఫున వాదించిన రామ్ జెఠ్మలానీ స్థానంలో సీనియర్ న్యాయవాదిని నియమించుకోవాల్సి ఉన్నందువల్ల జైట్లీ వాంగ్మూలాన్ని నమోదు చేసే ప్రక్రియను నిలిపివేయాలని కేజ్రీవాల్ కోరారు. తమ న్యాయవాదులు అస్వస్థతతో ఉన్నారని, అందువల్ల విచారణను వాయిదా వేయాలని ఆ పార్టీకి చెందిన ఇతర నేతలు అశుతోష్, కుమార్ విశ్వాస్, సంజయ్ సింగ్‌లు కూడా కోరారు. దీన్ని కోర్టు తోసిపుచ్చింది. జైట్లీ వాంగ్మూలాన్ని నమోదు చేయాలని ఆదేశించింది. దురుద్దేశంతో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని జైట్లీ పేర్కొన్నారు. వాంగ్మూల నమోదు జరుగుతుండగా.. అశుతోష్, సంజయ్ సింగ్, కుమార్ విశ్వాస్‌లు మరోసారి అభ్యంతరం వ్యక్తంచేశారు. తమ న్యాయవాదులు అందుబాటులో లేకపోవడం, తమకు న్యాయ పరిజ్ఞానం లేకపోవడం వల్ల తాము అచేతనంగా ఉండిపోవాల్సి వస్తోందని చెప్పారు. కాగా జైట్లీ వాంగ్మూలం నమోదు అసంపూర్తిగా మిగిలిపోయింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 25కు వాయిదాపడింది.

ప్రధాని అభ్యర్థిగా సోదరుడిని తెలివిగా తప్పించిన షరీఫ్

లాహోర్: పాక్ ప్రధానిగా, షరీఫ్ వారసుడిగా ఎన్నికకావాల్సిన తన సోదరుడు షెహబాజ్‌ను నవాజ్ తెలివిగా దూరంపెట్టారు అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పనామా పత్రాల కుంభకోణంతో సంబంధముందని పాక్ సుప్రీం కోర్టు నవాజ్ షరీఫ్‌ను ప్రధాని పదవినుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన వారసుడిగా పంజాబ్ ప్రావిన్సు ముఖ్యమంత్రి షెహబాజ్‌ను ప్రధానిని చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ షాహీద్ ఖాకన్ అబ్బాసీ ఎన్నికయ్యారు. ప్రధానిగా సోదరుణ్ని నిలబెడితే పార్టీని తన గుప్పిట్లోకి తీసుకుంటారని, పంజాబ్ ప్రావిన్సును తన కుమారుడు హమ్జాకు కట్టబెడతారన్న భయంతోనే కూర్చోబెట్టలేదు అని అధికార పీఎమ్ఎల్-ఎన్ పార్టీ నాయకుడొకరు తెలిపారు. 2018 ఎన్నికల్లో పీఎమ్ఎల్-ఎన్ పార్టీ గెలిచినా షెహబాజ్ ప్రధాని అయ్యే అవకాశాలు లేవని, మంచి అవకాశాన్ని కోల్పోయారని అధికార పార్టీ ప్రతినిధులు అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికే షరీఫ్ కుటుంబం నుంచి ఈ పదవికి తీవ్రపోటీ ఉందన్నారు. షరీఫ్ కుమార్తె మర్యం అవినీతి కేసులనుంచి బయటపడకపోతే, తన భార్య ఖల్సూమ్ ప్రధాన పోటీదారుగా ఉండొచ్చని భావిస్తున్నారు.

ఫారం – సి

ప్రకటన

జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ వారి ద్వారా
తెలంగాణ ప్రభుత్వం, రెవిన్యూ శాఖ

(10 ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టంలోని సెక్షన్ 11 క్రింద)
(6/12 నియమము చూడుడు)

Col Mbd. Rc. No. G1/1592/2017 Dated: 03-08-2017
Rdo. Thorrur. Rc. No. B/448/2017
జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ వారి
గెజిట్ నెంబరు. G1/25/2017

మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, బురహాన్‌పురం గ్రామంలోని ఎ. 6.18 1/2 గుం.ల భూమి మరియు తానంచెర్ల గ్రామంలోని ఎ. 44.05 గుం.ల భూమి మొత్తం ఎ. 50.23 1/2 గుం.ల భూమి ప్రజోపయోగార్థం అనగా **6R-3R-21R DBM-60** కాలువ త్రవ్వకం నిమిత్తం అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ భావిస్తున్నది.

కావున, పైన తెలిపిన ప్రాజెక్ట్ నిమిత్తం మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, బురహాన్‌పురం గ్రామంలోని ఎ. 6.18 1/2 గుం.ల భూమి మరియు తానంచెర్ల గ్రామంలోని ఎ. 44.05 గుం.ల భూమి మొత్తం ఎ. 50.23 1/2 గుం.లకు ఎక్కువ, తక్కువ గాకుండా, ఇబ్బిమైన కొలతలు భూ సేకరణ చేయుటకు ప్రతిపాదించడమైనది. ప్రతిపాదిత భూసేకరణ వివరములు ఈ క్రింద సూచించబడినవి.

షెడ్యూల్

6R-3R-21R DBM-60 కాలువ నిర్మాణం కొరకు

గ్రామము: బురహాన్‌పురం మండలం: మరిపెడ జిల్లా: మహబూబాబాద్

క్ర. సం.	సర్వే నం.	భూమి విధం	భూమి రకం	భూ సేకరణ చేయు విస్తీర్ణం	పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)		హద్దులు			
					పట్టాదారు	అనుభవదారు	తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం
1	2	3	4	5	6	7	8	9	10	11
1	95	పట్టా	మెట్ట	1.18	[illegible]	[illegible]	94	99	101	96
2	101	పట్టా	మెట్ట	2.01½	[illegible]	[illegible]	98	100	102	99
3	102	పట్టా	మెట్ట	1.18	[illegible]	[illegible]	92	111	103	102
4	103	పట్టా	మెట్ట	1.15	[illegible]	[illegible]	92	101	గ్రామ సరిహద్దు	102
5	104	పట్టా	మెట్ట	0.16	[illegible]	[illegible]	103	106	గ్రామ సరిహద్దు	102
మొత్తం ఎ.				6.18½						

గ్రామము: తానంచెర్ల మండలం: మరిపెడ జిల్లా: మహబూబాబాద్

క్ర. సం.	సర్వే నం.	భూమి విధం	భూమి రకం	భూ సేకరణ చేయు విస్తీర్ణం	పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)		హద్దులు			
					పట్టాదారు	అనుభవదారు	తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం
1	2	3	4	5	6	7	8	9	10	11
6	60	పట్టా	మెట్ట	0.32 1/4	[illegible]	[illegible]	111	61	111/2	111
7	70	పట్టా	మెట్ట	0.09	[illegible]	[illegible]	71/2	61	70	111/1
8	71	పట్టా	మెట్ట	1.30¼	[illegible]	[illegible]	71	71	70/2	70/2
9	72	పట్టా	మెట్ట	1.26	[illegible]	[illegible]	72	71/2	72	72
10	73	పట్టా	మెట్ట	0.17	[illegible]	[illegible]	71	71/2	73	73
11	94	పట్టా	మెట్ట	0.05	[illegible]	[illegible]	73/2	111/2	70/2	94
12	111	పట్టా	మెట్ట	1.38½	[illegible]	[illegible]	111	68/2	70/2	111
13	112	పట్టా	మెట్ట	1.19½	[illegible]	[illegible]	111/1	130/2	111	112
14	126	పట్టా	మెట్ట	1.04	[illegible]	[illegible]	112/1	130/2	128	128
15	128	పట్టా	మెట్ట	1.16	[illegible]	[illegible]	128/2	130/2	129	129
16	130	పట్టా	మెట్ట	0.19	[illegible]	[illegible]	129/2	131/2	130	130
17	131	పట్టా	మెట్ట	1.22	[illegible]	[illegible]	130/2	130/2	131	131
18	132	పట్టా	మెట్ట	2.23	[illegible]	[illegible]	131/2	173	132	132
19	133	పట్టా	మెట్ట	1.04	[illegible]	[illegible]	132/2	135/2	133	133
20	173/1	[illegible]	మెట్ట	7.08	[illegible]	[illegible]	173/1	173/1	173/1	191/1

(మిగతా 13వ పేజీలో)

[illegible]

మొత్తం ఎ:	44.05	
నికర మొత్తం ఎ:	[illegible]	

చెట్లు		
గ్రామము పేరు	చెట్ల రకం	సంఖ్య
[illegible]	తాటి చెట్లు	10
	వేపచెట్లు	09
	చింత చెట్లు	01
	[illegible]	01
	మొత్తం	30
[illegible]	తాటి చెట్లు	20
	వేప చెట్లు	18
	చింత చెట్లు	01
	[illegible]	03
	[illegible]	02
	[illegible]	05
	[illegible]	01
	[illegible]	14
	మొత్తం	67
	నికర మొత్తం	90

నిర్మాణములు		
గ్రామము పేరు	నిర్మాణ రకం	నిర్మాణమునకు విస్తీర్ణం
[illegible]	లేవు	లేవు
[illegible]	(01) [illegible]	
	(01) [illegible]	
	(01) [illegible]	

[illegible]

సం/- [illegible] సం/- సంయుక్త కలెక్టర్, మహబూబాబాద్ జిల్లా సం/- జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ జిల్లా



శ్రీకాంత్, మహేష్ (పాతచిత్రాలు) రాజేశ్ మృతదేహం

విద్యుదాఘాతంతో ముగ్గురు యువకులు మృతి

- బోరుమోటారు తీగలు సరిచేస్తూ ఇద్దరు..
- స్టార్టర్ మరమ్మతు చేస్తూ మరొకరు..

మోతె, తిరుమలగిరి - న్యూస్‌టుడే: వ్యవసాయ బోరు మోటారుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను సరిచేస్తూ ఇద్దరు, స్టార్టర్ మరమ్మతు చేస్తూ మరో యువకుడు మరణించిన ఘటనలు సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకున్నాయి. మోతె మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన పెద్దింటి శ్రీకాంత్.. కర్రల సాయంతో తమ పొలంలో బోరు మోటారుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను సరిచేసేందుకు స్నేహితులు వీరబోయిన మహేష్, మున్న వెంకటేష్, గంగరబోయిన వెంకన్నలను తీసుకెళ్లారు. స్తంభం నుంచి బోరుకు వచ్చే మూడు ఫేజుల విద్యుత్ తీగలకు ఇనుప తీగను కలిపి బైండింగ్ వైరుతో కట్టడం ప్రారంభించారు. కొంత దూరం పూర్తయిన తర్వాత ఇనుప తీగకు విద్యుత్ సరఫరా కావడంతో పెద్దింటి శ్రీకాంత్(22), వీనబోయిన మహేష్(19) విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందారు. వీరిలో వెంకటేష్, వెంకన్నలు స్పృహ తప్పి పడిపోయారు. చికిత్స నిమిత్తం వెంకటేష్‌ను సూర్యాపేటకు తరలించారు. వెంకన్నకు స్థానికంగా చికిత్స అందించారు. మరో ఘటనలో ఇదే జిల్లా తిరుమలగిరిలో కందుకూరి రాజేశ్(26) తన వ్యవసాయ బావి వద్ద మరమ్మతుకు గురైన విద్యుత్ స్టార్టర్‌ను పరిశీలిస్తూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. రాజేశ్‌కు ఇటీవలే వివాహమైంది.

పరిహారం చెల్లించకుండా ఖాళీ చేయించం

హైకోర్టులో మిడ్ మానేరు ముంపువాసుల పిటీషన్‌లపై ప్రభుత్వం హామీ

ఈనాడు, హైదరాబాద్: తగిన పరిహారం చెల్లించకుండా మిడ్‌మానేరు ముంపువాసులను ఖాళీ చేయించబోమని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చింది. ఈ హామీని నమోదు చేసుకున్న హైకోర్టు.. ముంపువాసులు ఈ నెల 9న సంబంధిత భూసేకరణ అధికారి వద్ద విచారణకు హాజరై అభ్యంతరాలను చెప్పుకోవాలని, అవకాశం ఉంటే అక్కడే పరిష్కరించాలని సూచించింది. తగిన పరిహారం చెల్లించకుండానే జులై నెలాఖరులోగా గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ వేములవాడ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ కరీంనగర్ జిల్లాకు చెందిన కొండుముంజ, నీలోజిపల్లిలకు చెందిన వి.మల్లేశం మరో 45 మంది హైకోర్టులో పిటీషన్‌లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు విచారణ చేపట్టగా పిటీషనర్ల తరఫు న్యాయవాది బి.రచనారెడ్డి వాదనలు వినిపిస్తూ భూములకు పరిహారం చెల్లించిన ప్రభుత్వం ముంపునకు గురవుతున్న ఇళ్లకు ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో పిటీషనర్లు ఉండటంలేదని, పరిహారం కోసం నిర్మాణాల విలువను ఎక్కువ చేసి చెబుతున్నారని విజిలెన్స్ నివేదికలు అందాయని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. పరిహారం చెల్లించకుండా ఖాళీ చేయించబోమన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేస్తూ పిటీషనర్లు భూసేకరణ అధికారికి అభ్యంతరాలు వివరించాలని ఆదేశించారు.

చట్టపరమైన బాధ్యతల్ని మరవను: ఎన్టీఆర్



హైదరాబాద్: ఆదాయపు పన్ను, సేవా పన్నులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నానని, భారత పౌరుడిగా తన బాధ్యతల్ని ఎప్పుడూ మరవబోనని ప్రముఖ కథానాయకుడు ఎన్టీఆర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. విదేశాల్లో చిత్రీకరించారన్న నెపంతో 'నాన్నకు ప్రేమతో' సినిమాకి గానూ చెల్లించాల్సిన పన్ను నుంచి ఎన్టీఆర్ మినహాయింపు పొందారని కాగ్ పరిశీలనలో తేలినట్టు ఇటీవల వార్తలొచ్చాయి. ఈ విషయంపై ఎన్టీఆర్ స్పందించారు. 'నాన్నకు ప్రేమతో' లండన్‌లో నిర్మించిన చిత్రమని, దానికి సేవాపన్ను వర్తించదని భావించి, ఆ పన్నును నిర్మాతల నుంచి వసూలు చేయలేదని ఎన్టీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయమై కాగ్‌కి లిఖితపూర్వకంగా తమ ఆడిటర్లు సమాధానమిచ్చారని చెప్పారు. ఆ తరవాత కాగ్ నుంచి ఎలాంటి నోటీసులూ రాలేదని, ఒకవేళ చట్టపరంగా పన్ను చెల్లించాల్సి ఉంటుందని తేలితే... అణా పైసలతో సహా చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎన్టీఆర్ స్పష్టం చేశారు. తాను చట్టానికి కట్టుబడే వ్యక్తినని, పన్ను విషయంలోనూ అదే నియమం పాటిస్తానని ఎన్టీఆర్ తెలిపారు.

50వ వసంతంలోకి తెలుగు అకాడమీ

ఈనాడు, హైదరాబాద్: తెలుగు భాషపై పరిశోధన చేస్తూ... వాటికి అక్షర రూపమిస్తూ సేవలందిస్తున్న తెలుగు అకాడమీ 49 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఆదివారం 50వ వసంతంలోకి అడుగు పెడుతోంది. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో 1968 ఆగస్టు 6న అకాడమీ ఆవిర్భవించింది. దీని ఏర్పాటు వెనుక ఆనాటి రాష్ట్ర మంత్రి పీవీ నరసింహారావు చొరవ ఎంతో ఉంది. ప్రారంభంలో తెలుగు భాష, మాండలికాలు, నిఘంటువులు తదితర వాటిపై విస్తృతంగా కృషి చేసిన అకాడమీ క్రమేణా పుస్తకాల ప్రచురణకే పరిమితమై పోయిందన్న విమర్శలున్నాయి. 50వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో సుమారు రూ.కోటిన్నరతో భవనం మరమ్మతులు, ఆధునికీకరణ పనులను ప్రారంభించారు. వచ్చే ఏడాది ఘనంగా స్వర్ణోత్సవాలను జరుపుకోవడానికి సమాయత్తమవుతున్నారు. వాస్తవానికి ఈ ఏడాది నుంచే ఉత్సవాలు ప్రారంభించాలనుకున్నా రాష్ట్ర విభజన నేపథ్యంలో 10వ షెడ్యూల్‌లో ఉండటం...విభజనపై అయోమయం నెలకొని ఉండటంతో కేవలం ఆవిర్భావ దినం నిర్వహించడానికే పరిమితమయ్యారు.

రేపు రాజ్‌భవన్‌లో రాఖీపౌర్ణమి వేడుకలు

రాఖీపౌర్ణమి సందర్భంగా సోమవారం రాజ్‌భవన్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు రాజ్‌భవన్ దర్బార్ హాలులో గవర్నర్ నరసింహన్ పాఠశాల విద్యార్థులను కలుస్తారు.

దిల్లీలో 7 నుంచి 10 వరకు బీసీల లొల్లి

బీసీల లొల్లి పేరిట దేశ రాజధాని దిల్లీలో ఈ నెల ఏడో తేదీ నుంచి 10 వరకు మూడురోజులపాటు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. చలో దిల్లీ కార్యక్రమంపై శనివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంతో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కులగణన వివరాలను బయటపెట్టాలనే డిమాండ్లతో దిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్ పరీక్ష ప్రాథమిక కీ విడుదల

పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టుల పరీక్ష ప్రాథమిక 'కీ'ని టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. ఈ నెల 7నుంచి కీ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటుందని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీ ఛైర్మన్×పెద్దపల్లి ఇన్‌ఛార్జి కలెక్టర్

- తహసీల్దారు బదిలీపై సీఎస్‌కు సత్యనారాయణ ఫిర్యాదు
- బదిలీ కారణాలపై సీఎస్‌కు కలెక్టర్ నివేదిక
- సీఎం వద్దకు చేరిన వివాదం

ఈనాడు, హైదరాబాద్: మహబూబాబాద్‌లో కలెక్టర్, ఎమ్మెల్యేల వివాదం మరవకముందే మరో జిల్లాలో ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జి కలెక్టర్ల మధ్య విభేదాలు వెలుగుచూశాయి. ఓ తహసీల్దారు బదిలీ విషయంలో ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, పెద్దపల్లి ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిల మధ్య వివాదం తలెత్తింది. తన సూచనను పట్టించుకోలేదంటూ కలెక్టర్‌పై సత్యనారాయణ సీఎస్ ఎస్పీ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు ప్రభాకర్‌రెడ్డి కూడా ఈ వివాదం పూర్వాపరాలను నివేదిక రూపంలో సీఎస్‌కు పంపించారు. రామగుండం తహసీల్దారు దీర్ఘకాలికంగా కొనసాగుతుండడంతో పాటు పలు అభియోగాలు వస్తున్నాయనే కారణంతో కలెక్టర్ ఆయన్ను అక్కడి నుంచి ఓదెల మండలానికి బదిలీ చేశారు. దీన్ని సత్యనారాయణ వ్యతిరేకించారు. తహసీల్దారును వెనక్కి రప్పించాలని కోరగా కలెక్టర్ వినలేదు. దీంతో ఆయన నేరుగా సీఎస్‌కు లేఖ రాశారు. తనకు సమాచారం లేకుండా తహసీల్దారును బదిలీ చేశారని, ఆ బదిలీని రద్దు చేసి, మరో రెండు నెలలు అక్కడే కొనసాగించాలని కోరారు. ఆ వెంటనే ప్రొటోకాల్ పాటించకపోవడంతో పాటు ఇంకా పలు అభియోగాలను ఇన్‌ఛార్జి కలెక్టర్‌పై మోపుతూ ఆయనపై చర్య తీసుకోవాలని, కొత్త కలెక్టర్‌ను నియమించాలని రెండో లేఖ రాశారు. మరోవైపు ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తహసీల్దారు బదిలీ నేపథ్యం, ఇతర వివరాలపై సమగ్ర సమాచారంతో నివేదికను సీఎస్‌కు పంపించారు. ఈ వ్యవహారం సీఎం కార్యాలయానికి చేరింది. అధికారులు ఈ వ్యవహారంపై కేసీఆర్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై సీఎం ఎలా స్పందిస్తారో అన్న ఉత్కంఠ నెలకొంది.

TG

రాజకీయ క్షేత్రంలో రాటుదేలిన నేత

ప్రజాజీవితంలో వెంకయ్యనాయుడు సుదీర్ఘ పయనం

రైతుబిడ్డ స్థాయి నుంచి ఉపరాష్ట్రపతి పదవికి ఎదిగిన తెలుగు కిరణం



ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికైన సందర్భంగా ఆయనతో ఆనందాన్ని పంచుకుంటున్న సతీమణి ఉష

'నేను ఇప్పుడు ఏ పార్టీ సభ్యుడిని కాదు. మీ పార్టీ, నా పార్టీ అనే భేదం లేదు. అందరివాడిని'

– ఉప రాష్ట్రపతిగా ఎన్నికయిన అనంతరం వెంకయ్యనాయుడు

పేరు: ముప్పవరపు వెంకయ్యనాయుడు
పుట్టిన తేదీ: 01.07.1949
జన్మస్థలం: చవటపాలెం, నెల్లూరు జిల్లా
విద్యార్హతలు: బీఏ, బీఎల్

దిల్లీ

నాలుగు పదుల రాజకీయ జీవితం...ఎన్నో ఆటుపోట్లు! కష్టాలకు ఏ మాత్రం వెరవని మనస్తత్వం...నమ్మిన సిద్ధాంతాలకు నిబద్ధుడై ఉండే స్వభావం..ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరవని నైజం...పదవులు వెతుక్కుంటూ వచ్చాయేగాని ఎన్నడూ వాటి కోసం పేచీలకు దిగని వ్యక్తిత్వం....వీటన్నిటి నిలువెత్తు నిదర్శనమే ముప్పవరపు వెంకయ్యనాయుడు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి దేశంలోనే అత్యున్నత పదవుల్లో ఒకటైన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికైన క్రమంలో ఆయన రాజకీయ ప్రస్థానం సుదీర్ఘమైంది. విద్యార్థి దశ నుంచే వెంకయ్యనాయుడు ప్రజాజీవితం ప్రారంభమైంది. నెల్లూరు వీఆర్ కళాశాల, విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నేతగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావానికి ముందున్న జనసంఘ్ నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. దక్షిణాదిన ప్రజాక్షేత్రంలో భాజపాకి బలం లేకున్నా ఎన్నడూ నిరాశచెందలేదు.

ఎమర్జెన్సీ సమయంలో ఏబీవీపీ కార్యకర్తగా ఉన్న వెంకయ్యనాయుడిని అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసి జైలులో నిర్బంధించింది. విద్యార్థి దశ నుంచే ఆయన ప్రసంగాలు ఎంతో ఆకట్టుకునేవి. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో అనర్గళంగా ఉపన్యసించగల దిట్ట.

పార్టీ అగ్రనేతలు అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్కే ఆడ్వాణీ తదితరుల గోడపత్రికల(వాల్‌పోస్టర్స్)ను స్వయంగా తానే అతికించిన వెంకయ్యనాయుడు అదే పార్టీకి రెండు సార్లు (2002-04) జాతీయ అధ్యక్షుడయ్యారు. కుటుంబ పరంగా ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా కేవలం తన క్రమశిక్షణ, ప్రతిభతోనే ఆయన ఈ స్థాయికి ఎదిగారు. చిన్నప్పుడే మాతృమూర్తిని కోల్పోయిన వెంకయ్యనాయుడు భాజపాతో అనుబంధం తర్వాత పార్టీనే కన్నతల్లిగా భావించారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డీఏ అభ్యర్థిగా ఎంపికయ్యాక పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిన పరిస్థితుల్లో కన్నతల్లిని వీడాల్సి వస్తుందంటూ కన్నీళ్లు పెట్టుకోవటం భాజపాతో ఆయన పెనవేసుకున్న బంధం ఎంత గాఢమైందో తెలియజేసింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు వెంకయ్యనాయుడు రెండు సార్లు ఎన్నికయ్యారు. రాజ్యసభకు కర్ణాటక నుంచి మూడుమార్లు, రాజస్థాన్‌నుంచి ఒకసారి ఎంపికయ్యారు. వాజ్‌పేయి నేతృత్వంలో ఏర్పడిన ఎన్‌డీఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా, మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాలు; సమాచార, ప్రసార శాఖ, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖల మంత్రిగా ఆయా శాఖలకు వన్నె తెచ్చారు. కొత్త పథకాలను ప్రవేశపెట్టేలా చొరవ తీసుకున్నారు.

అధికారపక్షంలో ఉన్నా విపక్ష సభ్యులను సైతం వివిధ అంశాలపై ఒప్పించి పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించటంలో వెంకయ్యనాయుడు దిట్ట. ఆయన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్థిరాస్తి (రేరా), జీఎస్‌టీ వంటి పలు కీలకమైన బిల్లులకు సభామోదం పొందేలా చేశారు.

వెంకయ్య రాజకీయ ప్రస్థానం

- **1971:** నెల్లూరులోని వీఆర్ కళాశాలలో విద్యార్థి సంఘం నేతగా ఎన్నిక
- **1973–74:** ఆంధ్రా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షులు
- **1974–75:** లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ యువజన సంఘర్ష్ సమితి రాష్ట్ర విభాగం కన్వీనర్
- **1977–80:** జనతాపార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు
- **1978–83:** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తొలిసారిగా ఎన్నిక
- **1980–83:** ఏపీ భాజపా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కార్యదర్శి
- **1983–85:** ఉదయగిరి నియోజకవర్గం నుంచి రెండోసారి శాసనసభకు ఎన్నిక (భాజపా శాసనసభ పక్ష నేత)
- **1988–93:** ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
- **1993–2000:** భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి
- **1998:** కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నిక. భాజపా పార్లమెంటరీ కార్యదర్శిగా, పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ కార్యదర్శిగా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు.
- **1998–99:** హోంమంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీ, వ్యవసాయ కమిటీల్లో సభ్యుడు.
- **2000–02:** వాజ్‌పేయి మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి
- **2002–04:** భాజపా జాతీయ అధ్యక్షుడు
- **2004:** కర్ణాటక నుంచి రెండో సారి రాజ్యసభకు ఎంపిక; **2010:** కర్ణాటక నుంచి మూడోసారి రాజ్యసభకు
- **2014–2017:** నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, సమాచార శాఖ మంత్రి. కొన్నాళ్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా కూడా ఉన్నారు.
- **2016:** రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నాలుగోసారి ఎన్నిక



ఉపరాష్ట్రపతి ఎన్నికపై అధికారిక ప్రకటన వెలువడిన అనంతరం వెంకయ్యనాయుడి నివాసానికి వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. భుజంపై కండువా వేసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. మోదీతోపాటు భాజపా అధ్యక్షుడు అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంతకుమార్ వెంకయ్యకు అభినందనలు తెలిపారు. మరోవైపు ట్విటర్ వేదికగా కూడా మోదీ అభినందనలు తెలియజేశారు.

తెలుగు రాష్ట్రాల నుంచి శతశాతం..

ఉప రాష్ట్రపతి ఎన్నికలో తెలుగు రాష్ట్రాల నుంచి 100 శాతం పోలింగ్ జరిగింది. తెదేపా, తెరాస, వైకాపా, కాంగ్రెస్ సభ్యులంతా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెరాస లోక్‌సభా పక్ష నేత జితేందర్‌రెడ్డి వెంకయ్య కార్యాలయానికి వచ్చి తమ పార్టీ వారంతా ఓటేసినట్లు తెలిపారు. కేశవరావుకు ఆరోగ్యం సరిగా లేకపోయినా వచ్చి ఓటేసినట్లు చెప్పారు. వెంకయ్యనాయుడు పార్లమెంటు ప్రాంగణం నుంచి బయటికి వెళ్లిపోతున్నపుడు వైకాపా ఎంపీలంతా కలిసి రావడంతో ఆయన కారు దిగి వారితో కరచాలనం చేశారు.



శనివారం దిల్లీలో వెంకయ్యనాయుడిని అభినందిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ

ఉదయం నుంచే ఉల్లాసంగా..

- పోలింగ్‌తోనే సందడి ప్రారంభం
- వెంకయ్యనాయుడికి అభినందనల వెల్లువ
- ఆశీర్వాదాలు తీసుకున్న మహిళా ఎంపీలు

ఈనాడు – దిల్లీ

ఉప రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఎం.వెంకయ్యనాయుడికి అభినందనల వెల్లువ ప్రారంభమైంది. కొందరు ఆయన ఆశీర్వాదాలు కూడా తీసుకున్నారు. ఆయన అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. సరదాగా వ్యాఖ్యలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. కౌంటింగ్, ఎన్నికల ప్రకటనతో సంబంధం లేకుండా.. ఉదయం పోలింగ్ తొలి నిమిషం నుంచే భాజపాతో పాటు వివిధ పార్టీల ఎంపీలు వెంకయ్యనాయుడికి అభినందనలు తెలపడం మొదలుపెట్టారు. పలువురు నాయకులు పార్లమెంటులో ఆయన కూర్చున్న గదికి వెళ్లి అభినందనలు తెలిపి, ఆనందంతో ఫొటోలు దిగారు. భాజపాకు చెందిన వివిధ రాష్ట్రాల మహిళా ఎంపీలు వచ్చి ఆయనకు పాదాభివందనం చేసి ఒకొక్కరుగా ఫొటోలు తీసుకున్నారు. కొందరు అడిగి మరీ తమ తలపై పెద్దాయన చేయి పెట్టించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.

ప్రధాని మోదీతో భేటీ

పార్లమెంటులోని 62వ గదిలో ఓటు వేసిన అనంతరం వెంకయ్యనాయుడు నేరుగా ప్రధాన మంత్రి కార్యాలయానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. సుమారు అరగంటకుపైగా ఇరువురూ ఓటింగ్ సరళి, ఇతర అంశాల గురించి ముఖాముఖి మాట్లాడుకున్నారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీకి ఓ అనుమానం వచ్చింది. ఉదయం తాను ఓటింగ్ వేయడానికి వెళ్లినప్పుడు ఎన్నికల సిబ్బంది బ్యాలెట్‌ను మడవకుండా తెరిచి ఇవ్వడంతో.. అందరికీ అలాగే ఇస్తే, ఎవరైనా బ్యాలెట్‌ను నిలువగా కాకుండా అడ్డంగా మడత వేస్తే సిరా మరక ప్రత్యర్థి పేరు పక్కన పడి ఓట్లు చెల్లకుండా పోతాయని భావించారు. ఆలోచన వచ్చిందే తడవుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం బ్యాలెట్ పత్రం మడిచి ఇచ్చేలా ఎన్నికల సిబ్బందికి చెప్పాలని సూచించారు. ప్రధానితో మాట్లాడి వచ్చిన అనంతరం తన గదిలో కూర్చున్న వెంకయ్యనాయుడు అక్కడి నుంచి ఓటింగ్‌కు ఏయే ఎంపీలు రాలేదో వాకబు చేశారు. తెదేపా ఎంపీ దేవేందర్‌గౌడ్ ఊర్లో లేరని తెలియడంతో వెంటనే అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్‌ను పిలిచి వాకబు చేశారు. దాంతో వారు దేవేందర్‌గౌడ్‌తో మాట్లాడగా తాను ప్రత్యేక విమానంలో బయలుదేరుతున్నట్లు సమాచారం అందించారు. అలాగే ఛాతినొప్పితో కేంద్ర మంత్రి విజయ్ గోయల్ ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయాన్ని గ్రహించి ఆయన్ను ఎలాగైనా ఓటింగ్‌కు రప్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు పురమాయించారు. ఎన్డీయే ఎంపీల్లో ఇంకా ఎవరెవరు రాలేదో తెలుసుకొని వారందరూ వచ్చేలా మాట్లాడాలని తన కార్యాలయ సిబ్బందితో పాటు, కేంద్ర మంత్రి రాజీవ్‌ప్రతాప్ రూఢీకి సూచించారు.

ఎస్వీ రంగారావులా ఉంటానట!

తెలుగుదేశం ఎంపీలంతా వెంకయ్యనాయుడుకు ముందే స్వీట్ తినిపించారు. ఏలూరు ఎంపీ మాగంటి బాబు తాను ప్రత్యేకంగా తెప్పించిన గోదావరి జిల్లాల స్వీట్, హాట్ వెంకయ్య కార్యాలయంలో అందరికీ పంచిపెట్టారు. ఇదే సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జిని ప్రఖ్యాత నటుడు ఎస్వీ రంగారావు మనవడిగా చెప్పి పరిచయం చేసి ఆయన కుమార్తె వివాహానికి ఆహ్వానించడానికి వచ్చారంటూ మాగంటి బాబు ఆహ్వానపత్రికను వెంకయ్యకు అందించారు. ఈ సందర్భంగా వెంకయ్య తానూ ఎస్వీ రంగారావులా ఉంటానని అందరూ అంటుంటారని సరదాగా వ్యాఖ్యానించడంతో అక్కడున్నవారంతా సరదాగా నవ్వారు.

ప్రత్యేక విమానంలో దేవేందర్ గౌడ్

రాష్ట్రపతి ఎన్నికల్లో తెదేపా ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ప్రత్యేక విమానంలో వచ్చి ఓటేస్తే.. ఉప రాష్ట్రపతి ఎన్నికకు రాజ్యసభ సభ్యుడు దేవేందర్ గౌడ్ వంతు వచ్చింది. అనారోగ్య కారణంగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో వచ్చి ఓటేశారు. ముందు ఆయన ఆసుపత్రిలో చికిత్స తర్వాత దిల్లీ బయలు దేరాలనుకున్నారు. అయితే మధ్యాహ్నం 2.45 గంటలకు విమానం ఉండగా.. అది దిల్లీ వెళ్లేసరికి 4.45 అవుతుంది. దీంతో 5 గంటల్లోపు ఓటింగ్ చేయడం కష్టమవుతుందని భావించి, ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి వచ్చి ఓటేశారు.



కవిత 'మెగా'సెల్ఫీ

తెరాస ఎంపీ కవిత ఓటింగ్ అనంతరం రాజ్యసభ సభ్యుడు చిరంజీవితో సెల్ఫీ దిగి 'ఫ్యాన్ మూమెంట్ విత్ మెగాస్టార్' అంటూ తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

ఉప రాష్ట్రపతి.. ఉన్నత విలువల వారధి

రాజ్యాంగ సూత్రాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో అధికారాల కన్నా నాయకుని వ్యక్తిత్వమే ప్రధానం. అలాంటి ఉన్నత వ్యక్తులు నిర్వహించేదే ఉపరాష్ట్రపతి పీఠం. దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిగా గుర్తింపు పొందిన ఈ స్థానం రాష్ట్రపతి తరువాత అంత ప్రాధాన్యం పొందింది. హోదా రీత్యా పెద్దలసభ అయిన రాజ్యసభకు ఛైర్మన్‌గా వ్యవహరించేది ఉపరాష్ట్రపతే కావడంతో పార్లమెంటరీ వ్యవస్థలో దీని ప్రాధాన్యం గణనీయం. ప్రజలతో మమేకమైన నేతలు, నిష్ణాతులైన విద్యావేత్తలు, న్యాయకోవిదులు, దౌత్యవేత్తలు ఈ పదవికి వన్నె తెచ్చారు. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఈ పదవి ప్రాధాన్యతలను మననం చేసుకుంటే...

- పదవికి వన్నె తెచ్చిన ఎందరో ప్రముఖులు

ఉపరాష్ట్రపతి పదవి ఏర్పాటు అంశాన్ని రాజ్యాంగ నిర్మాతలు అమెరికా రాజ్యాంగం నుంచి సంగ్రహించారు. ఈ పదవి ఉండాల్సిన అవసరాన్ని రాజ్యాంగ పరిషత్‌లో హెచ్.వి.కామత్ ప్రతిపాదించారు. భారత ఉప రాష్ట్రపతికి, అమెరికా ఉపాధ్యక్షుడికి మధ్య కొంత సారూప్యత ఉంది. ఇద్దరూ తమ దేశాల్లో ఎగువసభలకు అధ్యక్షత వహిస్తారు. అమెరికా ఉపాధ్యక్షుడు సెనెట్ సభ్యుడు కానప్పటికి దానికి అధ్యక్షత వహించినట్లే, భారత ఉప రాష్ట్రపతి రాజ్యసభ సభ్యుడు కానప్పటికి సభ అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తారు. సందిగ్ధ పరిస్థితుల్లో ఇద్దరికీ ఓటుహక్కు ఉంటుంది. అమెరికా ఉపాధ్యక్షుడు మంత్రివర్గ సమావేశాలకు హాజరవుతారు. భారత ఉప రాష్ట్రపతికి ఆ అవకాశం ఉండదు. భారత్‌లో ఉపరాష్ట్రపతి...రాష్ట్రపతి అయ్యే అవకాశం ఉంది. అమెరికాలో ఉపాధ్యక్షుడు అధ్యక్షుడయ్యే అవకాశం లేదు. అమెరికాలో మొదటి మూడు దశాబ్దాలపాటు అమెరికాలో ఉపాధ్యక్ష పదవే లేదు.

ఎన్నికల విధానం ఎలా?

1960ల్లో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఉప రాష్ట్రపతిని ఎన్నుకునేవారు. అనంతరం రాజ్యాంగ సవరణ చేసి ఎన్నిక కోసం పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీని ఏర్పాటు చేశారు.

ప్రమాణ స్వీకారం చేయించేది ఎవరు?

రాష్ట్రపతి చేత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. మరి ఉపరాష్ట్రపతి చేత రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. 'రాజ్యాంగాన్ని సంరక్షిస్తానని, కాపాడుతాన'ని రాష్ట్రపతి ప్రమాణం చేస్తే.. 'రాజ్యాంగబద్ధంగా పనిచేస్తాన'ని ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేస్తారు.

ఒక వేళ ఖాళీ ఏర్పడితే..?

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవుల మధ్య రాజ్యాంగం కొంత వ్యత్యాసం చూపింది. రాజీనామా, మరణం, తొలగింపు వల్ల ఉపరాష్ట్ర పదవికి ఖాళీ ఏర్పడితే 'వీలైనంత త్వరలో' ఎన్నిక నిర్వహించాలి. అదే రాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడితే తప్పనిసరిగా ఆరు నెలలలోపు భర్తీ చేయాలి.

ఎన్ని పర్యాయాలు ఉండవచ్చు?

ఒక వ్యక్తిని ఎన్నిసార్లయినా ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోవచ్చు. రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. నిజానికి రాష్ట్రపతి విషయంలో కూడా రాజ్యాంగపరంగా పరిమితి అంటూ ఏమీ లేదు. కానీ రెండుసార్లకు మించి పోటీచేయరాదన్న అలిఖిత సంప్రదాయం ఉంది.

తొలగించాలంటే..?

ఉప రాష్ట్రపతి తొలగింపు తీర్మానాన్ని 14 రోజుల ముందస్తు నోటీసుతో తొలుత రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. రాజ్యసభ ఆమోదించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించాలి. అయితే ఇందుకు లోక్‌సభకు నిర్దిష్ట గడువు అంటూ ఏమీ విధించలేదు. ఇంతవరకు ఏ ఉప రాష్ట్రపతినీ తొలగించే పరిస్థితి ఎదురవలేదు.

సర్వేపల్లి, అన్సారీల మధ్య సారూప్యతలు

తొలి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, కొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత ఉప రాష్ట్రపతి మధ్య హమీద్ అన్సారీ మధ్య కొన్ని సారూప్యతలు ఉన్నాయి. ఇద్దరూ రెండుసార్లు ఈ పదవిని నిర్వహించారు. ఇద్దరూ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు కావడం మరో ప్రత్యేకత. రాధాకృష్ణన్ అప్పటి సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా పనిచేశారు. యునెస్కోలో కూడా పనిచేశారు. వృత్తిరీత్యా ఐఎఫ్ఎస్ అధికారి అయిన అన్సారీ వివిధ దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితిలోనూ పనిచేశారు. సర్వేపల్లి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, అన్సారీ అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం ఉప కులపతులుగా సేవలు అందించారు. సర్వేపల్లి రాష్ట్రపతి కాగా, అన్సారీకి ఆ అవకాశం లభించలేదు. 2007లో ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన అన్సారీని 2012లో రాష్ట్రపతి అభ్యర్థిగా యూపీఏ ఎంపిక చేస్తుందని భావించారు. కానీ ప్రణబ్ ముఖర్జీ పేరు తెరపైకి రావడంతో రెండోసారి ఉప రాష్ట్రపతిగా పనిచేశారు.

ముగ్గురే ఏకగ్రీవం

ఉప రాష్ట్రపతులుగా ముగ్గురు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1952, 57ల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, 1979లో జనతా ప్రభుత్వ హయాంలో జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా, 1987లో రాజీవ్‌గాంధీ హయాంలో డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నారాయణన్ రికార్డు

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో అత్యంత ఎక్కువ మెజారిటీ సాధించింది కె.ఆర్.నారాయణన్. ఆయనకు 700 ఓట్లు రాగా ఓడిపోయిన కాకా జోగిందర్ సింగ్ ఒకే ఓటు పొందారు. రాష్ట్రపతి ఎన్నికల్లోనూ ఎక్కువ మెజారిటీ సాధించింది ఆయనే కావడం విశేషం.

దక్షిణాది రాష్ట్రాల గొప్ప


దక్షిణాది రాష్ట్రాల నాయకులు ఉపరాష్ట్రపతి పదవిని అలంకరించడం విశేషం. తమిళనాడుకు చెందిన సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకట్రామన్, కర్ణాటకకు చెందిన బి.డి.జత్తి, కేరళకు చెందిన కె.ఆర్. నారాయణన్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంకయ్య నాయుడులకు ఈ పదవి లభించింది. ఉపరాష్ట్రపతిగా కూడా పనిచేసిన జాకీర్ హుస్సేన్ హైదరాబాద్‌లో జన్మించారు. అనంతరం ఆయన కుటుంబం ఉత్తర్ ప్రదేశ్‌లోని కరీంగంజ్ ప్రాంతానికి వలస వెళ్లింది.

తాత్కాలిక రాష్ట్రపతిగా జత్తి ప్రత్యేకతలు

1977 ఫిబ్రవరి 11న అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఆకస్మిక మృతితో తాత్కాలిక రాష్ట్రపతిగా నాటి ఉప రాష్ట్రపతి బి.డి.జత్తి ఆ బాధ్యతలు చేపట్టారు. జులై 24 వరకు ఆ పదవిలో కొనసాగారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సూచన మేరకు అప్పటి వరకు అమల్లో ఉన్న అత్యయిక పరిస్థితి ఎత్తివేతపై సంతకం చేశారు. అనంతరం వచ్చిన జనతా ప్రభుత్వం హయాంలో పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. వి.వి.గిరి, హిదయతుల్లాలు తాత్కాలిక రాష్ట్రపతులుగా పనిచేసినా వారికి ఈ అవకాశం లభించలేదు. 9 కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయాలని జనతా ప్రభుత్వం ప్రతిపాదించినపుడు కేవలం రాజకీయ కారణాలతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం తగదని, మరోసారి ఆలోచించాలని సూచించారు. చివరికి కేంద్రం తన నిర్ణయానికే కట్టుబడటంతో ఆమోదించక తప్పలేదు. అప్పటి వరకు ఏ రాష్ట్రపతీ రాష్ట్ర ప్రభుత్వాల రద్దు విషయంలో ఇంత ధైర్యంగా వ్యవహరించలేదు. 1950ల్లో కేరళలో నంబూద్రిపాద్ సారథ్యంలోని వామపక్ష ప్రభుత్వాన్ని నాటి ప్రధాని నెహ్రూ రద్దు చేసినప్పుడు కూడా అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోలేదు.

–ఈనాడు, ప్రత్యేక విభాగం

వెంకయ్య ఘనత ఇదీ..



- వెంకయ్య నాయుడు వరుసగా నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించారు. గతంలో ఏ ఉప రాష్ట్రపతీ ఇంత సుదీర్ఘకాలంపాటు ఎగువసభ సభ్యుడిగా కొనసాగలేదు.
- భారతీయ జనతా పార్టీ చరిత్రలో తొలిసారిగా ఆ పార్టీ నాయకులకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులు లభించాయి. 2002లో వాజ్‌పేయి ప్రభుత్వం ఉన్నప్పటికీ భాజపాతో సంబంధంలేని అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారు. ఉప రాష్ట్రపతిగా అప్పటి రాజస్థాన్ ముఖ్యమంత్రి భైరాన్‌సింగ్ షెకావత్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం స్పష్టమైన ఆధిక్యం ఉండడంతో రెండు అత్యున్నత రాజ్యాంగ పదవులూ భాజపాకే లభించాయి. ఆ పార్టీ తరఫున ఎన్నికైన రెండో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కావడం గమనార్హం.
- వెంకయ్యనాయుడు ఎన్నికతో ఆంధ్రప్రదేశ్ నాయకులు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులను నిర్వహించినట్టయింది. 1977లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నీలం సంజీవరెడ్డి జనతా పార్టీ తరఫున రాష్ట్రపతి పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజలతోనే ప్రణాళికల రూపకల్పన



శనివారం పార్లమెంట్ హౌస్‌లో ఓటు వేసేందుకు వెళ్తున్న వెంకయ్యనాయుడు

- రాష్ట్రాలతో కలిసి సహకార సమాఖ్య వ్యవస్థ
- వెంకయ్య నాయుడు నమ్మిన సిద్ధాంతం ఇదే
- పట్టణ వ్యవహారాల శాఖపై తనదైన ముద్ర

దిల్లీ

ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఎం.వెంకయ్య నాయుడు రాజకీయాలకు వీడ్కోలు పలికినప్పటికీ రాజకీయ రంగంలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుంటుంది. రాష్ట్రాలతో కలిసి పనిచేసే 'సహకార సమాఖ్య వ్యవస్థ'ను మనస్ఫూర్తిగా విశ్వసించి ఆచరణలో చూపారు. పట్టణ వ్యవహారాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రిగా వివిధ పథకాలు ప్రారంభించే ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములతో దాదాపు ఏడాది పాటు సంప్రదింపులు జరపడం ఇందుకు ఉదాహరణ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన ప్రతిష్ఠాత్మక పథకాలైన ఆకర్షణీయ నగరాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజనలతో పాటు, అటల్ పట్టణ రూపాంతరీకరణ, పునరుజ్జీవన పథకం (అమృత్), వారసత్వ నగర ప్రగతి, అభివృద్ధి పథకం (హృదయ్), స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణాలు) వంటి పథకాల అమలు ద్వారా తనకంటూ గుర్తింపును పొందారు. ఆయన పనితీరుపై పట్టణ వ్యవహారాల శాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ 'కేంద్రమే రాష్ట్రాల వద్దకు వెళ్లాలి తప్ప, రాష్ట్రాలు కేంద్రం వద్దకు రాకూడదని వెంకయ్య నాయుడు నమ్మేవారు. పథకాల అమలును సమీక్షించడానికి ఆయనే అన్ని రాష్ట్రాల రాజధానులకు వెళ్లేవార'ని చెప్పారు.

రెండు కోట్ల మంది అభిప్రాయాల స్వీకరణ

పట్టణ ప్రణాళికల్లో ప్రజల భాగస్వామ్యం ఉండేలా 'కింది స్థాయి నుంచి పై స్థాయికి' అన్న విధానంపైనే మొగ్గు చూపేవారని తెలిపారు. దిల్లీలో నిర్ణయాలు తీసుకొనే 'పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు' అన్న పద్ధతికి పూర్తి వ్యతిరేకమని చెప్పారు. ఆకర్షణీయ నగరాల ప్రణాళికల రూపొందించడంలో దాదాపు రెండు కోట్ల మంది పట్టణవాసులు భాగస్వాములయ్యారని చెప్పారు. 'ఆకర్షణీయ నగరాల ఎంపిక కూడా పోటీతత్వంతోనే జరిగింది. నగరాలు తొలుత పంచ వర్ష ప్రణాళికలు తయారు చేయాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా కాకుండా లక్ష్య సాధనకు స్పష్టమైన ప్రమాణాలు నిర్ణయించార'ని చెప్పారు.

మూడేళ్లలో 3 రెట్లు అధికంగా పెట్టుబడులు

2004-14 మధ్య కాలంలో 13 లక్షల ఇళ్లు (మొత్తం పెట్టుబడి రూ.32 వేల కోట్లు) మంజూరు చేయగా, వెంకయ్య నాయుడు పదవి నిర్వహించిన మూడేళ్ల కన్నా తక్కువ కాలంలో 21 లక్షల ఇళ్లు (మొత్తం పెట్టుబడి రూ.లక్ష కోట్లు) మంజూరు చేశారని తెలిపారు. పట్టణాల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధి కోసం 2004-14 మధ్య రూ.85 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టగా, నాయుడు హయాంలో రూ.4.50 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టారని వివరించారు.

పట్టణ సేవలన్నీ ఒకే గొడుగు కిందకు..

ఇంతకు ముందు పట్టణాభివృద్ధికి ఒక మంత్రిత్వ శాఖ, గృహ నిర్మాణం, పట్టణ పేదరిక నిర్మూలనం కోసం మరో మంత్రిత్వ శాఖ ఉండేవి. వీటి మధ్య సమన్వయం కోసం రెండింటినీ విలీనం చేసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలు అనే నూతన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. ఈ ఘనత వెంకయ్య నాయుడుకే చెందుతుందని ఆ అధికారి వివరించారు. పట్టణ వ్యవహారాలతో పాటు పార్లమెంటరీ వ్యవహారాలు; సమాచార, ప్రసార శాఖలను కూడా నిర్వహించారు. వాజ్‌పేయీ హయాంలో (2000-02) గ్రామీణ అభివృద్ధి శాఖను చూసేవాడినని, మోదీ హయాంలో పట్టణాభివృద్ధి శాఖకు పదోన్నతి లభించిందని ఆయన చమత్కరిస్తుండేవారు. దేశంలో 'పట్టణ పునరుజ్జీవనం' ఆరంభమయిందంటూ తన శాఖల పనితీరుపై గట్టి విశ్వాసంతో ఉండేవారని ఆ అధికారి చెప్పారు.

మూడేళ్ల ప్రణాళికకు ఒకేసారి అనుమతి

అమృత్ పథకం కింద 500 పట్టణాలు రూపొందించిన పంచవర్ష ప్రణాళికల (2015-2020)కు ఆమోదం లభించిందని అన్నారు. ఇందులోని వార్షిక కార్యాచరణ ప్రణాళికల ఆమోదం కోసం రాష్ట్రాలు ప్రతి ఏటా దిల్లీ వచ్చి అనుమతి తీసుకొనే బదులు ఒకేసారి మూడేళ్ల (2017-20) ప్రణాళికను ఆమోదించారని తెలిపారు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇదే తొలిసారి అని చెప్పారు.

గత ఏడాది నుంచి అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కింద పట్టణాలకు ర్యాంకులు ఇవ్వడం కూడా ఆరోగ్యకర పోటీతత్వ సమాఖ్య వ్యవస్థకు నిదర్శనమని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ఇళ్ల నిర్మాణ రంగంలో వ్యాపార సరళత ఉండాలన్న ఉద్దేశంతో పర్యావరణ, పౌర విమానయాన, సాంస్కృతిక, రక్షణ, వినియోగదారుల మంత్రిత్వ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించే వారని, ఇదో నూతన ఒరవడి అని చెప్పారు. స్థిరాస్తి (నియంత్రణ, అభివృద్ధి) చట్టం-2016 తీసుకురావడంతో కీలక పాత్ర పోషించారని ఆ అధికారి వివరించారు.

గవర్నర్, సీఎంల అభినందనలు

ఈనాడు, హైదరాబాద్: భారత కొత్త ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌లు శనివారం అభినందనలు తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఆయన వన్నె తెస్తారని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

భాజపా సంబరాలు

ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు విజయం సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో భాజపా నాయకుడు కె.లక్ష్మణ్, శాసనసభాపక్షనేత కిషన్‌రెడ్డి, మండలి పక్షనేత రామచంద్రారావు కార్యకర్తలు, నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. వెంకయ్య విజయం తెలుగువారందరికీ గర్వకారణమని లక్ష్మణ్ పేర్కొన్నారు. విద్యార్థిదశలోనే రాజకీయాలకు ఆకర్షితులై క్రమశిక్షణతో రాజకీయంగా ప్రత్యేకత చాటుకున్నారని తెలిపారు. రైతుబిడ్డ ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికవడం దేశరైతులందరికీ గర్వకారణమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సమయపాలనకు ప్రాధాన్యతనిస్తారని వివరించారు.

ఏపీ సీఎం,విపక్ష నేత శుభాకాంక్షలు

ఈనాడు అమరావతి: ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, ప్రతిపక్ష నేత జగన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుతేజం వెంకయ్య ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని బాబు పేర్కొన్నారు. తెలుగు వ్యక్తి అత్యున్నత స్థానాన్ని అందుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు జగన్ వివరించారు.



శనివారం పార్లమెంట్‌హౌస్‌లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేస్తున్న భాజపా అగ్రనేత ఎల్‌కే అడ్వాణీ

పాతికేళ్లలో ఆయనకే అత్యధిక ఆధిక్యం

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్నడూ లేనంత భారీగా పోలింగ్

ఈనాడు, దిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గత పాతికేళ్లలో ఎన్నడూ లేనంత భారీ ఆధిక్యం ఇప్పుడు ఎన్‌డీఏ అభ్యర్థి వెంకయ్యనాయుడికి లభించింది. 1992లో కేఆర్ నారాయణన్‌కు అత్యధికంగా 699 ఓట్ల మెజారిటీ వచ్చింది. అప్పుడు మరో అభ్యర్థి జోగిందర్ సింగ్‌కు కేవలం ఒకే ఒక్క ఓటు వచ్చింది. 1992 తర్వాత ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికలు జరిగాయి. వీటిలో వెంకయ్యనాయుడికి వచ్చిన 272 ఓట్ల మెజారిటీయే అత్యధిక ఆధిక్యం. 1992 తర్వాత పోలైన ఓట్ల సంఖ్య పరంగా చూసినా అత్యధికంగా ఆయనకే 516 ఓట్లు లభించాయి. 1992లో కేఆర్ నారాయణన్‌కు 700 ఓట్లు వచ్చాయి.

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ముందెన్నడూ లేనంత భారీగా ఈసారి ఓట్లు పోలయ్యాయి. గతంలో అత్యధికంగా 2002లో 759 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకోగా, ఈసారి 771 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.
- మొత్తం 790 పార్లమెంటు స్థానాల్లో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కన్నుమూత, మాయావతి రాజీనామా కారణంగా రాజ్యసభలో రెండు ఖాళీలు ఉన్నాయి. అనంతనాగ్ స్థానానికి ఉప ఎన్నిక రద్దవడం, వినోద్ ఖన్నా మృతి వల్ల లోక్‌సభలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన 786 మంది ఎంపీల్లో 771 మంది ఓటు వేశారు.
- 15 మంది ఓటు వేయలేదు. నలుగురు తృణమూల్ కాంగ్రెస్, ముగ్గురు భాజపా, ఇద్దరు కాంగ్రెస్, ఇద్దరు ముస్లిం లీగ్ సభ్యులు, ఎన్‌సీపీ, పీఎంకేల నుంచి ఒకరు చొప్పున ఎంపీలు, రాజ్యసభ నామినేటెడ్ సభ్యుడు ఒకరు, లోక్‌సభ స్వతంత్ర సభ్యుడు ఒకరు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

సొంత ఓటు వేసుకున్న వెంకయ్య: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పలు విశేషాలు ఆవిష్కృతమయ్యాయి. ఎన్డీయే అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడు తన ఓటును తనకే వేసుకున్నారు. ఆయన ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న విషయం విదితమే.

- రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతూ అదే సభకు ఛైర్మన్ (ఉపరాష్ట్రపతి)గా ఎన్నికయిన తొలి వ్యక్తి కూడా వెంకయ్య నాయుడే కావడం గమనార్హం.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కోసమే ఆయన రాజ్యసభ సభ్యునిగా కొనసాగారు. ఇకపై ఆయన రాజీనామా చేయనున్నారు.

ఓటేసిన ఇద్దరు సీఎంలు, ఒక డిప్యూటీ: ఇద్దరు ముఖ్యమంత్రులు, ఒక ఉపముఖ్యమంత్రి కూడా ఈ ఎన్నికల్లో ఓటు వేయడం ఇంకో విశేషం. లోక్‌సభ సభ్యులుగా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటేసిన గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ ఉత్తర్‌ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం.

- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసమే వారిని ఎంపీలుగా కొనసాగిస్తూ భాజపా నాయకత్వం నిర్ణయించింది. అప్పటివరకు రాజీనామా చేయకూడదని సూచించింది.

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆధిక్యం తీరు...

ఎన్నిక సం॥	గెలిచిన అభ్యర్థి ఆధిక్యం	(ఓట్లు)
1952	సర్వేపల్లి రాధాకృష్ణన్	ఏకగ్రీవం
1957	సర్వేపల్లి రాధాకృష్ణన్	ఏకగ్రీవం
1962	జాకీర్ హుస్సేన్	554
1967	వీవీ గిరి	290
1969	జీఎస్ పాఠక్ (తొలి ప్రాధాన్య ఓట్లతో గెలుపు)	400
1974	బీడీ జట్టి	380
1979	మొహమ్మద్ హిదయతుల్లా	ఏకగ్రీవం
1984	ఆర్.వెంకటరామన్	301
1987	శంకర్‌దయాళ్ శర్మ	ఏకగ్రీవం
1992	కేఆర్ నారాయణన్	699
1997	కృష్ణకాంత్	168
2002	భైరాన్‌సింగ్ షెకావత్	149
2007	హమీద్ అన్సారీ	233
2012	హమీద్ అన్సారీ	252
2017	వెంకయ్యనాయుడు	272



శనివారం పార్లమెంట్‌హౌస్‌లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేస్తున్న కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ



ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి వెంకయ్య నాయుడు విజయం సాధించిన సందర్భంగా శనివారం పట్నాలో సంబరాలు చేసుకుంటున్న భాజపా కార్యకర్తలు



ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడి విజయాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జరిగిన సంబరాల్లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు మిఠాయి తినిపిస్తున్న ఆ పార్టీ శాసనసభాపక్షనేత కిషన్‌రెడ్డి.

అభిమానం చాటుకున్న విపక్ష సభ్యులు

- వెంకయ్యకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్

ఈనాడు, దిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలో వెంకయ్య నాయుడికి అనుకూలంగా కొందరు ప్రతిపక్ష ఎంపీలు క్రాస్ ఓటింగ్ చేశారు. ఫలితంగా ఆయనకు అనుకున్నదానికంటే 14 ఓట్లు అధికంగా వచ్చాయి. ఎన్డీయే మిత్రపక్షాలకు ఇరుసభల్లో కలిపి సుమారు 505 మంది సభ్యుల మద్దతు ఉండగా ముగ్గురు ఓటు వేయలేదు. ఈమేరకు మిగిలిన 502 ఓట్లకు గాను వెంకయ్యనాయుడికి 516 ఓట్లు రావడంతో క్రాస్‌ఓటింగ్ జరిగినట్లు స్పష్టమవుతోంది. ఓటింగ్‌కు గైర్హాజరైన వారిలో ప్రతిపక్షాలకు చెందిన ఎంపీలే ఎక్కువమంది ఉన్నారు. భాజపాకు సంబంధించి కేంద్ర మంత్రి విజయ్‌గోయల్, రాజస్థాన్‌కు చెందిన ఎంపీ సన్వర్‌లాల్ జాట్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. విజయ్ గోయల్‌కు అకస్మాత్తుగా ఛాతినొప్పి రావడంతో ఆయన ఆసుపత్రిలో చేరారు. రాజస్థాన్ ఎంపీ సన్వర్‌లాల్‌జాట్ ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే బిహార్ ఎంపీ చేడి పాసవాన్ ఎన్నికను పట్నా హైకోర్టు నిలుపుదల చేయడంతో ఆయన కూడా ఓటు వేయలేదు. ప్రతిపక్షాలకు సంబంధించి పశ్చిమ్ బెంగాల్, అసోంల నుంచి టీఎంసీ, కాంగ్రెస్, ఎన్‌సీపీ సభ్యులు గైర్హాజరయ్యారు. తమిళనాడుకు చెందిన పీఎంకే సభ్యుడొకరు ఎన్నికను బహిష్కరించారు.

విమానం ఆలస్యమై: విమానం ఆలస్యం అయిన కారణంగా కేరళకు చెందిన ఇండియన్ ముస్లిం లీగ్ సభ్యులిద్దరు ఓటుహక్కును ఉపయోగించుకోలేకపోయారు. వీరు కాలికట్ నుంచి ముంబాయి మీదుగా దిల్లీకి రావాల్సి ఉంది. ముంబాయిలో వీరి విమానం ఉదయం 10.50కి బయలుదేరాల్సి ఉండగా మధ్యాహ్నం 2 గంటలకు టేకాఫ్ అయినట్లు సమాచారం. దిల్లీ విమానాశ్రయంలో 4.30 గంటలకు దిగిన వీరు పార్లమెంటుకు చేరుకొనేప్పటికి 5.10 అయింది. అప్పటికే ఓటింగ్ ముగిసి పోయింది.



దిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

వెంకయ్యనాయుడికి 68 శాతం ఓట్లు..

మొత్తం చెల్లిన ఓట్లలో దాదాపు 68 శాతం వెంకయ్యనాయుడికి పడగా.. ప్రతిపక్షాల అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీకి 32 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థి మీరాకుమార్ కంటే, గోపాలకృష్ణకు 40 మంది ఎంపీల మద్దతు అధికంగా ఉన్నట్లు ఆయా వర్గాలు భావిస్తూ వచ్చాయి. వాస్తవంగా ఉప రాష్ట్రపతి ఎన్నికలో 19 మంది ఎంపీలు మాత్రమే అధికంగా ఓటు వేయడం కాంగ్రెస్, వామపక్షాలు, తృణమూల్ తదితర పార్టీలను కలవరపరుస్తోంది.

- రాష్ట్రపతి ఎన్నికల్లో 768 ఎంపీ ఓట్లలో రామ్‌నాథ్‌కోవింద్‌కు 522 మంది మద్దతు లభించింది. ఆ ఎన్నికల్లో జేడీయూ ఎన్డీయే అభ్యర్థికి మద్దతిచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జేడీయూ గోపాలకృష్ణ గాంధీకి మద్దతిచ్చినా మొత్తం పోలైన 771 ఓట్లలో వెంకయ్యనాయుడికి 516 ఓట్లు దక్కాయి.

మీరా కంటే గాంధీకే ఎక్కువ ఓట్లు వచ్చాయి: విపక్షం

దిల్లీ: రాష్ట్రపతి ఎన్నికలతో పోలిస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయని ప్రతిపక్ష నేతలు పేర్కొన్నారు. జులై 11న జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష అభ్యర్థి మీరాకుమార్‌కు 225 ఓట్లు వస్తే, ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు లభించాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గులాంనబీ ఆజాద్ పేర్కొన్నారు. 19 ఓట్లు పెరగడం మంచి పరిణామమని అన్నారు. అన్ని విపక్షాలనూ అధికార పక్షం సంప్రదించినా తమ ఓట్లు పెరిగాయని చెప్పారు. ఓట్ల సంఖ్య పట్ల సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడిని సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా అభినందించారు. రాజ్యసభలో అన్ని పార్టీలకూ ఆయన సమానావకాశాలు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓటు వేసిన సచిన్, రేఖ

దిల్లీ: క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, నాటి నటి రేఖలు శనివారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులైన వీరిద్దరూ సభా కార్యక్రమాల హాజరీ విషయంలో చిన్నపాటి విమర్శలు ఎదుర్కొన్నారు కూడా. లేత పసుపు రంగు చీర ధరించిన రేఖ ఉదయం 11.15 గంటలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. లోక్‌సభ సభ్యురాలు, అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ తర్వాత సచిన్ తెందూల్కర్ వచ్చి ఓటు వేశారు. వీరితోపాటూ రాజ్యసభ నామినేటెడ్ సభ్యులుగా ఉన్న బాక్సింగ్ ఛాంపియన్ మేరీకోమ్, భాజపా నేతలు సుబ్రమణ్యం స్వామి, రూపాగంగూలీలు ఓటు వేశారు.

పోలింగ్ పూర్తయ్యే దాకా ఓటింగ్ హాలులోనే గోపాలకృష్ణగాంధీ

దిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ ప్రక్రియ శనివారం పూర్తయ్యేవరకూ గోపాలకృష్ణగాంధీ ఇక్కడి పార్లమెంటు హౌస్‌లోని ఓటింగ్ హాలులోనే దాదాపుగా కూర్చుండిపోయారు. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఆయన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం ఆరు నుంచీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకూ గోపాలకృష్ణ గాంధీ అక్కడే ఉన్నారు. ఆయనకు ఉభయసభల్లో ఏ సభలోనూ సభ్యత్వం లేనప్పటికీ...పోటీలో నిలిచిన అభ్యర్థిగా అక్కడ ఉండేందుకు అనుమతి లభించింది.

మరింత విద్యుత్ కొనాలా..?

- ఇప్పటికే రికార్డుస్థాయిలో 9,370 మెగావాట్లకు చేరిన వినియోగం
- ఈ నెలలోనే 10 వేల మెగావాట్లు దాటుతుందని డిస్కంల అంచనా
- వర్షాల్లేకపోవడంతో అధికమైన బోర్ల వినియోగం
- అదనంగా వెయ్యి మెగావాట్లను కొనుగోలు చేసిన ట్రాన్స్‌కో

ఈనాడు - హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ వినియోగం కొత్త రికార్డులను సృష్టిస్తోంది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా ప్రస్తుతం 9,370 మెగావాట్లకు చేరింది. ఈ నెలలోనే వినియోగం 10 వేల మెగావాట్లను దాటుతుందని అంచనా వేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు.. ఆ మేరకు సన్నద్ధమవుతున్నాయి. 20 రోజులుగా అనేక మండలాల్లో వర్షాలు లేకపోవడంతో కరెంటు వినియోగం లెక్కలు, అంచనాలన్నీ తారుమారయ్యాయి. గత జూన్ నుంచి జులై రెండో వారం వరకూ వానలు అధికంగా కురవడంతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా 83 లక్షల ఎకరాలకు చేరింది. ఇందులో పూర్తిగా బోర్లు, బావులపైనే ఆధారపడి సాగుచేసింది 30 లక్షల ఎకరాలకు పైనే. దీనికి తోడు పాత మెదక్, కరీంనగర్, నల్గొండ జిల్లాల పరిధిలో గత నెల 20 నుంచి రోజంతా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అప్పటి వరకూ 7 వేల మెగావాట్లు ఉన్న వినియోగం ఇప్పుడు 9370 మెగావాట్లకు చేరింది. గతేడాది కూడా ఇప్పటి మాదిరిగానే జులై, ఆగస్టులో వర్షాలు లేవు. అప్పుడు వర్షాభావ పరిస్థితులున్నా పంటలకు పెద్దగా విద్యుత్ వినియోగం లేనందున గరిష్ఠంగా 6500 మెగావాట్లను దాటలేదు. కానీ, ఈసారి అంతకంటే 2700 మెగావాట్లు అదనంగా వాడుతున్నందున సరఫరాకు విద్యుత్ సంస్థలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశాయి. గతేడాది వానాకాలంలో వ్యవసాయానికి 6 నుంచి 7 గంటలే కరెంటు ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు హైదరాబాద్ మినహా పాత 6 జిల్లాల్లో రోజుకు 9 గంటలు, మిగతా 3 జిల్లాల్లో 24 గంటలూ సరఫరా చేస్తున్నారు. మోటార్ల అధిక వినియోగం వల్ల బోర్లు సైతం త్వరగా అడుగంటుతున్నాయి. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన కొందరు రైతులు 24 గంటల సరఫరా వద్దని స్థానిక విద్యుత్ సిబ్బందిని కోరినట్లు డిస్కంలు తెలిపాయి. ఈ నెలాఖరుకల్లా ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం కోటి ఎకరాలు దాటుతుందని వ్యవసాయశాఖ తాజాగా వెల్లడించింది. రాష్ట్రంలో వరి సాగు 23 లక్షల ఎకరాలకు చేరనుంది. ఇందులో ఇప్పటివరకూ 10 లక్షల ఎకరాల్లోనే వరి నాట్లు వేశారు. ఇక నుంచి ముమ్మరంగా వరి నాట్లు వేయనున్నారని, మరింత విద్యుత్ వినియోగం ఉంటుందని వ్యవసాయాధికారులు తెలిపారు.

ఆదుకున్న వార్ధా-డిచ్‌పల్లి లైను

ఉత్తర భారత రాష్ట్రాలను, దక్షిణ భారతంతో అనుసంధానం చేస్తూ కేంద్ర విద్యుత్ శాఖ మహారాష్ట్రలోని వార్ధా నుంచి నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లికి నిర్మించిన విద్యుత్ కారిడార్ లైను ఇప్పుడు తెలంగాణ విద్యుత్ రంగానికి ఆర్థికంగా లాభదాయకంగా మారింది. ఈ లైను ద్వారా విద్యుత్ విక్రయానికి ఉత్తరాది విద్యుత్కేంద్రాలు ముందుకు రావడం వల్ల తెలంగాణ డిస్కంలకు తక్కువ ధరకే కరెంటు లభిస్తోంది. తెలంగాణ ట్రాన్స్‌కో ఈ నెల ఒకటి నుంచి వెయ్యి మెగావాట్లను కొనుగోలు చేసింది. ఇందుకు గత నెల చివరిలో ఆన్‌లైన్ ద్వారా టెండర్లు పిలవగా యూనిట్ రూ.3.76కే ఎల్1 ధరను ఉత్తరాది విద్యుత్ కంపెనీలు కోట్ చేశాయి. దీంతో దిగొచ్చిన దక్షిణ భారత కంపెనీలు ఇదే ధరకు ఇందులో 600 మెగావాట్ల వరకూ ఇస్తున్నాయి. మిగిలిన 400 మెగావాట్లను ఉత్తరాది కంపెనీల నుంచి తీసుకుంటున్నారు. ఈ వెయ్యి మెగావాట్ల కొనుగోలు ఒప్పందం ఈ నెలాఖరు వరకూ ఉంది. అప్పటికి జలవిద్యుదుత్పత్తి ప్రారంభం కాకపోతే మళ్లీ మరో వెయ్యి మెగావాట్లు కొనక తప్పదని ట్రాన్స్‌కో భావిస్తోంది.

అణు ఒప్పందంపై చిత్తశుద్ధిని శంకిస్తే ఉపేక్షించం: ఇరాన్ అధ్యక్షుడు

టెహ్రాన్: కీలకమైన అణు ఒప్పందం విషయంలో తమ చిత్తశుద్ధిని గౌరవించడంలో అమెరికా ఏ మాత్రం విఫలమైనా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు హస్సన్ రౌహని శనివారం నాడిక్కడ స్పష్టం చేశారు. శనివారం నాడిక్కడ ఆయన రెండోదఫా అధ్యక్షుడి బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతల స్వీకరణకంటే ముందు ఆయన ఐరోపా సంఘం విదేశాంగ విధాన సారథి ఫెడెరికా మొహేరినీని కలుసుకున్నారు. 2015నాటి కీలకమైన అణుఒడంబడికను పరిరక్షించుకునేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అమెరికా సరికొత్త ఆంక్షల నేపథ్యంలో కుదిరిన ఒప్పందాన్ని ఇరాన్ ఎట్టిపరిస్థితుల్లోనూ అతిక్రమించదని స్పష్టం చేశారు. అంతేకాదు, ఒకవేళ, ఈ దిశగా తమ చిత్తశుద్ధిని అమెరికా అగౌరవ పరిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

షబహార్ ఓడరేవుపై ఆశాభావం: వ్యూహాత్మక షబహార్ ఓడరేవు 2018 నాటికల్లా పనిచేయడం ప్రారంభిస్తుందన్న ఆశాభావాన్ని భారత్ వ్యక్తం చేసింది. కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ శనివారం టెహరాన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. టెహరాన్ అధ్యక్షుడిగా రెండో దఫా హస్సన్ రౌహని పదవీ ప్రమాణస్వీకారోత్సవానికి భారత ప్రభుత్వం తరపున నితిన్ గడ్కరీ హాజరైనారు. అక్కడ పీటీఐతో మాట్లాడుతూ షబహార్ ఓటరేవు 2018 నాటికల్లా వాడకంలోకి వస్తుందన్న విశ్వాసాన్ని గడ్కరీ వ్యక్తం చేశారు. చమురు నిక్షేపాల కాణాచి అయిన పర్షియన్ గల్ఫ్ దక్షిణ తీరంలో ఉన్న సిస్తాన్-బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని షబహార్ ఓడ రేవు ప్రగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

'కేసీఆర్ నిర్ణయాలు దేశానికే ఆదర్శం'

ఈనాడు, హైదరాబాద్: వ్యవసాయ రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు దేశానికే ఆదర్శమని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి చెప్పారు. వచ్చే నెల 1, 2 తేదీల్లో కడపలో జరగనున్న ప్రజా పార్లమెంటు సదస్సు ప్రచారపత్రికను ఆయన శనివారమిక్కడ ఆవిష్కరించారు. అవినీతి వ్యతిరేక ప్రజాసంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సుకు రెండు రాష్ట్రాల నుంచి అన్ని పార్టీల ప్రతినిధులను ఆహ్వానించామని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఛాంపియన్



ఫైనల్లోకి పరుగెత్తేశాడు..

చిట్టచివరి 100మీ.లో బోల్ట్ జోరు

లండన్

తన చిట్టచివరి 100 మీటర్ల పరుగు పోటీలోనూ ఉసేన్ బోల్ట్ జోరు కొనసాగించాడు. ఐఏఏఎఫ్ ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 100 మీ. రేసులో ఈ జమైకా చిరుత ఫైనల్‌కు దూసుకెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి జరిగిన 100 మీ. సెమీఫైనల్లో బోల్ట్.. 9.98 సెకన్లలో రేసును ముగించాడు. మొత్తం మూడు సెమీ ఫైనల్స్ జరగ్గా.. చివరగా జరిగిన రేసులో బోల్ట్ రెండో స్థానంతో రేసును ముగించాడు. సెమీస్‌లో పూర్తి సామర్థ్యాన్ని వినియోగించని బోల్ట్.. అగ్రస్థానం సాధించలేదు. అమెరికా స్ప్రింటర్ కోల్‌మన్ 9.97 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానం సాధించాడు. ఎప్పట్లాగే నెమ్మదిగా రేసు ఆరంభించి.. మధ్యలోకి వచ్చాక పుంజుకుని.. దాదాపుగా కోల్‌మన్‌తో పాటుగానే లక్ష్యాన్ని చేరుకున్నాడు బోల్ట్. అంతకుముందు హీట్స్‌లో ఉసేన్ 10.07 సెకన్ల టైమింగ్‌తో సెమీస్‌కు అర్హత సాధించాడు. 100 మీ. ఫైనల్ శనివారం రాత్రి 2.15 గంటలకు ముగుస్తుంది. బోల్ట్, కోల్‌మన్‌లతో పాటు యొహాన్ బ్లేక్ (10.04 సె), గాట్లిన్ (10.09 సె), సింబైన్ (10.05 సె), ప్రెస్కాడ్ (10.05 సె), వికాట్ (10.09 సె), బ్రింగ్‌టైన్ (10.10 సె) కూడా ఫైనల్ చేరారు.

ఫరా.. నం.10: సుదూర పరుగులో తనకు తానే సాటి అని బ్రిటన్ దిగ్గజ అథ్లెట్ మో ఫరా మరోసారి రుజువు చేశాడు. అతను సుదూర పరుగుల్లో వరుసగా పదో ప్రపంచ స్థాయి టైటిల్ సాధించాడు. ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 10 వేల మీటర్ల రేసులో ఫరా విజేతగా నిలిచాడు. అతను 26 నిమిషాల 59.41 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం గెలుచుకున్నాడు. జాషువా చెప్తేగీ (ఉగాండా-26 నిమిషాల 49.94 సెకన్లు), పాల్ తానుయ్ (కెన్యా-26 నిమిషాల 50.60 సెకన్లు) వరుసగా రజతం, కాంస్యం సాధించారు. నాలుగేళ్ల కిందట ఒలింపిక్స్‌లో 10 వేల మీటర్ల స్వర్ణం గెలిచిన వేదికలోనే ఫరా మళ్లీ ఇప్పుడు ప్రపంచ టైటిల్ కూడా సాధించాడు.


ద్యుతి హీట్స్‌లోనే..



ప్రపంచ అథ్లెటిక్స్ స్ప్రింట్ విభాగంలో భారత అథ్లెట్లు ద్యుతి చంద్, మహ్మద్ అనాస్ హీట్స్‌లోనే నిష్క్రమించారు. 100 మీటర్ల పరుగులో ద్యుతి చంద్ పేలవ ప్రదర్శన చేసింది. ఆమె 12.07 సెకన్లలో రేసు ముగించింది. తన హీట్స్‌లో ఆమె ఆరో స్థానంలో నిలిచింది. మొత్తంగా అన్ని హీట్స్‌లో కలిపి 47 మంది పోటీ పడగా.. ద్యుతి స్థానం 38 కావడం గమనార్హం. ద్యుతి ఈ సీజన్లో తన అత్యుత్తమ టైమింగ్ (11.3 సెకన్లు)ను కూడా అందుకోలేకపోయింది. తన వైఫల్యానికి చాలా కారణాలున్నాయని ద్యుతి తెలిపింది. "లింగ నిర్ధారణకు సంబంధించి స్పోర్ట్స్ ఆర్బిట్రేషన్ కోర్టులో నా మీద ఉన్న కేసు నా సాధనపై ప్రభావం చూపింది. నాపై ఎక్కడ నిషేధం పడుతుందో అన్న భయం నన్ను వెంటాడడంతో సరిగా సాధన చేయలేకపోయాను" అని ద్యుతి చెప్పింది. పురుషుల 400 మీటర్ల పరుగులో అనాస్ 49 మందిలో 33వ స్థానం సాధించాడు. అతను 45.98 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని తన హీట్స్‌లో నాలుగో స్థానంలో నిలిచాడు. హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్ కూడా పేలవ ప్రదర్శన చేసి, 27వ స్థానానికి పరిమితమైంది.

మళ్లీ అతడే...

- విజేందర్‌కు తొమ్మిదో విజయం
- జుల్పికర్‌పై గెలుపు
- రెండో ఆసియా టైటిల్ కైవసం



ముంబయి

విజేందర్ సింగ్ మళ్లీ అదరగొట్టాడు. తన పంచ్‌లతో ప్రత్యర్థికి చుక్కలు చూపించాడు. చైనా సత్తా ఏంటో చూపిస్తానన్న ప్రత్యర్థి.. భారత స్టార్ బాక్సర్ దెబ్బకు నిలవలేకపోయాడు. కాకపోతే విజేందర్‌తో తలపడ్డ గత ప్రత్యర్థులతో పోలిస్తే ఇతను కొంచెం గట్టి పోటీ ఇచ్చాడు. అంతే తేడా. ఫలితం మాత్రం మళ్లీ విజేందర్‌కే అనుకూలంగా వచ్చింది. ప్రొఫెషనల్ కెరీర్లో అడుగు పెట్టిన నాటి నుంచి ఓటమే లేకుండా సాగిపోతున్న విజేందర్.. తన తొమ్మిదో బౌట్లోనూ విజేతగా నిలిచాడు. శనివారం ముంబయిలో జరిగిన బౌట్‌లో చైనా యువ బాక్సర్ జుల్పికర్ మైమైటయాలిని ఓడించాడు. ప్రొ కెరీర్లో జుల్పికర్‌కు కూడా విజేందర్ లాగే ఘనమైన రికార్డుంది. అతను దీనికి ముందు ఆడిన 8 బౌట్లలోనూ విజయం సాధించాడు. అలాంటి బాక్సర్‌తో పోరులోనూ విజేందర్ తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. ముగ్గురు జడ్జీలూ ఏకగ్రీవంగా విజేందర్‌కు అనుకూలంగా ఫలితాన్నిచ్చారు. పది రౌండ్ల బౌట్లో విజేందర్ 96-93, 95-94, 95-94తో ప్రత్యర్థిపై పైచేయి సాధించాడు. ఈ విజయంతో విజేందర్ రెండో డబ్ల్యూబీఓ ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతను గత ఏడాది కెర్రీ హోప్‌ను ఓడించి తొలి టైటిల్ అందుకున్నాడు. మరోవైపు శనివారమే ప్రొ కెరీర్ ఆరంభించిన మరో స్టార్ బాక్సర్ అఖిల్ కుమార్ కూడా శుభారంభం చేశాడు. అతను.. గిల్‌క్రిస్ట్ (ఆస్ట్రేలియా)ను ఓడించాడు.

కొలంబో టెస్టులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న భారత్‌కు ప్రతిఘటన ఎదురైంది. ఇప్పటికీ విజయం ఖాయమే అయినా కాస్త శ్రమించక తప్పదు. ఒకే రోజు, ఒకే పిచ్‌పై ఆతిథ్య లంక పూర్తి భిన్నమైన ప్రదర్శన చేసింది. స్పిన్నర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలి ఫాలోఆన్‌లో పడ్డ శ్రీలంక.. రెండో ఇన్నింగ్స్‌లో పోరాడుతోంది. కొండంత స్కోరు ముందున్నా చలించకుండా బ్యాటింగ్ చేసిన కుశాల్ మెండిస్, కరుణరత్నె జంట లంక పోరాటానికి నాయకత్వం వహించింది. అయినా ఇంకా 230 పరుగులు వెనుకబడి ఉన్న ఆతిథ్య జట్టుకు భారత్‌ను మళ్లీ బ్యాటింగ్‌కు దించడం సవాలే.

- ఫాలో ఆన్‌లో పడ్డా ప్రతిఘటిస్తున్న శ్రీలంక
- రాణించిన మెండిస్, కరుణరత్నె
- అయినా గెలుపు దిశగా భారత్

విజయం ఆలస్యం!



32
150 వికెట్లు తీయడానికి జడేజా ఆడిన టెస్టులు. అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఎడమ చేతి వాటం బౌలర్‌గా అతడు నిలిచాడు. మిచెల్ జాన్సన్ (34)ను అతడు అధిగమించాడు. అశ్విన్ (29 టెస్టుల్లో) తర్వాత అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న రెండో భారత బౌలర్‌గా కూడా జడేజా నిలిచాడు

కొలంబో

శ్రీలంక పోరాటానికి త్వరగా ముగింపు పలకాలన్న భారత్ కోరిక తీరలేదు. చిత్తుగా ఓడడం ఖాయమనుకున్న దశలో శ్రీలంక గొప్ప పోరాటపటిమను ప్రదర్శించింది. ఫాలో ఆన్‌లో పడ్డా.. బలంగా లేచింది. మూడో రోజు అశ్విన్ (5/69) మాయాజాలానికి తొలి ఇన్నింగ్స్‌లో 183 (ఓవర్‌నైట్ 50/2) పరుగులకే కుప్పకూలిన శ్రీలంక.. ఫాలో ఆన్ ఆడుతూ గట్టిగా ప్రతిఘటించింది. 439 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆ జట్టు, కుశాల్ మెండిస్ (110; 135 బంతుల్లో 17×4), కరుణరత్నె (92 బ్యాటింగ్; 200 బంతుల్లో 12×4) సాధికారికంగా బ్యాటింగ్ చేయడంతో శనివారం ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 209 పరుగులు సాధించింది. కరుణరత్నెతో పాటు పుష్పకుమార (2) క్రీజులో ఉన్నాడు. ఇంకా 230 పరుగులు వెనుకబడి ఉన్న లంక, ఇంకెంత సమయం పోరాడుతుందన్నది ఆసక్తికరం.

ఆ జోడీ అద్భుత పోరాటం: అప్పటికే అశ్విన్ మాయాజాలానికి శ్రీలంక విలవిల్లాడిపోయింది. ఏకంగా 439 పరుగులు వెనుకబడి ఫాలోఆన్‌లో పడిపోయింది. లంచ్ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆ జట్టు ఏడు పరుగులకే తొలి వికెట్‌ను చేజార్చుకుంది. ఓపెనర్ తరంగను మూడో ఓవర్లనే ఉమేశ్ బౌల్డ్ చేశాడు. లంక మ్యాచ్‌ను నాలుగో రోజుకు తీసుకెళ్లడం కష్టమే అనిపించింది. కానీ కుశాల్ మెండిస్, కరుణరత్నె జంట గొప్పగా పోరాడింది. తొలి ఇన్నింగ్స్‌లో హడలెత్తించిన స్పిన్నర్లు అశ్విన్, జడేజా.. పిచ్ వేగం కోల్పోవడంతో పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. మెండిస్, కరుణరత్నె ఓ ప్రణాళిక ప్రకారం ఆడారు. చక్కని ఫుట్‌వర్క్‌తో స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మెండిస్ స్వీప్ షాట్లతో స్పిన్నర్లను అలవోకగా ఎదుర్కొన్నాడు. వ్యక్తిగత స్కోరు 1 వద్ద అశ్విన్ బౌలింగ్‌లో ధావన్ తేలికైన క్యాచ్‌ను వదిలేయడంతో బతికిపోయిన మెండిస్.. అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకున్నాడు. అతడు 53 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. టీ సమయానికి లంక 118/1తో నిలవగా అప్పటికి కరుణరత్నె (83 బంతుల్లో) కూడా అర్ధసెంచరీ పూర్తి చేశాడు. టీ తర్వాత కూడా జోరు కొనసాగించిన మెండిస్.. 120 బంతుల్లోనే సెంచరీని అందుకున్నాడు. జోరు మీదున్న అతణ్ని హార్దిక్ పాండ్య ఆఖర్లో ఔట్ చేయడంతో భారత్ కాస్త ఊపిరిపీల్చుకుంది. కరుణరత్నెతో రెండో వికెట్‌కు అతడు 191 పరుగులు జోడించాడు.

లంక విలవిల: మూడో రోజు ఉదయం ఆటలో అశ్విన్‌దే హవా. ఓవర్‌నైట్ స్కోరు 50/2తో తొలి ఇన్నింగ్స్ కొసాగించిన లంక.. అశ్విన్, జడేజాల ముందు నిలువలేకపోయింది. చండిమాల్ (10)ను ఔట్ చేయడం ద్వారా జడేజా (2/84) మూడో రోజు లంక వికెట్ల పతనానికి నాంది పలికాడు. తర్వాతి ఓవర్లో మెండిస్‌ను ఔట్ చేసి లంకను



ఉమేశ్ గట్టి దెబ్బతీశాడు. ఐతే ఎదురుదాడికి దిగిన నిరోషన్ డిక్వెలా, ఏంజెలో మాథ్యూస్‌లు ఐదో వికెట్‌కు వేగంగా 53 పరుగులు జోడించారు. వీళ్లిద్దరి భాగస్వామ్యంలో అశ్విన్, జడేజా బౌలింగ్‌లో ఏడు ఫోర్లు, మూడు సిక్స్‌లు ఉండడం విశేషం. ఐతే బలపడుతున్న దశలో ఈ భాగస్వామ్యాన్ని అశ్విన్ విడదీశాడు. అశ్విన్ బంతిని ఫ్లిక్ చేయబోయిన మాథ్యూస్.. లెగ్ గల్లీలో పుజారా అందుకున్న కళ్లు చెదిరే క్యాచ్‌కు నిష్క్రమించాడు. తర్వాతి ఓవర్లోనే డిసిల్వా (0)ను జడేజా బౌల్డ్ చేశాడు. అప్పటికి స్కోరు 122/6. ఐతే ధాటిని కొనసాగించిన డిక్వెలా (51; 48 బంతుల్లో 7×4, 1×6) ఎడాపెడా ఫోర్లు బాదేశాడు. 44 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసిన అతణ్ని చివరికి షమి బౌల్డ్ చేశాడు. అదే ఓవర్లో షమి.. హెరాత్‌ను కూడా వెనక్కి పంపాడు. చివరి రెండు వికెట్లు అశ్విన్ పడగొట్టడంతో లంక ఇన్నింగ్స్ ముగిసింది.

భారత్ తొలి ఇన్నింగ్స్: 622/9 డిక్లేర్డ్

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: కరుణరత్నె (సి) రహానె (బి) అశ్విన్ 25; తరంగ (సి) రాహుల్ (బి) అశ్విన్ 0; కుశాల్ మెండిస్ (సి) కోహ్లి (బి) ఉమేశ్ 24; చండిమాల్ (సి) పాండ్య (బి) జడేజా 10; మాథ్యూస్ (సి) పుజారా (బి) అశ్విన్ 26; డిక్వెలా (బి) షమి 51; డిసిల్వా (బి) జడేజా 0; దిల్రువన్ పెరీరా (బి) అశ్విన్ 25; హెరాత్ (బి) షమి 2; పుష్పకుమార నాటౌట్ 15; ఫెర్నాండో (బి) అశ్విన్ 0; ఎక్స్‌ట్రాలు 5 **మొత్తం:** (49.4 ఓవర్లలో ఆలౌట్) **183; వికెట్ల పతనం:** 1-0, 2-33, 3-60, 4-64, 5-117, 6-122, 7-150, 8-152, 9-171; **బౌలింగ్:** షమి 6-1-13-2; అశ్విన్ 16.4-3-69-5; జడేజా 22-6-84-2; ఉమేశ్ యాదవ్ 5-1-12-1

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నె బ్యాటింగ్ 92; తరంగ (బి) ఉమేశ్ 2; కుశాల్ మెండిస్ (సి) సాహా (బి) పాండ్య 110; పుష్పకుమార బ్యాటింగ్ 2; ఎక్స్‌ట్రాలు 3 **మొత్తం:** (60 ఓవర్లలో 2 వికెట్లకు) **209; వికెట్ల పతనం:** 1-7, 2-198; **బౌలింగ్:** ఉమేశ్ యాదవ్ 9-2-29-1; అశ్విన్ 24-6-79-0; షమి 6-2-13-0; జడేజా 16-2-76-0; హార్దిక్ పాండ్య 5-0-12-1.

షాహిద్ హకీంకు ధ్యాన్‌చంద్ అవార్డు

ద్రోణాచార్య పురస్కారానికి నామినేట్ అయిన సత్యనారాయణ


హకీం

దిల్లీ: భారత ఫుట్‌బాల్ మాజీ ఆటగాడు, హైదరాబాదీ సయ్యద్ షాహిద్ హకీం ధ్యాన్‌చంద్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. అవార్డుల కమిటీ షాహిద్‌తో పాటు.. భూపేందర్ సింగ్ (అథ్లెటిక్స్), సుమరాయ్ (హాకీ)లను ఈ పురస్కారానికి నామినేట్ చేసింది. రియో పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన తంగవేలు మరియప్పన్ (హైజంప్) కోచ్ సత్యనారాయణ ద్రోణాచార్య పురస్కారానికి నామినేట్ అయ్యాడు. దివంగత అథ్లెటిక్స్ కోచ్ రామకృష్ణన్ గాంధీతో పాటు కబడ్డీ కోచ్ హీరా నంద్ కటారియా పేర్లను అవార్డుల కమిటీ ద్రోణాచార్య అవార్డుకు ప్రతిపాదించింది. ఆసియా రేస్ వాకింగ్ ఛాంపియన్‌షిప్ (జపాన్)లో కాంస్యం నెగ్గిన బల్జిందర్ సింగ్.. రామకృష్ణన్ దగ్గర శిక్షణ పొందాడు. 55 ఏళ్ల వయసులో అతడు నిరుడు మరణించాడు.

వివిధ అవార్డులకు నామినేట్ అయ్యింది వీళ్లే..: ద్రోణాచార్య: దివంగత రామకృష్ణన్ గాంధీ (అథ్లెటిక్స్), హీరా నంద్ కటారియా (కబడ్డీ), సత్యనారాయణ (పారా అథ్లెట్), **జీవితకాల సాఫల్య పురస్కారం:** జీఎస్ఎస్‌వీ ప్రసాద్ (బ్యాడ్మింటన్), బ్రిజ్ భూషణ్ మొహంతి (బాక్సింగ్), పి.ఏ. రాఫెల్ (హాకీ), సంజయ్ చక్రవర్తి (షూటింగ్), రోషన్ లాల్ (రెజ్లింగ్), **ధ్యాన్‌చంద్:** భూపిందర్ సింగ్ (అథ్లెటిక్స్), సయ్యద్ షాహిద్ హకీం (ఫుట్‌బాల్), సుమరాయ్ టెటె (హాకీ).

● ఆసియా షాట్‌గన్ ఛాంపియన్‌షిప్‌లో అంకుర్‌కు స్వర్ణం

దిల్లీ: ఆసియా షాట్‌గన్ ఛాంపియన్‌షిప్‌లో డబుల్ ట్రాప్‌లో అంకుర్ మిత్తల్ స్వర్ణం గెలిచాడు. ఆరుగురు పోటీపడిన ఫైనల్లో 71 పాయింట్లు సాధించిన అంకుర్ అగ్రస్థానంలో నిలిచాడు. డబుల్ ట్రాప్ టీమ్ విభాగంలోనూ భారత్ పసిడి పతకం కైవసం చేసుకుంది. అంకుర్, సంగ్రామ్ దహియా, మహ్మద్ అసబ్‌లతో కూడిన జట్టు అగ్రస్థానంలో నిలిచింది.



ప్రొ కబడ్డీలో ఈనాడు

బంగాల్ × యూపీ (రాత్రి 8 నుంచి)

బెంగళూరు × పట్నా (రాత్రి 9 నుంచి)

స్టార్‌స్పోర్ట్స్-2లో

ముంబా, యూపీ విజయాలు

నాగ్‌పూర్: ప్రొ కబడ్డీ లీగ్‌లో శనివారం జరిగిన పోటీలో యు ముంబా, యూపీ యోధ విజయాలు సాధించాయి. ముంబా 36-22తో దబాంగ్ దిల్లీని ఓడించింది. అనూప్ కుమార్ (6), సురేశ్ కుమార్ (4) ముంబా విజయంలో కీలకపాత్ర పోషించారు. మరో మ్యాచ్‌లో యూపీ యోధ 32-27తో బెంగళూరు బుల్స్‌పై గెలిచింది. నితిన్ తోమర్ (9), రిషాంక్ దేవడిగ (5) యూపీ గెలుపులో కీలకమయ్యారు.

కష్టాల్లో దక్షిణాఫ్రికా

మాంచెస్టర్: ఇంగ్లాండ్‌తో చివరి టెస్టులో దక్షిణాఫ్రికా కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టుకు దక్షిణాఫ్రికా భారీ ఆధిక్యం సమర్పించుకోక తప్పేలా లేదు. రెండో రోజు, శనివారం ఆట ఆఖరుకు తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 9 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. అండర్సన్ (4/33), బ్రాడ్ (2/45), మొయిన్ అలీ (2/57)ల ధాటికి సఫారీ బ్యాట్స్‌మెన్ నిలవలేకపోయారు. బవుమా (46) మినహా బ్యాట్స్‌మెన్ ఎవరూ ప్రతిఘటన చూపలేదు. ఎల్గర్ (0), ఆమ్లా (30), డుప్లెసిస్ (27), డికాక్ (24) విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా ఇంకా 142 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు 260/6తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. 362 పరుగులకు ఆలౌటైంది.

● అర్జునకు అర్హుణ్ని కానా: బోపన్న

దిల్లీ: తనను అర్జున అవార్డుకు ఎంపిక చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు భారత స్టార్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న. తన ఆటతో దేశానికి ఎంతో పేరు తెచ్చినా తనను ఇప్పటిదాకా అవార్డుకు పరిగణించకపోవడం అన్యాయమన్నాడు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. L/RN/KAR/48/2015-17 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00